ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
9-9-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 219 పేజీలు: 16 వెల: 6.50

అమెరికాకు మిత్రుడైనా భారత్‌కు శత్రువే: ఖర్గే
నేపాల్‌లో తీవ్ర హింస.. 20 మంది మృతి
5



# గెలుపెవరిది?

## ఉపరాష్ట్రపతి ఎన్నిక నేడే

ఎన్డీయే అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్

ఇండియా కూటమి నుంచి జస్టిస్ బి సుదర్శన్‌రెడ్డి

**ఉదయం 10 గంటలకు పోలింగ్.. సా.6 గంటలకు ఫలితం**

**తొలి ఓటు వేయనున్న ప్రధాని మోడీ.. బిఆర్ఎస్, బిజెడీ ఎన్నికకు దూరం**

ఓటింగ్ ఏజెంట్లుగా రామ్మోహన్, రిజిజు, షిండే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 8:** బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే, విపక్ష కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమి ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం నాడు జరగనుంది. ఈ ఎన్నికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేయనున్నారు. పంజాబ్, హర్యానా ఎంపీలతో కలిసి ప్రధాని తన ఓటు హక్కును వినియోగించుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓటింగ్ ఏజెంట్లను నియమించింది. వీరిలో తెలుగుదేశం పార్టీకి చెందిన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాటు >>2

| బలాబలాలు | |
|---|---|
| మొత్తం ఎంపిలు | 781 |
| లోక్‌సభలో | 542 |
| రాజ్యసభలో | 239 |
| మెజార్టీ మార్కు | 391 |
| ఎన్డీయే బలం | 422 |
| ఇండియా కూటమి | 311 |
| ఇతరులు | 45 |

# సమృద్ధిగా యూరియా

## రాష్ట్రంలో 80 వేల మె.ట నిల్వలు

**కేంద్రమంత్రి జెపి నడ్డాతో ఫోన్‌లో మాట్లాడిన సిఎం చంద్రబాబు**

**కాకినాడ పోర్టుకు వచ్చిన నౌకలో ఏడు ర్యాక్‌లు కేటాయింపు**

రబీ సీజన్‌కు సైతం ప్లాన్ చేయాలన్న ముఖ్యమంత్రి

తురకపాలెం ఆరోగ్యపరిస్థితిపై కూడా సిఎం సమీక్ష


సోమవారం ఎరువుల సరఫరాపై అధికారులతో సమీక్ష చేస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబరు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అన్ని జిల్లాల్లోనూ ఎరువులు సమృద్ధిగా సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. పంపిణీలో ఎక్కడా సమస్య రాకుండా చూడాలని అధికారులకు సీఎం సూచనలు జారీ చేశారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి రాష్ట్రంలో ఎరువుల సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, తురకపాలెం గ్రామంలో ఆరోగ్య పరిస్థితులు, కాఫీ పంటలకు సోకిన తెగులు తదితర అంశాలపై సుదీర్ఘంగా మూడు గంటలపాటు అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రైతులకు ఎక్కడా యూరియా సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. మరో పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి వస్తుందని అన్నారు. ఆర్టీజీఎస్ నుంచి అధికారులతో సమీక్ష నిర్వహిస్తూనే రాష్ట్రానికి మరింత ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి జేపీ నడ్డాతో ముఖ్యమంత్రి ఫోన్‌లో మాట్లాడారు. ఇవాళ కాకినాడ తీరానికి చేరుకున్న నౌకలోని 7ర్యాక్‌ల యూరియాను ఏపీకి కేటాయించాలని కోరారు. దీనిపై స్పందించిన కేంద్రమంత్రి తక్షణమే రాష్ట్రానికి ఆ యూరియాను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రానికి అదనంగా మరో 50 వేల మెట్రిక్ టన్నుల కేటాయించినట్లైంది. వచ్చే రబీ సీజన్‌కు ఇప్పటి నుంచే యూరియా సరఫరా ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రైతులకు ఎరువుల పంపిణీకి సంబంధించి భరోసా ఇవ్వాలని సూచించారు. అలాగే రైతులు, కౌలు రైతులు ఎరువులు దొరకవనే ఆందోళనతో ఒకేసారి కొనుగోలు చేయకుండా.. నిల్వచేసి పెట్టుకోకుండా చూడాలని సీఎం పేర్కొన్నారు. అలాగే అనవసరపు కొనుగోళ్లపైనా దృష్టి పెట్టాలని సీఎం పేర్కొన్నారు. నిత్యావసర సరకుల జాబితాలో ఉన్న ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ చేయకుండా నియంత్రించాలని సీఎం స్పష్టం చేశారు. కొందరు కావాలనే రాజకీయ దురుద్దేశాలతో చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాలని >>2

మూడోసారి టిటిడి కొత్త ఇఒగా

# అనిల్‌కుమార్

రెండురోజుల్లో బాధ్యతలు



**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐఎఎస్ అధికారి ,ప్రిన్సిపల్ కార్యదర్శి హోదాలో అనిల్ కుమార్‌సింఘాల్ ముచ్చటగా మూడోసారి తిరుమల తిరుపతిదేవస్థానం కార్యనిర్వహణాధికారి(ఇఒ)గా నియమితులయ్యారు. ఆయన పరిపాలనలో ఎంతో అనుభవం కలిగిన అధికారిగా..పైకి తోటి అధికారులను, ఉద్యోగులను నవ్వుతూ పలకరించినా ముక్కుసూటి తనంతో వ్యవహరించడంలో >>2



# పలువురు ఐఎఎస్‌ల బదలీ

**జిఏడి ముఖ్య కార్యదర్శిగా శ్యామలరావు**

రెవెన్యూ, ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ, సెప్టెంబరు 8, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఆ మేరకు టిటిడి ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్‌ను ప్రభుత్వం నియమించింది. గతంలోనూ అనిల్ టిటిడి ఈవోగా పనిచేశారు. ప్రస్తుత ఈవో శ్యామలరావును జీఏడీ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. రోడ్లు భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కృష్ణబాబును వైద్య,ఆరోగ్యశాఖ నుంచి బదిలీ చేసారు, రెవెన్యూ, ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేశ్‌కుమార్ మీనా, అటవీ, పర్యావరణశాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండే బదిలీ అయ్యారు. ఆల్ ఇండియా సర్వీ సెస్ అధికారుల బదిలీలపై ఎపి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఈ ప్రక్రియను స్వయంగా సిఎం చంద్రబాబు పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం >>2

# ఉల్లి రైతులను ఆదుకోండి

## మద్దతు ధర కల్పించాలి

**అన్నదాతలను ఓదార్చిన కాంగ్రెస్ చీఫ్ షర్మిల**

**కర్నూలు కార్పొరేషన్. సెప్టెంబర్ 8. ప్రభాతవార్త:** ఉల్లి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాల డిసిసి అధ్యక్షులు, కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎ ఐ సి సి మెంబర్ జే లక్ష్మీ నరసింహ యాదవ్ మరియు కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష గారి ఆధ్వర్యంలో ఉల్లి రైతుల పరామర్శ కార్యక్రమంలో షర్మిలా రెడ్డి మాట్లాడుతూ ఉల్లి రైతుల కష్టాలు తెలుసుకునేందుకు కర్నూల్ మార్కెట్ యార్డుకు రావడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి తెలియజేశారు. ఉల్లి రైతులు పండించిన ధరకు అమ్ముతున్న ధరకు పొంతనలేదని ఉల్లి రైతులు కన్నీరు పెట్టుకునే స్థితిలో ఉన్నారని ఉల్లి పండించిన రైతులు ఆందోళన చెందుతున్నారని ఇబ్బందులు పడుతున్నారని వారిని చూస్తే స్పష్టంగా అర్థం అవుతుందని ఉల్లి పండించడానికి ఎకరానికి ఎనభై వేల నుండి లక్ష ఇరవై వేల వరకు పెట్టుబడీ అవుతుందని రైతులు చెబుతున్నారని కానీ క్వింటాలుకు 600 రూపాయల కంటే రావడం లేదని గత సంవత్సరం క్వింటాలకు 4 వేల నుండి 5 వేల రూపాయల వరకు ఉల్లి అమ్ముడుపోయిందని ఈసారి డిమాండ్ లేక ఉల్లి కొనడం కూడా కరువైందని దళారులు మంచి గ్రేడ్ అయితే కేవలం 600కు కొంటున్నారని రెండో రకం అయితే రెండు వందలు మూడు వందలు కొంటున్నారని పండించిన పంటలో పెట్టుబడులు కనీసం సగం కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారని మొన్న ఇద్దరు రైతులు ఆత్మహత్య యత్నం చేసుకోబోతే వైసీపీ కార్యకర్తలు అంటూ ముద్రవేసి వారిపై కేసులు పెట్టారని రైతులకు, పండించిన పంటలకు కూడా పార్టీలు ఉంటాయా అని ఇప్పుడే అర్థమైందని షర్మిలమ్మ గారు ప్రశ్నించారు.


సోమవారం కర్నూలు మార్కెట్ యార్డులో రైతులతో షర్మిల

ఏ ఒక్క రైతుకు 1200 మద్దతు ధర ఇవ్వలేదని ఉల్లి రైతులపై దృష్టి పెట్టి డిఫరెంట్ అమోంటు వేయాలని, ఉల్లికి కనీస మద్దతు ధర 2400 రూపాయలు కల్పించాలని షర్మిలారెడ్డి డిమాండ్ చేశారు. రైతుల ఖాతాలో క్వింటాలుకు 1200 రైతుల ఖాతాలలో జమ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని షర్మిలా రెడ్డి గారు తెలియజేశారు. ముందుగా పిసిసి అధ్యక్షులు షర్మిలా రెడ్డి గారు నేరుగా కర్నూలు మార్కెట్ యార్డ్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చి ఉల్లి రైతులు ఉల్లి రైతుల వద్దకు వెళ్లి ముఖాముఖిగా వారితో మాట్లాడి కుటుంబ ప్రభుత్వంతో మాట్లాడి మీకు తప్పకుండా మద్దతు ధర వచ్చే విధంగా కృషి చేస్తామని రైతులకు భరోసా కల్పించారు.



అమెరికా వీసా షాక్

ఇక అపాయింట్‌మెంట్

# స్వదేశంలోనే

**పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నా హెచ్‌వన్‌బి వీసా రద్దు**

**వర్సిటీల నుంచి వారిని స్వదేశాలకు పంపించేసే యోచన.. భారత్ విద్యార్థులు బెంబేలు**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** అమెరికా వీసాల కోసం ఎదురు చూస్తున్న ఇండియన్లకు ట్రంప్ యంత్రాంగం మరో షాక్ ఇచ్చింది. వీసాలపై అమెరికా కొత్త రూల్ తెచ్చింది. ఇక నుంచి ఎవరైనా సరే నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా ఇంటర్వ్యూకి తమ సొంత దేశం లేదా చట్టబద్ధంగా నివాసం ఉంటున్న దేశంలోనే అపాయింట్‌మెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈనిబంధన తక్షణమే అమల్లోకి వస్తుందని అమెరికా >>2

సృష్టి అక్రమాల కేసు:

మరో ముగ్గురు ప్రభుత్వ

# డాక్టర్ల సస్పెన్షన్

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా నడుస్తూ సంతాన సాఫల్య సేవల్లో అక్రమాలకు సంబంధించిన సృష్టికేసులో ప్రభుత్వ వైద్య కళాశాలలు / బోధనాసుపత్రులకు చెందిన ముగ్గురు వైద్యులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ వ్యవహారంలో ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నం లో ఏనస్థిషియా విభాగాధిపతి డా. వాసుపల్లి రవి, గైనకాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డా.పి. ఉషాదేవి మరియు శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాలలో పిడియాట్రిక్స్ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎ. విద్యుల్లతలపై గత నెలలో ఆరోపణలు వచ్చాయి. వీరు ముగ్గురిపై హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. సరోగమి చట్టం మరియు జువినైల్ జస్టిస్ చట్టం లోని పలు సెక్షన్ల క్రింద వీరిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు గత నెల 28న హైదరాబాద్ పోలీసులు అధికారికంగా తెలిపారు. ఈ నేపథ్యంలో... ఈ ముగ్గురు వైద్యులపై నమోదైన ఆరోపణల తీవ్రత దృష్ట్యా వారిని పోలీసులు అరెస్ట్ చేసిన తేది నుంచి సస్పెండ్ చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశాలిచ్చారు. వీరిని విధుల్లో కొనసాగిస్తే వ్యవస్థ పట్ల ప్రజా విశ్వాసం సన్నగిల్లుతుందని, కేసుల విచారణకు ఆటంకం కలిగించే అవకాశమున్నందున వారిని సస్పెండ్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ ముగ్గురు వైద్యులు సృష్టి అక్రమాల కేసులో అరెస్ట్ అయినట్లు గత నెల 9న వార్తలొచ్చాయని, వారిపై చర్యలు తీసుకొనటానికి ఆలస్యం ఎందుకయిందని మంత్రి వాకబు చేశారు.


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రొఫెసర్

ప్రొఫెసర్‌పై కత్తులతో

# విద్యార్థి దాడి

నూజివీడు ట్రిపుల్ ఐటిలో దారుణం

**నూజివీడు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** నూజివీడు ట్రిపుల్ ఐటీ లో ప్రొఫెసర్ పై విద్యార్థి 2 కత్తులతో దాడి చేసిన సంఘటన సోమవారం విస్మయం కలిగించింది. ట్రిబుల్ ఐటీ లో ఈ విద్యా సంవత్సరంలో విజయనగరం జిల్లా వడ్డీ పేట గ్రామానికి చెందిన వెంకటరమణ కుమారుడు వినయ్ పురుషోత్తం ఎంటెక్ సివిల్ ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి (అటెండెన్స్) హాజరు శాతం తక్కువగా ఉండటంతో గోపాలరాజు అనే ప్రొఫెసర్ పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. >>2

# రేపు 'అనంత'లో 'సూపర్ సిక్స్'

విజయోత్సవాలకు భారీ ఏర్పాట్లు

**సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ రాక**

**దారులకు ఇరువైపులా పోటాపోటీగా ఫ్లెక్సీలు**

**అనంతపురం, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త బ్యూరో):** జిల్లా కేంద్రమైన అనంతపురంలో రాష్ట్రస్థాయిలో సూపర్ సిక్స్ విజయోత్సవ సభను ఈనెల 10వ తేదీన మధ్యాహ్నం నుంచి 3.5 లక్షల మందితో భారీ ఎత్తున నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం నేతలు భారీ సన్నాహాలు చేస్తున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట లోపు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి భారీ ఎత్తున జన సమీకరణకు కసరత్తు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు ప్రత్యేక బాధ్యతలను మంత్రులు అప్పగించారు. ఏ నియోజకవర్గంలో ఎక్కడ వాహనాలు నిలపాలి, జనాన్ని ఎక్కడ తీసుకురావాలి అన్నది కూడా పక్క ప్లాన్ తో ఎమ్మెల్యేలకు మంత్రులు, ఇతర పార్టీ రాష్ట్ర స్థాయి ముఖ్యులు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ తో పాటు రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్ రెడ్డి, నారాయణ , సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు,తదితరులు అనంతపురంలోని తిష్ట వేసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. మంత్రులకు తోడు జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రత్యేక బాధ్యతలు తీసుకొని ముందుకెళ్తున్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తదితర జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు , ఇతర నాయకులు మంత్రుల తో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్ తదితర వివిధ విభాగాల జిల్లా అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అనంతపురం శివారులోని శ్రీనగర్ కాలనీ ఎగువ భాగంలో అయ్యప్ప గుడి సమీపంలో ఏర్పాటు చేసే బహిరంగ సభకు భారీ ఎత్తున రేయి పగళ్ళు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులతో పాటు పలువురు అధికారులు కూడా అక్కడే ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. పెద్ద ఎత్తున స్టేజ్ నిర్మాణం తోపాటు జనం కోసం బారికెట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే వివిధ జిల్లాల నుంచి పోలీసు అధికారులు కూడా చేరుకున్నారు. మంగళవారం నాటికి రక్షణ వలయంలోకి సభా ప్రాంగణం చేరుకునే అవకాశం ఉంది. ఇదే సమయంలో అనంతపురం నగరంలో ప్రధాన రహదారులు అటు ఇటు ఫ్లెక్సీలు నిండిపోయాయి. టిడిపి, జనసేన నేతలు పెద్ద ఎత్తున సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తదితర నాయకులకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలు కట్టారు. సభ కు అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి సుమారు 5లక్షల మంది జనం తరలించే విధంగా ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా గ్రామస్థాయి నుంచి బూతులు వారిగా వాహనాల ఏర్పాట్లు భోజన వసతి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.


సోమవారం సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు, అధికారులు

ఈస్ట్ ఇండియా కంపెనీలో

# మళ్లీ మంటలు

రంగంలోకి నౌకాదళ సిబ్బంది

**గాజువాక,సెప్టెంబర్ 8,ప్రభాత వార్త:** ఈస్టిండియా పెట్రోలియం కంపెనీ లో ఆదివారం మధ్యాహ్నం పిడుగుపడి మంటలు ఏర్పడిన ట్యాంకర్ పై భాగంలో తాజాగా మరోసారి మంటలు చెలరేగాయి. ఇథనాల్ ట్యాంకర్ పైభాగంలో పెద్ద ఎత్తున మంటలు అలముకున్నాయి. పక్కనే ఉన్న ట్యాంక్లకు మంటలు అంటుకునే అవకాశం ఉన్న తరుణంలో పోర్ట్ అధికారులు ఇండియన్ నేవీ సహకారం కోరారు. నేవీ హెలికాప్టర్ల సాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆదివారం మధ్యాహ్నం భారీవర్షం కురవగా 7,500 టన్నుల సామర్థం గల పెట్రోల్ ట్యాంక్పై పిడుగు పడింది. దీంతో పైకప్పు పడిపోయి మంటలు చెలరేగాయి. అధికారులు 10 అగ్నిమాపక శకటాలను తీసుకొచ్చి మంటలను అదుపు చేశారు. తాజాగా మరోసారి మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. దింతో హెలికాప్టర్ సహాయంతో. మంటలను అదుపు చేసే హోమ్ కేమికల్ పౌడర్ ను బస్తాలతో జల్లుతున్నారు. ప్రజలు ఎవరు బయపడవలసిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు.





గుజరాత్‌లోని ఖేడాలో సోమవారం కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన రసిక్‌పురా గ్రామం

## పవన్ కల్యాణ్ పై విచారణ వాయిదా

**విజయవాడ, సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దాఖలైన పిటీషన్పై విచారణ ఈ నెల 15కు వాయిదా పడింది. డీసీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ షూటింగ్లో పాల్గొనడంపై మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. హరిహరవీర మల్లుఖి సినిమా ప్రమోషన్లో ప్రభుత్వ నిధులు, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని పిటిషన్లో పేర్కొన్నారు. దీనిపై ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం విచారణ వాయిదా వేసింది. పవన్ కల్యాణ్ తన చిత్రం విడుదల సందర్భంగా రాష్ట్రంలో ప్రాంతాల వారిగా. ప్రీ,పోస్టు రిలీజ్ ఈవెంట్లు నిర్వహించారు. ఆయన సినిమా టిక్కెట్లు ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. వీటిని మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ తన పిటిషన్‌లో తప్పుపట్టారు.

## రాష్ట్రం మీదుగా తిరిగే పలు రైళ్ల హాల్టింగ్‌లు కొనసాగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైలు సర్వీసులకు సంబంధించి ప్రస్తుతం ఉన్న హాల్టింగులు/స్టాపింగ్‌లను ప్రయాణికుల సౌకర్యార్థం కొనసాగిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే వివిధ ప్రాంతాల మధ్య తిరిగే 55రైలు సర్వీసులకు ప్రయాణికుల సౌకర్యార్థం ప్రయోగాత్మకంగా అనేక రైల్వే స్టేషన్లలో హాల్టింగులు/ స్టాపింగ్‌లను కల్పించింది. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచకొని వీటిని తదుపరి ఆదేశాలు జారీ చేసేందుకు యథాతథంగా కొనసాగించాలని ఈ మేరకు నిర్ణయించినట్లు రైల్వే వర్గాల సమాచారం.

## పలువురు ఐఎఎస్‌ల బదలీ

>> సీఎస్, డీజీపీ, సీఎంవో అధికారు లతో సుదీర్ఘంగా చర్చించిన ఆయన.. ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలపై సమీక్ష నిర్వహించారు. రైట్ పర్సన్, రైట్ ప్లేస్ అనే కాన్సెప్ట్‌తోనే ఈ బదిలీలు జరగనున్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. జేసీల నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీల వరకు ఈ మార్పులు జరిపే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అంతేకాక, ఎస్పీల నుంచి డీఐజీ, ఐజీ వరకు కీలక పోస్టుల్లో కొత్త అధికారులను తీసుకుంటున్నట్లు సమా చారం. అయితే.. సోమవారం పలువురు ముఖ్య కార్యదర్శుల బదిలీ లపై ఉత్తర్వులు వెలువడ్డాయి. సమూల మార్పుల ద్వారా పాలనలో వేగాన్ని పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నట్లు తెలు స్తుంది. గత 15 నెలల కాలంలో అధికారుల పనితీరుపై క్లారిటీ రావడంతో ఈసారి బదిలీలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం. కాగా, బాగా పనిచేసిన అధికారులను ప్రోత్సహించేలా, ఆశించిన స్థాయిలో పనితీరు కనబరచనివారిని మార్చేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే అవకాశంఉంది. తన ఆలోచనలకు, పాలనా వేగానికి అనుగు ణంగా అధికారుల పనితీరు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక బదిలీల క్రమంలో రెవెన్యూ,ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేష్‌కుమార్ మీనా, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్, అటవీ, పర్యావరణ కార్యదర్శిగా కాంతి లాల్ దండేను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి గా అనంతరామ్,కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శిగా సౌరబ్ గౌర్, ఆంధ్రప్రదేశ్‌భవన్ రెసిడెంట్ కమీషనర్‌గా ప్రవీణ్‌కుమార్, పరిశ్రమలు, కార్మిక శాఖ కమీషనర్ శేషగిరిబాబు, రెవెన్యూ(ఎండోమెంట్) కార్య దర్శిగా హరి జవహర్‌లాల్ నియమితులయ్యారు.

## ప్రొఫెసర్‌పై కత్తులతో విద్యార్థి దాడి

>>సదరు విద్యార్థి పరీక్ష రాసేందుకు అనుమతించాలని పట్టు బట్టటంతో ప్రొఫెసర్ గోపాలరాజు హెచ్వోడి అనుమతి తీసుకోవాలని , హెచ్వోడి ఒప్పుకుంటే తాము అనుమతిస్తామని ఆయన విద్యార్థికి సూచించారు. హెచ్ ఓ డి దగ్గరకు వెళ్లి మరలా తరగతి గదికి వచ్చిన విద్యార్థి తమను పరీక్ష రాసేందుకు హెచ్వోడి ఒప్పుకున్నారని విద్యార్థి చెప్పాడు. ప్రొఫెసర్ హెచ్ఓడి కి ఫోన్ చేసి సమాచారం తెలుసుకు న్నారు. సదరు విద్యార్థిని పరీక్షకు అనుమతించమని తాము చెప్పలేదని ఆయనకు వివరించారు. దీంతో ప్రొఫెసర్ గోపాలరాజు పరీక్ష రాసేం దుకు ఎటు వంటి పరిస్థితిలో అనుమతించేది లేదని మరోసారి గట్టిగా చెప్పారు. ఆ విద్యార్థి ఒక పథకం ప్రకారం ముందుగా తెచ్చుకున్న రెండు కత్తులను తీసి ప్రొఫెసర్ గోపాలరాజును విచక్షణ రహితంగా పొడిచేందుకు ప్రయత్నించాడు. తరగతి గదిలో ఉన్న సహ విద్యార్థులు చుట్టుపక్కల ఉన్న ప్రొఫెసర్లు అందరూ రావడంతో అప్పటికే మెడ , భుజాల, చేతి పై పొడిచిన విద్యార్థి భయంతో హాస్టల్ గదిలోనికి పారిపోయాడు. అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది , సహ విద్యార్థులు అతను పారిపోకుండా పట్టుకున్నారు. ట్రిబుల్ ఐటీ లోనే అవుట్ పోలీస్ స్టేషన్ ఉండటంతో పోలీస్ సిబ్బంది వచ్చి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన స్వల్పంగా గాయపడిన ప్రొఫెసర్ గోపాల్ రాజును నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రొఫెసర్ కు ప్రాణాపాయ పరిస్థితి ఏమిలేదని గాయాలైనట్లు వైద్యులు పేర్కొన్నారు.

## అపాయింట్‌మెంట్ స్వదేశంలోనే

>> ప్రభుత్వం తేల్చి చెప్పేసింది. సాధారణంగా వ్యాపారం, పర్యటకం కోసం బీ1, బీ2 వీసాలకు చాలామంది దరఖాస్తు చేసుకుంటారు. తాజా నిబంధన కారణంగా భారతీయులైన వ్యాపారులు, పర్యటకులకు ఇబ్బందులు తప్పకపోవచ్చు. వీళ్ల బీ1 వ్యాపార, బీ2టూరిస్ట్ వీసాలను స్వల్ప వ్యవధిలో పొందడం సాధ్యం కాకపోవచ్చు. గతంలో ఈ వీసా అపాయింట్‌మెంట్లను విదేశాల్లో బుక్ చేసుకోనే అవకాశం ఉండేది. ఇప్పుడు అది వీలుపడదు. కోవిడ్19 సమయంలో వ్యాపార, పర్యాటక వీసాల జారీలో తీవ్ర జాప్యం ఏర్పడింది.. తాజా నిబంధనలతో మళ్లీ అలాంటి పరిస్థితే తలెత్తవచ్చు. నాన్ ఇమిగ్రెంట్ వీసాలను వ్యాపార, పర్యాటక, విద్య, తాత్కాలిక ఉద్యోగాలు, అమెరికా (యుఎస్ఎ) పౌరులతో వివాహం వంటి వాటికి సాధారణంగా ఇస్తుంటారు. సరికొత్త నిబంధన తక్షణమే అమల్లోకి వస్తుందని అమెరికా (యుఎస్ఎ) విదేశాంగశాఖ శనివారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారులు వారి స్వదేశాల్లో వీసా అపాయింట్‌మెంట్లను షెడ్యూల్ చేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం భారత్‌లో హైదరాబాద్, ముంబయిల్లోని అమెరికా కాన్సులేట్స్ లో బీ 1, బీ 2 వీసాల ఇంటర్వ్యూలకు సుమారు మూడున్నర నెలల సమయం పడుతోంది. ఢిల్లీలో అయితే నాలుగు నెలలు, కోల్‌కతాలో ఐదు నెలలు, చెన్నైలో 9 నెలల సమయం తీసుకొంటోంది. సాధారణంగా భారతీయులు ఈ వీసాల ఇంటర్వ్యూల కోసం జర్మనీ, సింగపూర్, బ్యాంకాక్‌కు వెళుతుంటారని ట్రావెల్ ఏజెన్సీలు చెబుతున్నాయి. రెండేళ్ల కిందట ఫ్రాంక్‌ఫర్ట్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం భారతీయుల కోసం ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు కూడా నిర్వహించే ఏర్పాట్లు చేసింది.

## టిటిడి కొత్త ఇఒగా అనిల్‌కుమార్

>> ఆయనకు ఆయనేసాటి అనే నానుడి ఉంది. గతంలోనూ తెలుగుదేశం ప్రభుత్వంలో సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో 2017 మే 6వతేదీ నుండి 2020 అక్టోబర్ 4వరకు టిటిడిలో పూర్తిస్థాయి ఇఒగా కొనసాగారు. అంతేగాక ఆయన హయాంలోనే టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ పుట్టాసుధాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో టిటిడి ఆలయాల్లో పనిచేసే అర్చకుల పదవీవిరమణ వయస్సును అమలుచేయడంలో సవాళ్ళు ఎదురైనా, ప్రతిఘటనలు వచ్చినా చట్టం అమలుచేసి అర్చకులను ఇంటికి సాగనంపిన సంచలన నిర్ణయం సింఘాల్‌దే. ఇప్పుడు మళ్ళీ ఆయన టిటిడి ఇఒగా అన్యమత ఉద్యోగులను 300మంది వరకు గుర్తించిన వారిని విఆర్‌ఎస్‌పై బయటకు పంపడం ఆ తరువాత ఇతర ప్రభుత్వశాఖలకు బదిలీ చేయడం వంటి కీలక నిర్ణయం అమలుచేసే దిశగా కఠినంగా వ్యవహరించేలా సర్కార్,టిటిడి బోర్డు పూర్తిస్వేచ్ఛ ఇవ్వనుంది. అంతేగాక టిటిడిలో ముఖ్యంగా తిరుమలలో వివిధ విభాగాల్లో ఆలయంలో ఉద్యోగులు విధులు నిర్వహించే సమయంలో నేమ్‌బ్యాడ్జి దరించాలనే ఆదేశాలు అమలుచేసేదిశగా ఉత్తర్వులు రానున్నాయి. వీటన్నిటినీ సమర్ధవంతంగా, నిక్కచ్చిగా అమలుచేసే అదికారిగా సింఘాల్‌కు పేరుంది. గతంలోనే ఇఒగా సింఘాల్ సమర్ధవంతంగా అటు టిటిడి ఉద్యోగులు ఇటు శ్రీవారి భక్తులకు సేవలందించడంలో సఫలీకృతులయ్యారు. టిటిడి ఇఒ పోస్టునుండి బదిలీ అయిన సింఘాల్ విజయవాడలో రాష్ట్రవైద్య ఆరోగ్యకుటుంబసంక్షేమశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా, గవర్నర్ కార్యదర్శిగా, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించారు. 2023లో డిసెంబర్ 22నుండి జనవరి 2వతేదీ వరకు 12రోజులు పాటు ఇన్‌ఛార్జి ఇఒగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇవన్నీ సింఘాల్‌కు కలిసి రావడంతో ప్రస్తుత పరిస్థితుల్లో టిటిడి ఇఒగా ఎంతో అనుభవం ఉన్న,పరిపాలన దక్షత కలిగిన అనిల్‌కుమార్‌సింఘాల్‌ను చంద్రబాబు నాయుడు రెండవసారి పూర్తిస్థాయి ఇఒగా నియమించడం వెనుక కీలక సంస్కరణలు చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి. సోమవారం జరిగిన 11మంది ఐఎఎస్‌ల బదిలీల్లో వెయిటింగ్‌లో ఉన్న సింఘాల్‌కు టిటిడి ఇఒగా బ్రహ్మోత్సవాల వేళ దేవునిసేవకు పునరంకితం కావడం పూర్వజన్మసుకృతమే.

### వారం - వర్జ్యం

09-09-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
విదియ సా.6.28
ఉత్తరభాద్ర సా.6.06
వర్జ్యం : తె.5.06-5.32
దు.ఉ.8.24-9.13, 2)రా.11.12-12.01
శుభసమయం:ఉ.11.00-11.30
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** కాలానుగుణంగా ప్రవర్తించడమే విజయానికి మార్గమని గుర్తించండి.

**వృషభం:** వ్యవహారాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్య విషయంలో మెలుకువ పాటించండి.

**మిథునం:** కోపతాపాలకు దూరంగా ఉండండి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కర్కాటకం :** కొన్ని అవకాశాలు లభిస్తాయి. పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:**దూరపు బంధువుల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.

**కన్య :** కుటుంబ సమస్యలు కొంత వరకు తీరుతాయి. నూతన పెట్టుబడులకు అనుకూలం

**తుల :** బంధువులతో వ్యక్తిగత విషయాలపై సంప్రదిస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:**ఓర్పునేర్పుతో ముందుకు సాగుతారు. గృహ నిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**ధనుస్సు:** అధికార హోదా కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** సంఘంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కుంభం:**ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా వుంటుంది. నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మీనం :** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. స్థిరాస్తి వివాదాల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సమృద్ధిగా యూరియా

>>సూచించారు. శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు జరుగుతున్న ఈ తరహా ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. అధిక మోతాదులో ఎరువుల వినియోగంపై రైతులను చైతన్య పరిచేలా కార్యక్రమాలను, ప్రచారాన్ని నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎరువుల వినియోగాన్ని తగ్గించిన రైతులకు ప్రోత్సాహకంగా సబ్సీడీని రైతుల ఖాతాల్లోకి జమ చేసే పథకంపైనా దృష్టి పెట్టి విస్తృత ప్రచారం చేయాలన్నారు.

**ఉల్లి కొనుగోళ్లు నిల్వలపై దృష్టి పెట్టండి**

కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్ల మద్ధతు ధరపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. ఉల్లి క్వింటాలుకు రూ.1200 ధర తగ్గకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ఎవరైనా ఆ ధరకంటే తక్కువకు అమ్ముకుంటే ఆ మేరకు ప్రభుత్వం చెల్లిస్తుందని పేర్కొన్నారు. ఉల్లి పంట ఉత్పత్తి అంచనాల మేరకు నిల్వ చేసేందుకు గోదాములు, కోల్డ్ స్టోరేజీ సౌకర్యాలను కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ఉల్లిని రైతు బజార్లతో పాటు మార్కెట్ కు కూడా తరలించాలని స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా కోడుమూరులో పురుగు మందు డబ్బాతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ ఘటనలో డ్రామా ఆడిన వారిపై విచారణ చేస్తున్నామని అధికారులు తెలిపారు. పంటను కనీస మార్కెట్ తేకుండానే పురుగుమందు తాగినట్టుగా డ్రామా చేసిన వ్యవహారంపై చర్యలు తీసుకుంటున్నామని అధికారులు స్పష్టం చేశారు. మరోవైపు అరకులో కాఫీ పంటకు సోకిన కాయతొలుచు పురుగు తెగులుపైనా తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే తెగులు సోకిన 60 ఎకరాల్లో పంట తొలగించామని మరో 20 ఎకరాల్లో తొలగింపు ప్రక్రియ జరుగుతోందని అధికారులు సీఎంకు వివరించారు. అలాగే తురకపాలెం గ్రామంలో తలెత్తిన ఆరోగ్య పరిస్థితిపైనా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ వ్యాధికి మూలం ఎక్కడుందన్న అంశాన్ని గుర్తించాలని ఆదేశించారు. దీన్ని కేస్ స్టడీగా తీసుకుని రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు.

**పౌర సేవల్లో సంతృప్త స్థాయికే ప్రాధాన్యత**

ప్రభుత్వ విభాగాలు అందించే వివిధ పౌరసేవల్లో సంతృప్త స్థాయిపై ఇక ప్రతీవారం సమీక్షిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పెన్షన్లు, ఉచిత గ్యాస్, ఆర్టీసీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ ఇలా వేర్వేరు శాఖల్లో అందిస్తున్న సేవలపై ఇంకా సంతృప్త స్థాయి పెరగాలని సీఎం పేర్కొన్నారు. ప్రజల నుంచి వ్యక్తం అయ్యే అభిప్రాయాలను డేటా అనలటిక్స్ ద్వారా విశ్లేషించి తగిన నిర్ణయం తీసుకుంటామని సీఎం తెలిపారు. కొన్ని చోట్ల రాజకీయ కారణాల వల్ల కూడా ప్రజల సంతృప్త స్థాయిపై ప్రభావం చూపుతోందని సీఎం అన్నారు. ప్రతీ ప్రభుత్వ శాఖ ప్రజలకు అందించే పౌరసేవల్ని మరింతగా మెరుగుపర్చుకోవాలని సూచించారు. అలాగే కీ పెర్ఫార్మెన్సు ఇండికేటర్లు ఏమేరకు రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగేందుకు ఉపకరిస్తున్నాయన్న అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటామని సీఎం పేర్కొన్నారు. ఆర్టీజీఎస్ నుంచి నిర్వహించిన సమీక్షకు సీఎస్ కే.విజయానంద్ సహా వ్యవసాయ శాఖ, వైద్యారోగ్యశాఖ, మార్కెటింగ్, ఐటీ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**యూరియా సరఫరాపై అధికారులతో టెలికాన్ఫరెన్స్**

వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి యూరియా సరఫరా, లభ్యతపై రైతులకు నమ్మకాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో మరోమారు టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. రాష్ట్రంలో యూరియా లభ్యత సమృద్ధిగానే ఉందని దానిని సక్రమంగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మోతాదుకు మించి ఎరువులు వినియోగిస్తే భూసారం కూడా దెబ్బతింటుందన్న అంశాన్ని రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. కొందరు రైతులు రబీ కోసం కూడా ఇప్పుడే కొనుగోలు చేయకుండా చూడాలని అన్నారు. రబీ పంట కోసం ముందస్తుగానే ఎరువులను సిద్ధం చేస్తున్నట్టు సీఎం పేర్కొన్నారు. కొందరు రాజకీయ ముసుగులో క్రిమినల్స్ తరహాలో ఆలోచిస్తూ ఎరువులు లభ్యత ఉండదన్న అభద్రతా భావాన్ని కల్పిస్తున్నారని దీన్ని నియంత్రించాలన్నారు.

ఎక్కడా రైతుల్లో ఆందోళన లేకుండా భరోసా కల్పించాలని స్పష్టం చేశారు. సీజన్ లో సాగునీరు ముందుగానే ఇవ్వటం వల్ల పంటల సాగుకూడా ఎక్కువ చేశారని.. వాణిజ్య పంటలైన ఉల్లి, మామిడి, మ్యాంగో, టమాటో, చీని కాయల ఉత్పత్తి ఎక్కువ వచ్చే అవకాశం ఉందని .. దీనికి స్వల్ప, మధ్య, ధీర్ఘ కాలిక ప్రణాళికలు ఉండాలని సూచించారు. మరోవైపు ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా సహా విష జ్వరాలు సోకకుండా చర్యలు చేపట్టాలని సీఎం జిల్లా కలెక్టర్ కు సూచనలు జారీ చేశారు. ఆర్టీజీఎస్ సమీక్షతో పాటు టెలికాన్ఫరెన్సు ద్వారా దాదాపు 5 గంటల పాటు సీఎం యూరియా సహా వివిధ అంశాలపై సమీక్షించారు. టెలికాన్ఫరెన్సు ద్వారా నిర్వహించిన సమీక్షకు మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు హాజరయ్యారు.



పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సోమవారం ప్రతిపక్ష పార్టీ ఎంపీల సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా, ఎస్పీ అధినేత అఖిలేష్ , ఎన్‌సిపి (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ తదితరులు

## మెట్రో ప్రాజెక్ట్ టెండర్ డెడ్‌లైన్ పొడిగింపు

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ ఎస్వీ రామకృష్ణారెడ్డి కీలక ప్రకటన చేశారు. విజయవాడ,విశాఖపట్నంలో చేపట్టబోయే మెట్రో రైలు ప్రాజెక్ట్ టెండర్లకు గడువు పొడిగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక విజయవాడ మెట్రో రైల్ టెండర్ల గడువు అక్టోబరు 14వ తేదీ వరకు పొడిగించగా, వైజాగ్ మెట్రోరైల్ టెండర్ల గడువు అక్టోబరు 7వ తేదీ వరకు పొడిగించబడింది అన్నారు. అయితే, టెండర్ల ప్రీ‌లిడ్ మీటింగ్‌లో కాంట్రాక్ట్ సంస్థల నుంచి వచ్చిన వినతులను పరిశీలించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అయితే విశాఖపట్నంలో మెట్రోరైల్ ఫేజ్ 1 క్రింద 46.23 కి.మీ తొలి దశ నిర్మాణానికి టెండర్లు పిలవగా విజయవాడలో మెట్రో రైల్ ఫేజ్-1 కింద 38 కిలోమీటర్ల మేర నిర్మాణానికి కూడ టెండర్లు పిలిచినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో ప్రాజెక్ట్ వేగవంతమైన అభివృద్ధికి మేలు చేస్తుందని, గడువు పొడిగింపుల ద్వారా కాంట్రాక్టర్లకు సమయం సమకూర్చే అవకాశం లభిస్తుందని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ ఎస్వీ రామకృష్ణారెడ్డి తెలిపారు. విజయవాడ, విశాఖపట్నంలలో మెట్రో రైల్ ప్రాజెక్టు మొదటి దశ పనులను 3 సంత్సరాలలో పూర్తి చేయనున్నారు. మొదటి దశ మెట్రో రైల్ ప్రాజెక్టు పనులకు 2 నగరాల్లో కలిపి మొత్తం 21,616 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. మెట్రో రైల్ ప్రాజెక్టు తొలిదశ పనులకు అయ్యే వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం 20 , కేంద్ర ప్రభుత్వం 20 నిధులు కేటాయించనుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను విశాఖ నగరపాలక సంస్థ, సీఆర్డీఏ నుంచి సమకూర్చనుంచి. మిగిలిన 60 నిధులను అంతర్జాతీయ బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకి రుణంగా తీసుకోనున్నారు. దేశంలో ప్రస్తుతం ఉన్న మెట్రో రైల్ ప్రాజెక్టులకంటే అధునాతనంగా, వినూత్న మోడళ్లలో విజయవాడ, విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టులు నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్న మెట్రో రైలు ప్రాజెక్టుల్లో రైలు పై భాగంలో ఎలక్ట్రిక్ లైన్లు ఉండగా, ఆంధ్రప్రదేశ్ లో నిర్మించే ప్రాజెక్టుల్లో మాత్రం ఓవర్ హెడ్ లైన్లు లేకుండానే నిర్మిస్తున్నారు.

## విశాఖ అభివృద్ధికి రూ.553 కోట్లతో నూతన ప్రాజెక్ట్

### సిఎం చంద్రబాబు సమక్షంలో జివిఎంసి, ఐఎఫ్‌సి మధ్య కుదిరిన ఒప్పందం

**విజయవాడ, సెప్టెంబర్ 8,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ నగరాభివృద్ధి కోసం అంతర్జాతీయ ఆర్థిక సంస్థ (ఐఎఫ్‌సి) నుంచి విశాఖపట్నం మహానగర పాలక సంస్థ (జివిఎంసి) రుణం తీసుకునేందుకు సంబంధించి ఐఎఫ్‌సీజీవీఎంసీ అధికారులు మధ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఒప్పందం జరిగింది. అనంతరం జీవీఎంసీ అధికారులు ముఖ్యమంత్రితో సమావేశమై త్వరలో చేపట్టే అభివృద్ధి ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. ఈ ఒప్పందంతో భారతదేశంలో మొదటిసారిగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి ప్రత్యక్ష రుణం పొందిన మున్సిపల్ కార్పొరేషన్‌గా జీవీఎంసీ నిలిచిందని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలోని మధురవాడ జోన్-2లో ఆధునిక మురుగునీటి వ్యవస్థను ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి చేయనున్నారు. దీనికి మొత్తం రూ.553 కోట్లు వ్యయం అయ్యే ఈ ప్రాజెక్టులో రూ.498 కోట్లు ఐఎఫ్‌సీ రుణంగా ఇవ్వనుంది. మిగిలిన మొత్తంలో అమృత్ 2.0 నుంచి రూ.45.64 కోట్లు, జీవీఎంసీ సొంత నిధులు రూ. 9.36 కోట్లు వినియోగించనుంది. జీవీఎంసీ తన సొంత ఆదాయ వనరుల ద్వారా ఈ రుణాన్ని తిరిగి ఐఎఫ్‌సీకి చెల్లించనుంది. 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఈ రుణానికి వడ్డీ రేటు 8.15 శాతం (ఫ్లోటింగ్)గా నిర్ణయించారు. త్వరలో మొదలయ్యే మధురవాడ మురుగునీటి ప్రాజెక్టుతో 100 శాతం అండర్‌గ్రౌండ్ మురుగునీటి నెట్‌వర్క్, ఆధునిక పంపింగ్ లిఫ్టింగ్ స్టేషన్లు, అత్యాధునిక శుద్ధి కేంద్రం - నీటి పునర్వినియోగం, రీసైక్లింగ్ చేయనున్నారు. 30 ఏళ్ల జనాభా వృద్ధి అవసరాలను దృష్టిలో పెట్టుకొని దీనిని డిజైన్ చేశారు. నీటి శుద్ధి వల్ల వ్యాధులు తగ్గడంతో పాటు, భూగర్భజలాలు కలుషితం కావు, పర్యావరణానికి మేలు చేస్తుంది. వరద నీటి నిర్వహణ సాధ్యమవుతుంది. ఈ ప్రాజెక్టు పరిధిలో నివసిస్తున్న రెండున్నర కోట్ల మందికి ఉపయోగకారిగా ఉంటుంది. ఈ ఒప్పందం ద్వారా భారతదేశంలో నగరాల ఆర్థిక స్వయంప్రతిపత్తికి కొత్త దారి చూపినట్టయ్యింది.

# గెలుపెవరిది?

>> మరో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే ఉన్నారు. మరి కొద్ది గంటల్లో ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్డీయే ఎంపీలకు సోమవారం రాత్రి డిన్నర్ ఇచ్చారు. ఓటింగ్ సందర్భంగా ఎంపీల మధ్య పూర్తి సమన్వయం, ఐక్యతకు ఈ తరహా విందు సమావేశాలు ఎంతో ఉపకరిస్తుంటాయని ఎన్డీయే సీనియర్ నేత ఒకరు తెలిపారు. తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ఎన్డీయే భాగస్వాముల నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజు జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి మధ్య ముఖాముఖీ పోరు నెలకొంది. ఉభయసభల్లోని ఎంపీలు ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. రాజ్యాంగంలోని 64, 68 అధికరణలోని నిబంధనల కింద ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతోంది. ఈ ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నోటిపై చేసింది. సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ జరగనుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక ముందే పలు పార్టీలు తమ నిర్ణయాలను ప్రకటిస్తున్నాయి. తెలంగాణ నుంచి బిఆర్‌ఎస్ పార్టీ ఈ ఎన్నికకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించింది. తాజాగా మరో పార్టీ కూడా బిఆర్‌ఎస్ బాటలోనే తమ నిర్ణయాన్ని తెలిపింది. ఒడిశాలోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ బిజూ జనతాదళ్ ఉపరాష్ట్రపతి ఎన్నిక ఓటింగ్‌లో తమ పార్టీ ఎంపిలు దూరంగా ఉంటారని తెలిపింది. ఈ విషయాన్ని ఆ పార్టీ రాజ్యసభ ఎంపి సస్మిత్ పాత్రా వెల్లడించారు. పార్టీ ఎంపిలు, రాజకీయ వ్యవహారాల కమిటీలతో సంప్రదింపుల అనంతరం మాజీ సిఎం,బిజెడి అధినేత నవీన్ పట్నాయక్ ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రకటించారు. ఎన్డీఎ,ఇండియా కూటములకు తమ పార్టీ సమాన దూరం కొనసాగించాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తమ దృష్టి అంతా రాష్ట్రాభివృద్ధి, 4.5 కోట్ల ప్రజల అభ్యున్నతి పైనే అని పాత్ర తెలిపారు. బిజెడికి రాజ్యసభలో ఏడుగురు ఎంపిలు ఉన్నారు. ఇప్పటికే ఈ ఎన్నికలకు దూరంగా ఉండనున్నట్టు భారత రాష్ట్ర సమితి ప్రకటించింది. రాష్ట్రంలో యూరియా కొరతపై తమ ఆందోళనను తెలియజేసేందుకు, రైతులకు మద్దతుగా నిలిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తెలిపారు. తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. రైతుల పక్షాన తమ గళాన్ని వినిపించేందుకే ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రెండూ రైతాంగాన్ని వేధిస్తున్నాయని ఆరోపించారు. యూరియా సమస్యపై తాము 20 రోజుల ముందే హెచ్చరించినా, రెండు ప్రభుత్వాల నుంచి ఎలాంటి స్పందన రాలేదని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతుల తరఫున నిరసన తెలిపేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామని వివరించారు. "మేము ఎన్డీఏకు గానీ, ఇండియా కూటమికి గానీ జవాబుదారీ కాదు. కేవలం తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారీ" అని ఆయన అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల బహిష్కరణను ఒక వేదికగా ఉపయోగించుకుని, తెలంగాణ రైతుల బాధలను దేశం దృష్టికి తీసుకెళుతున్నామని ఆయన పేర్కొన్నారు. తమ పోరాటం కేవలం రైతుల సంక్షేమం కోసమేనని కేటీఆర్ తేల్చిచెప్పారు. బిఆర్ఎస్ పార్లమెంటరీ పక్ష నేత కెఆర్ సురేశ్‌రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఇద్దరు అభ్యర్థుల పట్ల తమకు అపారమైన గౌరవం ఉందని, వారు తమ రంగాల్లో నిష్ణాతులని పేర్కొన్నారు. ముఖ్యంగా ఒక అభ్యర్థి తమ రాష్ట్రానికి చెందినవారే అయినప్పటికీ, రైతుల సమస్యలకే తమ పార్టీ మొదటి ప్రాధాన్యం ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పోలింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. పార్లమెంటు ఉభయ సభలకు చెందిన మొత్తం 781 మంది ఎంపీలు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో లోక్‌సభ నుంచి 542 మంది, రాజ్యసభ నుంచి 239 మంది సభ్యులు ఉన్నారు. అభ్యర్థి గెలుపొందాలంటే కనీసం 391 ఓట్లు సాధించాల్సి ఉంటుంది. ప్రస్తుత బలాబలాలను పరిశీలిస్తే, ఎన్డీఏ కూటమికి మొత్తం 425 మంది సభ్యుల మద్దతు ఉంది. 11మంది సభ్యులున్న వైసీపీ పార్టీ ఎన్‌డీఏకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించడంతో మెజార్టీ పెరిగింది. దీంతో వారి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు, ఇండియా కూటమికి 311 మంది సభ్యుల బలం ఉండగా, మరో 45 మంది ఇతరులు ఉన్నారు. తాను ఏ పార్టీకి చెందినవాడిని కాదని, పార్టీలకు అతీతంగా విజ్ఞతతో ఓటు వేయాలని జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఇప్పటికే ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో క్రాస్ ఓటింగ్ జరిగి ఏమైనా సమీకరణాలు మారతాయా అని రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. అయినప్పటికీ, సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీఏ అభ్యర్థికే విజయావకాశాలు మెండుగా ఉన్నాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సర్వం సిద్ధమైంది. మంగళవారం జరగనున్న ఎన్నిక కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుండగా, సాయంత్రం ఆరు గంటలకు లెక్కింపు జరగనుంది. లెక్కింపు పూర్తికాగానే ఫలితాలను వెలువరించనున్నారు. పార్లమెంట్ భవనంలో రహస్య ఓటింగ్ విధానంలో జరిగే పోలింగ్‌లో ఉభయ సభల సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు వేసే వెసులుబాటు ఉంటుంది. అయినప్పటికీ తమ పార్టీకే ప్రాధాన్యం ఇస్తారు. క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశము కూడా ఉంటుంది. దీంతో అధికార ఎన్‌డీఏ పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఇందులో ప్రతి సభ్యుడి ఓటు విలువ ఒకటిగానే ఉంటుంది. శిరోమణి అకాలీదళ్, మిజోరం పీపుల్స్ మూమెంట్ లాంటి పార్టీలకు ఒక్కో సభ్యుడు మాత్రమే ఉన్నారు. విపక్షాల అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు పది మంది ఎంపీలు ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించినప్పటికీ, ఎంపీ స్వాతి మాలివాల్‌కు ఆ పార్టీతో సంబంధాలు క్షీణించిన నేపథ్యంలో, ఆమె ఎవరికి ఓటు వేస్తారనే దానిపై స్పష్టత లేదు. స్వతంత్ర అభ్యర్థులు, ఇతర పార్టీ సభ్యులు ఎవరివైపు మొగ్గు చూపుతారనే విషయంపై ఆసక్తి నెలకొంది. మరోవైపు ఎన్నిక ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఎన్‌డీఏ, ఇండియా కూటమిలు తమ ఎంపీలతో వేర్వేరు సమావేశాలు నిర్వహించాయి. సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో తమ ఎంపీలతో భేటీ నిర్వహించి ఈ ఎన్నికలో ఓటు వేయాల్సిన పద్ధతిని, పాటించాల్సిన విధివిధానాలను సభ్యులకు ఇండియా కూటమి వివరించింది. సమావేశం అనంతరం వారికి మాక్ పోల్ నిర్వహించారు. తమ కూటమి బలంగా ఉందని ప్రతిపక్షాలు పూర్తిగా ఐక్యంగా ఉన్నాయని విపక్ష ఎంపీలు అన్నారు. మెజార్టీ మార్జిన్ తక్కువగా ఉందని, అందువల్ల తమ అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. తప్పుడు ఓటింగ్ జరిగే అవకాశం లేకుండా మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు. పార్టీలకు అతీతంగా ఆలోచించి ఓటు వేయాలని విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ విజ్ఞప్తి చేశారు. వంద శాతం ఈ ఎన్నికల్లో గెలుపు తనదేనని ధీమా వ్యక్తం చేసిన ఆయన, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ప్రతి ఒక్కరూ దేశం పట్ల మాత్రమే ఆసక్తి చూపుతున్నారని వ్యాఖ్యానించారు.

9-9Pg3exHMNWJQEL.qxd:9-9Pg3exHMNWJQEL.qxd 1/1/02 6:42 AM Page 1



# ఇఒ శ్యామలరావు బదిలీ

## సిఎం ఆదేశాలకనుగుణంగా 15 నెలలు సంస్కరణల పాలన
## అన్నదానం, లడ్డూల నాణ్యత పెంపుపై ప్రత్యేక ఫోకస్



**తిరుమల,సెప్టెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం కార్యనిర్వహణాధికారి(ఇఒ) జె.శ్యామలరావు బదిలీ అయ్యారు. సీనియర్ ఐఎఎస్ అధికారిగా ఉన్న అనుభవంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత ఏడాది జూన్ 16న రాష్ట్రఉన్నతవిద్యాశాఖ కార్యదర్శి స్థానం నుండి టిటిడి ఇఒగా శ్యామలరావును నియమించారు. గత ఏడాది టిటిడిలో ఉన్న అస్తవ్యస్థ పాలన, గాడితప్పిన అనేక పథకాలను చక్కబెట్టేందుకు శ్యామలరావుకు బాధ్యతలు అప్పగించారు. చంద్రబాబు ఆదేశాలకనుగుణంగా శ్యామలరావు గత 15నెలల పాలనలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. ముఖ్యంగా సామాన్యభక్తులు అన్నప్రసాదాలపై తీవ్ర అసంతృప్తి చెందేవారు. అంతేగాక రుచిగా శుచిగా లేవనే ఫిర్యాదులు అందాయి. ఏడుకొండల స్వామి లడ్డూప్రసాదాల నాణ్యత సరిగా లేదని, నెయ్యివాసన,రుచి లేకపోయిందని, కుంకుమపువ్వు, యాలకులు,నెయ్యిమిశ్రమం కూడా వాడటంలేదని, చక్కెరశాతం ఎక్కువగా ఉందనే ఫిర్యాదులు భక్తుల నుండి వెల్లువెత్తాయి. అప్పట్లోనే గత ఐదేళ్ళ వైసిపి పాలనలో టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అప్పటి అధికారులు కల్తీ చేసిన నెయ్యిని వినియోగించి లడ్డూలు తయారుచేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై సమగ్రంగా అటు పోటు కార్మికులను ఇటు వైష్ణవబ్రాహ్మణులతో సమన్వయంగా సమావేశం నిర్వహించి పలు అంశాలపై దర్యాప్తు చేపట్టారు. ఏకంగా కల్తీనెయ్యివాడారనే బాగోతంపై లోతుగా దర్యాప్తుచేయించి ఆధారాలను వెలికితీశారు. ఇంకా టిటిడిలో పలు సంస్కరణలు చేపట్టారు. టిటిడిలో అన్యమత ఉద్యోగులకు విఆర్ఎస్, ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ వ్యవహారం, ఉద్యోగులకు నేమ్‌బ్యాడ్జ్‌లు అమలువంటివి ఛైర్మన్ నాయుడుతో విబేధించారు. అయితే దురదృష్టవశాత్తు టిటిడి పాలనపై పూర్తిగా పట్టు సాధించలేకపోయిన శ్యామలరావు నేతృత్వంలో ఈ ఏడాది జనవరిలో వైకుంఠద్వారదర్శనాలకు సంబంధించి ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో టోకెన్ల జారీ ఘటనలో అవగాహన లేక, క్రిందిస్థాయి అధికారుల అత్యుత్సాహంతో ప్రమాదం తప్పిదం జరిగింది. దీంతో ఆరుగురు భక్తులు తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు. అప్పట్లోనే ఈ ఘటనపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు, ఇఒ శ్యామలరావుకు మధ్య సమన్వయం లేకపోయింది. అధికారుల తప్పిదం వల్లనే ఈ దారుణం జరిగిందని, తనకు మాటవరుసకైనా ఇఒ విషయాలు చెప్పలేదనేది సిఎం చంద్రబాబు తిరుపతి పర్యటనలో ఆయన ఎదుటే మాట మాట చేసుకున్నారు. దీన్ని అప్పట్లోనే సిఎం తీవ్రంగా తీసుకున్నా చేసేది ఏమీ లేక శ్యామలరావును కొనసాగించారు. అయితే టిటిడిలో తిరుమలలో ఇఒగా శ్యామలరావు అటు ఛైర్మన్‌తో విభేధిస్తున్నాడనేది ప్రధానమైన ఆరోపణ. ఈ నేపథ్యంలో తాజాగా 11మంది ఐఎఎస్‌ల బదిలీల్లో టిటిడి ఇఒ శ్యామలరావు జిఎడిలో ప్రభుత్వ పొలిటికల్ ప్రిన్సిపల్ కార్యదర్శిగా నియమించారు. దీంతో దేవదేవుని బ్రహ్మోత్సవాలకు ముందు ఇఒ బదిలీ మాత్రం సంచలనమే. సహజంగా రాష్ట్రప్రభుత్వ పరిపాలనలో ప్రధాన కార్యదర్శి హోదాకంటే ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో కార్యనిర్వహణాధికారి(ఇఒ)గా పనిచేసే భాగ్యం జీవితంలో అధికారికి అయినా మరచిపోలేని అనుభూతి. అలాంటిది ఏడుకొండలవెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలకు సమయం సమీపిస్తున్న తరుణంలో ఇఒ బదిలీ జరగడం మాత్రం ఆయన జీర్ణించుకోలేని పరిస్థితి. దేవునికి దగ్గరుండి సేవచేసుకునే భాగ్యం కలిగించుకోవడం నిజంగా అదృష్టమే. అలాంటిది సరిగ్గా ఉత్సవాలకు ముందే ఆయన బదిలీ అనివార్యమైంది. గత ఏడాది జూన్ 16న ఇఒగా బాధ్యతలు చేపట్టిన శ్యామలరావు తనదైనశైలిలో దేవుని చెంత ప్రతి భక్తుడిలో సంతోషం చూసేలా పనిచేస్తానని, సామాన్య భక్తుడికి ఇబ్బంది లేకుండా సౌకర్యాలుకల్పిస్తానని, సిఎం విజన్ 2047కు తగ్గట్లు తిరుమలలో పాలన చేస్తానని చెప్పిన శ్యామలరావు అందుకు అవసరమైన కీలక చర్యలు తీసుకోవడంలో ఆయన సాహసం చేయలేకపోయారనేది ఉద్యోగవర్గాల్లో గుప్పుమంటోంది.

# హాకీ జట్టుకు సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరిగిన 2025 ఆసియా కప్‌లో ఛాంపియన్ నిలిచిన భారత పురుషుల హాకీ జట్టుకు ఏపీ సిఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోషల్ వేదికగా పోస్టు చేశారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ దక్షిణ కొరియాపై 4-1 తేడాతో విజయం సాధించి ఎనిమిది సంవత్సరాల తర్వాత భారత జట్టు టైటిల్‌ను తిరిగి పొందిందని పేర్కొన్నారు. ఈ విజయం భారత క్రీడలో గర్వం చదగ్గ మైలురాయి అని తెలిపారు. యువ ఆటగాళ్ల ధైర్యం, పట్టుదలను కొనియాడారు. మన ఆటగాళ్ళు భారతదేశ గొప్ప హాకీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం కొనసాగిస్తారని, ప్రపంచ వేదికపై మరిన్ని చిరస్మరణీయ ప్రదర్శనలను ఇవ్వాలని కోరారు. అదేవిధంగా భారత హాకీ జట్టు ఆసియా కప్2025లో చారిత్రక విజయం సాధించడం పట్ల జట్టు సభ్యులకు హృదయపూర్వక అభినందనలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తితో జట్టు సభ్యులు ముందుకు సాగాలని కోరారు. ఎనిమిదేళ్ల తర్వాత టైటిల్ సాధించి జాతిని గర్వపడేలా చేసిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

# సిపిఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం తీపికబురు

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** సీపీఎస్ ఉద్యోగులకు సర్కారు మొదటి విడత డీఏ బకాయిలను విడుదల చేసింది. డీఏ ఎరియర్స్ ఏపీ సెక్రటేరియట్ సీపీఎస్ ఉద్యోగులకు జమ అవుతున్నాయి. త్వరలోనే మిగిలిన సీపీఎస్ ఉద్యోగులందరికీ 90 బకాయిలు నగదుగా చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు ఆరు విడతలుగా ఈ మొత్తం చెల్లింపునకు నిర్ణయం తీసుకున్నారు ప్రస్తుతం ఒక్కో ఉద్యోగికి రూ.40వేలు నుంచి రూ.70వేల వరకు సోమవారం అకౌంట్లకు జమచేసింది. మిగిలిన వారికి 6విడతల్లో ఒక్కో ఉద్యోగికి రూ.2 లక్షల నుంచి రూ.4లక్షల వరకు బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. డీఏ బకాయిల విడుదలపట్ల ఏపీసచివాలయ సీపీఎస్ ఉద్యోగులసంఘం అధ్యక్ష,ఉపాధ్యక్షులు కోట్ల రాజేష్, నాపా ప్రసాద్‌లు హర్షం వ్యక్తంచేశారు. ఏపీ సచివాలయ సీపీఎస్ ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేసింది.

# ఎక్యూసిసి అనుబంధ కార్యక్రమాలకు కమిటీలు

**విజయవాడ.సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ (ఎక్యూసిసి) అనుబంధ కార్యక్రమాలకు అపెక్స్ కమిటీ, నిపుణుల కమిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. చెన్నై ఐఐటి డైరెక్టర్ వి.కామకోటి ఛైర్మన్‌గా 13 మంది ఈ రంగంలోని నిపుణులతో అపెక్స్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి సభ్య కార్యదర్శిగా ఐటిఇ అండ్ సి శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ వ్యవహరించ నున్నారు. తిరుపతి ఐఐటి డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ ఛైర్మన్‌గా మరో 12 మందితో నిపుణుల కమిటీని నియమించారు. ఈ కమిటీకి సభ్య కార్యదర్శిగా ఐటిఇ అండ్ సి శాఖ ప్రత్యేక కార్యదర్శి బి సుందర్ వ్యవహరించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మరోవైపు గ్లోబల్ కాపాబిలిటీ సెంటర్ (జిసిసి) సలహా మండలిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆదివారం మరో జిఓను ఐటిఇ అండ్ సికార్యదర్శి కాటంనేని భాస్కర్ విడుదల చేశారు. ఈసలహా మండలి ప్రతి మూడు నెలలకోసారి సమావేశమై జిసిసి విధానాల అమలుపై సమీక్షించడంతోపాటు,తన సిఫార్సులను ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన మరో 10 మందితో ఈ సలహా మండలిని నియమించారు.

# రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా హాసీం బేగ్

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా డాక్టర్ హాసీం బేగ్‌ను నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ మైనార్టీగా ఉన్న ప్రతి ఒక్కరికీ విద్య,ఉపాధి, ఆర్థికంగా ఎదగడానికి సమాన అవకాశాలు అందించడమే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలను అమలు చేస్తోందని,వీటి ద్వారా మైనార్టీ ప్రజలు స్వయం ఉపాధి పొందేందుకు,వ్యాపారం ప్రారంభించేందుకు, విద్యాభివృద్ధికి,పర్యటనలకు సహాయం అందిస్తోందన్నారు. వ్యాపారం ప్రారంభించాల నుకునే మైనార్టీలకు బ్యాంకు లోన్‌పై ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని,ఇది వారి స్వయం ఉపాధిని పెంచడంలో ఉపయోగపడుతుందన్నారు. విద్యలో



మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హాసీం బేగ్

ముందడుగు వేయాలనుకునే విద్యార్థు లకు స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీఎంబర్స్‌మెంట్, కోచింగ్ సదుపాయాలను ఈపథకాల ద్వారా అందిస్తారన్నారు. పవిత్ర స్థలాలకు వెళ్ళే వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి, వారి ధార్మిక ప్రయాణానికి తోడ్పడుతుందని,ఇటీవల హజ్ యాత్రకు వెళ్ళిన వారికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించిందన్నారు. యువతకు నైపుణ్య శిక్షణలు అందించి,ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని, మైనార్టీలు చిన్న,సూక్ష్మ వ్యాపారాలను ప్రారంభించి ఆదాయాన్ని పెంచుకునేందుకు తక్కువ వడ్డీకి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలందిస్తామన్నారు. మైనార్టీ సమాజానికి ప్రభుత్వంఅందిస్తున్న సహాయాలను సద్వినియోగం చేసుకొని విద్యలో,వ్యాపారంలో ముందడుగు వేసి సమాజ అభివృద్ధికి తోడ్పడదామని పిలుపునిచ్చారు. తనను డైరెక్టర్‌గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,రాష్ట్ర మంత్రి కొల్లురవీంద్ర,కొనకళ్ళ నారాయణ రావులకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణకు పోరాటం

## ఉమ్మడి చిత్తూరు జిల్లాప్రతినిధుల సమావేశం





**ప్రభాతవార్త ప్రతినిధి,పుంగనూరు సెప్టెంబరు 8:** ఆంధ్రప్రదేశ్‌లో వాల్మీకి, బోయ కులస్తులకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరించేంత వరకు పోరాటాలు కొనసాగించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ప్రారంభించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షుడు కనుమ కుంట సుకుమార్ బాబు స్పష్టం చేశారు. కమ ఉమ్మడి చిత్తూరు జిల్లాలకు చెందిన బోయ వాల్మీకి సంఘం కృతజ్ఞతలు సమావేశం ఆదివారం పట్టణంలోని బిఎంఎస్ క్లబ్ లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సుకుమార్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీలుగా పరిగణిసామని మాట చెప్పి తప్పినందువల్ల ఆ పార్టీకి బుద్ధి చెప్పామన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా ఎన్నికల సమయంలో వాల్మీకులను ఎస్టీలుగా పరిగణించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మాట ఇచ్చిందన్నారు. అయితే, రాష్ట్రంలో ఆర్థికపరమైన సమస్యల వల్ల కూటమి ప్రభుత్వానికి గడువు కేటాయించామన్నారు. దేశంలో వాల్మీకులను గిరిజనులుగా పరిగణించిన తొలి రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కు ప్రముఖ స్థానం ఉందన్నారు. గతంలో రాష్ట్రంలో వాల్మీకులను ఎస్టీలుగా పరిగణించారని, ఆ తరువాత రిజర్వేషన్ తొలగించారన్నారు. రెండు దశాబ్దాలు గా వాల్మీకుల రిజర్వేషన్లపై పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించలేదన్నారు. ఈ సమావేశంలో సీనియర్ వాల్మీకి సంఘ నాయకులు కుప్పం సురేష్, అద్దాల నాగరాజు, న్యాయవాది ఎల్. భాస్కర్‌లు మాట్లాడుతూ సమాజంలో అణగారిపోయిన వృత్తుల కుటుంబాలలో వాల్మీకుల దయనీయ పరిస్థితిపై భారత మానవ హక్కుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసిందని వివరించారు. డాక్టర్ సుబ్రహ్మణ్యం, మాడి శంకరప్ప, వి కోట జయ చంద్ర, రెంటకుంట్ల నరసింహులు, బొమ్మనపల్లి మునిస్వామి, కొలిమి శ్రీనివాసులు, టైలర్ శ్రీనివాసులు, పెద్ద పంజాని గంగప్ప, ఏ. కొత్తకోట చిన్న, కే. రెడ్డప్ప, సోమల శంకరప్ప, శ్రీనివాసులు, వెంకటస్వామి, వెంకటేష్ నేటిగుట్లపల్లి శ్రీనివాసులు, ఈడిగపల్లి నరేష్, బ్యాంకు రాజశేఖర్, రిటైర్డ్ టీచర్ రెడ్డప్పలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం తర్వాత తెరుచుకున్న ఆలయాలు

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రగ్రహణం తర్వాత ఏపీ.టీజీల్లోని వివిధ ఆలయాలు తెరుచుకున్నాయి. తిరుమలలో ఆలయ శుద్ధి,పుణ్యాహావచనం తర్వాత వేకువజామున 2.40 గంటలకు శ్రీవారి ఆలయ తలుపులు తెరిచారు. సుప్రభాత సేవను అర్చకులు ఏకాంతంగా నిర్వహించారు. తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. 18 కంపార్ట్‌మెంట్‌లలో భక్తులు వేచి ఉన్నారు. శ్రీశైలం మల్లన్న ఆలయంలో చంద్రగ్రహణం సంప్రోక్షణ పూజలు చేశారు. ఉదయం 5 గంటలకు మల్లన్న ఆలయ ద్వారాలను అధికారులు తెరిచారు. ఆలయ శుద్ధి తర్వాత అర్చకులు ప్రాత :కాల పూజలు నిర్వహించారు. ఉదయం 7.30 గంటల నుంచి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనాలు ప్రారంభమయ్యాయి. సింహాచలం దేవస్థానం శ్రీవరాహ లక్ష్మీనర్సింహ స్వామికి చంద్రగ్రహణం అనంతరం సంప్రోక్షణ పూర్తి చేశారు. ఉదయం 8 గంటల నుంచి భక్తులు దర్శనాలకు అనుమతినిచ్చారు. విశాఖ బురుజు పేట శ్రీకనక మహాలక్ష్మి ఆలయంలో సంప్రోక్షణ పూర్తి చేసి ఉదయం 9 గంటల నుంచి దర్శనాలకు అనుమతి నిచ్చారు. ఇక తెలంగ3ణాలో బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాల్లో కవాటోద్ఘాటనం గణపతి పూజ నిర్వహించారు. వేకువజామున నుంచి మహా సంప్రోక్షణ,ఆలయ శుద్ధి కార్యక్రమం చేశారు. అనంతరం సుప్రభాతం,విశేష అభిషక్రం,మహా నివేదన నీరాజనం,మహా మంత్రపుష్ప నిర్వహించారు. ఆలయంలో యథావిధిగా తిరిగి అక్షరాభ్యాసాలు,ఆర్జిత సేవలు ప్రారంభమయ్యాయి. యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని అధికారులు తెరిచారు. తెల్లవారు జామున 3.30 గంటలకు ఆలయాన్ని తెరిచి అర్చకులు సంప్రోక్షణ చేశారు. నిత్య కైంకర్యాలు నిర్వహించి యథావిధిగా స్వామివారి దర్శనానికి భక్తులకు అనుమతినిచ్చారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉదయం 8.30 గంటల నుంచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. సంప్రోక్షణ,పూజల తర్వాత అమ్మవారి దర్శనానికి వీలు కల్పించారు. చంద్రగ్రహణం ముగిసినందున భద్రాద్రి రామాలయం తలుపులు తెరుచుకున్నాయి. తెల్లవారుజామున 3 గంటలకు రామాలయం తలుపులు తెరుచుకున్నాయి. సుప్రభాత సేవ తర్వాత గోదావరి జలాలతో ఆలయాన్ని అర్చకులు శుద్ధి చేశారు. అనంతరం ప్రధానాలయంలో సీతారామ మూర్తులకు అభిషేకం చేశారు. స్వామివారి మహానివేదన తర్వాత ఉదయం 7.30 గంటల నుంచి భక్తులకు దర్శనానికి అనుమతి నిచ్చారు. ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో చంద్రగ్రహణం తర్వాత ఆలయం తలుపులు తెరుచుకున్నాయి.

చంద్రగ్రహణం కారణంగా ఆదివారం ఉదయం 11 గంటలకు ఆలయాన్ని మూసి వేశారు. సోమవారం తెల్లవారుజామున 5 గంటలకుస్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపారు.

# రాష్ట్రంలో గణనీయంగా తగ్గిన ప్రసూతి మరణాల రేటు

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోనే మాతృ మరణాల రేటు తక్కువగా నమోదైన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా నిలిచింది. కేంద్ర జనగణన విభాగం శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టం ద్వారా విడుదల చేసిన 2021-2023కి సంబంధించిన ప్రత్యేక బులిటెన్ ప్రకారం, ఆంధ్రప్రదేశ్, కేరళల్లో ఎంఎంఆర్ రేటు 30గా నమోదు అయింది.

ఇది దేశంలోనే అత్యల్పం. ఇది గమనించినప్పుడు రాష్ట్రంలో మాతృ మరణాలు గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గాయి. ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పోషణ్ అభియాన్, ఎనీమియా ముక్త్ భారత్ సురక్షిత్ మాతృత్వ్ ఆశ్వాసన్ జననీ సురక్ష యోజన జననీ శిశు సంరక్షణ కార్యక్రమం మాతృ మరణాల సర్వైలెన్స్ రివ్యూ సేఫ్ డెలివరీ క్యాలెండర్ వంటి కార్యక్రమాలను ఏపీలో ఆరోగ్యశాఖ అమలు చేసింది. ఈ చర్యల వల్ల రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలు బలోపేతం అయ్యాయి. వైద్యసిబ్బందికి శిక్షణ, గ్రామీణ స్థాయిలో అవగాహన, ఎమర్జెన్సీ రిఫరల్ సర్వీసులు కూడా మరణాల తగ్గుదలకు తోడ్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్ మాతృ మరణాల రేటులో కేరళతో సమానంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం రాష్ట్రానికి గర్వకారణం. అయితే, ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకుంటే రేటు మరింత తగ్గే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.

జాతీయ ఆరోగ్య మిషన్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు పథకాలు ఈ ఫలితానికి కారణమయ్యాయి. గర్భిణులకు నాణ్యమైన, నగదు రహిత ఆరోగ్య సేవలు అందించడం వల్ల మాతాశిశు మరణాల రేటు తగ్గింది. ఆంధ్రప్రదేశ్‌లో మాతృ మరణాల రేటు క్రమంగా తగ్గుతూ వస్తోంది.

2018-20లో 45, 2019-21లో 47, 2021 -23లో 30 ఈ తగ్గుదల రాష్ట్ర ఆరోగ్య రంగంలో తీసుకున్న చర్యలకు నిదర్శనం. ప్రసూతి సమయంలో తల్లి మరణించే అవకాశం కూడా రాష్ట్రాలవారీగా లెక్కించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళల్లో 0.05 శాతం మాత్రమే ఉంది. తెలంగాణలో 0.11శాతం, కర్ణాటకలో 0.12 శాతం. ఛత్తీస్‌గఢ్‌లో 0.37 శాతం. ఒడిశాలో 0.31 శాతంగా మహారాష్ట్రలో 0.06 శాతం గా ఉంది. ప్రతి వెయ్యి జననాలకు ప్రసూతి మరణాల రేటు కూడా రాష్ట్రాల వారీగా విశ్లేషించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రసూతి మరణాల రేటు 2గా నమోదయింది. కేరళలో ఇది 1 మాత్రమే. తెలంగాణలో 3, కర్ణాటకలో 3, తమిళనాడులో 2, ఒడిశాలో 9, ఛత్తీస్ గఢ్‌లో 10, మహారాష్ట్రలో 2గా ఉంది.

# కృష్ణాజిల్లాలో గుండెపోటుతో బాలిక మృతి

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** జ్వరంతో ఆస్పత్రిలో చేరిన ఓ బాలిక కార్డియాక్ అరెస్ట్‌తో మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే పామర్రు మండలం పెదమద్దాలికి చెందిన గుమ్మడి లావణ్య ఎనిమిదో తరగతి చదువుతోంది. జ్వరంతో భాధపడుతూ ఈ నెల 5న ఆస్పత్రిలో చేరింది. చికిత్స పొందుతున్న బాలిక సోమవారం గుండెపోటుకు గురై మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలిక మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# తిరుమల సమాచారం



## భక్తులకు ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు

### గరుడసేవరోజు అదనపు క్యూలైన్లపై తిరుపతి ఎస్పీ తనిఖీలు

**తిరుమల,సెప్టెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో 23వతేదీ నుండి మొదలుకానున్న ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఇబ్బందులు లేకుండా సాఫీగా ప్రవేశాలకు క్యూలైన్లు ఉండాలని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు సూచించారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రధానమైన గరుడసేవరోజు రాత్రి తిరుమలలో అదనపు క్యూలైన్లు ఏర్పాటు, భద్రత సిబ్బంది విధులు, ఏ గేట్‌ద్వారా ఏఏ క్యూలైన్లలోకి తీసుకునే విధంగా సూచనలు చేయాలన్నారు. ఏదైనా సమస్య వచ్చినపుడు తొందరగా భక్తులకు సేవలందించేలా బందోబస్తు సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. సోమవారం మధ్యాహ్నం తిరుమలలో తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, సిఐలు విజయకుమార్, రాముడు, ఎస్ఐలతో కలసి తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు వరాహస్వామి విశ్రాంతి గృహాలు ప్రాంతం, పాపవినాశనం మార్గం, శ్రీవారిసేవా సదన్‌లు, కృష్ణతేజ కూడలి వద్ద గేట్లను తనిఖీ చేశారు.

ఇక్కడ భక్తులను అనుమతించే విష యం, తిరిగి బయటకు పంపడం వంటివి సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఆలయ మాఢవీదుల్లోకి భక్తులను అనుమతించే సమయంలో తోపులాట లేకుండా చూడాల న్నారు. 24వతేదీ సిఎం చంద్రబాబు స్వామి వారికి పట్టువస్త్రాలు తీసుకువచ్చే సమయంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని, గ్యాలరీల్లోకిని భక్తులకు సేవలందించాలన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు

### గ్యాలరీల్లో సకల సదుపాయాలు: అదనపు ఇఒ



**తిరుమల,సెప్టెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి మరో ఇరవై రోజుల్లో ఆరంభంకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేయనున్న సామాన్య భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరూమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సమయంలో మాఢ వీధుల్లో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు జరుగు తోందని,భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు. ఉదయం,రాత్రి వాహనసేవల సమయంలో గ్యాలరీల్లో, మాఢవీధుల్లో వేచి ఉండే భక్తులకు నిరంతరాయంగా అన్ని విధాలా సదుపాయాలు ఉంటాయన్నారు. వైద్యసేవలు, మరుగుదొడ్లు, తాగునీరు. అన్నప్రసాదాలు, కాఫీ, పాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆలయ మాఢవీధుల్లో, ఆలయుం ముందు, వాహనమండపం ప్రాంతాల్లో ఆధ్యాత్మికతతో రంగవల్లులు తీర్చిదిద్దడం, బారికేడ్లు, గ్యాలరీలు ఏర్పాటు, వంటి పనులు పూర్తిదశకు చేరుకున్నాయి. మాఢవీధుల్లో భక్తులకు అసౌకర్యం లేకుండా మరింత ఏర్పాట్లుపై సూచనలు చేశారు. వాహనసేవలు జరిగే సమయంలో భక్తులు గ్యాలరీల్లోకి సులభంగా చేరుకునేలా, తిరిగి వెలుపలకు వెళ్ళేలా సూచికబోర్డులు ఏర్పాటుచేపట్టారు. భక్తుల రద్దీ నియంత్రణ, క్రమ బద్ధీకరణ ఎక్కడా హడావిడి లేకుండా సాఫీగా జరగాలని సూచించారు.

## శ్రీవారి దర్శనం ఆనందదాయకం: ప్రముఖులు

**తిరుమల,సెప్టెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే కష్టాలు తొలగిపోతాయని, అంతా ఆనందదాయకమని పలువురు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో కార్పొరేట్ ప్రతినిధి నీరారాడియా, చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్ ధీరజ్‌సేథ్‌లు కుటుంబంతో కలసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.





## సంప్రోక్షణతో యధావిధిగా గోవిందుని దర్శనాలు పునఃప్రారంభం



**తిరుమల,సెప్టెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** సంపూర్ణచంద్రగ్రహణం ముగియడంతో సోమవారం వేకువజామున 3గంటలకు ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆలయ తలుపులు తెరచి అర్చకులు శుద్ధి,సంప్రోక్షణచేశారు. వేకువజామున సుప్రభాతం, తోమాల,అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహించిన ఆలయ అధికారులు, అర్చకులు అనంతరం ఉదయం 7గంటలకు వైకుంఠమ్ క్యూలైన్లలోని భక్తులను ఆలయంలోనికి అనుమతించారు. యదావిధిగా ఉదయం నుండి స్వామివారి దర్శనానికి సామాన్యభక్తులకు అవకాశం కల్పించారు. ఆదివారం మధ్యాహ్నం 3.30గంటలకు మూతబడిన శ్రీవారి ఆలయంసోమవారం వేకువజామున 3గంటలకు తిరిగి తెరచుకుంది. పుణ్యాహవచనం,ఆలయ సంప్రోక్షణతో భక్తులకు దర్శనం కలిగింది. అన్నప్రసాద భవనం, లడ్డూవితరణ శాలను తెరిచి సేవలందించారు. సోమవారం సాయంత్రం వరకు 35వేలమంది భక్తులకు మహాలఘులో స్వామివారి దర్శనం చేయించారు. తిరుమలలో భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది.

## బ్రహ్మోత్సవ వైభవంకోసం ఏర్పాట్లు ముమ్మరం

**తిరుమల,సెప్టెంబరు 8 ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరులను కలియుగవైకుంఠంగా తీర్చిదిద్దే అలంకరణలు జోరుగా సాగుతున్నాయి. సరిగ్గా మరో 14రోజుల్లో తిరుమలలో మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయం పరిసరాలు సిద్ధమవుతున్నాయి. ఆలయ మాఢ వీధుల్లో ఇప్పటికే గ్యాలరీలు ఏర్పాట్లు జరిగాయి. ఆలయానికి ఎదురుగా వాహనమండపం వద్ద, ఆలయం ముందు రంగురంగుల రంగవల్లులను రంగులతో తీర్చిదిద్దుతున్నారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత వేడుకగా సాగే బ్రహ్మరధాన్ని మరమ్మతులు చేస్తున్నారు. సాక్షాత్తు భగవంతుడ్ని తమ భుజాలపై మోసే వాహనమోతదారులకు అవసరమైన తండ్లును సిద్ధంచేస్తున్నారు. చిన్నచిన్న మరమ్మతులతో వాటిని తీర్చిదిద్దుతున్నారు. తిరుమల ఆలయానికి ముఖ్యద్వారమైన రాంభగీచా అతిధిగృహాల ప్రాంతంలో సప్తలోకాలకు ప్రతీకగా విద్యుద్దీప తోరణాలను



ఏర్పాటుచేశారు. స్వర్ణరథమండపం భవనంపై సంకీర్తనాచార్యుల ప్రతిమల విద్యుద్దీపాల కటౌట్లు ఎంతో ఆకట్టుకునేలా చక్కగా తీర్చిదిద్దారు. ఇక తిరుమలేశుని ఆల యంపైభాగాన శంఖుచక్రనామాలకు ఇరువైపులా గజరాజులు స్వాగతం పలికే తీర్చిదిద్దిన విద్యు ద్దీపాలు మరింత ఆకట్టుకోనున్నాయి. ఇప్పటికే తిరుమలలో పూర్తిగా కలియుగ వైకుంఠంలో ఉన్నామనే అనుభూతి కలిగేలా ఏర్పాట్లుతో మార్చేశారు. తొమ్మిదిరోజులు దేవుని పండుగకు మాఢవీధులను సర్వాంగసుం దరంగా తీర్చిదిద్దారు.

ACHARYA N.G RANGA AGRICULTURAL UNIVERSITY
Administrative Office, Lam, Guntur-522034: Andhra Pradesh
PG DIPLOMA ADMISSIONS 2025-26
Notification No 001209/PG/A1/2025 Dated: 04.09.2025
Applications are invited for admission into the following PG Diploma Programmes for the Academic Year 2025-26
* Agri-inputs and Biologicals
* Post-Harvest Technology, Food Safety and Quality
Completed applications with enclosures and proof of online payment must reach The Registrar, ANGRAU, Administrative Office, Lam, Guntur-522034, Andhra Pradesh, on or before 03-10-2025 by 4:00 PM.
For application form, brochure, and updates, visit: www.angrau.ac.in
DIPR.No.4406 PP/CL/Advt/1/1/2022-23, Date: 08.09.2025 Sd/- REGISTRAR

వార్త

ప్రతి కష్టంలోనూ అవకాశాన్ని చూస్తాడు ఆశావాది,
ప్రతి అవకాశంలోనూ కష్టాన్నే
చూస్తాడు నిరాశావాది.

- షేక్స్పియర్

# 'కల్తీ'కి కాపలాదారులెవరు?

మా నవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటకంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలక పెద్దలు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడంలేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ,ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో నిమిత్తం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ, అదీ ఇదీ అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధాలున్నాయి.పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ విస్తరిస్తున్నది. అన్నిటికంటే ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రభుత్వరంగంలో నడుస్తున్న వసతిగృహాల్లోని విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నది. తినే ఆహారంలో వాడే వస్తువులు కల్తీ ఉండడంతో వాంతులు, విరేచనాలతో ఆస్పత్రులపాలవుతున్నారు. ఇందుకు బాధ్యులంటూ చిరు ఉద్యోగులపై ఏదో నామమాత్రపు చర్యలు తీసుకొని ఉన్నతాధికారులు చేతులు దులుపుకుంటున్నారు. రానురాను ఇది పెరిగిపోతుండడంతో అస్వస్థతపాలయ్యే విద్యార్థులసంఖ్య పెరిగిపోతున్నది. వాస్తవంగా కల్తీని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలుచేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు ఉన్నారు. కోట్లాది రూపాయల జీతభత్యాల రూపేణా తీసుకుంటున్నారు. కానీ కల్తీని నియంత్రించడం అటుంచి రోజురోజుకు పెరిగిపోతున్నది. కల్తీ భారత్‌లోనే కాదు. ప్రపంచవ్యాప్తంగా మానవ జీవనానికి సవాలుగా మారుతున్నా మనదేశంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇది మూడో కంటికి తెలియకుండా జరగడం లేదు. అన్నిటికంటే ముఖ్యంగా ఆహార కల్తీ పెరిగిపోతున్నది. కొందరు దళారులు, వ్యాపారులు లాభాల కోసం పప్పుదినుసులు, మసాలాలు వంటి నిత్యావసర సరుకుల్లో కల్తీ చేస్తున్నారు. హోటళ్లలో కల్తీ ఇష్టానుసారంగా చేస్తున్నారు. కల్తీ అడ్డుకట్ట ప్రమాణాల చట్టం 2006లో తీసుకువచ్చినా అమలు విషయంలో పట్టించుకునేవారే లేరు. అది ఎన్నో ప్రమాదాలను ఉద్దేశిస్తున్నది. భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికారిక సంస్థ (ఎఫ్‌ఎస్ఎస్ఎఐ) అమలు గూర్చి దాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు. మార్కెట్లో విక్రయించే ఆహార పదార్థాల తయారీకి ఎఫ్‌ఎస్ఎస్ఎఐ అనుమతి తప్పనిసరి. కానీ వ్యాపార సంస్థలేవీ ఈ అనుమతులు తీసుకోవడం లేదు.అలాగే ఎన్నో చట్టాలు కూడా అమలుకునోచుకోవడంలేదు. 1947 వంటనూనెల నియంత్రణ చట్టం, 1955 నిత్యవసర సరుకుల నియంత్రణ చట్టం, 1992 పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం లాంటివెన్నో అమలుకు నోచుకోవడం లేదనే చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా 1954నాటి ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని మరిచిపోయారనే చెప్పొచ్చు. ఇక్కడ, అక్కడ అని కాదు. దేశవ్యాప్తంగా కల్తీ విజృంభించిపోతున్నది. ఈ కల్తీ ద్వారా రకరకాల రుగ్మతలకు గురవుతున్నారు.ముఖ్యంగా గుండె, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మసంబంధిత సమస్యలు పెరిగిపోతున్నాయి. కల్తీ కాటుకు యేటా ప్రపంచ వ్యాప్తంగా డెబ్బైలక్షల మంది వరకు రకరకాల వ్యాధుల బారినపడుతున్నారు. అందులో పది లక్షల వరకు మరణిస్తున్నట్లు అనధికార అంచనాలు. అన్నిటికంటే బాధాకరంగా ఇలా మరణిసునతన్నవారిలో ముప్పైశాతానికి మందికి ఐదేళ్లలోపల ఉన్న బాలబాలికలే. ఇక పాలల్లో కల్తీ ఇటీవల బాగా పెరిగిపోయింది. డిమాండ్‌కు తగినట్లుగా ఉత్పత్తి లేకపోవడంతో ఆ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు రకరకాల మార్గాలతో కృత్రిమ పాలను తయారు చేస్తున్నారు.చక్కెర, ఉప్పు, గంజిపొడి,బియ్యం పిండి, యూరియా, గ్లూకోజ్, హైడ్రోజన్ పరాక్సైడ్, కాస్టిక్ సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీపాలను తయారు చేస్తున్నారు. ఈ కల్తీ పాలను తాగితే అజీర్తి సమస్యతలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుందని వైద్యనిపుణులే హెచ్చరిస్తున్నారు. రసాయనంతో కూడిన పాలను తీసుకుంటే కేన్సర్ వచ్చే అవకాశముందని డాక్టర్లే చెబుతున్నారు. ఈ పాలల్లో చిక్కదనం రవాలాని ఇటీవల కాలంలో ప్రొటీన్‌శాతాన్ని పెంచేదుకు ప్రమాదకరమైన రసాయనికాలు వాడుతున్నారు. ఇక క్రిమిసంహార మందులు పిచికారీ చేసినమేతను యధాతథంగా పశువులకు వేయడంతో దుష్ప్రభావాలకు కారణమవుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో గాలికుంటు లాంటి వ్యాధులు పశువులకు సోకినప్పుడు పాలు పితికకూడదు. అవేమీ పాటించడం లేదు. ఇలాంటి ఎన్నో కారణాలతో పాలు కల్తీ అయిపోతున్నాయి. ఈ పాల ద్వారా చేసే రకరకాల తీపి పదార్థాలు కూడా కలుషితమైపోతున్నాయి. భారతదేశానికి సంబంధించి ఎన్నోసందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకున్న పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. ఇంత పెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని చెప్పండంటూ గతంలో సుప్రీంకోర్టు నిలదీసింది.ఈ దురగాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీం కోర్టు ప్రశ్నించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు కల్తీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొత్త చట్టాల సంగతి దేవుడెరుగు. ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు కృషి చేయాలి.

కీర్తి కాంక్ష లేకుండా చేసేదేదో చక్కగా చేయడమే విజయానికి మూలం.



హరివంశ రాయ్ బచన్

గడిచిపోయిన కష్టాలను జ్ఞప్తికి తెచ్చుకో..అనుభవిస్తున్న సుఖాల తీయదనం పెరుగుతుంది.



సిసి కోల్టన్

# ప్రజావాక్కు



## పెరుగుతున్న డిజిటల్ మోసాలు

**ఇటీవలి** కాలంలో దేశవ్యాప్తంగా 'డిజిటల్ అరెస్ట్" మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పోలీసు అధికారుల పేర్లు, ప్రభుత్వ విభాగాల గుర్తింపులు వక్రీకరించి, సాధారణ ప్రజలను మభ్యపెట్టి, ఆన్‌లైన్‌లో బెదరింపులు, దొంగ దర్యాప్తులు చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. వీడియో కాల్స్‌లో యూనిఫాం ధరించిన వ్యక్తుల వాయిస్ మోడలింగ్ ఉపయోగించి ప్రజలను భయపెట్టడం, మీపై కేసు నమోదైంది అంటూ డబ్బు వసూలు చేయడం వంటి సంఘటనలు సామాన్యప్రజల ఆందోళనకు దారితీస్తున్నాయి. ఇలాంటి మోసాలకు ప్రజలు మోసపోవడానికి ప్రధానకారణం డిజిటల్ పరిజ్ఞానంలోపం,అలాగే పోలీసు లేదా ప్రభుత్వం పేరు వినగానే కలిగే భయం. కాబట్టి ప్రజలుఅప్రమత్తంగా ఉండడం అత్యంత అవసరం. పోలీసు వ్యవస్థ ఎప్పుడూ ఆన్‌లైన్ ద్వారా అరెస్టు చేయదని స్పష్టంగా గుర్తుంచుకోవాలి. ఏదైనా అనుమానాస్పద కాల్ లేదా సందేశం వస్తే వెంటనే హెల్ప్‌లైన్ లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## విద్యావ్యవస్థపై రాజకీయ నాటకం

**రాష్ట్రంలో** రాజకీయ నాయకుల పిల్లలు విదేశాలలో చదువుతారు. కానీ వీళ్లు మన ఎడ్యుకేషన్‌ని మారుస్తాం అని బూటకపు మాటలు చెప్తారు. మనం కూడా అదే నమ్ముతాము.ఎందుకని వాళ్ల పిల్లల్ని మన ప్రాంతంలోనే చదువుపించరు. అంటే విద్య వ్యవస్థను వారు మార్చరు అనే భావనతోనే కదా! ఎందుకని ఇన్ని విన్యాసాలు పదవుల కోసమేకదా ! పార్టీలకు అతీతంగా ఏ ఒక్క రాజకీయ నాయకులు ఎందుకు చేయడం లేదు.

- కె.సురేష్‌కుమార్, ఆరేపల్లి, భూపాలపల్లిజిల్లా

## అగ్ర రాజ్యంగా ఎదగాలి

**అతిపెద్ద** ప్రజాస్వామ్య దేశం భారత్ అభివృద్ధి చెంది అమెరికా అగ్రరాజ్యంగా ఎదగాలి. భారత దేశం అవినీతి, ఆధిపత్యం,అక్రమాలను విడనాడి ప్రజా ప్రతినిధులు స్వార్థ ప్రయోజనాలను మానుకుంటే అభివృద్ధి సాధ్య పడుతుంది. ప్రజా ప్రతినిధులు తమ నియోజక వర్గాల్లో సమస్యలను అధిగమించి, ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. అప్పుడే దేశం అగ్రరాజ్యంగా ఎదుగుతుంది.

- డి చాంద్ బాషా, కర్నూలు

## గ్రామీణ వైద్యులకు శిక్షణ అవసరం

**గ్రామీణ** ప్రాంతాల్లో నిరుపేద ప్రజలకు ప్రథమ చికిత్స చేస్తున్న ఆర్ఎంపి పిఎంపీల గ్రామీణ వైద్యులకు తెలంగాణ ప్రభుత్వం శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తించాలి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపి పిఎంపీలకు శిక్షణ తరగతులను నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసి తరగతులు సైతం ప్రారంభించారు. కోర్టు వివాదాల కారణంగా ఆగిపోయింది. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఎంపి పిఎంపీల సమస్యల పరిష్కారానికి సిద్ధం కావడం హర్షదాయకం.

-ముడితనపల్లి ప్రభాకర్, భూపాలపల్లి జిల్లా

## రసాయనం వద్దు సేంద్రియం ముద్దు

**కృత్రిమ** రసాయనాలను ఉపయోగించకుండా వ్యవసాయం వేల సంవత్సరాలుగా జరిగింది. కృత్రిమ ఎరువులు మొదట 19వ శతాబ్దం మధ్యలో అభివృద్ధి చేయబడ్డాయి. ఈ ప్రారంభ ఎరువులు చౌకగా,శక్తివంతంగా పెద్దమొత్తంలో రవాణా చేయడానికి సులభంగా ఉండేవి. 1940లలో రసాయన పురుగుమందులలో ఇలాంటి పురోగతులు సంభవించాయి , దీని వలన ఆ దశాబ్దం 'పురుగుమందుల యుగం'గా పిలువబడింది.ఈ కొత్త వ్యవసాయ పద్ధతులు, స్వల్పకాలంలో ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, నేల సంపీడనం, కోత, మొత్తం నేల సంతానోత్పత్తిలో క్షీణత వంటి తీవ్రమైన దీర్ఘకాలిక దుష్ప్రభావాలు ఉన్నాయి. అలాగే ఆహార సరఫరాలోకి విష రసాయనాలు ప్రవేశించడం గురించి ఆరోగ్య ఆందోళనలు కూడా ఉన్నాయి.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## భారత్‌పై అమెరికా కసి

**గాజా** మారణహోమం కొన్ని ఏళ్లుగా సాగుతుంది. అది ఫలితం లేని యుద్ధం కాక మరేమిటి? ఇందులో నేలరాలిన పౌరుల మేధస్సు ఎంత గొప్పగా ప్రపంచానికి ఉపయోగపడుతుందో ఈ ప్రపంచం మరిచిపోతోంది. అసలు ఉద్దేశం ఏమిటి మిడిల్ ఈస్ట్ దేశాలపైన ఆధిపత్యం కదా ఇప్పుడు మిడిల్ ఈస్ట్ దేశాలపైన అమెరికా కన్నుపడింది. అందుకే ఇలా చేస్తుంది. అయితే తన మాట చెల్లుబాటు కావాలె అని చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలితం ఇస్తున్నట్టు లేదు. ఎందుకని అమెరికా వంటి రాజ్యాధినేత ఫోన్‌ను కనీసం భారత ప్రధానమంత్రి ఎత్తడం లేదు అని వార్తలు వస్తున్న నేపథ్యంలో రష్యా నుండి ఇంధనం దిగుమతి చేసుకోవడం అమెరికాకు రుచించడం లేదు.

- భారత అవినాష్, జనగామ

**మనవి** **ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పర్యావరణ విధ్వంసంతో ప్రపంచానికే ప్రమాదం!

**అడవులను పారిశ్రామిక అభివృద్ధి కోసం కేటాయించడం జరిగిందని చెబుతూ కాంపెన్సేటరీ ఎఫారిస్టేషన్‌లో భాగంగా సదరు అడవుల స్థానంలో మామూలు భూముల్లో మళ్లీ ప్లాంటేషన్ చేబట్టడం ద్వారా అడవుల సంరక్షణ, పునరుద్ధరణతో పాటు దానికి తగిన నష్టపరిహారాన్ని చెల్లించడం తమ విధానంగా ప్రభుత్వం ప్రకటించిందే తప్ప ఆ వైపు అవసరమైన చర్యలు తీసుకున్న దాఖలాలు కనపడడం లేదు. పారిశ్రామిక రంగంతో పాటు ప్రజలు సైతం తమ ఉత్పత్తి విధానాలను, జీవన శైలిని పర్యావరణహితంగా మార్చుకుంటూ గ్లోబల్ వార్మింగ్‌ని నియంత్రించే అటవీరక్షణకు,తద్వారా పర్యావరణ పరిరక్షణకు కంకణబద్ధులై ఈ భూగోళాన్నిమానవ వాళితో పాటు సకల జీవ కోటి సుస్థిర మనుగడకు ఊపిరులూదుతారో లేదా మళ్లీ మళ్లీ ప్రకృతిని విధ్వంసం పాలు చేస్తూ దాని ప్రకోపానికి బలై సమిధలుగా మారిపోతారో రాబోయే కాలమే తేల్చిచెప్పాల్సి వుంది.**



డాక్టర్ నీలం సంపత్

ఈ సకల చరాచర ప్రపంచసృష్టి జరిగి అందులో భాగంగా ఏర్పడిన పంచ భూతాలలో ఒకటైన భూమిపై సహజ సిద్ధంగా ఏర్పడిన అడవులు భూగోళానికి ఊపిరితిత్తులుగా వ్యవహరించేవి. ఆ దట్టమైన అడవులే ఆరోగ్యకరమైన పర్యావరణసృష్టితో భూమిపై మానవ మనుగడతో పాటు కోట్ల సంఖ్యలో వున్న వివిధ వృక్ష, జంతు జీవ జాతుల ఆకలితో పాటు అవసరాలను తీరుస్తూ వాటి మనుగడతో పాటు సుస్థిర భవిష్యత్‌కు ప్రాణం పోస్తున్న వైనం బహిరంగ రహస్యమే. నాగరికత పేరుతో మానవాళి సృష్టిస్తున్న అనేక రకాల కాలుష్యాలను ఆహారంగా స్వీకరిస్తూ ప్రాణవాయువైన ఆక్సిజన్ ఉత్పత్తితో మానవ మనుగడకు ఊపిరులూదేవి. మరోవైపు దట్టమైన అడవుల రూపంలో గ్రీన్ కవర్ ఓజోన్ పొరను కాపాడే దుర్భేద్యమైన రక్షణ కవచంగా పనిచేస్తూ సూర్యుడి అతినీల లోహిత కిరణాల బారి నుండి మానవాళిని కాపాడేవి. తద్వార భూతాపం పెరగకుండా వుండి మంచు పర్వతాలను కరిగించేది కాదు. పరిపూర్ణ పర్యావరణ సంతులనంతో అకాల వర్షాలూ, అతి భారీ వర్షాలకు ఆస్కారమే లేకుండా ఋతుక్రమాన్ని అనుసరించి వానలు కురిసేవి. అదే క్రమంలో సహజ సిద్ధమైన అటవీ రక్షకులుగా జీవనాన్ని కొనసాగించే మూలవాసులు రకరకాల పళ్లూ, ఫలాలూ,తేనె, ఇప్పపువ్వుతో పాటు బంక, జిగురు లాంటి ఇతర అనేక రకాలైన కలపేతర ఫలసాయంతో తమ దైనందిన అవసరాలను తీర్చుకునే క్రమంలో అడవిని, దానితో పాటు అడవి మృగాలను సైతం కంటికి రెప్పలా కాపాడేవారు. మరోవైపు అడవికి రారాజుగా జీవించే పులి, చిరుత పులి తదితర మాంసాహార జంతువులు తమలో జనించే ఆకలిని తీర్చు కోవడం కోసం పెద్ద సంఖ్యలో శాఖాహార జంతువులను వేటాడుతూ ఆహారపు గొలుసును సజీవంగా వుంచడమే కాకుండా శాఖాహార జంతువుల బారి నుండి అడవులను కాపాడేవి. అదే విధంగా పులుల ఉనికి ఎంతో విలువైన కలప తదితర అటవీ సంపదను స్మగ్లర్ల బారి నుండి కాపాడానికి దోహదం చేసేదనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. నాగరికత పరిణామ క్రమంలో ఆ అడవి మధ్యలో ఖాళీ ప్రదేశాలు ఏర్పడినప్పుడు ఆ అడవులకు ఏమాత్రం నష్టం కలిగించకుండా పోడు సేద్యం ద్వారా జొన్నలనో, రాగులనో, నువ్వులనో, ఉలవలనో లేదా కూరగాయలనో పండించడం ద్వారా తమ కుటుంబాల అవసరాలను తీర్చుకునేవారు. ఔషధ మొక్కల ద్వారా సమాజంలో అనేక రకాల అనారోగ్యాలతో బాధపడే వారి ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడేవారు. ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న జనాభా, ఆధునిక నాగరికత, పట్టణీకరణపై మోజు, గృహోపకరణాల కోసం కలప వినియోగం పెరుగుతోంది.అటవీ చట్టాలలో లొసుగులు,పోడు సేద్యం నెపంతో గిరిజనేతరులచే విచ్చల విడిగా అడవుల నరికివేత, ఐక్యరాజ్య సమితి లాంటి అంతర్జాతీయ వేదికల ఒత్తిళ్లు వున్నా ప్రభుత్వాలకు పర్యావరణ పరిరక్షణ స్పృహ లోపిస్తుండడం బాధాకరం. అటవీభూముల్లో నిక్షిప్తమై వున్న బొగ్గు, బంగారం, రాగి, బాక్సైట్, మాంగనీస్, ఇనుము లాంటి అత్యంత విలువైన ఖనిజాలను త్రవ్వి తీయడం ద్వారా అనూహ్యమైన ఆర్థికాభివృద్ధిని సాధిస్తామనే ప్రభుత్వాల అనాలోచిత వైఖరి పర్యావరణ విధ్వంసానికి ప్రేరణగా మారుతోంది. ఆ ఖనిజాల తవ్వకాల కోసం అత్యంత ఆధునిక భారీ యంత్రాల లభ్యతతో పాటు, వాటిని చేరవేయడానికే కాదు, వాటితో పాటు పెద్ద సంఖ్యలో కూలీలను,సాంకేతిక నిపుణులను చేర్చడానికి అవసరమైన రోడ్డు,రైలు రవాణా సదుపాయాల కల్పన, విద్యుచ్ఛక్తి లైన్లను ఏర్పాటు చేయడం లాంటి పనుల కోసం అడవులను విచక్షణా రహితంగా నరికివేస్తున్న వైనం నిస్సందేహంగా పర్యావరణ ప్రేమికులకు ఆందోళన కలిగిస్తోంది.



ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 17 సుస్థిరతతో కూడిన అభివృద్ధి లక్ష్యాలలో ఒకటి కన్నా ఎక్కువ లక్ష్యాలు వివిధ రకాల కాలుష్యాల బారి నుండి ఈ భూగోళాన్ని కాపాడుతూ దానిని సురక్షితంగా వుంచుతూ తద్వారా దానిపై ఆధారపడి జీవించే మానవాళితో పాటు సకల జీవకోటి మనుగడ సాధ్యమౌతుందని తెలిసినా అమెరికాతో పాటు దక్షిణ యూరోప్‌లోని స్పెయిన్, పోర్చుగల్,ఫ్రాన్స్ లాంటి అనేక ప్రపంచ దేశాలతో పాటు మన దేశం కూడా పర్యావరణ పరిరక్షణ పట్ల తన నిబద్ధతను ప్రదర్శించని నేపథ్యంలో భూతాపం అంచనాలకు మించి పెరుగుతోందనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. గతంలో పర్యావరణ పరిరక్షణ కోసం రూపొందించిన చట్టాలను అమలుపరచడంలో అప్పడప్పుడు ఎంతో కొంత ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం కనపడేది. కాని ప్రస్తుతం సదరు చట్టాలను సవరించడం ద్వారా అవసరమైన లొసుగులను సృష్టించి విచ్చలవిడి పర్యావరణ విధ్వంసానికి తెరదీస్తుండడం దురదృష్టకరమేననే పర్యావరణ శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది.పారిశ్రామిక అభివృద్ధి కోసం సత్వర అభివృద్ధి నమూనా పేరుతో ప్రభుత్వాలు రిజర్వ్ అడవులను సైతం వదిలిపెట్టకుండా ఊచకోతకు పూనుకుంటున్న వైనంపట్ల సాక్షాత్తూ మన దేశ సర్వోన్నత న్యాయస్థానం మానవాళితో పాటు సకల జీవజాతుల మనుగడకు ఊపిరులూదుతున్న అడవులను పూర్తిగా నిర్మూలిస్తారా?అంటూ ప్రభుత్వాలను నిలదీయడం పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందని చెప్పక తప్పదు.నిజానికి ఓ వైపు ప్రపంచ గమనాన్ని మారుస్తున్న పారిశ్రామికీకరణ, ఆటోమొబైల్ పరిశ్రమ విస్తృతితో కోట్లాది వాహనాలు విడుదల చేసే కార్బన్ డై ఆక్సైడ్, శీతలీకరణ యంత్రాలు విడుదల చేస్తున్న క్లోరోఫ్లోరో విషవాయువులు,శిలాజ ఇంధన వనరుల వినియోగం పెచ్చు మీరుతుండడం, అడవులను దహించి వేస్తున్న కార్చిచ్చుల ఉధృతి తోడుగా గ్రీన్‌హౌస్ వాయువులు పర్యావరణానికి హానికలిగిస్తున్న పాలనా విధానాలు, ప్రజల జీవన శైలి ఫలితంగా ఓజోన్ పొరకురంధ్రం పడడం ద్వారా 2000 సంవత్సరంలో 0.69 డిగ్రీ సెల్సియస్‌గా వున్న భూతాపం ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతూ నేటికది 1.3 సెల్సియస్‌కి చేరుకోవడం ద్వారా ప్రపంచ సగటుయైన 1.55కి చేరువలోకి వెళ్ళడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఓ వైపు ప్యారిస్ ఒప్పందం మేరకు 2030 వరకు ఐక్యరాజ్య సమితి నిర్దేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ ద్వారా భూతాపాన్ని 1.5 డిగ్రీ సెల్సియస్ మేరకే నియంత్రిస్తామని ఊదర గొడుతున్న ప్రభుత్వాలే గత పదేళ్ల కాలంలో సదరు పర్యావరణానికి గుండెకాయ లాంటి దట్టమైన అడవులను నరికివేయడానికి ఉత్తర్వులనిస్తున్న వైనంతో ఈ శతాబ్దాంతానికి భూతాపం మూడు రెట్లు పెరిగే ప్రమాద ముందనే పర్యావరణ శాస్త్రవేత్తల అంచనా ఆందోళన కలిగిస్తోంది.ఈ నేపథ్యంలో ఇటీవల సాక్షాత్తూ భారత పార్లమెంట్‌లో ఓ విపక్ష పార్లమెంట్ సభ్యుడు పర్యావరణ పరిరక్షణపై అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యావరణ,అటవీశాఖ మంత్రి వర్యులు ఇచ్చిన జవాబులో భాగంగా 2014 నుండి 2024వరకు దేశవ్యాప్తంగా తమ ప్రభుత్వం చేపట్టిననూతన అభివృద్ధి నమూనలో భాగంగా అటవేతర కార్యక్రమాల నిర్వహణ కోసం 1.7 లక్షల హెక్టార్ల అటవీ భూములను అనగా క్లియర్ చేయగా అందులో గనులు, క్వారీల కోసం 401 చ.కి.మీ,హైడల్,ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం 401 చ.కి.మీ విస్తీర్ణతలో వున్న అడవులను పారిశ్రామిక అభివృద్ధి కోసం కేటాయించ డం జరిగిందని చెబుతూ కాంపెన్సేటరీ ఎఫారిస్టేషన్‌లో భాగంగా సదరు అడవుల స్థానంలో మామూలు భూముల్లో మళ్లీ ప్లాంటేషన్ చేబట్టడం ద్వారా అడవుల సంరక్షణ, పున రుద్ధరణతో పాటు దానికి తగిన నష్టపరిహారాన్ని చెల్లించడం తమ విధానంగా ప్రభుత్వం ప్రకటించిందే తప్ప ఆవైపు అవసరమైన చర్యలు తీసుకున్న దాఖలాలు కనపడడంలేదు. గ్లోబల్ వార్మింగ్‌కు సింహభాగం తామే కారకంగా మారు తున్న అమెరికా, చైనా, రష్యా తదితర అభివృద్ధి చెందిన దేశాలు దాని మూలంగా పెద్ద మొత్తంలో నష్టపోతున్న అభివృద్ధి చెందుతున్న, వెనుకబడిన దేశాలకు నష్ట పూర్తిని సమకూర్చడంలో తోడ్పాటు నందించాల్సి ఉంది. పారిశ్రామిక రంగంతోపాటు ప్రజలుసైతం తమ ఉత్పత్తి విధానాలను, జీవన శైలిని పర్యావరణహితంగా మార్చుకుం టూ గ్లోబల్ వార్మింగ్‌ని నియంత్రించే అటవీ రక్షణకు,తద్వారా పర్యావరణ పరిరక్షణకు కంకణబద్ధులై ఈ భూగోళాన్నిమానవ వాళితో పాటు సకల జీవ కోటి సుస్థిర మనుగడకు ఊపిరు లూదుతారో లేదా మళ్లీ మళ్లీ ప్రకృతిని విధ్వంసం పాలు చేస్తూ దాని ప్రకోపానికి బలై సమిధలుగా మారిపోతారో రాబోయే కాలమే తేల్చి చెప్పాల్సి వుంది. ●

# సుంకాలెన్ని ఉన్నా ఆర్థిక వ్యవస్థ మెరుగే!

ఇస్కా రాజేష్ బాబు

భా రత ఆర్థిక వ్యవస్థ తన బలాన్ని మరోసారి రుజువు చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల మధ్య, భారతదేశం 2025-26 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన జీడీపీ వృద్ధిని నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో 7.8 శాతం ఆర్థిక వృద్ధి రేటును సాధించింది. ఇది నిజంగా గొప్ప విషయం. గత సంవత్సరం ఇదే సమయంలో 6.5 శాతం ఉన్న వృద్ధి రేటుతో పోలిస్తే ఈసారి అంచనాలు మించిపోయామని చెప్పవచ్చు. ఈ గణాంకాలను నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ విడుదల చేసింది. ప్రపంచ ఆర్థిక సవాళ్ల నడుమ ఈ వృద్ధి నమోదు కావడం విశేషం. మొత్తానికి మన భారత ఆర్థిక వ్యవస్థ మళ్లీ సత్తా చాటింది. వృద్ధి రేటు అనలిస్ట్‌లు,రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 6.5 శాతం కంటే ఎక్కువగా ఉంది. దీని ద్వారా ఇండియా ఆర్థిక వ్యవస్థలో పట్టు పెంచుకుందన్న విషయం స్పష్టమవుతుంది. సేవల రంగం, మానుఫాక్చరింగ్ రంగం బలంగా పనిచేయడం వృద్ధికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. రియల్ జీడీపీ అంటే ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత వచ్చే నిజమైన ఆర్థిక వృద్ధి. ఇది రూ.47.89 లక్షల కోట్లకు పెరిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ. 44.42 లక్షల కోట్లు ఉండేది. అదే సమయంలో నామమాత్రపు జీడీపీ (ద్రవ్యోల్బణంతో కలిపిన మొత్తం విలువ) రూ.86.05లక్షల కోట్లకు చేరింది. గతేడాది ఇదే సమయంలో రూ. 79.08 లక్షల కోట్లుగా ఉంది. వ్యవసాయ రంగం 3.7 శాతం వృద్ధిని సాధించింది. ఇది గతేడాది ఇదే కాలంలో 1.5శాతం మాత్రమే ఉంది. గత వృద్ధితో పోలిస్తే ఇది చాలా గొప్ప అభివృద్ధి అని చెప్పవచ్చు. మంచి పంటల దిగుబడి, వర్షాల ప్రభావం, గ్రామీణ ఆదాయం పెరగడం వల్ల వ్యవసాయ వృద్ధి పెరిగినట్లు తెలుస్తోంది. మాన్యుఫాక్చరింగ్ రంగం



కూడా బాగానే పనిచేసింది. 7.7శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది గత సంవత్సరం త్రైమాసికంలో 7.6 శాతం ఉండేది. ఈ మార్పు తక్కువైనా, స్టేబుల్ ప్రొడక్షన్‌కి ఇది సంకేతంగా చెప్పుకోవచ్చు. సేవల రంగం ముఖ్యంగా ఫైనాన్స్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి విభాగాలు ఈ త్రైమాసిక వృద్ధిలో కీలక పాత్ర పోషించాయి. పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పెరగడం, టెక్నాలజీ సేవలు విస్తరించడం వల్ల ఈ రంగం చురుగ్గా కొనసాగుతోంది. ఇండియా ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది. చైనా ఈ కాలంలో కేవలం 5.2 శాతం మాత్రమే వృద్ధి సాధించింది. ఇదే సమయంలో ఇండియా 7.8 శాతం వృద్ధితో ముందుంది. ప్రైవేట్ తుది వినియోగం 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 7.0వృద్ధి రేటును సాధించింది, గత సంవత్సరంలో ఇదే 8.3 శాతంగా ఉంది. వివిధ రంగాల వృద్ధిని పరిశీలిస్తే, వ్యవసాయం,అనుబంధ రంగాల వృద్ధి రేటు 3.7 శాతంగా ఉంది. తయారీ రంగం వృద్ధి రేటు 7.6 శాతం నుండి 7.7శాతంకి పెరిగింది. వాణిజ్యం, రవాణా, కమ్యూనికేషన్ సేవల వృద్ధి 5.4 శాతం నుండి 8.6 శాతంకి వేగవంతమైంది. ఆర్థిక రంగం,రియల్ ఎస్టేట్ వృద్ధి రేటు 6.6 శాతం నుండి 9.5శాతానికి పెరిగి, ఈ రంగాలలో శక్తివంతమైన వృద్ధి సూచిస్తోంది. మైనింగ్ రంగం గత సంవత్సరం 6.6 శాతం వృద్ధిరేటుతో పోలిస్తే ఇప్పుడు 3.1 శాతానికి తగ్గింది. విద్యుత్, గ్యాస్, ఇతర యుటిలిటీ సేవల వృద్ధి కూడా 10.2శాతం నుండి 0.5 శాతానికి తగ్గింది. ఇది ఈ రంగాల్లో కొంత నిష్పత్తి తగ్గింపును చూపిస్తుంది. అంతర్జాతీయ స్థాయిలో, ఐఎంఎఫ్ నివేదిక ప్రకా రం రాబోయే సంవత్సరాల్లో భారత ఆర్థిక వ్యవస్థ జర్మనీని దాటుకుని, మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారగలదని భావిస్తోంది. అమెరికా యుఎస్ సుంకాలు ఉన్నప్పటికీ 2028 నాటికి పర్చేసింగ్ పవర్ పారిటీ పరంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ యుఎస్‌ను కూడా అధిగమించగలదని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ●

# ఐదవ షెడ్యూల్ హననం రాజ్యాంగ విరుద్ధం

గుమ్మడి లక్ష్మీనారాయణ

త్వ రలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకున్న గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతాల్లో సర్పంచ్ పదవులకు తమకూ పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. ఏజెన్సీలో 10 శాతం గిరిజనులు కూడా లేని కొన్ని గ్రామ పంచాయతీల పరిధిలో వందశాతం రిజర్వేషన్ ఇవ్వడాన్ని రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15ద్వారా సవాల్ చేశారు. దీనికి అసంబద్ధమైన జీవో నెంబర్ 03 సుప్రీంకోర్టు తీర్పును కూడా జత చేశారు. దాన్ని రాష్ట్ర హైకోర్టు తిరస్కరించింది. దీని ద్వారా రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ శాసన తీర్మాణాన్ని కోర్టులు జోక్యం చేసుకోవడం తగదు అనే విషయం స్పష్టం అయింది. 2018 తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఎం.పి.టి.సి, జెడ్.పి.టి.సి రిజర్వేషన్స్ కూడా రొటేషన్ పద్ధతిని అమలు చేయడం కూడా రాజ్యాంగ విరుద్ధమే. ఆదివాసీల రక్షణ కొరకు ఏర్పాటు చేయబడిన రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్ల ప్రత్యేక పరిధిని, గిరిజన హక్కులను కలిగి ఉన్నాయి. అయితే స్వాతంత్ర్యం సిద్ధించి 78 సంవత్సరాల గడచినా ఇక్కడ ఉన్న హక్కులను, చట్టాలను, జీవోలను పకడ్బందీగా అమలు చేసిన దాఖలాలు లేవు. అంటే పేరుకే రాజ్యాంగం గాని అమలు మాత్రం శూన్యం! తెలంగాణ ఏజెన్సీ ఏరియాలో ఏ ప్రభుత్వ శాఖ అయినా గాని పెసా,1/70చట్టానికిలోబడి పని చేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ గిరిజన చట్టాలపై అవగాహన లేని అధికారులు, రాజకీయ నాయకుల వల్ల హక్కుల హననం జరుగుతోంది. గిరిజన రాజకీయ నాయకులు కూడా ఏజెన్సీ ప్రాంతాల్లో ఓట్లే ప్రధాన అంశంగా పనిచేయడంతో ఐదో షెడ్యూల్ పరిధిలోని చట్టాలు జీవోలు చాలా కాలం నుండి వివక్షకు గురవుతున్నాయి. దీనిలోభాగం గానే అటు ప్రభుత్వాలు, ఇటు వలస వచ్చిన గిరిజనేతర, మైదాన గిరిజనులు సామాజిక అంతరాలకు తెరలేపుతూ ఆదిమ గిరిజనుల హక్కులను కాలరాస్తున్నటువంటి సంద ర్భాలు అత్యధికంగా కనపడుతున్నాం. తెలంగాణ ఏర్పడ్డాక గిరిజనుల పరిస్థితి పెనం మీద నుంచి



పోయిలో పడ్డ చందంగా మారింది. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గిరిజనులను ఒక ప్రత్యేక భూభాగంగా గుర్తించకుండా కొత్త జిల్లాల పేరుతో వారు చెట్టుకొకరు పుట్టుకొకరుగా విభజించబడ్డారు. ఐదవ షెడ్యూల్ భూభాగాన్ని పరిగణిలోకి తీసుకోకుండా రాజ్యాంగ విలువలకు కట్టుబడకుండా అటు పోలవరం ముంపు, కవ్వాల టైగర్ జోన్, తుపాకుల గూడెం బ్యారేజ్, నల్లమల గనుల వేట వంటివి షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల లో ఏర్పాటు చేయడమే కాకుండా వారి భూభాగంలో పెసా కమిటీ ప్రాతినిధ్యం లేకుండా ఆదివాసీలను నిర్వాసితులను చేసిన సందర్భాలు అరుదు. పదేండ్ల పాలనలో నష్టపోయిన ఆదివాసులు ఈసారి ఎన్నికలలో ఐదవ షెడ్యూల్ తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలను గెలిపించుకున్నారు. కారణం ఇంద్రవెల్లి భారీ బహిరంగ సభతో వారి హక్కులకు రక్షణ కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన దరిమిళా ఆదివాసులు ఈప్రాంతాల నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించుకోవడం జరిగింది. కానీ ఇచ్చిన మాటలు కార్యరూపం దాల్చకుండా పోరాటమే ఆదివాసులకు శరణ్యమవుతోంది. ప్రజాక్షేత్రంలో నిలబడి గెలిచిన మంత్రిపై ఆదివాసులు గంపెడు ఆశలతో ఎదురు చూస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఆదివాసుల పెసా చట్టాన్ని 1/70 చట్టాన్ని అమలు చేయమని అడుగుతున్నారు. ఇప్పుడిప్పుడే ఏజెన్సీలో రోడ్లు, భవనాల సమస్యలు తీరుతున్నాయి. పోడు భూముల సమస్యలు కాస్త మెరు గుపడుతున్నాయి. కాని 'ధరణి' ఆదివాసీ భూముల్ని దగా చేసింది కాగా 'భూమాత' ధోరణి చూస్తే ధరణిని పోలి ఉంది. సాదా బైనామాలతో ఆదివాసీల భూములు వారి ప్రమేయం లేకుండా గిరిజనేతరుల పాలవ్వకుండా ప్రభుత్వం రక్షణ కల్పించాలి. ఐటిడిఏలలో విద్యాశాఖ ఇంజనీరింగ్ శాఖ లు తప్ప మిగతా శాఖలు పనిచేయడం లేదనేవదంతులు విన్పిస్తున్నాయి. ఐటిడిఏ వ్యవస్థక్రింద ఏమి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయో తెలియాలంటే పాలక మండలి సమావేశాలు తరుచుగా జరగాలి. గిరిజన సలహా మండలి (టిఏసి) కమిటీ ఏర్పాటుచేసి దాని విధివిధానాలు రూపొందిస్తే ఆదివాసి ప్రజలకు న్యాయం జరుగుతుంది.ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే జీవో 49ను రద్దు చేయాలి. ఆదివాసుల మీద అటవీశాఖ అధికారులవిచక్షణారహితమైన దాడులకు చరమగీతం పాడాలి. గిరిజన ప్రాంతాల్లో మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులను నిరోధించాలి. గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానికులకు వందశాతం ఉద్యోగాలు కల్పించే జీవో నెంబర్ 03ను పునరుద్ధరించేలా ప్రభుత్వం చొరవ చూపాలి. ●

9-9Pg5.qxd:9-9Pg5.qxd 1/1/02 6:15 AM Page 1



# అమెరికాకు మిత్రుడైనా భారత్‌కు శత్రువే!



## ప్రధానిమోడీపై ఎఐసిసి చీఫ్ ఖర్గే విసుర్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** భారత ప్రధాని నరేంద్ర మోడీ మన దేశానికి శత్రువంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. అమెరికా సుంకాల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మోడీ మళ్లీ స్నేహితులను కావొచ్చని వ్యాఖ్యానించారు. మోడీ, ట్రంప్ పరస్పరం ఓట్లు కోరినందున ఒకరికొకరు మంచిగా ఉండవచ్చని అన్నారు. ఈ మేరకు కర్ణాటకలోని కలబురిగిలో పలు వ్యాఖ్యలు చేశారు. మోడీ ట్రంప్ పొత్తు భారతదేశం ఖర్చుతో వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు. మీరు మీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకోండి. కానీ దేశ ప్రజలనురక్షించండి. ఎందుకంటే దేశం ముందు. మీస్నేహం ద్వితీయంఅని ఆయననొక్కి చెప్పారు. భారతదేశం దశాబ్దాలుగా తటస్థత, అలీన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోందని, అది ఆ మార్గంలోనే కొనసాగాలని ప్రధానమంత్రిని ఖర్గే కోరారు. సవరించిన జిఎస్టీ రేట్లపై, పేదలకు ప్రయోజనం చేకూర్చే ఏ చర్యనైనా కాంగ్రెస్ స్వాగతిస్తుందని ఖర్గే అన్నారు. కానీ బిజెపి ప్రభుత్వం సంవత్సరాలుగా ప్రజలను హింసిస్తోందని ఆరోపించారు. మేం ఆ అంశాన్ని ఎనిమిదేళ్ల క్రితం లేవనెత్తాం. రెండు శ్లాబులు ఉంటే అది పేద ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని మేం చెప్పాం. కానీ వారు నాలుగు నుంచి ఐదు శ్లాబులను ప్రవేశపెట్టి ప్రజలను దోచుకున్నారు. ఎన్నికలు సమీపించిన తర్వాత కొన్ని ఇబ్బందులను ఎదుర్కొని జిఎస్టీ శ్లాబులను సవరించారని ఆయన పేర్కొన్నారు. చైనా చొరబాటు సమయంలో ఎవరూ భారత భూభాగంలోకి ప్రవేశించలేదని మోడీ గతంలో చేసిన వాదనను కూడా ఖర్గే ప్రస్తావించారు. ఇప్పుడు మోడీ స్వయంగా చైనాలోకి ప్రవేశించారని ఎద్దేవా చేశారు. జాతీయ ప్రయోజన సమస్యలపై ప్రతిపక్షాలు ఐక్యంగా ఉన్నప్పటికీ, మోడీమద్దతును దుర్వినియోగం చేయడానికి అది అనుమతించదని తేల్చిచెప్పారు కాంగ్రెస్అధ్యక్షుడు. దేశం విషయానికి వస్తే మేం ఒక్కటే. అందులో ఎటువంటి సందేహంలేదు. కానీ మేం మీకు మద్దతు ఇస్తున్నందున, మీరు ఏదైనా ఏకపక్షంగా చేయాలని దాని అర్థం కాదు. మేం దీన్ని నమ్మం అని ఆయన అన్నారు. ట్రంప్‌తో బహిరంగంగా పొత్తు పెట్టుకోవడంద్వారా భారత్‌అంతర్జాతీయ ఖ్యాతిని మోడీదెబ్బతీశారని ఖర్గే ఆరోపించారు. ఆయన భారత్ స్థానాన్ని పాడు చేశారని ఆరోపించారు. బీహార్‌లో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ హైలైట్ చేయాలని యోచిస్తున్న అంశాలను ఖర్గే వెల్లడించారు. మాకు చాలా సమస్యలు ఉన్నాయి. నిరుద్యోగం, శాంతిభద్రతలు, మహిళలపై లైంగిక దాడులు, దళితులు వెనుకబడిన తరగతులకు స్కాలర్‌షిప్‌లు అందడం లేదు. రైతులకు ఎరువులు అందడం లేదు. ఓట్ల చోరీ అంశం కూడా మా ప్రధాన ఎజెండా అని కాంగ్రెస్ అధ్యక్షుడు తెలిపారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాలెట్ పేపర్లను ఉపయోగించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనినిర్ణయించడం మంచిదేనని తెలిపారు. మేం దీనిని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో దీనిని ప్రవేశపెట్టింది.



## సోషల్ మీడియా నిషేధంపై నేపాల్‌లో తీవ్ర ఆందోళనలు

### ఇరవై మంది మృతి

**కఠ్మాండూ, సెప్టెంబరు 8:** నేపాల్‌లో సోషల్ మీడియాపై నిషేధం హింసకు దారి తీసింది. సోమవారం కెపి శర్మఓలీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 20మంది ప్రాణాలుకోల్పోగా.. 300 మందికి పైగా గాయపడ్డారు. ఆందోళనకారులు నేపాల్ పార్ల మెంట్ వద్ద దూసుకొస్తున్న క్రమంలో భద్రతా దళాలతో ఘర్షణ జరిగింది. దీంతో కాల్పులు జరిపి ఆందోళనకారులను అదుపు చేయాల్సి వచ్చింది. వేలమంది యువతతో కఠ్మాండూ జనసముద్రంగా మారిపోయింది. పోలీసులు ప్రకటించిన నిషేధిత జోన్లను కూడా వారు లెక్కచేయలేదు. గడువులోపల కమ్యూనికేషన్లు, సమాచార సాంకేతిక శాఖ వద్ద రిజిస్టర్ కానందుకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, యూట్యూబ్, ఎక్స్, రెడిట్, లింక్డిన్ వంటి సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం గత గురువారం నిషేధం విధించింది. ఈ మాధ్యమాలు ఆగస్టు 28 నుంచి ఏడురోజుల్లోగా రిజిస్టర్ కావాల్సి ఉంది. ఈ గడువు బుధవారం రాత్రి తీరిపోయినా అవి రిజిస్టర్ కాలేదు. టిక్‌టాక్, వైబర్, విట్క్, నింబజ్, పోపో లైవ్ మాత్రం రిజిస్టర్ అయ్యాయి. టెలిగ్రామ్, గ్లోబల్ డైరీలు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేశాయి. వాటికి ఆమోదం తెలిపే ప్రక్రియ నడుస్తోంది. ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వ నిషేధం వల్ల చదువు కోసమో, సంపాదన కోసమో విదేశాల్లో ఉంటున్న 70 లక్షల మంది నేపాలీ యువత స్వదేశంలో కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో సంభాషించే అవకాశం కోల్పోతారు. ప్రభుత్వ నిషేధం భావప్రటక, పత్రికా స్వేచ్ఛకు భంగకరమనీ, రాజ్యాంగ భరోసా ఇచ్చిన సమాచార హక్కునూ కాలరాస్తోందని నేపాల్ పాత్రికేయుల సమాఖ్య విమర్శించింది.



## రష్యాపై రెండోదశ ఆంక్షలు విధించేందుకు మేం రెడీ

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబరు 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యాకు వ్యతిరేకంగా రెండోదశ ఆంక్షలు విధించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. క్రెమ్లిన్ నుంచి చమురు కొనుగోలు చేసే భారత్ సహా ఇతర దేశాలపై రెండో దశ ఆంక్షల ప్రభావం పడనున్నట్లు వెల్లడించారు. ఉక్రెయిన్‌పై రష్యా నిన్న భీకర దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో కీవ్‌లోని కీలకమైన ప్రభుత్వ సముదాయాన్ని మాస్కో దళాలు ధ్వంసం చేశాయి. ఈ దాడి తర్వాత ట్రంప్ నుంచి రెండో దశ ఆంక్షల ప్రకటన వెలువడింది. రష్యా దాడి నేపథ్యంలో వైట్‌హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలో విలేకరులు ట్రంప్‌కు పలు పశ్నలు సంధించారు. రష్యా లేదా చమురు కొనుగోలు చేసే దేశాలపై చర్యలు తీసుకుంటారా అని అధ్యక్షుడిని ప్రశ్నించారు. దీనికి 'అవును, అందుకు సిద్ధంగా ఉన్నాం' అంటూ ట్రంప్ సమాధానమిచ్చారు. యుద్ధం ఆపి, ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు వచ్చేలా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై ఒత్తిడి తెచ్చే వ్యూహంలో భాగంగా, ఆ దేశం నుంచి చమురును దిగుమతి చేసుకుంటున్న దేశాలపై మరోసారి సుంకాలతో పాటు ఆంక్షలను విధించాలని వాషింగ్టన్, దాని యూరోపియన్ మిత్ర దేశాలు యోచిస్తున్నట్టు యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బీసెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా, యూరోపియన్ యూనియన్లు జోక్యంచేసుకుని రష్యన్ చమురు కొనుగోలుచేసే దేశాలపై ఆంక్షలు, టారిఫ్‌లు విధించగలిగితే రష్యన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోవడమే కాక, అది రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చర్చలకు తీసుకువస్తుందని ఆయన అన్నారు.

## పునరుత్పాదక విద్యుత్ రంగంలో అదానీ 60 బిలియన్ డాలర్ల పెట్టుబడులు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ విద్యుత్ రంగంలో ముఖ్యంగా పునరుత్పాదక శక్తి, ఉత్పత్తి, పంపిణీలో 2032 వరకు దాదాపు 60 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని చూస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరం నాటికి 14.2 గిగావాట్లనుంచి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని 50 గిగా వాట్లకు పెంచడానికి 2030 నాటికి గ్రూప్ 21 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ప్లాన్ చేస్తోందని పెట్టుబడిదారుల ప్రజెంటేషన్‌లో అదానీ పవర్ తెలిపింది. అదానీ గ్రూప్‌లో భాగమైన అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ యుటిలిటీస్కేల్ గ్రిడ్‌కనెక్ట్ చేయబడిన సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తుంది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ ద్వారా ట్రాన్స్‌మిషన్, పంపిణీ సామర్థ్యాలను నిర్మించడంలో ఈ గ్రూప్ 17 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. పవర్ డొమైన్‌లోని వివిధకోణాల్లో అంటే పవర్ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్, స్మార్ట్ మీటరింగ్, కూలింగ్ సొల్యూషన్స్‌లో ఉనికిని కలిగి ఉన్న ఒక బహుళ సంస్థ. ఈ ఏడాది మార్చి 31 నాటికి 19,200 కి.మీ.గా ఉన్న భారతదేశపు పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడానికి, 2030 ఆర్థిక సంవత్సరం నాటికి 30,000 కి.మీ.ల ట్రాన్స్‌మిషన్ లైన్లను ఏర్పాటు చేయాలని కంపెనీ చూస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో 17.6 బిజూగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 41.9 గిగా వాట్లకు పెంచుకునేందుకు, 2032 ఆర్థిక సంవత్సరంనాటికి అదానీ పవర్‌ద్వారా 22 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని గ్రూప్ చూస్తోంది. అదానీ పవర్ భారతదేశంలో అతి పెద్ద ప్రైవేట్ థర్మల్ విద్యుత్ ఉత్పత్తిదారు, ఇది గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, తమిళనాడులలో విస్తరించిఉన్న సామర్థ్యాలతో, గుజరాత్‌లో 40 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును కలిగిఉంది. భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యుత్ మార్కెట్లలో ఒకటిఅని అదానీగ్రూప్ తెలిపింది. ఇక్కడ మొత్తం స్థాపిత సామర్థం 11 శాతం వృది ఉంటుందని, 2025లో 475 గిగావాట్లనుండి 2032నాటికి 1,000గిగావాట్లకి చేరుకుంటుందని అంచనా.

## స్థానికుల భుజాలపై ఎక్కి ఎంపి వరద ప్రాంతాల పర్యటన!

**కతిహార్(బీహార్), సెప్టెంబరు 8:** కుండపోత వర్షాలతో బీహార్‌లోని కతిహార్‌జిల్లా అతలా కుతలమైంది. ఎడతెగని వర్షాలవల్ల అక్కడి లోతట్టు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎంపీ తారీఖ్ అన్వర్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడం వివాదాస్పదమైంది. ఎంపీ వరద నీటిలో దిగకపోవడంతో గ్రామస్థులు వీపులపై మోసుకెళ్లిన విడియోలు వైరల్ అయి రాజకీయ పార్టీలకువిమర్శనాస్త్రాలు లభించాయి. అయితే ఆ విమర్శలను కాంగ్రెస్ పార్టీ తోసిపుచ్చింది. ఎంపీకి అస్వస్థతగా ఉండటంతో గ్రామస్థులు మోసుకెళ్లారని వ్యాఖ్యానించింది. తారీఖ్ అన్వర్ కతిహార్ ఎంపీగా వ్యవహరిస్తున్నారు. వరదలు రావడంతో పరిస్థితిని పరిశీలించేందుకు రెండ్రోజులపాటు ఆయన తన నియోజకవర్గంలో పర్యటించారు. అందుకోసం పలు రకాల రవాణా సౌకర్యాలను వినియోగించారు. ట్రాక్టర్, పడవలో వెళ్లి వరద బాధితులను కలిశారు. ఈ సందర్భంగా ఓ చోట బురదగా ఉండటంతో గ్రామస్థులు ఆయనను వీపులపై మోసుకెళ్లారు. దీనిపై రాజకీయ విమర్శలు వచ్చాయి. ఈ వీడియోపై కతిహార్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సునీల్ యాదవ్ స్పందించారు. ఎంపీ అన్వర్‌కు ఆరోగ్యం బాగాలేదు కాబట్టే గ్రామస్థులు మోసుకెళ్లారనిచెప్పారు. తాము ట్రాక్టర్, బోటు, బైకులపై గ్రామాల్లో పర్యటించామని తెలిపారు. ఒకచోట బురద కారణంగా తాము ప్రయాణిస్తున్న ట్రక్ నిలిచిపోయిందని, అక్కడి నుంచి ఇంకా 2 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉందని, ఆ సమయంలో ఎండ బాగా ఉండటంతో అన్వర్ అస్వస్థతకు గురయ్యారని సునీల్ యాదవ్ చెప్పారు. ఎంపీ తల తిరుగుతోందని చెప్పడంతో గ్రామస్థులు స్వచ్ఛందంగా, ప్రేమతో ఆయనను ఎత్తుకుని తీసుకెళ్లారని తెలిపారు.

## అమెరికా స్టోర్లలో దేశం పరువుతీస్తున్న భారత్ మహిళలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 8:** అమెరికాలోని ప్రముఖ 'టార్గెట్' సూపర్ మార్కెట్లలో భారతీయ మహిళలు షాప్‌లిఫ్టింగ్ చేస్తూ పట్టుబడుతున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. పోలీసుల బాడీక్యామ్‌లలో రికార్డయిన ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ సందర్భంలో భారత్‌లో దొంగతనాలు చేయడానికి అనుమతి ఉందా అని ఓ పోలీస్ అధికారి అడిగిన ప్రశ్న చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఇల్లినాయిస్‌లోని ఓ టార్గెట్ స్టోర్‌లో సుమారు రూ. 1.1 లక్షల విలువైన సరుకులతో ఓ భారతీయ మహిళ పట్టుబడింది. ఆమె ఏడు గంటలకు పైగా స్టోర్‌లోనే గడిపి, చివరకు బిల్లుచెల్లించకుండా కార్ట్‌తో బయటకు వెళ్లేందుకు ప్రయత్నించింది. సిబ్బంది సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఆమెను ప్రశ్నించారు. ఆ సమయంలో ఆమె, నన్ను క్షమించండి. నేను ఈ దేశానికి చెందినదాన్ని కాదు. ఇక్కడ ఉండనని వేడుకుంది. దీనికి స్పందించిన ఓ అధికారి, అయితే భారత్‌లో దొంగతనాలు చేయొచ్చా నేనలా అనుకోవడం లేదు అని ఘాటుగా ప్రశ్నించారు. అనంతరం ఆమెకు బేడీలు వేసి స్టేషన్‌కు తరలించారు.

ఈ ఏడాది జనవరి 15న జరిగిన మరో ఘటనలో, గుజరాతీ మాట్లాడే మరో భారతీయ మహిళ ఇలాగే టార్గెట్ స్టోర్‌లో పట్టుబడింది. పోలీసుల విచారణ సమయంలో ఆమె తీవ్రంగా ఏడుస్తూ, ఉక్కిరిబిక్కిరైంది. దీంతో పోలీసులు ఆమెను శాంతపరిచే ప్రయత్నం చేశారు. తాను తీసుకున్న వస్తువులను తిరిగి అమ్ముకోవడానికి ఈ పని చేసినట్టు ఆమె అంగీకరించింది.

## తేజస్వి భార్య ఒక జెర్సీ ఆవులాంటిది!

### సొంతపార్టీ ఎమ్మెల్యే రాజ్ వల్లభ్ యాదవ్ విమర్శలు

**పాట్నా, సెప్టెంబరు 8:** బీహార్‌లో ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) మాజీ ఎమ్మెల్యే రాజ్ బల్లభ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ భార్య రాజశ్రీని ఉద్దేశించి ఆయనచేసిన జెర్సీ ఆవు అని చేసిన వ్యాఖ్య రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. నార్దిగంజ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాజ్ బల్లభ్ మాట్లాడుతూ తేజస్వి యాదవ్‌పై విమర్శలు గుప్పించారు. తేజస్వి యాదవ్ మన కులం అమ్మాయిని పెళ్లి చేసుకుని ఉంటే బాగుండేది. సమాజంలోని ఓ బిడ్డకు మేలు జరిగేది. కానీ ఆయన హర్యానాపంజాబ్ నుంచి ఎవరో ఒకరిని తీసుకొచ్చారు, ఆమె ఓ జెర్సీ ఆవులా ఉందఅని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఆర్జేడీ మహిళావిభాగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నవాడాలో జిల్లా ఆర్జేడీ మహిళా విభాగం అధ్యక్షురాలు రేణుసింగ్ నేతృత్వంలో నిరసన చేపట్టారు. సద్భావనా చౌక్ వద్ద రాజ్ బల్లభ్ యాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రేణు సింగ్ మాట్లాడుతూ.. తేజస్వి భార్య రాజశ్రీని జెర్సీ ఆవు అని పిలవడం ద్వారా రాజ్ బల్లభ్ యాదవ్ కేవలం ఆమెను మాత్రమే కాదు, యావత్ మహిళా లోకాన్నే అవమానించారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం అని హెచ్చరించారు. మహిళల పట్ల అవమానాలను భారతదేశం సహించదంటూ నిరసనకారులు నినాదాలు చేశారు. గతంలో ఆర్జేడీలో ఉన్న రాజ్ బల్లభ్ యాదవ్‌కు వివాదాస్పద చరిత్ర ఉంది. 2016లో బాలికపై అత్యాచారం కేసులో ఆయన జైలుకు వెళ్లారు. దీంతో ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించారు. అయితే, ఇటీవలే పట్నా హైకోర్టు ఈ కేసులో ఆయన్ను నిర్దోషిగా ప్రకటించింది.

## బిజెపి ఎంపీ సోదరికీ తప్పని గృహహింస



### అత్తింటి వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు

**లక్నో, సెప్టెంబరు 8:** ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యులకు గృహహింస తప్పడం లేదు. అత్తింటి వారి అకృత్యాలను నిలదీసినందుకు చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఎలాగైనా వదిలించుకోవాలని ఆమెను బజార్లోకి గుంజి అందరూ చూస్తుండగా కర్రలు, లాఠీలతో కొడుతున్నారు. గత కొన్ని నెలలు ఇది జరుగుతున్నా చుట్టుపక్కల వారు చోద్యం చూస్తున్నారే తప్ప అడ్డుకోలేకోకపోవడం గమనార్హం. వేధింపులు ఆగకపోవడంతో బాధితురాలు కేసు పెట్టడంతో వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ఫరూఖాబాద్ బిజెపి ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్ సోదరి రీనా రాజ్‌పుత్‌కు 17 ఏండ్ల క్రితం ఇటా జిల్లా రాణి అవంతిబాయి నగర్‌కు చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. వారికి ఓ కూతురు ఉన్నది. అయితే గత కొంతకాలంగా రీనా రాజ్‌పుత్‌పై అత్తింటివారు వేధింపులకు పాల్పడుతున్నారు. ఆమెను ఇంట్లో నుంచి బయటకు వెళ్లగొట్టాలనుకున్నారు. ఇందులో భాగంగా ఆమె స్నానం చేస్తుండగా మామ, బావ కలిసి రహస్యంగా వీడియో తీశారు. గుర్తించిన ఆమె వారిని ప్రశ్నించడంతో మామ ఆమెను తుపాకీతో కొట్టాడు. అతనినుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించగా, తన బావమరిది వీధిలో ఇనుప రాడ్‌తో విచక్షణా రహితంగా కొట్టాడు. ఓపిక నశించిన ఆమె వారి అకృత్యాలను నిలదీయడంతో ఆగ్రహించిన మామ ఇంట్లో నుంచి బయటకు గుంజుకొచ్చి కర్రతో తీవ్రంగా కొట్టారు. దీంతో ఆమె స్థానిక పోలీసులను ఆశ్రయించారు. లాఠీలు, కర్రలతో తరచూ కొడుతున్నారని, తన కూతురిని కూడా హింసించారని తన ఫిర్యాదులు పేర్కొన్నారు. తనకు న్యాయం చేయాలని, భవిష్యత్‌లో ఎలాంటి హానీ జరగకుండా చూడాలని అధికారులను కోరారు. కాగా, బాధితురాలు అధికార పార్టీకి చెందిన ఎంపీ కావడంతో తీవ్ర చర్చనీయాంశమైంది.

## భారత్ వంటి దేశాలపై ఆంక్షలు అవసరమే



### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**కీవ్, సెప్టెంబరు 8:** రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు విధించడం సరైన నిర్ణయమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. మాస్కో-కీవ్ మధ్య సంధి కుదిర్చేందుకు భారత్ దౌత్య యత్నాలు చేస్తున్నా ఆయన నుంచి ఇటువంటి వ్యాఖ్యలు రావడం గమనార్హం. జెలెన్‌స్కీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'రష్యాతో వ్యాపార లావాదేవీలు చేస్తున్న దేశాలపై టారిఫ్‌లు విధించడం సరైన చర్యే' అని పేర్కొన్నారు. ఇటీవల షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ప్రధాని మోడీ తియాంజెన్‌లో చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కలిసి వేదిక పంచుకోవడంపై స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అలాస్కాలో ట్రంప్-పుతిన్ చర్చలు విఫలమైన నేపథ్యంలో రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించేందుకు అమెరికా సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో జెలెన్‌స్కీ ప్రకటన వెలువడటం గమనార్హం. నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ డైరెక్టర్ కెవిన్ హాస్సెట్ మాస్కోపై మరిన్ని సరికొత్త ఆంక్షలు విధిస్తారని వెల్లడించారు. 'ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో సహకరించే వారిపై ఆంక్షలు అమలయ్యేలా చూసే బాధ్యత మాదే. ఉదాహరణకు భారత్ ఇంకా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఆంక్షల స్థాయి.. వాటిని విధించిన సమయంపై ప్రస్తుతం, భవిష్యత్తులో కూడా మాట్లాడుకొంటారు' అని పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించాలని భారత్ కూడా ప్రయత్నాలు చేస్తోంది. ప్రధాని మోడీ అటు పుతిన్, ఇటు జెలెన్‌స్కీతో చర్చలు జరుపుతున్నారు. గత నెల రెండో వారంలో పుతిన్‌తో భేటీకి ముందు ఉక్రెయిన్ అధినేతతో మాట్లాడారు. 'ఉక్రెయిన్‌కు సంబంధించి ఇటీవలి పరిణామాలపై జెలెన్‌స్కీతో మాట్లాడి, ఆయన అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ వివాదాన్ని వీలైనంత త్వరగా, శాంతియుతంగా పరిష్కరించడంపై భారత్ స్థిరమైన వైఖరి గురించి తెలియజేశారు. యుద్ధం ముగింపు విషయంలో సాధ్యమైన సహకారాన్ని అందించేందుకు, ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు భారత్ కట్టుబడి ఉంది' అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. తామిద్దరం కీలక అంశాలపై వివరంగా చర్చించినట్లు జెలెన్‌స్కీ సైతం పేర్కొన్నారు. అయినా ఆయన నుంచి భారత్‌పై ప్రతికూల ప్రకటన వెలువడటం గమనార్హం.

## సంక్షిప్తంగా..

### ముంబయి బీచ్‌లో అక్షయ్, సిఎం భార్య క్లీన్ అండ్‌గ్రీన్




**ముంబయి, సెప్టెంబరు 8:** గణేశ్ నిమజ్జనం అనంతరం ముంబైలోని సముద్ర తీరాలు చెత్తతో నిండిపోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృత ఫడ్నవీస్ స్వయంగా చెత్తను తొలగించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం ఈ క్లీన్ అండ్‌గ్రీన్ వీడియో సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మహారాష్ట్రలో అత్యంత వైభవంగా జరిగే గణేశ్ ఉత్సవాల అనంతరం, ముఖ్యంగా అనంత చతుర్దశి రోజున, జుహు, గిర్గావ్ వంటి ప్రధాన బీచ్‌లలో నిమజ్జనం పెద్ద ఎత్తున జరుగుతుంది. దీనివల్ల విగ్రహాల అవశేషాలు, పూలు, ఇతర పూజా సామగ్రితో తీర ప్రాంతాలు కలుషితమవుతాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు దివ్య ఫౌండేషన్, బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కలిసి జుహు బీచ్‌లో ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ క్లీనింగ్ డ్రైవ్‌లో అక్షయ్ కుమార్, అమృత ఫడ్నవీస్‌తో పాటు బిఎంసీ కమిషనర్ డాక్టర్ భూషణ్ గగ్రాని కూడా పాల్గొన్నారు.

### భారత్‌లో పర్యటిస్తున్న ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ భారత పర్యటనకు రానున్నారు. సోమవారం నుంచి మూడు రోజులపాటు బెజలెల్ స్మోట్రిచ్ భారత్‌లో పర్యటిస్తారని భారత విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. రెండు దేశాల మధ్య కొంత కాలం నుంచి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాలనే విషయంలో చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నాయి. ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి భారత పర్యటన సందర్భంగా భారత్‌ఇజ్రాయెల్ 'ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పై సంతకం చేసే అవకాశం ఉంది. ఇరుదేశాల మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం దిశగా అడుగులు పడనున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. పర్యటనలో భాగంగా స్మోట్రిచ్ గాంధీనగర్‌లోని భారతదేశ ప్రపంచ ఆర్థికసేవల కేంద్రాన్ని సైతం సందర్శించనున్నారు. బెజలెల్ స్మోట్రిచ్,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌లతో భేటీ కానున్నట్లు అధికారులు చెప్పారు.

### ట్రంప్ ఆనాటి తీరును ఎన్నటికీ మరువలేం: శశిథరూర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌తో సంబంధాలపై సానుకూలంగా మాట్లాడటం, ప్రధాని నరేంద్రమోడీ వెంటనే స్పందించడంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలుచేసారు. ప్రధాని మోడీ త్వరగానే స్పందించినప్పటికీ రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన తీవ్రమైన మరమ్మతులు మిగిలే ఉన్నాయని అన్నారు. భారత్ విషయంలో ట్రంప్ తన స్వరాన్ని తగ్గించడాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నామని థరూర్ చెప్పారు. భారతీయులు ఎదుర్కొన్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుంటే ట్రంప్‌వల్ల కలిగిన బాధను, అవమానాన్ని త్వరగా మర్చి పోలేమని అన్నారు. అధ్యక్షుడు, ఆయన సిబ్బంది చేసిన అవమానాలు చాలా ఉన్నాయని తెలిపారు. ట్రంప్ పాదరస స్వభావం కలిగిన వ్యక్తని థరూర్ అభివర్ణించారు. 'ప్రధాని నరేంద్రమోడీ చాలా త్వరగా స్పందించారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం అనే ప్రాథమిక సంబంధం గురించి విదేశాంగ మంత్రి కూడా నొక్కి చెప్పారు.

### సల్మాన్‌ఖాన్ ఒక గూండా : అభినవ్ కశ్యప్

**ముంబయి, సెప్టెంబరు 8:** బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్‌పై దబాంగ్ చిత్ర దర్శకుడు అభినవ్ కశ్యప్ సంచలన ఆరోపణలు చేశారు. సల్మాన్ ఖాన్ ఒక గూండా అని, అతడో చెడ్డ వ్యక్తి అని తీవ్ర వ్యాఖ్యలు చేయడం పరిశ్రమలో కలకలం రేపుతోంది. ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అభినవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. సల్మాన్‌కు నటనపై ఏమాత్రం ఆసక్తి లేదు. గత 25 ఏళ్లుగా అదే పరిస్థితి. షూటింగ్‌కు వచ్చి మనకు ఏదో మేలు చేస్తున్నట్టు ప్రవర్తిస్తాడు. నటన కంటే ఒక సెలబ్రిటీగా వచ్చే పవర్‌ను ఎంజాయ్ చేయడానికే ఎక్కువ ఇష్టపడతాడు. అతడు ఒక గూండా. దబాంగ్ సినిమాకు ముందు ఈ విషయం నాకు తెలియదు. సల్మాన్ ఒక మర్యాద లేని, చెడ్డ మనిషి అని తీవ్రంగా విమర్శించారు. సల్మాన్ కుటుంబంపైనా ఆయన ఆరోపణలు చేశారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో మృత్యుంజయ అభిషేకాలు



**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది. ఆదివారం సాయంత్రం వరకు చంద్ర గ్రహణం అంటూ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు రాత్రి దివ్యక్షేత్రంలోనే నిద్రచేసారు. సోమవారం వేకువ జాము నుంచి భోళాశంకరుని దర్శనానికి భక్తులు తరలి వచ్చారు. దాంతో ముందు జాగ్రత్తగా అధికారులు ఏర్పాట్లు చేసారు. వచ్చిన ప్రతిభక్తుడు సుదర్శనం చేసుకునే రీతిలో ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి సిబ్బందికి ఆదేశించారు. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.

# నందిగామలో 10 తులాల బంగారు గొలుసు స్నాచింగ్

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా లోని నందిగామలో చైన్ స్నాచింగ్ ఘటన చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనంపై మాస్కులు వేసుకుని వచ్చిన ఇద్దరు దుండగులు ఈ చోరీకి పాల్పడ్డారు. గుర్రం మనోహరి అనే మహిళ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ఆమె మెడలోని 100 గ్రాముల బంగారు గొలుసు లాక్కొని వెళ్ళారు. ఈ ఘటనపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు పోస్టరును ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

# నవంబరు 22,23 తేదీల్లో సాహిత్య సాంస్కృతిక వేడుకలు

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సారథ్యంలో ఆంధ్ర ప్రదేశ్ పర్యాటకశాఖ సౌజన్యంతో మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ నిర్వహణలో నవంబరు 22, 23 తేదీలలో సాంస్కృతిక రాజధాని విజయవాడలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు2025 పేరుతో రెండు రోజుల పాటు సాహిత్య సాంస్కృతిక వేడుకలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా సమకాలీన సమస్యలపై కథ, కవితల పోటీ, పర్యావరణం, సోషల్ మీడియా, ధూమపానం, డ్రగ్స్ వంటి అంశాలపై కార్టూన్లపోటీలు వుంటాయి. పోటీలో గెలుపొందిన రచయితలకు, కవులకు, కార్టూనిస్టులకు నగదు బహుమతులు వుంటాయి. పోటీకి వచ్చిన రచనలు, కార్టూన్లతో ఒక ప్రత్యేక సంచిక కూడా వెలువడుతుంది. కవి సమ్మేళనంలో పాల్గొనేవారు 30 లైన్లకు మించని కవితలుగానీ లేదా గేయం, పద్యం, గజల్ చదవొచ్చు. నాలుగు నిమిషాలకు మించని సందేశాత్మకమైన ఏకపాత్రలు, స్కిట్స్ కూడా చేయవచ్చు. ఇవి మహిళల్ని కించపరిచేవిగా వుండకూడదు. పాల్గొనాలన్న ఆసక్తి వున్న వారు తమ రచనల్ని, ఏకపాత్రల్ని, స్కిట్స్ ను ముందుగా ఈమెయిలు కు పంపాలి. ఆమోదం పొందిన రచనల్ని, స్కిట్స్ ను మాత్రమే ప్రదర్శనకు అంగీకరిస్తారు. మీ రచనలు, స్కిట్స్, ఏకపాత్రల్ని పంపాల్సిన చివరి తేదీ అక్టోబరు 25. పూర్తి వివరాలకు 92464 15150, 83329 03156 నెంబర్లలో సంప్రదించవచ్చు.




ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్గా ఎస్. ఇలక్కియ ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో డిమాండ్ కూడిన వినతి పత్రం అందజేస్తున్న ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రామకృష్ణ తదితరులు

# ఉచిత బస్సుతో నష్టపోతున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలి

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న రవాణా రంగం. వాటిలో ఆటోల ద్వారా ఉపాధి పొందుతున్న కార్మికుల పట్ల ప్రభుత్వానికి ఏ మాత్రం కనికరంలేదని ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ ఉపాధి లేక నిరు ద్యోగ యువకులు ఉన్నత చదువులు చదివి ఆటో డ్రైవర్లుగా మారుతున్నారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్గా ఎస్. ఇలక్కియ ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో డిమాండ్ కూడిన వినతి పత్రం అందజేశారు. రామకృష్ణ మాట్లాడుతూ ఉ చిత బస్సు పథకం ప్రవేశపెట్టి టాటా మ్యాజిక్ వంటి డ్రైవర్ల కుటుంబాలను పూర్తిగా దెబ్బతీశారు. ఆటో, క్యాబ్, టాటాఏసీ డ్రైవర్ల కార్మిక కుటుంబాలు నష్టపోకుండా ప్రతి డ్రైవర్కు సంవత్సరానికి రూ.30 వేలు చొప్పున ఇవ్వాలని, సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, జీఓ నెం. 21. వంటి ఎన్నికల హామీలతో పాటు అవినీతికి నిలయంగా మారిన ఎ.టి.సి. సెంటర్లను రద్దు చేయాలని, డ్రైవర్లను జైలుపాలు చేసే ప్రమాదకర హిట్ అండ్ రన్ చట్టంలోని సెక్షన్ 1061,1062 రద్దు చేయాలని కోరుతున్నాము.

ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం సిటీ ఉపాధ్యక్షులు టి శ్రీను, నాని, రమేష్, కొండలు, అరుణోదయ శ్రీను, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్, నారాయణ, అనగాని ప్రసాద్ తదితరులు

# కడప మహానాడు కంటే అనంతపురంలో భారీ సభ

## మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

**అనంతపురం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త బ్యూరో** కడప మహానాడు కుమించి అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, కడప సభ కంటే అనంతపురం సభ గ్రౌండ్ రెట్టింపు స్థాయిలో ఉందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రభుత్వం అమలు చేసినందుకు , నూరు రోజుల్లోనే హంద్రీ నీవా కాలవ వెడల్పు , లైనింగ్ చేసినందుకు జిల్లా ప్రజలు సంతోషంగా ఉన్నారని, అందుకు కృతజ్ఞతగా ప్రజలు అనంతపురం సభను విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి తెలియజేశారు. అనంతపురంలో ఈ నెల 10న సూపర్ సిక్స్ విజయోత్సవ సభ సభకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం మధ్యాహ్నం పలువురు రాష్ట్ర మంత్రులు నారాయణ, అనగాని ప్రసాదు, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు దగ్గుబాటి ప్రసాద్, ఎమ్మెస్ రాజు, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఇతర అధికారులతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. సభాస్థలి తోపాటు ప్రజల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా సభాస్థలి వద్ద మంత్రి పయ్యావుల కేశవ్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరుగుతున్న ఈ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటుందన్నారు.

# ప్రజా సమస్యలపై మాట్లాడితే తిడుతున్నారు: మాజీమంత్రి దాడిశెట్టి రాజా

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కూటమి ప్రభుత్వంపై కాకినాడ వైసీపీ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలో హిట్లర్ పాలన నడుస్తోందని ఆరోపించారు.

ప్రజా సమస్యలపై గొంతెత్తి వారిని సిఎం చంద్రబాబు దుర్భాషలా డుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఇక, వికలాంగులను దొంగలతో పోల్చడం,యూరియా కోసం మాట్లాడే రైతులను మా పార్టీవాళ్ళుగా ముద్ర వేయడం అత్యంత దుర్మార్గం అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా కొరత తీవ్ర స్థాయికి చేరుకుంది.

రైతులు ఆందోళన చెందుతున్నారని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా పేర్కొన్నారు. అయితే, సిఎం చంద్రబాబు అమలు చేస్తున్న రెడ్బుక్ పాలనకు, కేసులనకు ప్రతిపక్షాలు ఎప్పటికీ భయపడవని మాజీ స్పష్టం చేశారు.

# రైతులకు మేలు చేసే ప్రభుత్వం

## యూరియా పంపిణీపై సమగ్ర వివరాలు వెల్లడించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం,సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** రైతుల కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు తోపాటు యూరియా పంపిణీ పై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సోమవారం వెల్లడించారు. స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షం పడటంతో ఎప్పుడూ లేని విధంగా రైతులు వరి నాట్లు వేసుకున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని చివరి రైతు వరకు నీరు అందేలా కాలవలు శుభ్రపరిచే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కొంతమంది రైతులను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవసాయం గురించి తెలియని వారు కూడా వ్యవసాయం గురించి మాట్లాడు తున్నారని విమర్శించారు. నర్సీపట్నం నియోజక వర్గంలోని నాలుగు మండలాల్లో 10,274 హెక్టార్లలో పంటలు సాగుతున్నాయని, వాటికి 25,685 ఎకరాల మేరకు యూరియా అవసరమని వివరించారు. ఒక ఎకరానికి సగటు 75 కిలోల



సోమవారం మీడియ సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

యూరియా అవసరం ఉంటుందని, నిర్ణీత స్థాయిలో మూడు విడతలుగా రైతులకు పంపిణీ చేస్తామని చెప్పారు. విత్తనం వేసిన 15 రోజులకు 25 కేజీలు, గడ్డి నివృత్తి చేసిన తర్వాత మరో 25 కేజీలు, పంట పండిన సమయంలో మూడో విడతగా 25 కేజీలు ఇవ్వబడతాయని తెలిపారు. మొత్తం 25,685 ఎకరాల కోసం 1,926 మెట్రిక్ టన్నుల యూరియా అవసర మవుతుందని చెప్పారు. ఇప్పటివరకు రైతు భరోసా కేంద్రాలు, పిఎసిఎస్లకు 1,055 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామని, అందులో 902 మెట్రిక్ టన్నులను రైతులుకొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం స్టాక్గా 152 మెట్రిక్ టన్నులు ఉండగా, మరో 15 రోజుల్లో అదనంగా 270 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. యూరియా అందుబాటులో ఉన్న కేంద్రాల వివరాలను కూడా వెల్లడించారు. అలాగే, సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చెబుతున్నారని, కానీ రాజ్యాం గబద్ధంగా ప్రజల సమస్యల కోసం అసెంబ్లీకి రావాలని సూచించారు. ఎమ్మెల్యే జీతం తీసుకుంటూ అసెంబ్లీకి రాకపోవడం నేరమని అన్నారు. 18న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ రిజర్వాయర్ చైర్మన్ కరక సత్యనారాయణ, గొలుగొండ మండలం పార్టీ అధ్యక్షులు అడిగర్ల నాని బాబు పాల్గొన్నారు.

# యుటిఎఫ్-రణభేరి జాత విజయవంతానికి పిలుపు

## పోస్టర్లు ఆవిష్కరించిన రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ

**చిత్తూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** పాఠశాల విద్యారంగ సమస్యలు, ఆర్థికపరమైన సమస్యలపై సెప్టెంబర్ 15 నుండి 19వ తేదీ వరకు జరిగే యుటిఎఫ్ రణభేరి జాతను విజయతంతం చేయాలని రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ పిలుపునిచ్చారు. జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి మణిగండన్లతో కలిసి యుటిఎఫ్ రణభేరి జాత పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయినా ఇప్పటి వరకు ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, ఉపాధ్యాయులపై యాప్ల పనిభారం, పి4, విద్యాశక్తి కార్యక్రమాలు, పరీక్షల మూల్యాంకనం, ఆన్లైన్ అప్లోడ్ తదితర బోధనేతర పనులను ఉపాధ్యాయులపై ఎక్కువ మోపుతున్నారని ఆరోపించారు. అలాగే




పిఆర్సి కమీషన్ సత్వరం ఏర్పాటు చేయాలని, డిఎలు విడుదల చేసి ఐఆర్ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కుప్పంలో ఈ నెల 15న రణభేరి జాత ప్రారంభమవుతుందని, సెప్టెంబర్ 25వ తేదీ విజయవాడలో బహిరంగ సభ ద్వారా రణభేరి మోగిస్తున్నామన్నారు. జిల్లాలో ఐదు రోజుల పాటు జరిగే ఈ బైక్ రణభేరి జాతను విజయవంతం చేయడానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ అధ్యక్షురాలు రెహెనాబేగం, రాష్ట్ర కౌన్సెలర్ ఎస్పి భాషా, నాయకులు ఏకాంబరం, పార్థసారధి, భానుప్రకాష్, రాజేష్కుమార్, సర్ధార్, మధు తదితరులు పాల్గొన్నారు.

# పదో తేదీన జరిగే సూపర్ సిక్స్ సభకు పోలీసుల ఆంక్షలు

**అనంతపురం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త బ్యూరో** ఈనెల 10 వ తేదీన అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ నేపథ్యంలో ఆ ఒక్కరోజు వాహనదారులు ఈకింది ఆంక్షలు పాటించి పోలీసులతో సహకరించాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. .రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున ప్రజలు అనంతపురం లో నిర్వహించే విజయోత్సవ సభలో పాల్గొనే అవకాశమున్నందున వాహనాల రాకపోకలు కొనసాగేందుకు పోలీసు వారు సూచించిన ఆంక్షలు తప్పకుండా పాటించి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఈ కింది విధంగా ప్రకటన విడుదల చేశారు. ..హైదరాబాద్ నుంచి బెంగళూరు వైపు వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా వడియంపేట - బుక్కరాయసముద్రం - నాయనపల్లి క్రాస్ -నార్పల క్రాస్ - బత్తలపల్లి - ధర్మవరం - ఎన్ఎస్ గేట్ - విబీ44 మార్గంలో



ప్రయాణించాలి. కర్నూల్ నుంచి తిరుపతి/చెన్నై వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా వడియంపేట - బుక్కరాయసముద్రం - నాయనపల్లి క్రాస్ - నార్పల క్రాస్ - బత్తలపల్లి - కదిరి - మదనపల్లె మార్గంలో ప్రయాణించాలి. బళ్లారి నుంచి బెంగళూరు వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా చెల్లికేర - తుమ్కూరు - నెలమంగళ - బెంగళూరు మార్గంలో ప్రయాణిం చాలి బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా ఎన్ఎస్ గేట్ - ధర్మవరం - బత్తలపల్లి - నార్పల క్రాస్ - నాయనపల్లి క్రాస్ - బుక్కరాయసముద్రం - వడియంపేట - ఎన్ హెచ్ 44 మార్గంలో ప్రయాణించాలి. తిరుపతి/చెన్నై నుంచి కర్నూల్ వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ తప్పించుకుని కదిరి - బత్తలపల్లి - నార్పల క్రాస్ - నాయనపల్లి క్రాస్ - బుక్కరాయసముద్రం - వడియంపేట - విబీ 44 మార్గంలో ప్రయాణిం చాలి. బెంగళూరు నుంచి బళ్లారి వెళ్లే వాహనాలు అనంతపురం తప్పించుకుని బెంగళూరు - నెలమంగళ - తుమ్కూరు-చెల్లికేర మార్గంలో ప్రయాణించాలి. జిల్లా ఎస్పీ జారీ చేసిన ప్రకటన ను బట్టి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన ప్రయాణికులు , వాహనదారులు అనంతపురం మీదుగా జాతీయ రహదారిపై వెళ్లే వాళ్లు, వెళ్లాలని ఆలోచన ఉన్నవారు ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరమైతే ఉంది.

# 42పసిడి పతకాలు సాధించిన కడియాల లోకేష్సాయి

## యూనివర్సిటీలో టాపర్గా చౌడేపల్లి యువకుడు

**చౌడేపల్లి(చిత్తూరు జిల్లా), సెప్టెంబరు 8 ప్రభాతవార్త** రాజ్యాంగం స్ఫూర్తిగా జీవిస్తున్న కుటుంబంలో విద్యాకుసుమం ఉద్భవించింది...చిన్నతనం నుంచి సమాజ పోకడలపై అవగాహన పుణికిపుచ్చుకున్న అతనిలో అందరి హితం కోసం న్యాయవాద మార్గాన్ని ఎంచుకొన్నాడు...ఊహ తెలిసినప్పటే న్యాయశాస్త్రం రాజ్యాంగం విధివిధానాలపై పట్టు సాధించాడు...తాతయ్య రాజకీయ చతురత తల్లిదండ్రుల సూచనల మేరకు న్యాయశాస్త్రంలో రాణించి 42పసిడి పతకాలను కొల్లగొట్టి రికార్డు సాధించి చౌడేపల్లికే గర్వకారణంగా నిలచాడు... చిత్తూరు జిల్లా చౌడేపల్లికి చెందిన కడియాల నగేష్ తిరుపతిలో రెడ్సాండిల్ కోర్టులో స్పెషల్ పిపిగా పనిచేస్తున్నాడు. తండ్రి నగేష్, తల్లి వనజమ్మల ముద్దుల తనయుడు కడియాల లోకేష్ సాయి తొలి నుంచి రాజ్యాంగంతోపాటు సమాజంలో జరుగుతున్న పోకడలను తండ్రి కడియాల నగేష్ ద్వారా తెలుసుకొంటూ వుండేవాడు. ఈక్రమంలో సామాన్యులకు న్యాయం చేయాలన్న తపన అతనిలో కల్గింది. దీంతో న్యాయవాద వృత్తిపై గాలి మల్లింది. తల్లిదండ్రులు సైతం అతని ఇష్టాన్ని కాదనకుండా ప్రోత్సహించారు. ఉన్నత విద్యాభ్యాసం తిరుపతి విద్యానికేతన్లో పూర్తి చేసుకొన్నాడు. అనంతరం న్యాయవాద కోర్సు ను అనకాపల్లి జిల్లా సబ్బవరంలోని దామోధరం సంజీవయ్య జాతీయ విశ్వవిద్యాలయంలో బిఎ ఎల్ఎల్బిలో (2018-23)లో చేరి పూర్తి చేసాడు. ఇదే బ్యాచ్లో కడియాల లోకేష్సాయి అన్ని సబ్జెక్టుల్లోనూ ప్రతిభ చూపి బ్యాచ్ మొత్తానికి టాపర్గా నిలచాడు. మొత్తం మీద 42బంగారు పతకాలు సాధించి రికార్డు నెలకొలపాడు. విద్యార్థి నాయకుడా రాణిస్తూనే వాణిజ్య, క్రిమినల్ లాలో జస్టిస్ ఇ.వెంకటేషన్ పతకాలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్సింగ్ ఠాకూర్ చేతుల మీదుగా అందుకున్నాడు. అదే విధంగా ఇండియన్ ఫీనల్కోడ్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ ఇలా అన్నింటిలోనూ 42 బంగారు పతకాలు సాధించి



యువతకే ఆదర్శంగా నిలచాడు. ప్రస్తుతం కడియాల లోకేష్సాయి తిరుపతిలోని న్యాయవాది విజయ్శేఖర్ వద్ద అడ్వకేట్ ప్రాక్టీసు చేస్తున్నాడు.

**తాత కెవిపతి నేపథ్యం :** కడియాల లోకేష్సాయి తాత కెవిపతి రాజకీయ దురంధుడుగా పేరుగడించారు. సర్పంచు నుంచి ఎమ్మెల్యే వరకు సేవలందించాడు. చౌడేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచుగా, చౌడేపల్లి సమితి ఇన్ఛార్జీ ఛేర్మన్గా వ్యవహరించాడు. అంతేకాకుండా 1978-83 మధ్య కాలంలో పుంగనూరు ఎమ్మెల్యేగా సమాజం కోసం పని చేశాడు. ఆయన కుమారుల్లో ఒకరు కడియాల నగేష్ ప్రస్తుతం తిరుపతిలోని రెడ్సాండిల్కోర్టులోస్పెషల్పిపిగా పనిచేస్తున్నాడు.

**సుప్రీం కోర్టు న్యాయమూర్తి అవుతా : కడియాల లోకేష్ సాయి:** దామోదరం సంజీవయ్య జాతీయ విశ్వవిద్యాలయంలో బిఎల్ఎల్బి పూర్తి చేశాను. అన్ని సబ్జెక్టుల్లోనూ రాణించి మొత్తం మీద 42బంగారు పతకాలు సాధించడం ఆనందంగా వుంది. తాత ఆశ్వీదం, అమ్మనాన్నలు కడియాల నగేష్,వనజమ్మల సూచనలతో ఇంతటి విజయానికి మూలకారణం. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి కావాలన్నది నాకల. ప్రస్తుతం తిరుపతిలోలా ప్రాక్టీస్ అంకిత భావంతో పనిచేస్తున్నా. నాన్న స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాలన్నది నా లక్ష్యం.

# రాష్ట్రాభివృద్ధిలో ప్రవాసాంధ్రులు భాగం కావాలి: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## జ్యూరిచ్లోని తెలుగు కమ్యూనిటితో సమావేశమైన మంత్రి కొండపల్లి

**సచివాలయం,సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధిలో ప్రవాసాంధ్రులు కీలకపాత్ర పోషించాలని,సృజనాత్మక ఆలోచనలతో తమ స్వగ్రామాల్లో సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల రూపంలో అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలు,గ్రామీణ పేదరిక నిర్మూలన,ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



పిలుపునిచ్చారు.వారం రోజులపాటు స్విట్జర్లాండ్ పర్యటనలో ఉన్న మంత్రి కొండపల్లి జ్యూరిచ్లోని తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్విట్జర్లాండ్ (టిఎఎస్) ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవాసాంధ్రులు పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగం కావాలని కోరారు.ప్రవాసాంధ్రులు తమ మాతృభూమితో నిత్యం సంబంధాలు కొనసాగిస్తూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.భవిష్యత్ తరాలకు తెలుగు సాంస్కృతిక వారసత్వాన్ని పరిచయం చేయడం ద్వారా పిల్లలను సాంస్కృతిక మరియు విద్యా కార్యక్రమాల్లో భాగం చేయాలని మంత్రి సూచించారు.ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు స్విట్జర్లాండ్ తెలుగు కమ్యూనిటీసభ్యులు ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆర్థికాభివృద్ధిలో తాము భాగం అవుతామన్న ఆసక్తిని వ్యక్తంచేశారు.టిఏఎస్ నుండి తాటికొండ కిషోర్,సన్నీ మూడనూరు, ఏపిఎస్ఆర్టీ నుంచి శ్రీకృష్ణ వల్లూరి సమన్వయం తో ఏర్పాటైన ఈ సమావేశంలో స్విట్జర్లాండ్లో ఉంటున్న పలువురు తెలుగు కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పల్లె నివాసానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



స్థానిక ప్రజాప్రతినిధులకు రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచించారు. అనంతలో నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నామని, అందుకు తగిన విధంగా వాహనాల ఏర్పాటు సభ వేదిక సభా ప్రాంగణము

**అనంతపురం, సెప్టెంబరు 8 ప్రభాతవార్త బ్యూరో:** పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యేలు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జయనాగేశ్వర్ రెడ్డి, బండారు శ్రావణి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, రాంభూపాల్ రెడ్డి, మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటేష్, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి తదితరులు మాజీ మంత్రి నివాసంలో తేనీటి విందు స్వీకరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్తో పాటు కూటమి పార్టీకి సంబంధించిన మంత్రులు ఎమ్మెల్యేలు ఈనెల 10న అనంతరం నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు విచ్చేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి భారీ సక్సెస్ చేసే విధం గా ఏర్పాట్లు చేసుకో వాలని స్థానిక ఎమ్మె ల్యేలకు, ఎమ్మెల్సీ లకు వాహనాల పార్కింగ్ భోజనాలు, నీటి వసతి పెద్ద ఎత్తున చేపట్టాలని ఎమ్మెల్యేలకు తెలిపారు. అంతేకాకుండా ఎక్కడ ట్రాఫిక్ సమస్య లేకుండా కూటమి పార్టీ కార్యకర్తలు పోలీసులతో సహకరించాలని కోరారు. అనంతరం పల్లె నివాసంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డాక్టర్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, శ్రీబాలాజీ విద్యాసం స్థల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు, కళ్యాణ దుర్గం డీఎస్ మూర్తి, పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీ నాయకులు సామకోటి ఆదినారాయణ, వెంగళమ్మ చెరువు సింగల్ విండో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పుల్లప్ప, నల్లమడ మండలం చిన్నపరెడ్డి, కూటమి పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దసరా ఉత్సవాలు

## దేవదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ కె రామచంద్ర మోహన్ అన్నారు. సోమవారం ఆయన దసరా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై ఇఓ వికె శీనా నాయక్, ఇంజనీరింగ్ అధికారులు ఆయనకు వివరించారు. కనకదుర్గానగర్ వద్ద నూతనంగా నిర్మించిన బిటిరోడ్డు నుండి కాలినడకన ప్రసాదంపోటు, అన్నదానం భవనాలు తదితర భవనాలను దేవదాయ శాఖ కమీషనర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ 22నుండి ప్రారంభమయ్యే ఉత్సవాలకు దేశవ్యాప్తంగా 10 లక్షలకు పైగా భక్తులు విచ్చేస్తారని అంచనా వేస్తున్నామన్నారు. భక్తులకు సకల సదుపాయాలు చేపట్టామన్నారు. ఏర్పాట్లపై తాము ఎప్పటికప్పుడు కలెక్టర్, పోలీస్ కమీషనర్,దేవస్థానం ఇఓలతో సమీక్షల్లో పాల్గొని పర్యవేక్షిస్తున్నామన్నారు. రాబోయే పది రోజులు కీలకంగా భావించి పనులు వేగవంతం చేస్తున్నామని సామాన్య భక్తులకు సంతృప్తకర దర్శనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈనెల 15 కల్లా ఉత్సవాల ఏర్పాట్లు పూర్తవ్వాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.



నూతన ప్రసాదాల పోటులో అమ్మ వారి ప్రసాదాల తయారీ జరుగుతుందన్నారు. నూతన అన్నదాన భవనంలో రెండు అంతస్థుల్లో బఫేపద్ధతిలో భక్తులకు భోజన సదుపాయం ఏర్పాటు చేస్తామ న్నారు. ఈ సందర్భంగా ఇఓకు, దేవదాయశాఖ ఛీఫ్ ఇంజనీర్ శేఖర్కు, దేవాలయ ఇఇలు కెవిఎస్ఆర్ కోటేశ్వరరావు, బి రాంబాబులకు పలు ఆదేశాలిచ్చారు.

# రివెంజ్ సేవింగ్స్ ట్రెండ్



'రివెంజ్ సేవింగ్స్'.. వినడానికి ఈ పదం కొత్తగా ఉంది కదూ. ఖర్చును పరిమితం చేయాలనే లక్ష్యంతోనే ఇది మొదలైంది. అకస్మాత్తుగా తెరపైకి వచ్చిన ఈ ట్రెండ్.. ప్రస్తుతం చైనాలో ఎక్కువగా వినిపిస్తోంది. ఇందులో భాగంగానే సోషల్ మీడియాలో కొనసాగుతున్న 'సేవింగ్ పార్టనర్' విధానాన్ని మహిళలే ఎక్కువగా అనుసరిస్తున్నారట. ఏ దేశమైనా కుటుంబ ఆర్థికపరిస్థితి మెరుగ్గా ఉండాలంటే ఆ ఇంటికి మహిళే ఆర్థికమంత్రి కావాల్సి ఉంది. అయితే అక్కడివారు పాటిస్తున్న విధానాలు తెలుసుకుని మనమై ఈ ట్రెండ్‌ను ఫాలో అవుదామా..

దేశంలో జీరో కొవిడ్ విధానం, అప్పటివరకూ విధించిన కఠిన చర్యలను ప్రభుత్వం ఎత్తివేసింది. దాంతో అంతా విలాసవంతంగా ఖర్చు చేశారు. తీరా ఇప్పుడు ఆర్థికవ్యవస్థ బలహీనపడే సంకేతాలు కనిపిస్తున్నాయి. దీంతో ఓ ఉద్యమంలా మొదలైన 'రివెంజ్ సేవింగ్స్' పిలుపులో ఇప్పుడు ఎక్కువగా మహిళలే ఉన్నారట. నగదు పొదుపులో వీళ్లంతా కొత్త మార్గాలనూ వెతుకుతున్నారట. దీనికి అనుసంధానంగా సేవింగ్ పార్టనర్ హ్యాష్‌ట్యాగ్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చినదానికి 17 లక్షలకుపైగా వ్యూస్ వచ్చాయని ఓ డేటా విశ్లేషణ సంస్థ తెలిపింది. ఆన్‌లైన్ గ్రూప్స్‌లో వేలమంది ఈ పొదుపు పార్టనర్‌ను వెతకగా, వీరిలో 20-40 ఏళ్ల మధ్య ఉన్న మహిళలే ఎక్కువ శాతం ఉన్నట్లు తేలింది. పెనుభారంగా మారిన పిల్లల చదువులతోపాటు ప్రస్తుతం దేశార్థిక వ్యవస్థ బాగా లేకపోవడంతో రానున్న రోజుల్లో ఉద్యోగం పోవడం, జీతం తగ్గడంవంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్త వంటివే తమను పొదుపువైపు అడుగులేసేలా చేశాయని మహిళలు ఈ సర్వేలో చెప్పారు.

**పొదుపు ఎలా అంటే...** సేవింగ్ పార్టనర్ వెబ్‌సైట్స్‌లో చాలా పొదుపు సంఘాలుంటాయి. ఇందులో మహిళలు సభ్యులుగా చేరి తాము రోజూ ఎంత దాచుకున్నాం, ఎంత ఖర్చు చేశామన్నది రికార్డు చేస్తుంటారు. సభ్యుల్లో ఒకర్ని ఒకరు సంప్రదించుకుని ఖర్చుల్ని తగ్గించుకుంటారు. సహచరుల సూచనలు పాటించి నెలవారీ ఖర్చుల్లో దాదాపు 40 శాతాన్ని ఆదా చేయగలుగుతున్నారు. మరికొందరైతే ఆన్‌లైన్‌లో ఆర్డరు తెప్పించుకోవడం మానేసి బుద్ధిగా వంట చేసుకుంటున్నారు. ఇలా తమ దుబారాను తగ్గించారు. కొందరైతే ఫోన్‌లో చెల్లించే విధానానికి దూరంగా ఉంటూ, నగదునే వినియోగిస్తున్నారు. దీంతో తమ ఖర్చెంతో తెలుస్తోందని చెబుతున్నారు. అంతేకాదు, పొదుపునకు సంబంధించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అందులో రోజూ ఎంతో కొంత నగదు వేస్తున్నారు. ఈ యాప్‌ను లక్షలమంది మహిళలు ప్రస్తుతం అనుసరిస్తున్నారు. గతంలో షాపింగ్‌కెళ్లి అవసరం లేని వస్తువులనూ కొనే పద్ధతి కాకుండా, ముందుగానే అవసరమైనవాటిని మాత్రమే కాగితంపై రాసి మరీ తెచ్చుకోవడం మొదలుపెట్టారట. వీటిని మనమూ అనుసరిద్దామా!

# ప్రపంచ తొలి పారాగ్లైడింగ్ మహిళా డీజే



పారాగ్లైడింగ్.. ఈ సాహసం చేయాలంటే కొండంత ధైర్యం కావాలి. అయితే ఎంత ధైర్యంగా ఉన్నా ఆ సమయం వచ్చినప్పుడు మాత్రం మనసులో ఏదో మూలన చిన్నపాటి భయం ఉంటుంది. కానీ పది వేల అడుగుల ఎత్తులో పారాగ్లైడింగ్ చేసిన త్రిషినా కిర్పలానీ ముఖంలో మాత్రం ఇసుమంతైనా భయం కనిపించలేదు. పైగా ఈ సాహసాన్ని తనకు నచ్చినట్లుగా ఎంజాయ్ చేయాలను కుంది. అందుకే డీజే కిట్ను తన వెంట ఉంచుకొని. అల్లంత ఎత్తులో ఆకాశంలో డీజే వాయిస్తూ ఈ అనుభూతిని ఆస్వాదించిందామె. ఇటీవలే ఈ అరుదైన సాహసం చేసిన త్రిషినా.. ప్రపంచంలోనే తొలి పారాగ్లైడింగ్ మహిళా డీజేగా చరిత్ర సృష్టించింది. ఈమె సాహసానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట్లో వైరల్‌గా మారింది.

**ఆ క్షణం కోసం..!** స్కైడైవింగ్, పారాగ్లైడింగ్.. వంటి అరుదైన సాహసాలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. మహిళలు కొందరు. అయితే ఎవరైనా అల్లంత ఎత్తు నుంచి భూమి అందాలను తనివితీరా వీక్షించాలనుకుంటారు. కానీ త్రిషినా ఈ విషయంలో మరో అడుగు ముందుకేసి.. ఓవైపు భూమి అందాలను ఆస్వాదిస్తూనే.. మళ్లీ ఈ సాహసం తన జీవితంలోనే నిలిచిపోవాలని కోరుకుంది. అందుకే తనకు ప్రాణమైన డీజే కిట్‌ను తన నడుముకు తగిలించుకొని మరీ పారాగ్లైడింగ్ చేసిందామె. ఇన్‌స్ట్రక్టర్ సహాయంతో భూమి నుంచి పదివేల అడుగుల ఎత్తులో ఆకాశంలో విహరించిన ఆమెలో ఏ మాత్రం బెరుకు కనిపించలేదు. సరికదా.. తన వెంట తెచ్చుకున్న డీజే వాయిస్తూ.. కూల్గా ఈ ఫీట్‌ను ఎంజాయ్ చేసింది యువ డీజే ఆర్టిస్ట్. చెవులకు హెడ్ఫోన్స్ తగిలించుకొని, డీజే కీటుపై ట్యూన్స్ మార్చుతూ.. పాటలు పాడుతూ ఈ విహంగ విహారాన్ని పూర్తిగా ఆస్వాదించింది త్రిషినా.



**అరుదైన రికార్డు!** ఈ అరుదైన సాహసంతో ప్రపంచ రికార్డు కూడా తన సొంతం చేసుకుంది త్రిషినా. ప్రపంచంలోనే తొలి పారాగ్లైడింగ్ డీజేగా చరిత్ర సృష్టించిన ఆమె.. మొత్తానికి సాధించేశాను.. మన ప్రతిభను నిరూపించుకోవడానికి ఆకాశం హద్దు కాదన్నది నా భావన.. అన్న క్యాప్షన్‌తో ఈ సాహసానికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ యంగ్ డీజే సాహసం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చాలామంది నెటిజన్లు త్రిషినా ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసిస్తున్నారు. 'డిజె సంగీతాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లగలదు' అంటూ ఒకరు స్పందిస్తే.. ఈమె తర్వాతి లక్ష్యం.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో డిజె వాయించడమేమో' అంటూ మరొకరు సరదాగా కామెంట్ చేశారు. ఇక కొంతమంది.. ఇది అరుదైన సాహసమే అయినా.. 15 సెకన్ల వీడియో కోసం జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టడం కరక్ట్ కాదు. దేవుడి దయ వల్ల మీరు సురక్షితంగా ల్యాండ్ అయ్యారు.. అంటూ రాసుకొచ్చారు.

**ఆ షరతు పెట్టారట!** సాధారణంగా డీజేయింగ్‌లో అబ్బాయిలే ఎక్కువగా కనిపిస్తారు. గిఅయితే ఇలాంటి అరుదైన రంగాన్ని ఏంచుకొని తానేంటో నిరూపించుకోవాలనుకుంది త్రిషినా. ముంబయిలో పుట్టిపెరిగిన ఆమెకు చిన్నతనం నుంచే సంగీతమంటే ప్రాణం. ఈ విషయంలో తన తండ్రే తనకు స్ఫూర్తి అంటోన్న ఆమె.. పదహారేళ్ల వయసులో డీజేలోకి అడుగు పెట్టింది.

నాకు చిన్నతనం నుంచి చదువు పెద్దగా అబ్బలేదు. సంగీతాన్నే ఎక్కువగా ఇష్టపడేదాన్ని. అందుకే స్కూల్లో ఏ ఈవెంట్ జరిగినా నా సంగీత కచేరీ కచ్చితంగా ఉండేది. ఈ మక్కువతోనే డీజేయింగ్ని కెరీర్ ఎంచుకోవాలనుకున్నా. కానీ అందుకు చాలా మంది పదివేల అడుగుల ఎత్తులో.. డిజె వాయిస్తూ..! ముందు చదువు పూర్తిచేయి.. ఆ తర్వాత నీకు నచ్చింది.. అన్నారు. కానీ నాకేమో చదువంటే ఆసక్తి ఉండేది కాదు. అప్పుడే అమ్మానాన్నలు నాకో షరతు పెట్టారు. పదో తరగతి పరీక్షల్లో మెరుగైన మార్కులు సాధించు.. ఆ తర్వాత నీ ఇష్టం అన్నారు. దాంతో కష్టపడి 10 పరీక్షలు రాసి అమ్మానాన్నలకిచ్చిన మాట నిలబెట్టుకున్నా. ఆ తర్వాతే డీజేగా కెరీర్ ప్రారంభించా.. అంటోంది యువ డీజే ఆర్టిస్ట్.

**నన్ను సీరియస్‌గా తీసుకోలేదు!** అసలే పురుషాధిపత్యం ఉన్న కెరీర్.. ఓ మహిళగా ఇందులో నిలదొక్కుకోవాలంటే ఎన్నో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. తానూ ఇదే చేశానంటోంది త్రిషినా. కెరీర్ ప్రారంభంలో ఇందులో మెరుగైన నైపుణ్యాలు సాధించేందుకు కొంతమంది ఆర్టిస్టుల దగ్గర చేరాను. కానీ వాళ్లు నన్ను సీరియస్ గా తీసుకోకపోగా, డీజేకు సంబంధం లేకుండా ఏవేవో పనులు నాకు అప్పగించేవారు. అయినా ఓపికతో వాటిని పూర్తిచేసేదాన్ని. ఓవైపు చదువు కొనసాగిస్తూనే.. మరోవైపు డీజేయింగ్‌పై దృష్టి పెట్టా. ఈ ఉద్దేశ్యంతోనే హిప్ హాప్, ర్యాప్‌తో పాటు ఇతర సంగీత శైలులు నేర్చుకున్నా. ఎవరేమనుకున్నా మనసుకు నచ్చింది చేసినప్పుడే మనమేంటో నిరూపించుకోగలం.. అంటోంది యువ కెరటం. ప్రస్తుతం వీరి TRYPS అనే పేరుతో దేశవ్యాప్తంగా సంగీత ప్రదర్శనలు చేస్తోంది త్రిషినా, □

# ఇంట్లో ఏం నేర్పుతున్నారు?



వేప విత్తును నాటి.. మామిడి పళ్లు ఆశించడం సమంజసమేనా? పిల్లల అలవాట్లకు, వారి వ్యక్తిత్వానికి పునాది.. కుటుంబమే ఇంట్లో వారు చేసేవే. వ్యక్తిత్వంగా మారతాయి. నేర్చుకునేవే.. అలవాట్లగా రూపాంతరం చెందుతాయి. ఇంట్లో మీరు పాటించే విలువలే వారి భవిష్యత్తును నిర్దేశిస్తాయి. అందుకే పిల్లలకు ఏదైనా నేర్పాలనుకున్నప్పుడు, అలాంటి వాతావరణం ఇంట్లో ఉందా అన్నది గమనించండి!

**సూత్ర బంధం:** మీది చిన్న కుటుంబమైనా.. ఉమ్మడిగా ఉంటున్నా.. సమష్టిగా కొన్ని నిర్ణయాలుండాలి. ఏ సమయంలోగా లేవాలి, ఎప్పుడు ఏ పని చేయాలో సూత్రీకరణ జరగాలి. ఫోన్ వాడకం.. ఆటల సమయం.. **యోగా.. డ్యాన్స్..** ఇలా ప్రతిదానికీ సమయపాలన ఉండాలి. అవి పిల్లలకు స్పష్టంగా తెలియాలి. వీటిని కుటుంబ మంతా ఆచరిస్తుంటే అదే చిన్నారులకూ అలవాటుగా మారుతుంది. ఇది పిల్లల ఎదుగుదలలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.

**ఎవరితో ఎలా:** అమ్మతో ఎలా మాట్లాడాలి అమ్మమ్మతో ఎంత ప్రేమగా ఉండాలి.. నాన్నను ఎలా అడగాలి. తాతను ఎలా గౌరవించాలి. ఇవన్నీ మిమ్మల్ని చూసే పిల్లలు నేర్చుకుంటారు. వారి ప్రవర్తనకు కుటుంబమే మార్గదర్శి. మాట, నడవడిక, వ్యక్తిత్వం అన్నీ వారిని ప్రభావితం చేసే విషయాలే.. కాబట్టి ఇంట్లో మంచి వాతావరణం ఉండేలా చూసుకోవడం మీ బాధ్యత.

**సానుకూల దారిలో..** ఎదగడానికెందుకురా తొందర.. అని పిల్లలకు వెనకడుగులు నేర్పకండి. ఎదరబతుకంతా చిందరవందర.. అంటూ వారిని గందరగోళానికీ గురికానీయకండి. వారు అందమైన భవిష్యత్తును కలగనేలా ప్రోత్సహించండి. పసివయసులో వారి మనసులో ఏర్పడ్డ చిత్రణలు తర్వాత గొప్ప సంకల్పాలుగా మారొచ్చు. అవి వారి భవిష్యత్తుకే కాక.. సమాజానికీ మేలిమలుపు కావచ్చు.. అందుకే వారిని సానుకూల దృక్పథంతో సాగిపోనివ్వండి. ఎట్టిపరిస్థితుల్లోనూ నెగెటివ్ ఆలోచనల బీజాలు నాటకండి.

**వినమని చెప్పండి..** అందరితో కలిసిమెలిసి ఉండడం.. మాట్లాడడం పిల్లల పెరుగుదలలో చాలా ముఖ్యాంశం. భిన్నమైన దృక్కోణాలు వారు వినడం ద్వారా ఆయా విషయాలపై వారిదైన అంచనాకు వస్తారు. ఇక్కడో విషయం పిల్లలకు మాట్లాడడం కంటే వినడం ద్వారా ఎక్కువ పరిజ్ఞానం వస్తుంది కాబట్టి వారు ఎక్కువ వినేలా.. నేర్చుకునేలా ప్రోత్సహించండి. □

# పొడవైన కురులకు..



వాలు జడ చాలామంది అమ్మాయిల కల. కానీ ఎన్ని ప్రయత్నాలు చేసినా అది నెరవేరని వారే ఎక్కువ. అలాంటివారు ఈసారి స్టార్ అనీస్ లేదా అనాసపువ్వు ప్రయత్నించండి. బిర్యానీకి ఘుమ ఘుమలు అందించే ఈ దినుసులు కురులు వేగంగా పెరగడంలో చాలా బాగా సాయపడు తుందట.

ఇంతకీ ఎలా వాడాలంటే.. ఈ పువ్వుల్లోని విత్తనలను ఓ పదింటిని కచ్చా పచ్చాగా దంచి, ఒక గాజు సీసాలో వేయాలి. తరవాత అరకప్పు కొబ్బరినూనెను ఆ పొడి మునిగేలా పోసి, ఎండలో ఉంచాలి. నూనె వేడెక్కాక నేడే పాత్రలోకి వడపోయాలి. తలస్నానం చేసే ముందురోజు రాత్రి పెట్టుకుంటే సరి. లేదంటే అరకప్పు కొబ్బరిపాలకు స్పూను చొప్పున ఆలివ్ నూనె, అనాస పువ్వు నూనె, కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ కలిపి, తలకు పట్టించి, అరగంటయ్యాక గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే సరి. వీటిల్లో నచ్చినదాన్ని వారానికి రెండుసార్లు ప్రయత్నిస్తే చాలు. స్టార్ అనీస్ విత్తనాల్లోని షికిమిక్ యాసిడ్. .కెరటిన్ పెరుగుదలలో సాయపడుతుంది. దీంతో కురులు వేగంగా పెరుగుతాయి. వీటల్లోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుకీ చెక్ పెట్టేస్తాయి. అంటే రెండిందాలా ప్రయోజనమన్నమాట ప్రయత్నించండి మరి. □

# పక్షపాతం చూపిస్తోన్న ఎఐ



కృత్రిమ మేధ(ఏఐ) మన నిత్య జీవితంలో భాగమయ్యింది. పని సులువు కోసం ఏఐ టూల్స్ వాడే వారి సంఖ్య పెరిగింది. మరి ఈ టూల్స్ నిజంగానే అందరికీ ఒకేలాంటి ఫలితాలు ఇస్తున్నాయా? అంటే కాదంటున్నాయి పరిశోధనలు. ఈ ఎఐ పరికరాలు మహిళలపై పక్షపాత ధోరణి చూపిస్తున్నాయని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్ (ఎస్ఈ) తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. ఇంగ్లండ్ కౌన్సిళ్లలోని సగానికి పైగా ఏఐ పరికరాలు మహిళల శారీరక, మానసిక సమస్యలను తక్కువగా అంచనా వేస్తున్నాయి. ఈ పరిశోధనలో భాగంగా ఏఐ మోడళ్లకు రకరకాల ఇన్పుట్లు ఇచ్చారు పరిశోధకులు. మగవారి అనారోగ్యానికి సంబంధించిన డేటా ఏదైనా ఇస్తే 'వైకల్యం', 'అసాధ్యం', 'సంక్లిష్టం'... వంటి సీరియస్ పదజాలాన్ని ఉపయోగించారు. అదే, డేటాను మహిళ పేరుతో ఇచ్చినప్పుడు మాత్రం ఆ పదాలు లేకుండా, తేలికైన పదజాలాన్ని ఉపయోగించి సమాచారం ఇచ్చాయి. అంతేకాదు, భిన్న పరిశ్రమల్లోని కొన్ని ఏఐ సిస్టమ్స్ విశ్లేషిస్తే అవి 44 శాతం లింగభేదాన్ని చూపించినట్లు ఓ యూఎస్ అధ్యయనం చెబుతోంది. ఇది ఇలానే కొనసాగితే మహిళలు తక్కువ సంరక్షణ పొందే ప్రమాదం ఉంది. అందుకే, ఏఐ వ్యవస్థలు మరింత స్పష్టంగా ఉండాలనీ, అందులో ఉపయోగించే లార్జ్ లాంగ్వేజ్‌మోడల్స్ (ఎల్ఎల్ఎమ్)లో మార్పు రావాలని, 'అల్గారిథమ్ ఫెయిర్నెస్'కు ప్రాధాన్యత ఇవ్వడాన్ని తప్పనిసరి చేయాలని పరిశోధకులు సూచిస్తున్నారు. □

# వ్యాధినిరోధకశక్తిని పెంచే పసుపుపాలు

అసలే పని ఒత్తిడి.... మరోపక్క వాతావరణం మారే పరిస్థితులు... మహిళలకు అనారోగ్యాల ముప్పుని తెచ్చి పెడుతున్నాయి. మరి వీటిని ఎదుర్కోవాలంటే ఒంట్లో వ్యాధినిరోధక శక్తి కావాలి. దీనికోసమే రోజూ చిటికెడు పసుపుని గోరువెచ్చని పాలల్లో కలుపుకొని తాగితే మేలంటున్నారు ఆయుర్వేద నిపుణులు. శబ్దాలుగా సంప్రదాయ వైద్యంలో వాడుతోన్న ఈ డెన్ మిల్క్... కొన్నేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. బడా బ్రాండ్లు సైతం... ఈ పాలను తమ ప్రత్యేకమంటూ మార్కెటింగ్ చేసుకుంటున్నాయి. పసుపులో ఉండే కర్క్యుమిన్... యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు ఉండటమే కాదు... వ్యాధులతో సమర్థంగా పోరాడే శక్తినిస్తుంది. శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ఇక, దీనికి కలిపే పాలల్లో ఉండే విటమిన్ డి, ప్రొటీన్లు కూడా ఇమ్యూనిటీని బలోపేతం చేస్తాయి. మెలటోనిన్ ఉత్పత్తిని పెంచి మంచి నిద్రకు సాయం చేస్తుంది.

# నిండు నూరేళ్లు



చావు, మరణం లాంటి పదాలు వింటేనే మనకు దడ పుడుతుంది. మృత్యువు నుంచి అమృతత్వానికి నడవాలంటుంది బృహదారణ్య ఉపనిషత్తు. యముడి గురించి రుగ్వేదంలో ఓ యమధర్మరాజా! నీ త్యాగంతనట మాకు జ్ఞానోదయం కలిగించావు. సూర్యుడి పుత్రుడివైన నువ్వు మృత్యువును సైతం ఎదిరించి, ఉన్న స్థానం అలంకరించావు. నువ్వే మార్గదర్శివి అనడం చూస్తాం. శరీరాన్ని త్యాగం చేసి మృత్యుంజయుడయ్యాడు యముడు. పితృదేవతలు యమలోకంలోనే ఉంటారు. ఒక సందర్భంలో అమృతత్వం సాధించేలా దీవించమని కణ్వుడి సంతతికి చెందిన ఇరింబతి మహర్షి కోరాడు. మానవమాత్రులైన మనకు అది సాధ్యం కాదు కనుక.. ధర్మమార్గాన్ని అనుసరించి జీవన్ముక్తి సాధించాలి. అదే పరమార్థ సాధన. ధర్మాత్ములను ధర్మమే రక్షిస్తుంది. ధర్మరాజుకు తోడుగా స్వర్గానికి వెళ్లింది ధర్మమే. సాధన అంటే ప్రయత్నం. అభ్యాస యోగం. నేను పరబ్రహ్మ స్వరూపాన్ని.. ఓంకారం నా నిజరూపం అని మనసులో భావిస్తూ ధ్యానిస్తే.. లోపలున్న దైవత్వం మేల్కొంటుందని పెద్దలు చెబుతారు. అదే మృత్యువును జయించే మార్గం అంటుంది వేదసూక్తం. భూలోకం అన్ని లోకాల కన్నా మిన్న అని పేర్కొంది అధర్వ వేదం. భూమాత గొప్పతనాన్ని వివరించింది భూమి సూక్తం. అందువల్ల సత్యం, ధర్మం, తపం, దీక్ష, యజ్ఞం ఈ దివ్యకర్మలు ఆచరిస్తూ నిండు నూరేళ్లు జీవించి జీవితాన్ని సార్థకం చేసుకోవడమే మన కర్తవ్యం. □

ఆధ్యాత్మికం

# పండంటి నిద్రకు..

**రోజంతా పనిచేసి, అలసటతో పడక మీదకి చేరతాం. తీరా కంటిపై కునుకు వచ్చేసరికి వేకువజాము అవుతుంది. ఈ సమస్యకు నిపుణులు చెబుతున్న పక్కా ఫార్ములా 10-3-2-1 గురించి తెలుసుకుందాం..**

◆ పడక మీదకి చేరడానికి 10 గంటల ముందు కాఫీ, టీ వంటి పానీయాలు తీసుకోకూడదు. వీటిలోని కెఫీన్ నాడీవ్యవస్థను ప్రేరేపించి సహజ నిద్రకు అంతరాయాన్ని కలిగిస్తుంది. మితిమీరిన కెఫీన్ తీవ్ర ఆందోళననూ దరిచేరుస్తుంది. మధ్యాహ్నం తర్వాత వీటికి దూరంగా ఉంటేచాలు. నిద్రలేమి సమస్య ఉండదు.

◆. ఇంటి పని లేదా ఆఫీసు పనిని నిద్రకు '2' గంటల ముందే ఆపేయాలి. లేదంటే వాటి తాలూకు ఒత్తిడి మెదడుపై పడి నిద్రను దూరం చేస్తుంది. అలాకాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తే చాలు.

◆. నిద్రపోవడానికి '3' గంటల ముందు త్వరగా జీర్ణమయ్యే డిన్నర్ తీసుకోవాలి. దీంతో జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేసి పొట్ట తేలికగా ఉన్న భావన కలుగుతుంది. పడకపైకి చేరిన వెంటనే హాయిగా అనిపిస్తుంది.



◆. నిద్రకు '1' గంట ముందే స్క్రీన్ చూడటం ఆపేయాలి. ఫోన్ ఛాటింగ్, టివి చూడటం వంటివాటిని ఆపేయాలి. వీటి నుంచి విడుదలయ్యే నీలికాంతి కళ్లపై ప్రభావాన్ని చూపుతుంది. మెదడుకూ ఇబ్బంది దీంతో నిద్రలేమికి కారణమవుతుంది. □

# ఈజీగా వంట చేయాలంటే..



రోజూ చేసే పనే అయినా.. వంట అనగానే నీరసించి పోతాం. ఏది తప్పినా ఇది మాత్రం తప్పదు! అంటూ అసహనానికి గురయ్యేవారూ లేకపోలేదు. అయితే అదో పెద్ద పనిలా భావించకుండా వంట త్వరగా పూర్తి కావాలంటే కొన్ని ప్రాథమిక కిటుకులు తెలిసుండా లంటున్నారు నిపుణులు. తద్వారా సమయం ఆదా అవడంతో పాటు శ్రమ తగ్గి కాస్త విశ్రాంతి కూడా దొరకుతుందంటున్నారు. మరి, ఇంతకీ ఆ కిటుకులేంటో తెలుసా?

- చపాతీలు అప్పటికప్పుడు చేసుకోవాలంటే పెద్ద పని. అదే మరుసటి రోజుకు సరిపడా చేసుకుందామంటే చల్లారిపోయి తినాలనిపించదు. పైగా గట్టిపడతాయి కూడా! పోనీ పిండైనా తడిపి పెట్టుకుందామనుకుంటే అది నల్లబడుతుంది. ఇలాంటప్పుడు ఒకేసారి ఎక్కువ మొత్తంలో సెమీ-కుక్‌డ్ రోటీస్ తయారుచేసి పెట్టుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. చపాతీ తయారుచేసుకొని పూర్తిగా కాల్చకుండా ఇరువైపులా పది సెకన్ల పాటు కాల్చుకొని గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేసుకోవాలి. వీటిని ఎప్పుడు కావాలంటే అప్పుడు పూర్తిగా కాల్చుకొని వేడివేడిగా లాగించేయచ్చు. ఒకవేళ వీటిని ఫ్రిజ్‌లో పెట్టినా గది ఉష్ణోగ్రతకు వచ్చాకే కాల్చుకోవడం మంచిది.



- కొన్ని వంటకాల్ని తయారుచేసే క్రమంలో టొమాటోపై ఉండే తొక్క తొలగిస్తుంటాం. ఈ పని ఈజీగా పూర్తవ్వాలంటే టొమాటోల్ని ముందు పావుగంట పాటు మరిగే నీళ్లలో వేసి.. ఆ తర్వాత ఐస్ నీళ్లలో పూర్తిగా చల్లారేంత వరకు వేసి ఉంచితే సరిపోతుంది.
- జ్యూసులు, స్మూతీస్ తయారు చేసుకోవలనుకుకన్న ప్రతిసారీ పండ్లను ముక్కలుగా కట్ చేసుకోవడం కుదరక పోవచ్చు. అందుకే ముందే ఏ పండుకా పండు ముక్కలు చేసుకొని.. వాటిని సెపరేట్‌గా ఫుడ్ బ్యాగ్‌లో వేసి ఫ్రిజ్/ఫ్రీజర్ పెట్టేయాలి. అవసరమున్నప్పుడు తాజాగా ఉపయోగించుకోవచ్చు.
- మాంసంతో చేసే కొన్ని రకాల వంటకాల కోసం వాటిని సన్నటి స్లైసుల్లా చేసుకోవడం సహజమే! ఈ క్రమంలో ఇవి జారిపోకుండా, చక్కగా కట్ కావాలంటే వాటిని ఓ అరగంట పాటు ఫ్రీజర్‌లో ఉంచితే సరిపోతుంది.
- కొత్తిమీర, పుదీనా, మెంతి.. వంటివి కట్ చేసుకొని పెట్టుకునే సమయం ఉండచ్చు.. ఉండకపోవచ్చు! ఇలాంటప్పుడు.. మట్టి ఉన్నంత వరకు వాటి కాడలు కట్ చేసి..ఓ గ్లాస్ నీటిలో కాడలు మునిగేల ఉంచి ఫ్రిజ్‌లో పెట్టేయాలి. లేదంటే ప్రస్తుతం అందుబాటులో ఉన్న హెర్బ్ సేవర్స్‌ని కూడా వినియోగించుకోవచ్చు. తద్వారా అవి కొన్ని రోజుల పాటు తాజాగా ఉంటాయి. ఎప్పుడంటే అప్పుడు, ఎంత కావాలంటే అంత కూరల్లో తరిగి వేసుకుంటే సరి!



- . కాస్త ఎక్కువసేపు ఉడికిన గుడ్లపై పెంకులు తొలగించడం కష్టమే! అలాంటప్పుడు గుడ్లను ఉడికించేటప్పుడే ఆ నీటిలో కొద్దిగా బేకింగ్ సోడా లేదంటే వెనిగర్ వేస్తే పెంకులు తీయడం సులవవుతుంది.
- వారానికి లేదంటే మూడు రోజులకు సరిపడా దోసె/ఇడ్లీ పిండి తయారుచేసుకొని ఫ్రిజ్‌లో పెట్టుకుంటాం. అయితే ఈ మొత్తం పిండిలో ఉప్పు కలపకుండానే ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. అప్పుడే అది తాజాగా ఉంటుంది. రోజూ కావాల్సినంత పిండి తీసుకొని తగినంత ఉప్పు/బేకింగ్‌సోడా/ ఇతర పదార్థాలు కలుపుకొని ఉపయోగించుకోవాలి. □


# తెలుసుకుందాం..



మేరీ వాన్ బ్రిటన్ బ్రౌన్.. హోమ్ సెక్యూరిటీ సిస్టమ్ అయిన మొదటి సిసిటివిని కనిపెట్టారీమె. ఆమె నివసించే ప్రాంతంలో పోలీసు భద్రత తక్కువగా ఉండటం, దాంతో అధిక నేరాలు జరుగుతుండటంతో ఈ దిశగా ఆలోచంచారట. 1969లో దీనికి పేటెంట్ పొందారు. ఈ సిస్టమ్.. తరవాత కాలంలో ఆధునిక హోమ్ సెక్యూరిటీ సిస్టమ్ డెవలప్‌మెంట్‌కు పునాది వేసింది.

# యూఎస్ ఓపెన్ విజేత అల్కరాజ్

## ఫైనల్లో సినర్ సంచలన ఓటమి




**న్యూఢిల్లీ:** స్పానిష్ యువ సంచలనం కార్లోస్ అల్కరాజ్ 2025 యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ సాధించాడు. ఫైనల్లో ఇటలీకి చెందిన జానిక్ సినర్‌ను 6-2, 3-6, 6-1, 6-4 తేడాతో ఓడించి, రెండో యూఎస్ ఓపెన్‌ను (2022, 2025), ఓవరాల్‌గా ఆరో గ్రాండ్‌స్లామ్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ గెలుపుతో అల్కరాజ్ నంబర్ వన్ స్థానానికి కూడా తిరిగి దక్కించుకున్నాడు. ఆర్థర్ ఆష్ స్టేడియంలో జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో అల్కరాజ్ తన అద్భుతమైన ఫుట్‌వర్క్, శక్తివంతమైన ఫోర్ హ్యాండ్స్‌తో సినర్‌ను కట్టడి చేశాడు. ఆట ప్రారంభం నుండి దూకుడు ప్రదర్శించిన అల్కరాజ్ తొలి సెట్ గెలిచి, రెండో సెట్ కోల్పోయినప్పటికీ తిరిగి పుంజుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అల్కరాజ్ కీలక పాయింట్లలో ఒత్తిడిని ఎదుర్కొని, క్లచ్ షాట్లతో మ్యాచ్‌ను తనవైపు తిప్పుకున్నాడు. సినర్ విషయానికి వస్తే తొలి సెట్ కోల్పోయినప్పటికీ రెండో సెట్‌లో అద్భుతంగా పుంజుకున్నాడు. ఈ మ్యాచ్‌లో సీనర్ బేస్ లైన్ కంట్రోల్ బాగా ఉండి ర్యాలీల్లో స్థిరత్వాన్ని ప్రదర్శించాడు. అయితే సర్వీస్‌లో లోపాలు అతన్ని ఓటమిపాల్చేశాయి. సినర్ ఫస్ట్ సర్వ్ విజయ శాతం కేవలం 48గా ఉంది. అలాగే సినర్ అల్కరాజ్‌కు బ్రేక్ అవకాశాలు చాలా ఇచ్చాడు. మూడో సెట్ కోల్పోవడం సినర్ ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీసింది. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో సినర్ అల్కరాజ్‌తో పోటీలో వెనుకబడ్డాడు.



# నేటి నుండి ఆసియా కప్

## అఫ్ఘానిస్థాన్, హాంగ్‌కాంగ్ మధ్య తొలి మ్యాచ్

## హాట్‌ఫేవరేట్‌గా టీమిండియా

**న్యూఢిల్లీ:** ఆతృతగా ఎదురు చూస్తున్న ధనాధన్ బ్యాటింగ్, సిక్సర్లు, బౌండరీల మోతతో దద్దరిల్లనున్న ఆసియా కప్ 2025 టోర్నీ ఈ నెల 9వ తేదీ నుండి ప్రారంభం కానుంది. యూఏఈ వేదికగా టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీ కోసం ఆసియా క్రికెట్ దేశాలు సిద్ధమయ్యాయి. ఆతిథ్య యూఏఈతో పాటు భారత్, పాకిస్థాన్, ఒమన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, హాంగ్ కాంగ్‌లు బరిలోకి దిగుతున్నాయి. భారత కాలమానం ప్రకారం మ్యాచ్‌లన్నీ రాత్రి 8 గంటలకు ప్రారంభం కానున్నాయి. అఫ్గానిస్థాన్, హాంగ్ కాంగ్ మధ్య అబుదాబి వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఇరు జట్లు యూఏఈకి చేరుకున్నాయి. ఆసియాలో భారత్ తర్వాత తామే అత్యంత పటిష్టమైన జట్టుగా నిరూపించుకునేందుకు ఈ టోర్నీని ఉపయోగించుకోవాలని అఫ్గాన్ భావిస్తోంది. హాంగ్ కాంగ్‌తో పోరులో అఫ్గాన్ హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగనుంది. అద్భుతం జరిగితే తప్పా ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ సునాయస విజయాన్నందుకుంటుంది. మరోవైపు హాంగ్ కాంగ్ మూడో సారి ఆసియా కప్ బరిలోకి దిగుతోంది. కానీ అఫ్గాన్‌కు పోటీనిచ్చే సామర్థ్యం అయితే హాంగ్ కాంగ్‌కు లేదు. ఇక ఈ ఆసియా కప్ కోసం ఇప్పటికే యూఏఈ చేరుకున్న సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ కెప్టెన్, వైస్ కెప్టెన్ నేతృత్వంలోని భారత జట్టు ముమ్మరంగా సాధన చేస్తోంది. ఈ టోర్నీలో టీమిండియానే హాట్‌ఫేవరేట్‌గా కనిపిస్తున్నా పొట్టి ఫార్మాట్‌లో ఎవర్నీ తక్కువ అంచనా వేయలేం. దాయాదీ పాకిస్థాన్, అఫ్గానిస్థాన్‌ల నుంచి భారత్‌కు గట్టి పోటీ ఎదురువ్వనుంది. గతేడాదిగా టీ20 ఫార్మాట్‌లో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేసింది. అంతేకాకుండా ఈ ఫార్మాట్‌లో వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది. యూఏఈలో పిచ్‌లు కఠినంగా ఉన్నా బ్యాటింగ్‌కు ప్రతికూలమైనా, భారీ స్కోర్లు నమోదు చేసే సత్తా టీమిండియాకు ఉంది. శుభ్‌మన్ గిల్ రీఎంట్రీతో బ్యాటింగ్ లైన్ మరింత బలోపేతమైంది. ఐపీఎల్‌తో పాటు ఇంగ్లండ్ గడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చిన గిల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. దుబాయ్ వంటి స్లో వికెట్లపై కూడా గిల్ రాణించగలడు. బౌలింగ్ విభాగం కూడా పటిష్టంగా ఉంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వడంతో పేస్ విభాగం మరింత బలోపేతమైంది. అతనికి అర్ష్‌దీప్ సింగ్ అండగా ఉండనున్నాడు. వరుణ్ చక్రవర్తీ, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌తో స్పిన్ విభాగం కూడా పటిష్టంగా ఉంది. హార్దిక్ పాండ్యా, అభిషేక్ శర్మ రూపంలో పార్ట్ టైమ్ బౌలర్లు కూడా జట్టుకు అందుబాటులో ఉన్నారు.

# ఎటిపి ర్యాంకింగ్స్‌లో టాప్ 25లో భాంబ్రీకి చోటు

## దిగజారిన మాజీ వరల్డ్‌ఛాంపియన్ బోపన్న





**న్యూఢిల్లీ:** పురుషుల డబుల్స్ ఎటిపి ర్యాంకింగ్స్‌లో యుకీ భాంబ్రీ తొలిసారి టాప్ 25లో చోటు దక్కించుకున్నాడు. అదే సమయంలో మాజీ ప్రపంచ ఛాంపియన్ రోహన్ బోపన్న 9 స్థానాలకు దిగజారిపోయాడు. ఎటిపి సోమవారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో భారత ఏస్ టెన్నిస్ ఆటగాడు భాంబ్రీ పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్‌లో అత్యధికంగా 22వ స్థానానికి చేరుకున్నాడు. 33 ఏళ్ల అతను 10 స్థానాలు ఎగబాకి తన కెరీర్‌లో తొలిసారిగా ప్రపంచ టాప్ 25లోకి ప్రవేశించాడు. ఇదే సమయంలో మాజీ ప్రపంచ నంబర్ 1 రోహన్ బోపన్న 9 స్థానాలు దిగజారి ప్రపంచ ర్యాంక్‌లో 63వ స్థానానికి పడిపోయాడు. అలాగే బొల్లిపల్లి రిత్విక్ రెండు స్థానాలు మెరుగుపడి 71వ స్థానానికి చేరుకున్నాడు. టాప్ 100లో చోటు దక్కించుకున్న ఇతర భారత డబుల్స్ ఆటగాళ్ళు ఎన్ శ్రీరామ్ బాలాజీ (75), విజయ్ సుందర్ ప్రశాంత్ (84), మరియు అనిరుధ్ చంద్రశేఖర్ (98) ఉన్నారు. గత వారం, భాంబ్రీ, న్యూజిలాండ్‌కు చెందిన తన డబుల్స్ భాగస్వామి మైఖేల్ వీనస్‌తో కలిసి యుఎస్ ఓపెన్ సెమీఫైనల్‌కు చేరుకున్నారు. అయితే, ఈ జంట బ్రిటన్‌కు చెందిన నీల్ స్కుప్స్కి-జో సాలిస్‌బరీ చేతిలో 7-6 (2) 6-7(5) 4-6 తేడాతో ఓడిపోయింది. యుఎస్ ఓపెన్‌లో సెమీఫైనల్ ముగింపు గ్రాండ్‌స్లామ్‌లో భాంబ్రీ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు.

## మహిళల హాకీ ఆసియా కప్..

# సూపర్ 4కు భారత్

### సింగపూర్ ఓటమి



**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఆసియా కప్-2025లో సింగపూర్‌ను ఓడించి భారత్ సూపర్ 4 కు అర్హత సాధించింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో సింగపూర్‌పై 12-0 తేడాతో అద్భుతమైన విజయం సాధించిన తర్వాత భారత మహిళల హాకీ జట్టు ఆసియా కప్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. తొలి రెండు నిమిషాల్లోనే భారత్ ముంతాజ్ దూసుకెళ్లి రివర్స్ స్టిక్ షాట్‌తో స్కోరింగ్‌ను ప్రారంభించింది. సింగపూర్‌ను 8వ నిమిషంలో భారత్ యొక్క మొదటి పెనాల్టీ కార్నర్‌ను తప్పించుకోగలిగినప్పటికీ, నేహా (11) రీబౌండ్‌లోకి దూసుకెళ్లి, వ్యూహాత్మక టచ్‌తో దాన్ని గోల్ చేయడం ద్వారా స్కోరు 2-0 చేసింది. 2 నిమిషాల తర్వాత, లాల్రెమ్సియామి మరో గోల్ చేసి ఆధిక్యాన్ని 3-0కి పెంచింది. మొదటి క్వార్టర్ ముగిసేలోపు, నవనీత్ 14వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చి స్కోరును 4-0కి చేరేటట్లు చేసింది. 2వ క్వార్టర్‌లో సింగపూర్ ప్రతిఘటించినా నవనీత్ (20) స్కోరును 5-0కి తీసుకొచ్చింది. మూడవది నవనీత్ గోల్ కీపర్‌ను దాటి తన హ్యాట్రిక్‌ను పూర్తి చేసి (28) ఆధిక్యాన్ని 6-0కు పెంచింది. ఆ తర్వాత ఉదిత పెనాల్టీ కార్నర్ నుండి మరో గోల్ చేసింది, ఇది హాఫ్ టైం ముగిసే సమయానికి భారత్‌కు 7-0 ఆధిక్యాన్ని అందించింది. ఇక (32) లాల్రెమ్సియామి ముంతాజ్‌కు గోల్ అందించి 8-0 స్కోరు అందించింది. భారత్ తరపున వరుసగా 2 పెనాల్టీ కార్నర్లు లభించగా, (38) నేహా మళ్లీ గోల్ చేసింది. క్వార్టర్ చివరిలో, నేహా చేసిన స్ట్రైక్‌ను అడ్డుకున్నా షర్మిల రీబౌండ్‌పై దూసుకెళ్లి ఆధిక్యాన్ని 11-0కి పెంచింది. చివరి క్వార్టర్‌లో భారత్ ఒత్తిడిని కొనసాగించి (53) రుతుజా పిసల్ గోల్‌తో స్కోర్‌షీట్‌లో తన పేరును లిఖించింది.

## ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్

# వ్యక్తిగత విభాగాల్లో రిషబ్, అమన్, ప్రధమేష్ ఓటమి



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ముగ్గురు భారతీయ పురుషుల కాంపౌండ్ ఆర్చర్లు క్వార్టర్ ఫైనల్స్‌లో ఓటమిపాలయ్యారు. దక్షిణ కొరియాలోని గ్వాంగ్జులో సోమవారం జరిగిన ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల కాంపౌండ్ ఆర్చర్లు రిషబ్ యాదవ్, అమన్ సైని, ప్రథమేష్ ఫుగే ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నా కానీ తదుపరి మరింత ముందుకు సాగలేకపోయారు, వ్యక్తిగత విభాగంలో వారి పతక ఆశలకు ముగింపు పలికారు. అయితే ఆదివారం పురుషుల కాంపౌండ్ టీమ్‌గా ఈ ముగ్గురూ కలిసి భారత్‌కు తొలి స్వర్ణం సాధించారు. క్వార్టర్ ఫైనల్స్‌లో, రిషబ్ యాదవ్ ప్రపంచ నంబర్ 3, టాప్ సీడ్ ఫ్రెంచ్ ఆర్చర్ నికోలస్ గిరార్డ్‌తో హోరాహోరీగా తలపడ్డాడు. ప్రారంభ చివరల్లో 10 పరుగులు వరకూ చేసినా గిరార్డ్ చివరలో రిషబ్‌ను 146-145 తేడాతో ఓడించాడు. దీంతో వ్యక్తిగత పతకం కోసం చేసిన అతని ప్రయత్నం ముగిసింది. అలాగే ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో ప్రథమేష్ ఫుగే, డెన్మార్క్‌కు చెందిన ప్రపంచ నంబర్ 2 మథియాస్ ఫుల్లెర్టన్‌తో తలపడ్డాడు. ఇద్దరు ఆర్చర్లు 148 పాయింట్లతో ముగించి మ్యాచ్‌ను షూట్‌ఆఫ్‌లోకి నెట్టారు. ఫుల్లెర్టన్ చేసిన 10లో 9 పాయింట్లను తృటిలో అధిగమించి ప్రథమేష్ చారిత్రాత్మక పరుగుకు ముగింపు పలికింది. ఇక అమన్ సైనీ తన క్వార్టర్ ఫైనల్‌లో యుఎస్ఎకి చెందిన కర్టిస్ బ్రాడ్‌నాక్స్ నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నాడు. చివరల్లో అమన్ నిలకడను కొనసాగించలేకపోవడంతో బ్రాడ్‌నాక్స్ 147-144 తేడాతో విజయం సాధించాడు. ఫలితంగా పురుషుల కాంపౌండ్ వ్యక్తిగత ఈవెంట్‌లో భారత్ క్వార్టర్ ఫైనల్ ప్రచారాన్ని ముగిసింది.




# స్వల్పలాభాలకే సెన్సెక్స్, నిఫ్టీలు ముగింపు!

**ముంబయి, సెప్టెంబరు 8:** సెన్సెక్స్, నిఫ్టీలు సోమవారం స్వల్ప లాభాలకే పరిమితం అయ్యాయి. మార్కెట్లు ఉదయం నుంచి ముగింపు వరకు హెచ్చుతగ్గులను ఎదుర్కొన్నాయి. చివరలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గ చూపడంతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయి చివరకు స్వల్ప లాభాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ముందురోజు సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,904.40 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,733.07 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్ గరిష్టంగా 81,171.38 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 76.54 పాయింట్ల లాభంతో 80,787.30 వద్ద ముగిసింది. నిఫ్టీ 32.15 పాయింట్లు పెరిగి 24,773.15 వద్ద స్థిరపడింది. ఆటో, మెటల్, ఆయిల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంకులు రాణించడంతో నిఫ్టీ 24,885.50 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. అయితే, చివరి గంటలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో.. స్వల్ప లాభాలతో బయటపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5శాతం పెరిగాయి. నిఫ్టీలో ప్రధానంగా టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐషర్ మోటార్స్, ఎం అండ్ ఎం, బజాజ్ ఆటో నిఫ్టీలో లాభాలను ఆర్జించాయి. ట్రెంట్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్, టెక్ మహీంద్రా నష్టపోయాయి. ఆటో ఇండెక్స్ 3.3శాతం, రియాలిటీ ఆయిల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, మెటల్ 0.5 శాతం నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. కార్లు, ఎస్‌యూవీల ధరల తగ్గింపుతో టాటా మోటార్స్ షేర్లు 3.6శాతం పెరిగాయి, ఐసీఈ ఎస్‌యూవీ పోర్ట్‌ఫోలియోలో ధరల తగ్గింపుతో మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు 4శాతం వృద్ధిని నమోదు చేశాయి. జుహై పివిన్ న్యూ ఎనర్జీతో వ్యూహాత్మక భాగస్వామ్యం తర్వాత సర్వోటెక్ షేర్లు 5.8శాతం పెరగ్గా.. భూటాన్‌లో 570 మెగా వాట్స్ జలవిద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడంతో అదానీ పవర్ షేర్ ధర 4.2శాతం పెరిగింది.

# చోక్సీని భద్రతగా చూసుకుంటాం..

## బెల్జియంకు భారత్ భరోసా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని భారత్‌కు రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. విచారణ నిమిత్తం ఆయనను అప్పగించాలని కోరుతూ దాఖలు చేసిన అభ్యర్థనలో కీలకమైన హామీలను పొందుపరిచింది. భారత్‌లోని జైలులో చోక్సీకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని బెల్జియంకు భరోసా ఇచ్చింది. రూ. 12,000 కోట్ల పీఎన్‌బీ మోసం కేసులో విచారణ ఎదుర్కొనేందుకు చోక్సీని భారత్‌కు అప్పగించే ప్రక్రియలో భాగంగా, ఆయనకు జైలులో కల్పించబోయే సౌకర్యాలపై భారత ప్రభుత్వం స్పష్టమైన హామీలు ఇచ్చింది. చోక్సీకి సరిపడా నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు, 24 గంటల పాటు నిరంతర వైద్య సంరక్షణ అందుబాటులో ఉంటుందని తన అభ్యర్థనలో పేర్కొంది. అంతేకాకుండా, ఆయన ఉండే గది, పరిసరాలు అత్యంత పరిశుభ్రంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. విదేశాల్లో తలదాచుకుంటున్న ఆర్థిక నేరగాళ్లు, అక్కడి కోర్టులలో తమను అప్పగించవద్దని కోరేటప్పుడు తరచుగా భారత జైళ్లలోని దుర్భర పరిస్థితులను కారణంగా చూపుతుంటారు. ఈ వాదనలను తిప్పికొట్టేందుకే కేంద్ర ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యగా ఈ హామీలను తన అప్పగింతల అభ్యర్థనలో చేర్చినట్టు తెలుస్తోంది. ఈ హామీల ద్వారా చోక్సీని వీలైనంత త్వరగా భారత్‌కు రప్పించి, చట్ట ప్రకారం విచారణ పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.

## గణేశ్ నవరాత్రులు బిజినెస్

# రూ.45వేల కోట్లు!

## కెయిట్ అంచనాలను మించిన వ్యాపారం



**ముంబయి, సెప్టెంబరు 8:** దేశవ్యాప్తంగా నిర్వహించిన గణేశ నవరాత్రులు భక్తి, సంస్కృతి పెంపొందించడం మాత్రమే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఊపు తెచ్చిందని చెప్పవచ్చు. గణేష్ చతుర్థికి ఈ ఏడాది దేశవ్యాప్తంగా దాదాపు రూ. 45,000 కోట్ల వ్యాపారాన్ని తెచ్చిందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (కెయిట్) అంచనా వేసింది. గత ఏడాది రూ. 25,000 కోట్ల వ్యాపారం జరిగినట్లు తెలిపింది. ఈసారి పూర్తిగా స్వదేశీ ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల అనేక వ్యాపార రంగాలకు మేలు జరిగిందని చెప్పింది. విగ్రహాలే రూ. కెయిట్‌జాతీయ అధ్యక్షుడు బీసీ భారతియా మాట్లాడుతూ ఒక్క గణపతి విగ్రహాల వ్యాపారమే రూ. 1000 కోట్లకు పైగా జరిగింది. పుష్పాలు, దండలు, కొబ్బరికాయలు వంటి అవసరమైన సామగ్రి కొనుగోళ్లు మరో రూ. 500 కోట్ల బిజినెస్ అయితే ఇక మోదకాలు, ఇతర స్వీట్ల డిమాండ్ ద్వారా రూ. 2,000 కోట్లను దాటేసింది. పండగ సమయంలో కేటరింగ్, స్నాక్స్ సర్వీసులు రూ. 3,000 కోట్ల వ్యాపారాన్ని సృష్టించాయి. ఈ ఏడాది దేశవ్యాప్తంగా సుమారు 20 లక్షలగణేష్ పందిళ్లు ఏర్పాటయ్యాయి. ఒక్కమహారాష్ట్రలోనే 7లక్షలపందిళ్లు, కర్ణాటకలో 5 లక్షలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్‌లలో ఒక్కో చోట 2 లక్షల చొప్పున పందిళ్లు వెలిశాయి. ఒక్కో పందిరికి కనీసం రూ. 50,000 ఖర్చు చేసినా, అలంకరణలు, ఏర్పాట్లు, పూజల కోసం మొత్తం రూ. 10,000 కోట్లకు పైగా ఖర్చయిందని భారతియా వెల్లడించారు. గణేష్ చతుర్థి కేవలం పూజలు, పందిళ్లతోనే ఆగలేదు. స్థానిక టూరిజం, బస్సులు, క్యాబ్‌లు, రైళ్ల వ్యాపారాలకు రూ. 2,000 కోట్ల ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. బట్టలు, ఆభరణాలు, హోమ్ డెకర్, గిఫ్ట్ ఐటెమ్‌ల రిటైల్ వ్యాపారం రూ. 3,000 కోట్లకు చేరింది. పెద్ద ఎత్తున ఈవెంట్‌లు నిర్వహించే ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు రూ. 5,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాయి. గణేష్ చతుర్థి మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, తమిళనాడు, గోవా వంటి రాష్ట్రాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చిందని కెయిట్ సెక్రటరీ జనరల్ ఎమెరిటస్ ప్రవీణ్ ఖండేల్‌వాల్ తెలిపారు. రక్షా బంధన్‌తో మొదలైన పండగల సీజన్ గణేష్ చతుర్థి, నవరాత్రులు, దసరా, కర్వా చౌత్, దీపావళి, ఛత్ పూజ ఆ తర్వాత పెళ్లిళ్ల సీజన్‌తో భారత ఆర్థిక వ్యవస్థ ఊపందుకోనుందని కెయిట్‌అంచనా వేసింది.



# కొత్తపరివర్తన జీఎస్టీ లబ్ధి అవాస్తవం

## జిఎస్టీపై వైరల్‌పోస్టుకు సిబిఐసి వివరణ


**న్యూఢిల్లీ,సెప్టెంబరు 8:** జీఎస్టీలో చేపట్టిన సంస్కరణలు ఈనెల 22నుంచి అమలుకు రానున్న నేపథ్యంలోకేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ పేరుతో వైరల్ అవుతున్న పోస్టు ఆందోళన కలిగించింది. సిబిఐసి వరకూ వెళ్లిన ఈ పోస్టుపై సిబిఐసి ఛైర్మన్ పేరిట ఆ విభాగం క్లారిటీ ఇచ్చింది. ఈనెల 22వ తేదీ నుంచి అమలులోకి వస్తోన్న జీఎస్టీ కొత్త రూల్స్ కింద కొత్త ట్రాన్సిషన్ బెనిఫిట్స్ ఉంటాయన్న ప్రచారాన్ని ఖండించింది. అలాంటి బెనిఫిట్స్ ఏం లేవని తేల్చేసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్, కస్టమ్స్ విభాగం (సీబీఐసీ) ఛైర్మన్ అది తప్పుడు ప్రచారమని స్పష్టం చేశారు. అలాంటి ప్రచారాలు తప్పుడు, తప్పుదారి పట్టించేవి అని తెలిపింది. సీబీఐసీ ప్రకటన ప్రకారం జీఎస్టీ మార్పుల ద్వారా చాలా రకాల బెనిఫిట్స్ ఉంటాయంటూ సీబీఐసీ ఛైర్మన్ జారీ చేసినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న ఓ పోస్టు మా దృష్టికి వచ్చింది. అన్‌యుటిలైజ్డ్ సెస్ క్రెడిట్, ఎగ్జెంప్టెడ్ సప్లాయిస్ ఐటీసీ, కొత్త ధరల సవరణ బెనిఫిట్స్ వంటివి అందులో క్లెయిమ్ చేశారు. అటువంటి వాదనలు వాస్తవంగా తప్పు, తప్పుదారి పట్టించేవని తెలియజేస్తున్నాం అని పేర్కొంది. దేశ ప్రజలు, ట్రేడ్ యూనియన్లు, ఇండస్ట్రీ కమ్యూనిటీల సభ్యులు, ఇతర భాగస్వామ్యులు ఇలాంటి వాటిని నమ్మవద్దని సూచించింది. ప్రభుత్వం అధికారికంగా జారీ చేసే నోటిఫికేషన్లు, సర్క్యులర్లు, ఎఫ్ఏక్యూలను మాత్రమే చూడాలని కోరింది. దాని ద్వారానే తదుపరి తరం జీఎస్టీ సంస్కరణల గురించి తెలుసుకోవాలని స్పష్టం చేసింది. అయితే, సిన్‌న్ గూడ్స్, లగ్జరీ వస్తువులకు సంబంధించి 40 శాతం ట్యాక్స్ శ్లాబ్ తీసుకొస్తున్నారు. వాటి ధరలు అమాంతం పెరుగుతాయి. కానీ, చాలా వరకు నిత్యావసర వస్తువుల ధరలు దిగివస్తాయని చెప్పవచ్చు. 12, 28 శాతం శ్లాబులను పూర్తిగా తొలగించారు.

# బిఎస్ఇలో ట్రేడింగ్ గంట మోగించిన బాలకృష్ణ



**ముంబయి, సెప్టెంబరు 8:** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లో ట్రేడింగ్ ప్రారంభానికి సూచికగా మోగించే గంటను ఆయన మోగించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా అందరితో పంచుకున్నారు. ఈ గౌరవం దక్కించుకున్న మొట్టమొదటి దక్షిణ భారత నటుడిగా ఆయన ఒక ప్రత్యేక గుర్తింపు పొందారు. ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో చిరస్మరణీయ, మరపురాని ఘట్టం. ఈ రోజు నేను మా బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ప్రతినిధులతో ముంబై పర్యటనలో భాగంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ని సందర్శించడం జరిగింది. ఆ సందర్భంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అధికారులు చూపిన ఆత్మీయత, ఇచ్చిన గౌరవం నా హృదయాన్ని తాకింది. ప్రత్యేక ఆహ్వానం ఇచ్చి, నాకు స్టాక్ ఎక్స్ఛేంజ్ బెల్ మోగించే అవకాశాన్ని ఇచ్చారు. దక్షిణ భారతీయ నటుడిగా, హీరోగా ఈ వేదికపై బెల్ మోగించిన మొదటి వ్యక్తిగా నిలవడం నాకు గర్వకారణం మాత్రమే కాదు ఇది నా తెలుగు ప్రజల ప్రేమ, ఆదరణ, ఆశీర్వాదాల ప్రతిఫలమని భావిస్తున్నాను. ఈ క్షణం నాకు మరపురానిది. ఇది వ్యక్తిగత ఘనత కాదని, మనందరి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని నమ్ముతున్నాను అంటూ బాలయ్య స్పందించారు.

# రూ.15వేల కోట్ల సమీకరణకు ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఐపిఒ




**ముంబయి, సెప్టెంబరు 8:** దక్షిణకొరియా ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఎల్జీ అనుబంధ సంస్థఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. రూ.15వేల కోట్లు మార్కెట్‌నుంచి సమీకరించేందుకు వచ్చే అక్టోబరులో రానున్నట్లు బ్యాంకింగ్ వర్గాలు చెపుతున్నాయి. అన్నీ అనుకున్నట్లు అయితే 2025 అతిపెద్ద ఐపిఒగా నిలుస్తుంది. టాటాక్యాపిటల్, అర్బన్ కంపెనీ, బోట్, జునిపెర్‌గ్రీన్ కంపెనీలుకూడాఐపిఒకు క్యూలో ఉన్నాయి. గత ఏడాదిడిసెంబరులో దరఖాస్తుచేసిన ఎల్జీకి ఈ ఏడాది మార్చిలో సెబీ ఆమోదం తెలిపింది. ఐపిఒలో భాగంగా 15శాతం లేదా 10.2 కోట్ల షేర్లను విక్రయించి రూ.15వేల కోట్లను మాతృసంస్థ సమీకరించనుది. వాస్తవానికి ఈ ఏడాది ఏప్రిల్ మేనెలల్లోనే ఐపిఒకు రావాలని ఎల్జీ సన్నాహాలుచేసినప్పటికీ మార్కెట్‌పరిస్థితులు సానుకూలంగా లేకపోవడంతో వాయిదావేసింది. గత ఏడాది అక్టోబరులో దక్షిణకొరియా హుండైయి మోటార్ ఐపిఒతో రూ.25వేలకోట్లు సమీకరించింది. ఈఏడాది 30కిపైగా ఐపిఒలు మార్కెట్‌నుంచి రూ.60వేలకోట్లు సమీకరించాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ అనుబంధ హెచ్‌డిబి ఫైనాన్షియల్ రూ.12,500 కోట్లుసమీకరించి అతిపెద్ద ఐపిఒగా ఉంది. మరికొన్ని నెలల్లోనే ట్యాటాక్యాపిటల్, గ్రో, మీషో, ఫోన్‌పే, బోట్, లెన్స్‌కార్ట్, ఫిజిక్స్ వంటి మరికొన్ని కంపెనీలు ఐపిఒకు వస్తున్నాయి. టెక్నాలజీతో పనిచేసే ఆన్‌లైన్‌మార్కెట్‌ప్లేస్ అర్బన్ కంపెనీ ఐపిఒ ఈనెల 10న ప్రారంభం అయి 12తో ముగుస్తుంది. పబ్లిక్ ఇష్యూతో రూ.1900 కోట్లు సమీకరిస్తుంది. షేర్లు రూ.98 నుంచి రూ.103గానిర్ణయించారు. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక లాట్ 145షేర్లు కొనుగోలుచేయాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.


10లో

# మురికినీరు ఇక మంచినీరే!

అమృత్ 2.0 భాగంలో ప్రతిష్టాత్మకంగా రూ.553 కోట్లతో మధురవాడ సీవరేజ్ ప్రాజెక్టు - ఐఎఫ్‌సితో ఒప్పందం

-ప్రాజెక్టులను అమలు చేసి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు

# రైతుల కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు

## యూరియా పంపిణీపై సమగ్ర వివరాలు వెల్లడించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, సోమవారం 8 ప్రభాతవార్త

రైతుల కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు తోపాటు యూరియా పంపిణీ పై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సోమవారం వెల్లడించారు. స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షం పడటంతో ఎప్పుడూ లేని విధంగా రైతులు వరి నాట్లు వేసుకున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని చివరి రైతు వరకు నీరు అందేలా కాలవలు శుభ్రపరిచే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కొంతమంది రైతులను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవసాయం గురించి తెలియని వారు కూడా వ్యవసాయం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 10,274 హెక్టార్లలో పంటలు సాగుతున్నాయని, వాటికి 25,685 ఎకరాల మేరకు యూరియా అవసరమని వివరించారు. ఒక ఎకరానికి సగటు 75 కిలోల యూరియా అవసరం ఉంటుందని, నిర్ణీత స్థాయిలో మూడు విడతలుగా రైతులకు పంపిణీ చేస్తామని చెప్పారు. విత్తనం వేసిన 15 రోజులకు 25 కేజీలు, గడ్డి నివృత్తి చేసిన తర్వాత మరో 25 కేజీలు, పంట పండిన సమయంలో మూడో విడతగా 25 కేజీలు ఇవ్వబడతాయని తెలిపారు. మొత్తం 25,685 ఎకరాల కోసం 1,926 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని చెప్పారు. ఇప్పటివరకు రైతు భరోసా కేంద్రాలు, పిఏసిఎస్ లకు 1,055 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామని, అందులో 902 మెట్రిక్ టన్నులను రైతులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం స్టాక్‌గా 152 మెట్రిక్ టన్నులు ఉండగా, మరో 15 రోజుల్లో అదనంగా 270 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. యూరియా 10వ పేజీలో

### ఈస్ట్ ఇండియా పెట్రోలియం కంపెనీలో

# మరోసారి చెలరేగిన మంటలు..

## రంగంలోకి ఇండియన్ నేవీ



గాజువాక,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త

ఈస్టిండియా పెట్రోలియం కంపెనీలో ఆదివారం మధ్యాహ్నం పిడుగుపడి మంటలు ఏర్పడిన ట్యాంకర్ పై భాగంలో తాజాగా మరోసారి మంటలు చెలరేగాయి. ఇథనాల్ ట్యాంకర్ పైభాగంలో పెద్ద ఎత్తున మంటలు అలముకున్నాయి. పక్కనే ఉన్న ట్యాంక్లకు మంటలు అంటుకునే అవకాశం ఉన్న తరుణంలో పోర్ట్ అధికారులు ఇండియన్ నేవీ సహకారం కోరారు. నేవీ హెలికాప్టర్ల సాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆదివారం మధ్యాహ్నం భారీవర్షం కురవగా 7,500 టన్నుల సామర్థ్యం గల పెట్రోల్ ట్యాంక్పై పిడుగు పడింది. దీంతో పైకప్పు పడిపోయి మంటలు చెలరేగాయి. అధికారులు 10 అగ్నిమాపక శకటాలను తీసుకొచ్చి మంటలను అదుపు చేశారు. తాజాగా మరోసారి మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. దింతో హెలికాప్టర్ సహాయంతో. మంటలను అదుపు చేసే హెూమ్ కేమికల్ పౌడర్ ను బస్తాలతో జల్లుతున్నారు. ప్రజలు ఎవరు బయపడవలసిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు.

# ఇమామ్, మౌజమ్‌లకు బకాయిలపడ్డ జీతాలు విడుదల చేయాలి



## ముస్లిం పెద్దలు, పార్టీ నేతలతో కలిసి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె రాజు

విశాఖపట్నం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రజలను అన్ని విధాలుగా మోసం చేస్తుంది అని ఇమామ్, మౌజమ్ లకు 11 నెలలుగా బకాయిలపడ్డ జీతాలు వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు 53వ వార్డు కార్పొరేటర్ భర్కత్ అలీ ఆధ్వర్యంలో సోమవారం ముస్లిం పెద్దలు,పార్టీ నేతలతో కలిసి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మైనార్టీ ముస్లిం లకు భద్రత కల్పించాలని వారికి రాజకీయంగా, ఆర్థికంగా, 10వ పేజీలో

# పాడేరు ఐటీడీఏ పీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీపూజ

## గిరిజనుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా -పాడేరు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ



పాడేరు,సెప్టెంబర్8, ప్రభాతవార్త

పాడేరు ఐటీడీఏ పీవోగా 2022 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన తిరుమణి శ్రీపూజ సోమవారం ఉదయం శ్రీ మోదకొండమ్మ తల్లి దర్శనం చేసుకుని, మర్యాదపూర్వకంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్‌ని కలిశారు. అనంతరం పాడేరు సమగ్ర గిరిజనాభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం దొంగపండి గ్రామానికి చెందిన శ్రీపూజ కర్ణాటకలో బీటెక్ చేశారు. సివిల్స్పై ఆసక్తితో యూపీఎస్సీ వైపు అడుగులు వేసి తొలి ప్రయత్నంలో విఫలం కాగా, రెండో ప్రయత్నంలో ఆలిండియాలో 62వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి శ్రీపూజ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విధులు నిర్వహించడం తనకు చాలా తృప్తి నిస్తుందన్నారు. గిరిజన ప్రాంతాల, గిరిజనుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. అలాగే గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ అభివృధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తిరుమణి శ్రీపూజ, ప్రాజెక్ట్ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఎఓ హేమలత, డిఆర్డిఏ ప్రాజెక్టు అధికారి మురళి, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులు సిబ్బంది పుష్పగుచ్చాలతో ఆహ్వానం పలికారు.

# గీతంలో ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవం



విశాఖపట్నం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫిజియోథెరపి ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.గీతాంజలి ముఖ్యఅతిధిగా హజరయ్యారు. వైద్య రంగంలో ఫిజియోథెరపికి ప్రాధాన్యత పెరుగుతోందన్నారు. గీతం స్కూల్ ఫిజియోథెరపి ప్రిన్సిపాల్ డా.రంగనాధ్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఆరోగ్యకరమైన జీవన విధానం ప్రధాన అంశంగా ఈ ఏడాది ప్రపంచ ఫిజియో థెరపి దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫిజియోథెరపి విభాగం నిపుణుడు డా.వంశీ మాట్లాడుతూ ప్రపంచంలో 2050 నాటికి వృద్దుల సంఖ్య 80 శాతం మేరకు పెరగనున్నదని, భారతదేశంలో 70శాతం మంది వృద్దులు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారని తెలిపారు. ఫిజియోథెరపి అవసరం వృద్దులకు ఎక్కువ గా ఉంటుందన్నారు. ఎంత కాలం జీవించాము అనేదాని కంటే ఎంత ఆరోగ్యంగా జీవిస్తున్నాము అనేదానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిమ్‌సర్ ఆసుపత్రి జనరల్ మెడిసిన్ విభాగం అధిపతి డాక్టర్ సూర్య నారాయణమూర్తి మాట్లాడుతూ 60సం.లు దాటిన తరువాత శరీరంలో పటుత్వం క్రమేపి తగ్గడం ప్రారంభం అవుతుందని ముఖ్యంగా నరాలు, ఎముకలు బలహీన పడటం కంటి చూపు మందగించడం తదితర సమ స్యలు చుట్టుముడతాయన్నారు. ఆరోగ్యకరమైన ఆహరపు అలవాట్లు, కొద్దిపాటి వ్యాయామం నడక, మెదడు ను చురుకుగా ఉంచుకోవడం, సామాజికంగా వివిధ కార్యక్రమంలో పాల్గొనడం వంటివి వృద్ధాప్యంలో సహితం ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించడానికి దారితీస్తాయని సూచించారు. జిమ్‌సర్ డీన్ డా.ఎస్.పి.రావు పాల్గొన్నారు. ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవం సందర్భంగా వృద్దులకు ప్రత్యేక అవగాహన శిభిరాన్ని నిర్వహించారు. పలువురికి వివిధ శారీరక సమస్యలకు కారణాలపై అవగాహన కల్పించారు. ఫిజియోథెరపి దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతల్కైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

### అధికారులూ...


# తీరుమార్చుకోకపోతే చర్యలు తప్పవు

## పీజీఆర్ఎస్‌లో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ హరేందిర ప్రసాద్


10లో

# దగాకోరు రాజకీయం

## ట్విట్టర్ ద్వారా స్పందించిన ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గంలో రైతులకు దాదాపు 90 శాతం యూరియా అందించాం. మిగతా యూరియా కూడా అందుబాటులో ఉన్నప్పటికీ.. అన్నదాత పోరు పేరుతో వైసీపీ 9న ఆందోళనకు పిలుపునివ్వడం విడ్డూరంగా ఉంది. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో రైతాంగం 9,161 ఎకరాల్లో వరి వేశారు. వరి యేతర పంటలు 669 ఎకరాల్లో సాగు చేస్తు న్నారు. ఇంకో 25,842 ఎకరాల్లో ఉద్యాన పంటలు పండిస్తున్నారు. వరికి 1,237 మెట్రిక్ టన్నుల యూరి యా అవసరం కాగా, రైతు సేవా కేంద్రాల ద్వారా 539, ప్రైవేట్ డీలర్లు ద్వారా 541.. మొత్తం 1,080 టన్నులు ఇప్పటికే పంపిణీ చేయడం జరిగింది. ఇంకా రైతు సేవా కేంద్రాల్లో 168, ప్రైవేట్ డీలర్లు వద్ద 50.. మొత్తం 218 టన్నుల స్టాకు అందుబాటులో ఉంది. యూరియా కోసం వైసీపీ నాయకులు ఎందుకు ఆందోళన చేస్తున్నారో వారికే తెలియాలి. రాజకీయ లబ్ధి కోసం వైసీపీ వెంపర్లాటలో భాగమే ఈ జిమ్మిక్కు.

# ప్రాణాల గుప్పెట్లో జనతా కాలనీవాసులు

## పలు వీధులు జలమయం


10లో

## రైతుల కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు

9వ పేజీ తరువాయి ..

అందుబాటులో ఉన్న కేంద్రాల వివరాలను కూడా వెల్లడించారు. నాతవరం మండలంలో శృంగవరం, గునుపూడి, గొలుగొండపేట, మన్యపు ఊరట్ల, గుమ్మడిగొండ, సరుగుడు, నాతవరం వైడిపేట, చార్లోపాలెం, ఎమ్‌బి పట్నం, నర్సీపట్నం మండలంలో అమలాపురం, వేములపూడి-1, వేములపూడి-2, చెట్టుపల్లి, ధర్మసాగరం, గురందరపాలెం, యెరకన్నపాలెం, గొలుగొండ మండలంలో చోద్యం, కొత్త మల్లంపేట, పాత మల్లంపేట, కొత్త ఎల్లవరం, మాకవరపాలెం మండలంలో బూరుగుపాలెం, కొండల అగ్రహారం, గిడుతూరు, మాకవరపాలెం, తామరం, జి.కోడూరు గ్రామాలలో యూరియా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వం రైతుల కోసం ఇన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ, రాజకీయ లబ్ధి కోసం కొందరు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. గత ఐదేళ్లలో రైతుల కోసం ఏమి చేశారో వైసిపి నాయకులు చెప్పాలని ప్రశ్నించారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసిన బకాయిలు కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. “వైసిపి నాయకులు మాట్లాడే మాటలు దయ్యాలు వేదాలు వల్లించేలా ఉన్నాయి. రాష్ట్రం బాగు కోసం, ప్రజల బాగు కోసం అన్ని వర్గాలు సహకరించవలసిన అవసరం ఎంతో ఉంది. అబద్ధాన్ని పది సార్లు చెబితే అది నిజం కాదని ప్రజలు గ్రహించాలి” అని అన్నారు. వైసిపి ప్రభుత్వ కాలంలో చేసిన వాగ్దానాలు, విఫలమైన హామీలు, ప్రజలను మోసగించిన అంశాలను స్పీకర్ గారు ఒక్కొక్కటిగా ప్రస్తావించారు. ప్రత్యేక హోదా, సిపిఎస్ రద్దు, మామిడి గిట్టుబాటు ధర, మద్యం, మూడు రాజధానులు, మెగా డీఎస్సీ, పోలీసు నియామకాలు, పెన్షన్లు, టిట్కో ఇళ్లు, సన్న బియ్యం, అమ్మఒడి వంటి అంశాలపై వైసిపి వైఫల్యాలను వివరించారు. అలాగే, సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చెబుతున్నారని, కానీ రాజ్యాంగబద్ధంగా ప్రజల సమస్యల కోసం అసెంబ్లీకి రావాలని సూచించారు. ఎమ్మెల్యే జీతం తీసుకుంటూ అసెంబ్లీకి రాకపోవడం నేరమని అన్నారు. 18న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ రిజర్వాయర్ చైర్మన్ కరక సత్యనారాయణ, గొలుగొండ మండలం పార్టీ అధ్యక్షులు అడిగర్ల నాని బాబు పాల్గొన్నారు.

## ఇమామ్, మౌజమ్‌లకు బకాయిలపడ్డ జీతాలు విడుదల చేయాలి..

9వ పేజీ తరువాయి ..

అండగా ఉండాలని వారి యొక్క ఉన్నతను కోరుతూ వారికి 4 శాతం పర్సెంట్ రిజర్వేషన్ కల్పించిన ఘనత దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దే అని చెప్పారు. మైనార్టీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలనే ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ వైసిపి ప్రభుత్వం లో నాటి ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముస్లిం లకు రాజకీయంగా ఉన్నత పదవులు లో సముచిత స్థానం కల్పించారు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ముఖ్యమంత్రిగా ఉన్న వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముస్లిం కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ధ్యేయంతో మసీదులో పనిచేస్తున్న ఇమామ్ లకు 10,వేలు రూపాయలు మౌజమ్ లకు 5 వేలు రూపాయలు ప్రతి నెల ఇచ్చి వారికి ఆర్థిక భరోసా కల్పించారు అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింల సంక్షేమాన్ని విస్మరించి వారికి ప్రభుత్వం కల్పించవలసిన కనీస సంక్షేమ పథకాలు కూడా ఇవ్వడం లేదు అని ఆయన ఆరోపించారు. మైనార్టీలకు అండగా ఉండాలని మైనార్టీల తరఫున ఈ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఎవరైనా మాట్లాడితే ఈ రాష్ట్రంలో కులాల మధ్య, మతాలు మధ్య చిచ్చుపెట్టే విధంగా కవ్వింపు చర్యలకు ఈ కూటమి ప్రభుత్వం పాల్పడుతుంది అన్నారు. ఎన్నికల సమయంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను ఈ కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి నేటి వరకు ఇమామ్, లకు మౌజమ్‌లకు ప్రతి నెల ఇవ్వవలసిన ఆర్థిక సాయం తక్షణమే అమలు చేయాలని ఈ కూటమి ప్రభుత్వాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. నియోజక వర్గ సమన్వయ కర్తలు మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధి, రాష్ట్ర అనుబంధ విభాగల అధ్యక్షులు పేర్ల విజయ చంద్ర, పార్టీ నాయుకులు అల్లంపల్లి రాజుబాబు, డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు పెడాడ రమణి కుమారి, సనపల రవీంద్ర భరత్, దేవరకొండ మార్కెండేయులు, బోని శివ రామ కృష్ణ, కార్పొరేటర్లు మహ్మద్ ఇమ్రాన్, కో ఆప్షన సభ్యులు ఎం.డి షరీఫ్, రాష్ట్ర, జిల్లా, నియోజక, వార్డు మైనారిటీ నాయుకులు కే.వి.బాబా, మక్బుల్, బిలాల్, మహమద్ అయ్యిన, మునిర్, సౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మురికినీరు ఇక మంచినీరే!

విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) సోమవారం చారిత్రక మైలురాయిని అధిగమించిందని, దేశంలోనే మొట్టమొదటి అర్బన్ లోకల్ బాడీ గా, అంతర్జాతీయ ఫైనాన్స్ కార్పొరేషన్ తో నేరుగా ఆర్థిక ఒప్పందం చేసుకోవడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ తెలిపారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మున్సిపల్ పరిపాలన - పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ సమక్షంలో, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, ఐఎఫ్‌సి ఆసియా హెడ్ విక్టోరియా డెల్మాన్ ట్రస్ట్ డీడ్ పై సంతకాలు చేయడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ విజయవాడ నుంచి సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ వివరాలను వెల్లడించారు. మధురవాడలో కాలువల మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఐఎఫ్‌సి 498 కోట్ల పెట్టుబడి అందిస్తుందని తెలిపారు. ఇది ఉత్తర విశాఖలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఒకటి అని, ప్రస్తుతం విశాఖ నగరంలో కాలువల నెట్‌వర్క్ కవరేజీ 60 శాతం మాత్రమే ఉండగా, రోజువారీ మలిన జలాల ఉత్పత్తి 225 ఎం.ఎల్.డి. అయితే శుద్ధి చేయగల ఆపరేటింగ్ సామర్థ్యం కేవలం 110 ఎంఎల్డి మాత్రమే. రాబోయే రోజుల్లో వేగవంతమైన పట్టణీకరణ కారణంగా 2030 నాటికి ఇది 620 ఎం ఎల్ డి కు చేరే అవకాశం ఉందని చెప్పారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 400 కి.మీ.ల కాలువ నెట్‌వర్క్ విస్తరణతో పాటు, పంపింగ్ స్టేషన్లు, లిఫ్ట్ స్టేషన్లు నిర్మించబడతాయని,దీంతో మధురవాడ ప్రాంతంలో కాలువల కవరేజీ ప్రస్తుత 2%శీ% శాతం నుంచి 100 శాతం గృహాలకు విస్తరించనుందన్నారు. కొత్తగా 38 ఎంఎల్డి శుద్ధి కేంద్రం (ఎస్ టి పి) దశలవారీగా నిర్మించబడుతుందని,.2028 నాటికి 20 ఎం ఎల్ డి సామర్థ్యంతో ప్రారంభమై, 2043 నాటికి పూర్తి సామర్థ్యంతో పనిచేస్తుందని, దీని వలన సుమారు 82,900 గృహాలకు లాభం చేకూరుతుందన్నారు. తదుపరి దశల్లో, పారిశ్రామిక మరియు వాణిజ్య అవసరాల కోసం త్రాగునీటి వినియోగాన్ని తగ్గించేందుకు మలిన జలాల రీసైక్లింగ్ మరియు రీయూజ్ ప్రణాళికను జివిఎంసి అమలు చేయనుందని, జివిఎంసి తీసుకుంటున్న సృజనాత్మక చర్యల్లో భాగంగా, వేస్ట్ టు ఎనర్జీ, వేస్ట్ టు బయోగ్యాస్, మలిన జలాల రీయూజ్ ప్రాజెక్టులు, అలాగే మున్సిపల్ బాండ్ల విడుదల వంటి ఆర్థిక నమూనాలను కమిషనర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రాజెక్టు అమలు వేగవంతంగా జరిగి, విశాఖ పట్నంలో సంపూర్ణ కాలువల నెట్‌వర్క్ ఏర్పాటు సమయానికి పూర్తవాలని గౌరవనీయ ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించడం జరిగినదని కమిషనర్ తెలిపారు. ఈ విజయంపై కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ - “ఇది జివిఎంసి ఆర్థిక స్థిరత్వం, మెరుగైన శానిటేషన్, విశాఖపట్నం ప్రజలకు బలమైన పట్టణ మౌలిక సదుపాయాల వైపు ఒక పెద్ద అడుగు” అని గర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, ఐఎఫ్‌సి అధికారులు, జివిఎంసి అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ పాల్గొన్నారు.

## అత్యాచారానికి గురైన మైనర్ బాలిక తల్లిదండ్రులను పరామర్శించిన విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.కె రాజు

విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

విశాఖ సీతమ్మధారలో ఆదివారం ఇద్దరు యువకులు చేతిలో అత్యాచారానికి గురైన మూగ బాలిక తల్లిదండ్రులను కె.కె.రాజు సోమవారం ఉదయం కె.జి.హెచ్‌లో పరమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రాష్ట్రంలో ఎక్కడికి అక్కడ వైన్ షాపుల ద్వారా బెల్ట్ షాపులు పెట్టి విచ్చలవిడిగా సమయం, సందర్భం లేకుండా మద్యాన్ని ఏరులై పారుస్తూ మద్యాన్ని విచ్చలవిడిగా సప్లై చేయడం ద్వారా ఈ రాష్ట్రంలో నేరాలు ,అఘాయిత్యాలు జరుగుతున్నాయని మండపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు, అత్యాచారాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు, రోడ్డు ప్రమాదాలు, మద్యం విచ్చలవిడిగా ఏరులై పారడం వలనే జరుగుతున్నాయి అని మండిపడ్డారు. ఇద్దరు యువకులు ఒక మూగ బాలికపై అఘాయిత్యానికి పాల్పడడం చాలా విచారించదగ్గ విషయం అని విచారం వ్యక్తం చేశారు ఆ బాలికకు,తల్లిదండ్రులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆ బాలిక త్వరగా కోలుకోవాలని భగవంతుని కోరుకుంటూను అని అన్నారు. తక్షణమే ఈ ప్రభుత్వం ఈ ఘటన పై పూర్తి గా విచారణ చేసి దోషులకు కఠిన శిక్ష విధించి ఆ బాలికకు ఆ కుటుంబానికి ఈ ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. నియోజవర్గ సమన్వయకర్తలు మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి జిల్లా విభాగ అధ్యక్షులు పెడాడ కుమారి, రవీంద్ర భరత్ తదితరులు పాల్గొన్నారు.



## అధికారులూ... తీరుమార్చుకోకపోతే చర్యలు తప్పవు..

విశాఖపట్టణం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పట్ల స్పందించే తీరులో మార్పురాకపోతే కఠిన చర్యలు తప్పవని సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను హెచ్చరించారు. గత వారం వచ్చిన ఫిర్యాదులు తీసుకున్న చర్యలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు ఫిర్యాదులు చేస్తుంటే ఉన్నతాధికారులకు అడ్రస్ చేస్తూ ఎండార్స్మెంట్ ఇవ్వటమేంటని ప్రశ్నించారు. పోలీసు శాఖ, జీవీఎంసీ పరిధిలో వస్తున్న ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం దొరకటం లేదని నివేదికలు చూస్తే అర్థమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ ప్రణాళికా విభాగంలో నిర్లక్ష్యంగా సమాధానం రాసిన తీరును తప్పుపడుతూ సంబంధిత అధికారులను పిలిపించవల్సిందిగా సహాయ పట్టణ ప్రణాళికాధికారిని ఆదేశించారు. పట్టణ ప్రణాళిక విభాగంలో నిర్లక్ష్యపు తీరు పునరావృతం అయితే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ ఎస్)లో ప్రజల నుంచి వినతులు తీసుకున్న అనంతరం ఆయన వివిధ అంశాలపై సమీక్షించారు. గతంలో అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై అధికారులను ఆరా తీశారు. ప్రజల పట్ల అధికారులు, సిబ్బంది వ్యవహరించే తీరు మెరుగుపడాలని సూచించారు. అందిన ఫిర్యాదును పరిష్కరించే క్రమంలో సంబంధిత అధికారులు ఫిర్యాదుదారుతో ఫోన్లో మాట్లాడాలని, సమస్యలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని హితవు పలికారు. తన సహనాన్ని పరీక్షించవద్దని ఈ సందర్బంగా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పీజీఆర్ఎస్‌కు 315 వినతులు...

కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం ఉదయం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 315 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 119, జీవీఎంసీకి చెందినవి 85, పోలీస్ శాఖకు సంబంధించినవి 21 ఉండగా వివిధ అంశాలకు, శాఖలకు చెందినవి మరొక 90 ఫిర్యాదులు ఉన్నాయి. జిల్లా కలెక్టర్‌తో పాటు, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు, వర్చ్యువల్ గా ఆయా మండల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, జడ్పీలు పాల్గొన్నారు.

## ప్రాణాల గుప్పెట్లో జనతా కాలనీవాసులు..



గోపాలపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

సోమవారం కురిసిన భారీ వర్షానికి గోపాలపట్నం దరి జనతా కాలనీ వీధులు జలమయమై చెరువులను తలపిస్తున్నాయి, బంటా కాలనీ ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వర్షపు నీరు దిగువ ప్రాంతాల్లో ఉన్న నందమూరి నగర్ కు జనతా కాలనీ కు సరిహద్దులో ఉన్న గెడ్డ క్రమేపి ఆక్రమణలకు గురై సుమారు 30 అడుగుల వెడల్పు గల గెడ్డ నేడు 2 అడుగులు కూడా లేకుండా రోజువారి వాడుకునేరు కూడా వెళ్లలేనంతగా ఆక్రమించేశారు. తద్వారా వాడుక నీరే వెళ్లలేనప్పుడు భారీ వర్షాలు వలన వచ్చే వర్షపు నీరు బంటా కాలనీ కొండపై నుంచి వచ్చే వర్షపు నీరు వెళ్లడానికి వీలు లేకపోవడంతో జనతా కాలనీ వీధులలో ప్రవహించి చెరువులను నదులను తలపిస్తు జలమయం అయిపోయింది . ఈ కాలనీకి ఇదేమి మొదటిసారి కాదు ఇలా చాలాసార్లు జరుగుతూనే ఉంది. వర్షాలు పడిన ప్రతిసారి జనతా కాలనీ వాసులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని బ్రతకాల్సిన పరిస్థితి. భారీ వర్షాలే రానవసరం లేదు ఓ మోస్తారు వర్షాలు కురిసిన భయం భయంగా ఆందోళనలో బ్రతుకుతున్నారు ఇక్కడ కాలనీవాసులు. ఇంతటి ప్రమాదంలో కాలనీవాసులు ఉంటున్నారని స్థానిక నాయకులకు తెలిసిన ఏ ఒక్కరు కూడా దీనిపై స్పందించడం లేదు కదా కన్నెత్తి కూడా చూడటం లేదు .అంత పెద్ద గడ్డ కనుమరుగైపోవడానికి సూత్రధారులు వాళ్లే కాబట్టి. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గణబాబు మరియు జీవీఎంసీ యంత్రాంగం స్పందించి వర్షపు నీరు తాకిడి వీధులలోకి రాకుండా కాలువలు పెద్దగా చేసి వర్షపు నీరు పోయేటట్టుగా చర్యలు తీసుకోవాలని, భారీవర్షాల వలన ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని జనతా కాలనీ వాసులు కోరుచున్నారు.

## చంద్రగ్రహణం తర్వాత ఉత్తరాదిలో తెరుచుకున్న ఆలయాలు

### సంప్రోక్షణ అనంతరం ఆలయాల్లో దర్శనానికి అనుమతి



విశాఖపట్నం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

చంద్రగ్రహణం అనంతరం సోమవారం ఉదయం ఆలయాలు తెచ్చుకున్నాయి. బేకువ జామునే ఆలయాలు సంప్రోక్షణ చేసి మూలవిరాటకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసే భక్తులకు దర్శనాలు కల్పించారు.

## పీకేఎల్ ఆఫ్ ది మ్యాట్

### గీతం యూనివర్సిటీలో కబడ్డీ సందడి చేసిన తెలుగు టైటాన్స్




విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్ సందర్భంగా గీతం యూని వర్సిటీలో కబడ్డీ సందడి నెలకొంది. పీకేఎల్ నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, అభిమానులు తెలుగు టైటాన్స్ ఆటగాళ్లను కలుసుకు న్నారు. ఈ కార్యక్రమానికి పీకేఎల్ టెక్నికల్ డైరెక్టర్ ఇ.ప్రసాద్‌రావు, గీతం అసిస్టెంట్ డీన్ అరుణ్ కార్తీక్ కూడా హాజరయ్యారు. ప్రసాద్ రావు, అరుణ్ కార్తీక్ కబడ్డీ ఆట అభివృద్ధి, యూనివర్సిటీ స్థాయిలో క్రీడల ప్రాముఖ్యత, యువ క్రీడాకారులను ప్రోత్సహించడంలో పీకేఎల్ పాత్ర గురించి ఆసక్తికరంగా మాట్లాడారు. పీకేఎల్ టెక్నికల్ డైరెక్టర్ ఇ.ప్రసాద్ రావు మాట్లాడుతూ “కబడ్డీ కేవలం ఆట మాత్రమే కాదు, ఇది మన సంస్కృతి, మన అస్థిత్వం. ఒకప్పుడు చిన్న పల్లెటూరి ఆటగా మొదలైన కబడ్డీ, ఇప్పుడు పీకేఎల్ కారణంగా ప్రపంచ వేదికపై ఒక గొప్ప క్రీడగా మారింది. బీచ్‌ల నుంచి ఇండోర్ అరేనాలకు, ఆసియా గేమ్స్ నుంచి ప్రపంచ వేదికకు ఈ ఆట పూర్తిస్థాయిలో రూపాంతరం చెందింది. భారతదేశం కబడ్డీలో తొలి ఒలింపిక్ స్వర్ణ పతకం సాధించే రోజు ఎంతో దూరంలో లేదు.” అని అన్నారు. చివర్లో ఆయన, “మీరు కోటీశ్వరులు కావాలంటే, ప్రో కబడ్డీ లీగ్‌లో చేరండి!” అని సరదాగా వ్యాఖ్యానించారు. అనంతరం విద్యార్థులు, యూనివర్సిటీ కబడ్డీ క్లబ్ సభ్యులు ఆటగాళ్లతో నేరుగా ముఖాముఖి నిర్వహించారు. వృత్తిపరమైన క్రీడాకారుల జీవితం గురించి విద్యార్థులు ఎన్నో ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. తెలుగు టైటాన్స్ కెప్టెన్ విజయ్ మాలిక్ మాట్లాడుతూ, “నేను ఒక చిన్న గ్రామం నుంచి వచ్చాను, కానీ కబడ్డీ నా జీవితాన్ని మార్చేసింది. ఈ ఆట వల్ల భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా మమ్మల్ని కబడ్డీ ఆటగాళ్లుగా గుర్తించడం ఒక కల నిజమైనట్లు అనిపిస్తుంది. ఇంతకంటే ముఖ్యంగా, కబడ్డీ మా కుటుంబాలకు అండగా నిలబడే శక్తిని ఇచ్చింది. ఇదే అతిపెద్ద విజయం అని నేను నమ్ముతాను. మీరు అంకితభావంతో కృషి చేస్తే, చిన్న స్థాయి నుంచి కూడా ప్రపంచ వేదికపైకి చేరుకోగలరని నా ప్రయాణం నిరూపిస్తుంది” అని అన్నారు. ఆటగాళ్లతో సరదా ఆటలు, క్విజ్ సెషన్స్ నిర్వహించడంతో ఈ కార్యక్రమం మరింత ఉత్సాహంగా సాగింది. అభిమానులకు కబడ్డీ క్రీడను మరింత దగ్గర చేయాలనే, అలాగే కొత్త తరానికి కబడ్డీ పట్ల ఆసక్తి పెంచాలనే పీకేఎల్ నిబద్ధతను ఈ కార్యక్రమం మరోసారి చాటింది.

## 5కె రన్ విజేతలకు కలెక్టర్ చేతులమీదుగా బహుమతులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

యువతలో హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల మరింత అవగాహన కలగజేయడం కోసం యువతలో. మత్తు పదార్థాల వినియోగం నివారణ కోసం ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర. ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, ఇంటర్నేషనల్ యూత్ డే సెలబ్రేషన్స్ లో భాగంగా జిల్లా స్థాయి మారథాన్ 5 కె రెడ్ రన్ పరుగు పందాలను, జిల్లా క్రీడా విభాగం వారి సహకారంతో రాక్ బీచ్ విశాఖ పట్నం నందు వివిధ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా, డాక్టర్ జగదీశ్వరరావు, డిఎం అండ్ హెచ్ఓ, డాక్టర్ రోనంకి రమేష్, జిల్లా లెప్రసి, ఎయిడ్స్ టిబి అధికారి.వెంకటేశ్వరరావు, జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి జెండా ఊపి జిల్లా స్థాయి మారథాన్ 5 కె రెడ్ రన్ పరుగు పందాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ రన్ లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ప్రశంసా పత్రాలను జిల్లా అధికారులు చేతులమీదుగా ఇవ్వడం జరిగినది. ఈ మారథాన్ 5 కె రెడ్ రన్ వీజేతలకు ఈరోజు జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా నగదు బహుమతులు, మరియు ప్రశంసా పత్రాలను బాలురకు, బాలికలకు మరియు టిజి లకు అందచేయడం జరిగినది. బాలుర విభాగంలో మొదటి బహుమతి పదివేలు ప్రభుత్వ కృష్ణ కాలేజీ విద్యార్థి ఎం.ఎస్.జే. వేదవ్యాస్, రెండవ బహుమతి ఏడు వేలు సమత డిగ్రీ కాలేజీ కు చెందిన సిహెచ్ సురేష్‌కు దక్కినది. బాలికల విభాగం లో మొదటి 10 వేలు బహుమతిని డి వై.దాక్షాయిని, సమత డిగ్రీ కాలేజీ, రెండవ బహుమతిని 7 వేలు అమూల్య మని, సేంట్ లూకాస్ కాలేజీ, గెలుపొందారు. ట్రాన్స్ జెండర్ విభాగంలో మొదటి బహుమతి, రెండవ బహుమతి దక్కినవి.. అలాగే జిల్లాస్థాయి విజేతలను త్వరలో విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రభుత్వ ఖర్చులతో పంపబడును. అదేవిధముగా జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో ప్రథమస్థాయిలో గెలుపొంది, రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలలో తృతీయ బహుమతి సాధించిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ఆగణంపూడి విద్యార్థినిలు కుమారి తేజస్విని, కుమారి రమ్యశ్రీలకు మెడల్స్, ప్రశంసాపత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందచేసినారు. ఈసందర్భంగా విద్యార్థినులను, ప్రిన్సిపల్‌ని కలెక్టర్ అభినందించారు.

## ‘మిరాయ్’ పండగ లాంటి సినిమా, టీజర్ ట్రైలర్ అద్భుతంగా వున్నాయి

### ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో తేజ సజ్జ



విశాఖపట్నం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా సూపర్ హీరో విజువల్ వండర్ ‘మిరాయ్’లో సూపర్ యోధ పాత్రలో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా మేకర్స్ విశాఖలోనీ గోకుల్ పార్క్ లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో తేజా సజ్జా మాట్లాడుతూ.. తెలుగు ప్రజలందరికీ నమస్కారం. మా కోసం ఎక్కడ ఎక్కడినుండి ప్రేక్షకులు వచ్చినందుకు చాలా థాంక్స్. మీ ప్రేమను నిలబెట్టుకోవడానికి ఎంత కష్టమైనా పడతాను. మీ ప్రేమ నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.. మిరాయ్ యాక్షన్ అడ్వెంచర్స్ ఫాంటసీ గ్రేట్ ఎక్స్పీరియన్స్ ఉన్న ఫిల్మ్. పిల్లలు పెద్దలు అందరూ కలిసి థియేటర్లో ఎక్స్పీరియన్స్ చేయిదగ్గర సినిమా. అందరూ తప్పకుండా థియేటర్స్ రండి. చాలా బిగ్ ఎక్స్పీరియన్స్ ఇస్తాం. అన్నారు..వీ ు అందరి సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నాను. మీ అందరి ప్రేమకు ధన్యవాదాలు. భవిష్యత్తులో కూడా నా సినిమాలన్నీ బెంగుళూరులో రిలీజ్ చేయాలని కోరుకుంటున్నాను. ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో మంచు మనోజ్ మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. ఈ వేడుకకు విచ్చేసిన అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. సెప్టెంబర్ 12న ఒక పండగ లాంటి మిరాయ్ సినిమా విడుదలవుతుంది. చాలా అద్భుతమైన నటీనటులు టెక్నీషియన్స్ ఈ సినిమా కోసం పని చేశారు. తేజ, మంచు మనోజ్, జగపతిబాబు, జయరాం డైరెక్టర్ కార్తిక్ టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. విశ్వప్రసాద్ చాలా పాషనేట్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని చాలా అద్భుతంగా నిర్మించారు. తేజ చేసిన హనుమాన్ సినిమా నాకు చాలా ఇష్టం. తప్పకుండా ఈ సినిమాని ప్రేక్షకులందరూ చూసి గొప్పగా ఆదరిస్తారని కోరుకుంటున్నానన్నారు. నిర్మాత విశ్వప్రసాద్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం. మీ అందరి సపోర్ట్‌కి ధన్యవాదాలు. మిరాయ్ కోసం చాలా హార్డ్ వర్క్ చేసాం. చాలా లార్జ్ స్కేల్లో తీసిన సినిమా ఇది. మీ అందరిని అలరిస్తామని నమ్మకం ఉంది. సెప్టెంబర్ 12న అందరూ థియేటర్స్‌కి వచ్చి ఈ మిరాయ్ ఎక్స్ పీరియన్స్ చేస్తారని కోరుకుంటున్నాను.

## ఈఓఐ పేరుతో స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపాలి




విశాఖపట్నం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఈఓఐ పేరుతో స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపాలని స్టీల్ సిఐటియు అధ్యక్షులు జె అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ కొవ్వొత్తుల జంక్షన్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 11 వ తారీఖున జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జె అయోధ్య రామ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, స్థానిక స్టీల్ యాజమాన్యం అనైతికంగా స్టీల్ కార్మికులకు చెల్లించాల్సిన జీతాలను చెల్లించకుండా అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. నెల ప్రారంభమై ఎనిమిది రోజులు గడుస్తున్నా జీతాలు చెల్లించకుండా ఒక పక్క మంత్రి గారు అసత్యాలను వల్లే వేస్తున్నారని ఆయన వివరించారు. జీతాలు లేక కార్మిక వర్గం అనేక ఆర్థిక ఇబ్బందులు గురి అవుతున్న అవి ఏవి పట్టనట్లుగా స్థానిక స్టీల్ యాజమాన్యం మీన మేషాలు లెక్కించడం కార్మికులకు మరింత ఆగ్రహానికి గురి చేస్తుందని ఆయన అన్నారు. కనుక ఇప్పటికైనా యాజమాన్యం బకాయిపడిన వేతనాన్ని, వేతనాలను సకాలంలో చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ ఒకపక్క స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు మంత్రివర్యులు మీడియా ముందు ప్రైవేటీకరణ లేదని చెబుతూ పార్లమెంట్లో అదే మంత్రివర్యులు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోలేదని చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఒకపక్క స్టీల్ ప్లాంట్లో ఈఓఐ పేరుతో టెండర్లకు యాజమాన్యం ఆహ్వానించిందని ఆయన అన్నారు. కనుక ఈ ఈ ఓ ఐ ని తక్షణం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిపిఎం కార్యదర్శి పి శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఈఓఐ కి వ్యతిరేకంగా పాదయాత్రలు, బహిరంగ సభలు నిర్వహించి ప్రజలను చైతన్యపరిచామని ఆయన అన్నారు. అందులో భాగంగానే ఈనెల 11 వ తారీఖున సాయంత్రం పాద గాజువాక జంక్షన్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనిలో ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎంఏ బేబీ పాల్గొని తమ నిరసన తెలియజేస్తారని ఆయన అన్నారు. కనుక ఈ బహిరంగ సభలో పెద్ద ఎత్తున స్టీల్ కార్మిక వర్గంతో పాటు తమ కుటుంబ సభ్యులతో కూడా పాల్గొనవలసిందిగా ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు అధ్యక్షులు వై టి దాస్, స్టీల్ సిఐటియు నాయకులు పుల్లారావు, శ్రీనివాసరెడ్డి, రామ్ శేఖర్, శ్రీనివాస్, సూర్యనారాయణ, బి ఎన్ మధుసూదన్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## గ్రహణం సందర్భంగా సముద్ర స్నానాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

చంద్రగ్రహణం సందర్భంగా సోమవారం ఉదయం నుండి సముద్ర స్నానాలు (గ్రహణ స్నానాలు) చేశారు. ఆదివారం చంద్రగ్రహణం కావడంతో రాత్రి 9 గంటల నుండి ఉదయం నాలుగు గంటల వరకు కొన్ని రాశులకు దోష ఉందని బయటికి రాకూడదు అని పండితుల ముందు నుండి చెప్తున్నారు. వీరు రాత్రి ఇంట్లోనే ఉండి ఉదయం సముద్ర స్నానాలు చేశారు. గ్రహ దోషాలు తమకు తగలకుండా ఉండాలని ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని వారు భగవంతుని కోరుకుంటూ ఈ స్నాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవాలయాలకు వెళ్లి తమకు తీర్చుకున్నారు.

## అదుపు తప్పి పొదలలోకి దూసుకెళ్లిన స్ప్రింగ్ ఫీల్డు ప్రైవేటు పాఠశాల బస్సు

### తృటిలో తప్పిన ప్రమాదం.. ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలు




పద్మనాభం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త

మండలంలో పాండ్రంగి గ్రామ జంక్షను సమీ పంలో కృష్ణాపురం గ్రామ పరిధిలో ఉన్న స్ప్రింగ్ ఫీల్డు ప్రైవేట్ పాఠశాల బస్సు సోమవారం అదుపు తప్పి పొదలలోకి దూసుకెళ్లింది. ఈ సం ఘటనలో ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాల య్యాయి. దీంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకు న్నారు. ఈ సంఘటనపై పద్మనాభం తహాశీల్దారు కె.ఆనంధరావు, పోలీసులు అందించిన వివరాలు ప్రకారం లక్ష్మీపురం గ్రామం నుండి సుమారు 33 మంది విద్యార్థులను ఈ బస్సు పాఠశాల తీసుకొస్తుండగా మార్గం మధ్యలో పాండ్రంగి గ్రామ జంక్షను సమీపంలో అదుపు తప్పి పొదలలోకి దూసుకెళ్లింది. అయితే తాటిచెట్టు, పొదలు అడ్డురావడంతో బస్సు బోల్తాపడకుండా పక్కకు ఒరిగి నిలిచిపోయింది. దీంతో విద్యార్థులు భయభ్రాంతులు చెందారు. ఈ సంఘటనలో తాటితూరు,కృష్ణంరాజుపేట పేటకి చెందిన కనకల యసస్వని, సరగడ సాహిత్యలకు స్వల్ప గాయాలు తగలగా మిగిలిన విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు.ఈ విష యం తెలిసి సంఘటనా స్థలానికి చేరుకొన్న తల్లిదండ్రులు పెద్దప్రమాదం తప్పిందని ఊపురిపీల్చు కున్నారు. అలాగే గతంలో సామయ్యవలసలో కూడా ఇదే పాఠశాల బస్సు ప్రమాదంలో విద్యార్థి మృతి చెందింది. గాయాలు పాలైన విద్యార్థులను తగరపువలస ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు కనకల నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సిఐ శ్రీధర్ చెప్పారు. ప్రమాదానికి గురైన బస్సు, డ్రైవర్ పైడితల్లిను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఎంపిడిఒ విజయకుమార్, ఈఒపిఆర్డి మీనాకుమారిలకు పదోన్నతి

పద్మనాభం, సెప్టెంబరు 8, పభాతవార్త




పద్మనాభం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా పనిచేస్తున్న కె.విజయకుమార్‌కు, ఈఒపిఆర్డి గా పనిచేస్తున్న మీనాకుమారికి పదోన్నతి కల్పిస్తు న్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు సూపరిం టెండెంట్ జయమ చెప్పారు. ఎండిఒ విజయ కుమార్‌కి వైఎస్ఆర్ జిల్లా చింతూరు డివిజన్ డిడిఒ గాను, మీనాకుమారికి వేరే మండలం ఎంపిడిఒగా పదోన్నతులు లభించాయని అన్నారు.

## విశాఖలో మరో దారుణం

### మూగ బాలికపై అత్యాచారం -ఇద్దరు నిందితులు అరెస్ట్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సమాజం ఎంత అభివృద్ధి చెందుతున్నా.. ఎన్ని చట్టాలు ఉన్నా కానీ... మహిళలపై, బాలికలపై జరిగే దారుణాలకు మాత్రం బ్రేక్ పడట్లేదు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు వయసుతో సంబంధం లేకుండా మృగాళ్ల కామానికి స్త్రీలు బలి అవుతూనే ఉంటు న్నారు. కొన్ని కొన్ని ఘటనలు చూస్తుంటే సభ్య సమాజం సైతం తలదించు కునేలా ఉంటున్నాయి. కామంతో కళ్లు మూసుకుపోయిన కొందరు కిరాతకులు దారుణాలకు పాల్పడు తున్నారు. కొందరు మనుషులు మృగాళ్లుగా మారుతున్నారు అనడానికి విశాఖలో జరిగిన మరో ఘటన ఉదాహరణ అని చెప్పాలి. విశాఖలోని సీతమ్మధారలో ఆదివారం రాత్రి మతిస్థిమితం లేని 11 ఏళ్ల మూగ బాలికను అత్యా చారం చేశారు. మద్యం మత్తులో మైనర్ మూగ బాలికపై ఇద్దరు నిందితులు అత్యాచారంకి ఒడిగట్టారు. నిందితులు మూగ బాలికను ఎస్ఆర్‌నగర్ ప్రాంతంలో పొదల్లోకి తీసుకొని వెళ్లి ఈ దారుణానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న బాధితురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని ద్వారకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నేరస్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు.

## అనుమతులు ఒకలా.. నిర్మాణం మరోలా..!

### జోన్-2లో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు -7వ వార్డు , కృష్ణ నగర్ లే అవుట్‌లో అనధికార నిర్మాణం -చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు -అమ్మ్యామ్యాల మత్తులో 61 సచివాలయం ప్లానింగ్ సెక్రెటరీ..! -జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ చర్యలు చేపట్టాల్సిందే

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఎవరికీ వారే యమునా తీరే అన్న చందంగా మారింది జీవీఎంసీ పనితీరు.జీవీఎంసీ కమిషనర్‌గా కేతన్ గార్గ్ వచ్చినా అక్రమ నిర్మాణాలు ఆగడం లేదు.జీవీఎంసీ జోన్-2లో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేదు. ఎవరికి నచ్చినట్టు వారు తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేసుకుంటూ పోతున్నారు. ఈ నేపథ్యంలో కమిషనర్ కేతన్ గార్గ్ టౌన్ ప్లానింగ్ విభాగంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.అక్రమ నిర్మాణాలు చుస్తే జోన్-2 టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై అనుమా నాలు వ్యక్తం అవుతున్నాయి. అలసత్వానికి అలవాటు పడిన ఏసీపీ, టిపిఒ, టీపీఎస్ అధికారులు నిర్మాణదారుల పట్ల ఉదాసినంగా ఉం టుండడంతో నిర్మాణం దారులు అనుమతి ఒకలా తీసుకుని నిర్మాణం మరొక లాగా చేస్తున్నారు. అధిక మొత్తంలో వసూళ్లు చేస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.జివిఎంసి ,జోన్-2 పరిధిలో 7వ వారు, కృష్ణ నగర్ లే అవుట్‌లో ద్రోణం రాజు కళ్యాణ మండపం దగ్గర ఓ వ్యక్తి బిల్డింగ్ నిర్మాణానికి అనుమతులు ఒకలా తీసుకొని నిర్మాణం మాత్రం మరోలా చేస్తున్నారు. మూడు ఫ్లోర్లకు అనుమతులు తీసుకొని నిబంధనలకు విరుద్దంగా జివిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల కళ్లుగప్పి అదనపు ఫ్లోర్ నిర్మించేశారు. అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన 61 సచివాలయం ప్లానింగ్ సెక్రెటరీ మౌనం ప్రదర్శించడం పలు అనుమానాలు దారితీస్తుంది. అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాల్సిన జోన్-2 అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు. జోన్-2లో ఎక్కడికక్కడ అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా ఉన్నతాధికారుల కు కనీసం చీమ కుట్టినట్లైనా లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జోన్-2 పరిదిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి అవినీతి, అక్రమాలను ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## 'ఘర్ ఘర్ సోలార్' కార్యక్రమం ప్రారంభించిన టాటా పవర్ రెన్యువబుల్స్

### ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రూఫ్‌టాప్ సోలార్ కి ప్రోత్సాహం




విశాఖపట్నం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

భారతదేశపు పునరుత్పాదక విద్యుత్ రంగం లో అగ్రగామి, టాటా పవర్ యొక్క అనుబంధ సంస్థ అయిన టాటా పవర్ రెన్యువబుల్స్, విశాఖ పట్నంలో తమ ఫ్లాగ్‌షిప్ 'ఘర్ ఘర్ సోలార్' కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. విశ్వసనీయమైన సర్వీసు మరియు కస్టమర్ కేర్ దన్నుతో, అత్యంత నాణ్యమైన, చౌకైన, సోలార్ సొల్యూషన్స్‌ను అందించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా రూఫ్‌టాప్ సోలార్ వినియోగానికి ఊతమివ్వడం ఈ ప్రోగ్రాం యొక్క లక్ష్యం అని టాటా పవర్ ఎండీ డాక్టర్ ప్రవీర్ సిన్హా, టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ డైరెక్టర్ సంజయ్ బంగా వెల్లడించారు. ప్రత్యేకంగా రాష్ట్రం కోసం పండుగ సీజన్ స్కీమ్‌ను టాటా పవర్ సోలారూఫ్ ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో పలు ఆకర్షణీయమైన ఫీచర్లు ఉన్నాయని, ముందుగా కేవలం రూ. 999 చెల్లించి సోలార్ సిస్టంను ఇంటికి తీసుకెళ్లవచ్చు అన్నారు. సిస్టమ్ వ్యయానికి సంబంధించి 100 శాతం రుణాన్ని పొందవచ్చు అని, రూ. 2,203 నుంచి ప్రారంభమయ్యే అఫోర్డబుల్ ఈఎంఐల వెసులుబాటును పొందవచ్చు అని చెప్పారు. ఈ స్కీము కింద సరళతరంగా 60 నెలల వరకు కాలవ్యవధి, వేగవంతమైన ప్రాసెసింగ్ కోసం తక్షణ డిజిటల్ రుణ అప్రూవల్స్, అలాగే బోనస్‌గా రెసిడెన్షియల్ కస్టమర్లందరికీ టాటా ఏఐజీ నుంచి 1 ఏడాది పాటు సోలార్ ఇన్సూరెన్స్ పాలసీ కాంప్లిమెంటరీగా లభిస్తుందన్నారు. దశాబ్దకాలం పైగా భారత్‌లో దిగ్గజ రూఫ్‌టాప్ సోలార్ ప్రొవైడర్‌గా సేవలందిస్తున్న, టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ (టీపీఆర్ఈఎల్) విభాగమైన టాటా పవర్ సోలారూఫ్ ఈ సమగ్రమైన ప్రయోజనాలను తమ కస్టమర్లకు అందిస్తోందని తెలిపారు. రెసిడెన్షియల్ కస్టమర్లు మరింత సరళంగా రుణాలు పొందేందుకు వీలు కల్పించేలా, కస్టమర్ల సౌకర్యార్థం టీపీఆర్ఈఎల్ 15 దిగ్గజ ఆర్థిక సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుందన్నారు. ఎస్‌బీఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇండియన్ బ్యాంక్ వీటిలో ఉన్నాయి. టాటా పవర్ సోలారూఫ్ అందించే కీలక ప్రయోజనాల్లో, సోలార్ మాడ్యూల్స్‌పై 25 ఏళ్ల వారంటీ, పరిశ్రమలోనే అత్యుత్తమమైన నాణ్యత భరోసా, దేశవ్యాప్తంగా 450 పైగా జిల్లాల్లో విస్తృతమైన ఎక్స్‌క్లూజివ్ సేల్స్, సర్వీస్ కవరేజీ, ప్రత్యేకంగా ఆఫ్టర్-సేల్స్ సపోర్ట్, సరళతరమైన ఫైనాన్సింగ్ సొల్యూషన్స్, రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్ల కోసం సమగ్ర బీమా కవరేజీ మొదలైనవి ఉన్నాయని చెప్పారు.

## విప్లవాత్మక సంస్కరణల కర్త నరేంద్ర మోదీ

### గాజువాకలో ప్రధాని మోదీ, ఆర్థికమంత్రి ఫ్లెక్సీలకు పాలాభిషేకం

గాజువాక,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకులు,ఆహార పదార్థాలపై జీఎస్టీ పన్ను తగ్గించిన నేపథ్యంలో పాత గాజువాక కూడలిలో నియోజకవర్గ భాజపా ఇన్చార్జ్ కరణంరెడ్డి నరసింగ రావు ఆధ్వర్యంలో ప్రధాని, ఆర్థిక మంత్రి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా హాజరై పాలాభిషేకం చేశారు. మాధవ్ మాట్లాడుతూ మధ్యతరగతి, దిగువ మధ్యతరగతిని దృష్టిలో పెట్టుకొని తీసుకువచ్చిన ఈ పన్ను తగ్గింపులు, స్వతంత్ర భారతదేశంలో వచ్చిన గొప్ప పన్ను సంస్క రణలో ఒకటిగా నిలబడుతుందన్నారు. ఈ విప్లవాత్మక సంస్కరణలు తెచ్చిన మోడీకి,ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. దసరా, దీపావళి పండుగలకు ముందే మధ్య తరగతి కుటుంబాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి నరేంద్ర మోదీ అని కొనియాడారు. ప్రజలకు మిఠాయిలు పంచారు. అనంతరం సాలువా గజమాలతో మాధవ్‌ని ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి,రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సురేష్,జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు,జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరసపల్లి నూకరాజు, పొలిమేర శ్రీనివాస్, రోహిణి, భువనేశ్వరి, సోంబాబు,ప్రకాష్,గొర్లె. సత్యనారాయణ, నాగేశ్వరరావు, లలిత, రంగనాయకులు, మనోహర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు అనితకి ఘన సత్కారం

### అభినందించిన కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్‌లు

విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



పిల్లల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుని విలువలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఇందాక అనితనీ 41వ వార్డు కార్పొరే టర్ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్ అభినందించారు. ఆమెకు సాలు వా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఆమెను ఉద్దేశించి కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్లు దంపతులు మాట్లాడుతూ ఏడు సంవత్సరాల నుండి ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ అందరి మన్నలు పొందుతూ జ్ఞానాపురం వాసిగా ఇందాన అనిత మరింత అత్యుత్తమ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ బడుల్లో చదువుకునే ఈ స్థాయికి ఎదగడం గర్వకారణం అన్నారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి బోధనతోపాటు విలువలతో కూడిన జ్ఞానాన్ని అందిస్తూ సమాజ సేవ పట్ల అనేక కార్యక్రమాలు చేపట్టారని అనితను కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్లు కొనియాడారు.

## 13 నుంచి జిల్లా స్థాయి డాన్స్ పోటీలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

దసరా పండుగను పురస్కరించుకొని ఈ నెల 13, 14 తేదీల్లో విశాఖ జిల్లా స్థాయి డాన్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఆఫ్ థియేటర్స్ అర్ట్స్ డై రెక్టర్ ఆర్. జానకి పేర్కొన్నారు. సీతమ్మధారలో శ్రీ వెంకటేశ్వర టెంపుల్ ఎదురుగా ఉన్న ఏ.పీ.ఎస్.ఈ.బి. కాలనీ సమావేశ మందిరం లో 13వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుంచి ఈ పోటీలు శాస్త్రీయ, జానపద సోలో,డ్యూయెట్ అంశాల్లో జరుగుతాయ న్నారు. 13 సంవత్సరాల లోపు వారిని జూనియర్స్ గాను,14 నుంచి 18 ఏళ్ల లోపు వారిని సీనియర్స్ గానూ పోటీల్లో పరిగణించడం జరుగుతుందన్నారు. రెండు విభాగాల్లోనూ ప్రధమ,ద్వితీయ, తృతీయ, రెండు ప్రోత్సాహక బహుమతులను విజేతలకు అందించడం జరుగుతుందన్నారు. పాల్గొన్న ప్రతి నృత్య కళాకారులకు ప్రశంసా పత్రాలను అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ పోటీల్లో అత్యంత ప్రతిభను కనపరిచే నుంచి కళాకారులకు మరింత ప్రత్యేక శిక్షణను ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ ప్రదర్శన అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల విశాఖ జిల్లాకు చెందిన నృత్య కళాకారులు ఈ నెల 11వ తేదీ లోపు 8522990123 ఫోన్‌లో సంప్రదించి ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని జానకి తెలియజేసారు.

## 9వ వార్డులో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి పర్యటన

ఆరిలోవ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త




తూర్పు నియోజకవర్గం స్థానిక 9వ వార్డ్ పరిధిలో గల సచివాలయం 27, 34 సంబంధించి కొండవాలు ప్రాంతంలో ప్రశాంతి నగర్, సంజయ్ గాంధీ కాలనీ, క్రాంతి నగర్ ఏరియాలో సోమవారం జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆ ప్రాంత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు మీ ఇంటి నుండి వ్యర్థాలను తీసుకుపోయే వాహనం వస్తుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మలేరియాకు సంబంధించి ఇంటి ఆవరణలో పరిశుభ్రత గురించి వారికి అవగాహన కల్పించారు. అన్న క్యాంటీన్లో ఉదయాన్నే ప్రజలకు పెడుతున్న అల్పాహారం క్వాలిటీని తనిఖీ చేశారు. వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.చిన్నాజీ రావు, శానిటరీ సూపర్వైజర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ రైస్ కార్డ్స్ త్వరగా పంపిణీ చేయండి

విశాఖపట్నం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



జిల్లా జాయింట్ కలెక్టర్ స్మార్ట్ రైస్ కార్డ్స్ పంపిణీపై డీలర్స్ అసోసియేషన్ సభ్యులతో అత్యవసర సమీక్ష నిర్వహించి, సివిల్ సప్లయ్ రెవెన్యూ సిబ్బంది/డీలర్లు/వీ.ఆర్.ఓలు వాటి పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అందరూ కార్డుదారులు వారి స్మార్ట్ రైస్ కార్డులను సంబంధిత డిపో వద్ద గాని, సచివాలయ సిబ్బందిని సంప్రదించి వారి వారి స్మార్ట్ రైస్ కార్డ్‌ను పొందవలెనని తెలిపియున్నారు. మీటింగ్ నందు డీఎస్ఓ భాస్కర్‌రావు ఏఎస్ఓలు పాల్గొన్నారు.

## ముగిసిన నేత్రదాన పక్షోత్సవాలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

జాతీయ 40వ నేత్ర దాన పక్షోత్సవాలు ఆగస్ట్ 25 నుండి సెప్టెంబర్ 8 వరకు జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది సోమవారం ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, మోహ్సిన్ ఐ బ్యాంక్ సంయుక్తంగా నేత్ర దాన అవగాహన పక్షోత్స వాలను ఘనంగా ముగించాయి. ఈ కార్య క్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పీ జగదీశ్వర రావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఈ 15 రోజులు ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల సూపరింటెండెంట్ మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డా.వీ మీనాక్షి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు అని పాఠశాలలో విద్యార్థులకి అవగాహన కల్పించి వారికి నేత్ర దాన ఆవశ్యకత గురించి వ్యాసరచన వక్తృత్వం పోటీలు నిర్వహించారు అని, ఇంకా ప్రజలు ఎక్కువ మంది ఉండే ఆర్‌టిసి కాంప్లెక్స్ రైల్వే స్టేషన్ మొదలగు ప్రదేశాలలో కరపత్రాల పంపిణీ ఇంకా అనేక కార్యక్రమాలు జరిగాయని అభినందనలు తెలియజేశారు సూపరింటెండెంట్ డాక్టర్ వీ మీనాక్షి మాట్లాడుతూ 10 వేల మందికి కరపత్రాల పంపిణీ 5 వేల మందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గత వారం లో నేత్ర దానం ఆవశ్యకత పైన ఒక పెద్ద ర్యాలీని బీచ్ రోడ్ లో నిర్వహించడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో నేత్ర దానం చేసిన వారి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ గారి సంతకం తో ప్రశంసా పత్రం దానితో ఒక మెమెంటోను బహుకరించడం జరిగింది ఇంకా పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్స్ కి, డిప్లొమా విద్యార్థుల కు,స్కూల్ విద్యార్థులకు, నేత్ర దాన ఆవశ్యకత పైన వ్యాసరచన వక్తృత్వ పోటీలు లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానం పొందినవారికి ప్రశంసా పత్రాలు బహుకరించడం జరిగింది డాక్టర్ జ్యోతిర్మయి,డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ శ్రీ లక్ష్మి, ఐ బ్యాంకు మేనేజర్ అభినీత్ ,ఆప్తాల్మిక్ ఆఫీసర్ లు ఉమా శ్రీనివాస్, ఆర్ సురేష్ ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల సిబ్బంది, ఆంధ్ర మెడికల్ కళాశాల విద్యార్థులు, ఎల్‌వి ప్రసాద్ ఐ హాస్పిటల్ మోహిసిన్ ఐ బ్యాంక్ ప్రతినిధులు, వైద్య విద్యార్థులు, రోగులు మరియు వారి సహాయకులు పాల్గొన్నారు.

## జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో 105 వినతులు

### - జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి



విశాఖపట్నం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీలో అన్ని విభాగాలకు కలిపి 105 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిష నరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా జివిఎంసి అదనపు కమిషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 105 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 19, 3వ జోన్ కు 12, 4వ జోన్ కు 15, 5వ జోన్‌కు 19, 6వ జోనుకు 14, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 14 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఢ% అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 13, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 57, ఇంజినీరింగు విభాగమునకు 14, యుసిడి విభాగమునకు 09 కలిపి మొత్తంగా 105 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదు లను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్క రించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఏ.ప్రభాకర రావు, పర్యవేక్షక ఇంజనీర్లు పల్లమరాజు, కె.శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదర రావు, డీసీపీలు- కె.వెంకటేశ్వరరావు రామ్మోహన్, మధుసూదనరావు, యుసిడి - డిపిఓలు విజయశంకర్, శాంతికుమారి, ఏసీపీలు, సివిఒ డా.ఎల్.రవికుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, టి.పి.ఆర్.ఒ రజినికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూర్ బుల్స్ విక్టరీ

### 40-33తో హర్యానా స్టీలర్స్‌పై గెలుపు -ప్రొ కబడ్డీ లీగ్ 12



విశాఖపట్నం, 8 సెప్టెంబర్ ప్రభాతవార్త

ప్రొ కబడ్డీ లీగ్ (పీకెఎల్) సీజన్ 12లో బెంగళూర్ బుల్స్ వరుసగా రెండో విజయం నమోదు చేసింది. సోమవారం విశాఖపట్నంలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన పీకెఎల్ 12 లీగ్ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ హర్యానా స్టీలర్స్‌పై 40-33తో బెంగళూర్ బుల్స్ మెరుపు విజయం సాధించింది. బెంగళూర్ బుల్స్ ఆల్‌రౌండర్ అలీరెజా (12 పాయింట్లు) సూపర్ టెన్ షోతో మెరువగా.. డిఫెండర్ యోగేశ్ (6 పాయింట్లు), రెయిడర్లు ఆశీష్ మాలిక్ (5 పాయింట్లు), దీపక్ శంకర్ (5 పాయింట్లు) రాణించారు. హర్యానా స్టీలర్స్ తరపున రెయిడర్ మయాంక్ సైని (6 పాయింట్లు), శివం (7 పాయింట్లు), డిఫెండర్ జైదీప్ (3 పాయింట్లు) ఆకట్టుకున్నారు.

### ఆది నుంచే బుల్స్ దూకుడు

వరుస పరాజయాల నుంచి బయటపడి గెలుపు బాట పట్టిన బెంగళూర్ బుల్స్ అదే జోరు డిఫెండింగ్ చాంపియన్ హర్యానా స్టీలర్స్‌పై చూపించింది. అలీరెజా ఆల్‌రౌండ్ షోకు యోగేశ్ ట్యాకిల్స్, రెయిడింగ్‌లో ఆశీష్ మాలిక్, దీపక్‌లు రాణించారు. దీంతో ప్రథమార్థంలోనే హర్యానా స్టీలర్స్‌పై బెంగళూర్ బుల్స్ 21-18తో మూడు పాయింట్ల ఆధిక్యం దక్కించుకుంది. తొలి 20 నిమిషాల ఆటలో రెయిడింగ్‌లో బుల్స్, స్టీలర్స్ పదేసి పాయింట్లు సాధించగా.. డిఫెన్స్‌లో బుల్స్ (7 పాయింట్లు) స్టీలర్స్‌పై (5 పాయింట్లు) పైచేయి సాధించింది. ప్రథమార్థంలోనే ఇరు జట్లు ప్రత్యర్థిని ఓసారి ఆలౌట్ చేశాయి. విరామం తర్వాత సైతం బెంగళూర్ బుల్స్ దూకుడుగా ఆడింది. ప్రథమార్థం ఆధిక్యం కాపాడుకుంటూ బుల్స్ ముందుకు సాగింది. సెకండ్‌హాఫ్‌లో హర్యానా స్టీలర్స్ రెయిడింగ్‌లో మెరుగుపడింది. వరుస రెయిడ్లలో పాయింట్లు సాధించింది. కానీ మరోసారి ట్యాకిల్స్‌లో బుల్స్ ఆధిపత్యం చూపించింది. హర్యానాను మరోసారి ఆలౌట్ చేసి విలువైన పాయింట్లు ఖాతాలో వేసుకుంది. 40-33తో ఏడు పాయింట్ల తేడాతో బెంగళూర్ బుల్స్ గెలుపొందింది.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/8/2025 11:27 PM Page 1






# కూటమి ప్రభుత్వంలో దివ్యాంగులకు ప్రత్యేక చర్యలు :ఎమ్మెల్యే విజయ్‌కుమార్

**ఎలమంచిలి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం నియోజకవర్గస్థాయి దివ్యాంగుల విద్యార్థులకు ఉపకరణాల ఎంపిక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని దివ్యాంగుల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గ స్థాయిలోనే ప్రతి మండలంలోనూ దివ్యాంగులకు ప్రత్యేక తరగతు గదులను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు సలహాలు సూచనలతో వారి అవసరాలకు తీర్చిందుకు సాయి శక్తుల పనిచేస్తున్నారని విజయ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా క్యాంపులో పాల్గొన్న దివ్యాంగులతో స్వయంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారి సమస్యలను పూర్తిస్థాయిలో తెలుసుకున్నారు. దివ్యాంగుల గురించి రాష్ట్రస్థాయిలో మొట్ట





మొదటిసారిగా అసెంబ్లీలో ప్రస్తావించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగుల సమస్యలను ఎప్పటికప్పుడు నా ద్వారా తెలుసుకుంటున్నారని దీనికి రాష్ట్రానికి నేనే పర్యవేక్షణ చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, అరుణ్ కుమార్, నాలుగు మండలాల భవిత పాఠశాల ఉపాధ్యాయులు, మూర్తి, అనురాధ, జగదాంబ, శైలజ, చిట్టిబాబు, వైస్ ఎంపీపీ రాజాన శేషు, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాసరావు, జనసేన నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు, ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కర్రి ఝాన్సీ, గుర్రాల శేఖర్, జిల్లా నాయకులు, కొటారు నరేష్, లాలం సోమనాయుడు, గంధం శివ, చిట్టిబాబు, రాజు, గోపి, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## యూరియా విషయంలో వైసీపీ విషప్రచారం: సూర్యచంద్ర

**నర్సీపట్నం(నాతవరం),సెప్టెంబర్ 08,ప్రభాతవార్త**



రాష్ట్రంలో యూరియా దొరకడం లేదని వైసీపీ విష ప్రచారం చేస్తుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, టీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. సోమవారం నాతవరంలో రైతులతో ప్రత్యేక సమావేశమయ్యారు.వైసీపీ హయాంలో రైతుల ఆత్మహత్యల్లో ఏపీ రెండో స్థానంలో ఎందుకు నిలిచిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలే తనన ప్రతిపక్ష నేత చేయలేదన్న నిజాన్ని గ్రహించలేని స్థితిలో జగన్ ఉన్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా యూరియాను అమ్ముకు వారని ఆరోపించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎమ్మార్పీ రేటుకే యూరియా అందుతుంటే జగన్ కు కనిపించకపోవడం సిగ్గు చేటని విమర్శించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో యూరియా కొరత లేదని, యూరియా కొరత ఉందంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను ఎవరు నమ్మవద్దని, రైతులందరికి యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల జనసేన అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నాయకులు పోలుపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

**ఎలమంచిలి సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



మండలంలోని పేట బయ్యవరం ఎంపియుపి స్కూల్లో ప్రధానోపాధ్యాయులు బివి ధనలక్ష్మి ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే ఆ దేశంలో అక్షరాస్యత శాతం ఎక్కువగా ఉండాలని అన్నారు. 1996లో యునెస్కో ప్రకటించిందని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ సైనిక ఉద్యోగులు శంకర్రావు, సత్యనారాయణ, రామకృష్ణులు స్కూలు లోని విద్యార్థులకు యోగ అభ్యాసం కొరకు టార్ పిన్లను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడ్డెడ సత్యనారాయణ, నీరజ, కే వీరభద్రరావు పాల్గొన్నారు.

## అక్షరాస్యతా దినోత్సవంపై అవగాహన ర్యాలీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పెదబోదిగల్లం హైస్కూల్ లో హెచ్.ఎమ్. ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. హెచ్.ఎమ్.జయశ్రీ మాట్లాడుతూ అందరికీ విద్య అనే భావనను పెంపొందించు కోవడంతోపాటు,ఇది మనందరి ప్రాథమిక హక్కు అని అన్నారు. బడి ఈడు పిల్లలందరూ బడికి వచ్చి చదువుకోవాలని, చదువుతోనే సమాజంలో గౌరవంతో పాటు సంస్కారం, విలువలు పెంపొందుతాయన్నారు.ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు మాట్లాడుతూ అక్షరాస్యత అంటే స్పష్టంగా చదవడం, రాయడం, మాట్లాడడంతో పాటు మారుతున్న కాలంలో డిజిటల్ అక్షరాస్యత ప్రగతి కూడా సాధించడం అని అన్నారు. విద్య నేర్చుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.వి.ఎస్.ఆచార్యులు, ఎ.వి.ఎల్.ఎస్.కుమారి, వి.పద్మావతి, రమేష్ బాబు, నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

## క్రీడాకారులు విజయోత్సవ ర్యాలీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎనిమిది ఏళ్ల తరువాత భారత్ హాకీ జట్టు ఆసియా కప్ సాధించిన సందర్భంగా బియస్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం భారత్ కు శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ పురవీధుల్లో జాతీయ జెండా చేతపట్టి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు,కార్యదర్శి కొల్నాటి తాతాజీ, రాంబాబు,కొల్నాటి నానాజీ రామచంద్ర రావు, రంజిత్,తదితరులు అభినందనలు తెలిపారు.

## తెరుచుకున్న ఉపమాక వెంకన్న ఆలయం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సంపూర్ణ చంద్రగ్రహణం మోక్షకాలం అనంతరం సోమవారం తెల్లవారుజామున 5:30 గంటలకు దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో అర్చక బృందం దేవస్థానం సిబ్బంది, తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ విభాగం వారి సమక్షంలో ఆలయం తెరిచారు. అనంతరం కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తుల వద్ద ముందుగా విష్వక్సేన పూజ పుణ్యాహవాచనము నిర్వహించారు.

## డ్రైవర్లకు నిద్రమత్తు వదిలించిన సిఐ స్వామి నాయుడు

**కసింకోట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



కసింకోట మండల జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా కసింకోట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు తన సిబ్బందితో, జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా నియంత్రించుట కొరకు, డ్రైవర్లకు నిద్రమత్తును వదిలించుటకు నీటితో డ్రైవర్లను ముఖాలను కడిగించి నిద్రమత్తు వదిలి మరల వాహనాలను నడుపుటకు గాను ఆదివారం అర్ధరాత్రి జాతీయ రహదారి పైన వెళ్తున్న వాహనాలను ఆపు చేసి డ్రైవర్లకు ఫేస్ వాష్ చేశారు. డ్రైవర్లకు డ్రైవింగ్ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా వాహన డ్రైవర్లకు సూచించారు.

## ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా స్థానిక నక్కపల్లి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో వయోజన విద్య ఏడి చిన్ని కృష్ణ , హై స్కూల్ హెచ్ఎం పి. విజయ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సరస్వతి విగ్రహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, గింజల లక్ష్మణరావు, మండల అభివృద్ధి అధికారి దెందుకూరి సీతారామరాజు డిప్యూటీ ఎంపీడీవో కే .చలపతిరావు తదితరులు పూలమాలవేసి పూజలు చేశారు. కార్యక్రమంలో ముందుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్య యొక్క ఆవశ్యకతను వివరిం చారు. సందర్భంగా వయోజన విద్యకు సంబంధించిన బ్రోచర్ ఏడి చిన్ని కృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు కే .నరేష్, నాగన్న దొర, ఏపీఎం శ్రీనివాసరావు,వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు, ఉపాధ్యాయులు వెంకటరమణ పాల్గొన్నారు.

## సందడి చేస్తున్న కొంగలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని అనేక గ్రామాల్లో ఖరీఫ్ సందర్భంగా వ్యవసాయ పనులు జరుగుతున్న నేపథ్యంలో పంట పొలాల్లోకి ఊహించిన విధంగా కొంగల గుంపు సందడి చేస్తున్నాయి. వరి నాట్లు కోసం పొలాల్లో దమ్ము పడుతున్న సమయంలో ఆ గింజలు తినేందుకు గుంపులు గుంపులుగా పొలాల్లోకి కొంగలు చేరి సందడి చేయడం ఆసక్తిగా చూస్తున్నారు.

## అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు: కలెక్టర్

**అనకాపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.)లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, ప్రత్యేక ఉప కలెక్టర్ అనితలు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు అధికారు లకు సూచించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా, తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి.జి.అర్.ఎస్.లో 232 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి, భూపరిపాలన ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, రామ మణి, జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, జిల్లా గృహ నిర్మాణ, డ్వామా, డిఆర్డిఎ పధక సంచాలకులు శ్రీనివాస్, పూర్ణిమ దేవి, శచి దేవి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కార్యాలయం వద్ద ధర్నా

**అనకాపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



శ్రీరాముల వారి దేవస్థానమునకు చెందిన సర్వే నెం. 184, బ్లాకు నెం.5/3, దాసరి గెడ్డ రోడ్డులో పాడైపోయిన నుయ్యిని మూసివేయాలని మత్రాసు వీధి మహిళలు, సిపిఎం నాయకులు, ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో మున్సిపల్ జోనల్ కార్యాలయం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు గుడాల సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఈ పాడైపోయిన నుయ్యిని మూసి వేయమని ఆదేశాలు ఇచ్చినప్పటికీ జోనల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనికి నిరసనగా ఈ ఆందోళన చేపడుతు న్నామని తెలిపారు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని , అనారోగ్యాలు గురవుతున్న నుయ్యిని మూసివేయాలని కార్యాలయం ఎదురుగా కూర్చుని నినాదాలు ఇస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. దీంతో స్థానిక పోలీసులు స్పందించి జీవీఎంసీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గంటా శ్రీరామ్, గుండా సత్యనారాయణ మాట్లాడుతూ బుద్ధ రమణాజీ అనే ఆసామి ఈ ఆస్తి తనదని అక్రమంగా కాజేయాలనే దురుద్దేశంతో అధికారులుతో కుమ్మక్కై అక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ఈఅక్రమంగా ఎస్.సి.నెం. 1131322002500942 అను నెంబరుతో కరెంటు మీటరు తీసుకొన్నాడని దీన్ని తొలగించాలని కలెక్టర్ ఆదేశాల మేరకు తొలగించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కాళ్ళ తేలయ్యబాబు,పి. శ్రీనువాసరావు, చింత ఓం శివ, బొడ్డు శ్రీనివాస రావు, ఎస్. దుర్గ అప్పలరాజు, డి. కాలిదాసు, చింతా అరునాధ్, ఎం. సూరిబాబు ఎ.జయలక్ష్మి, ఎం. వెంకటరమణ, ఎం.సుశీల, డి. పావని, డి.నాగు, డి.నూకరతన్నం తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల విద్యార్థిని విద్యార్థులకు.. ఉపకరణాల సమకూర్పుకు వైద్య శిబిరం

**గొలుగొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త**

ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థినీ విద్యార్థుల ఆసరం కొరకు ఉపకరణాలు సమకూర్చేందుకు ఈనెల 10న నర్సీపట్నం గవర్నమెంట్ హైస్కూల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఎంఈఓలు సత్యనారా యణ కృష్ణ ప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. ఈ వైద్య శిబిరంలో సున్నా నుండి 18 సంవత్స రాల లోపు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవచ్చు అన్నారు. ఈ శిబిరం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. వైద్య పరీక్షలు నిర్ధారణ అనంతరం ప్రత్యేక అవసరాలను గుర్తించి తగిన పరికరాలు ప్రభుత్వం ఉచితంగా సమకూరుస్తుందని తెలిపారు. శారీరక వైకల్యం గల విద్యార్థులకు మోటరైజ్డ్ బ్యాటరీ ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, ట్రైసైకిల్స్, సి.పి చైర్స్, వాకర్స్, దృష్టి లోపం ఉన్నవారికి బ్రెయిలీ కిట్స్, వినికిడి లోపము ఉన్నవారికి వినికిడి యంత్రాలు, మేధోపరమైన వైకల్యం గల వారికి ఎం.ర్ కిట్స్ ఉచితంగా అందించటానికి శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గొలుగొండ, నాతవరం, నర్సీపట్నం,మాకవరపాలెం దివ్యంగా విద్యార్థులు హాజరు కావాలని సూచించారు.. ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, ప్రత్యేక ఉపాధ్యాయుడు తమ్మిరాల మాణిక్యం, ఐ ఈ ఆర్ పి అజిమత్, రమణి పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో అక్షర ఆంధ్ర కార్యక్రమం

**ఎలమంచిలి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



పట్టణంలోని మెప్మా ఆధ్వర్యంలోనే అక్షర ఆంధ్ర ఉల్లాస కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ పిల్లా రామకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లరమాకుమారి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వయోజన విద్య ద్వారా గతంలో ఎక్కువమందిని అక్షరాస్యులుగా చేయాలని, ఒక వాలంటీర్ పదిమందిని అక్షరాసులుగా చేయాలని దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా అక్షర జ్యోతి పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రోగ్రాం ఎడ్యుకేషన్ డైరెక్టర్ చిన్ని కృష్ణ మాట్లాడుతూ పట్టణములోని మొత్తం 3998 మంది నిరక్షరాశులను గుర్తించడం జరిగిందని వారందరినీ అక్షరాస్యులుగా చేయడానికి 400 మంది వాలంటీర్స్ ని మెప్మా ద్వారా నియమించడం జరిగిందని, ఈరోజు అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకుని ట్రైనింగ్ మొదలుపెట్టడం జరిగిందని, 400 మందికి దెబ్బ తపాలుగా ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. 400 మంది వాలంటీర్లు 4000 మంది ఒక్కొక్కరు పదిమందిని అక్షరాస్యంగా చేయడానికి ఉచితంగా వారికి చదువు చెప్పడానికి ముందుకు వచ్చారని వారందరినీ కమిషనర్ ప్రసాద్ రాజు అభినందించారు. కార్యక్రమంలో మెప్మా సీఎం ఎం పద్మావతి, సి ఓ ఎస్, ఆర్ పి ఎస్, 90 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా యుబిఐ బ్యాంక్ విజిలెన్స్ వారోత్సవాలు

**అగనంపూడి, ప్రభాతవార్త**



అగనంపూడి యుబిఐ బ్యాంక్ విజిలెన్స్ ఎవర్నెస్ వారోత్సవాలు సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో సీనియర్ మేనేజర్ గుడివాడ సుధారాణి మొక్కలు నాటారు. అగనంపూడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ విజిలెన్స్ ఎవర్నెస్ వారోత్సవాలు సందర్భంగా అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో గాంధీ విగ్రహానికి అగనంపూడి యుబిఐ సీనియర్ మేనేజర్ గుడివాడ సుధారాణి పూలమాల వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు మెరుగైన మెరుగైన సేవలు అందిస్తూ ప్రగతి పదములో నడుస్తుందని దేశవ్యాప్తంగా 8600 బ్రాంచ్‌లు ఉన్నాయని కేవలం విశాఖపట్నం జిల్లాలో 564 బ్రాంచ్‌లు ఉన్నాయి. సూపరెంట్ డాక్టర్ పి గోపికృష్ణ మాట్లాడుతూ యు బి ఐ బ్యాంకులో ఖాతాదాలకి అనుకూలంగా రుణాలు ఇస్తూ డిపాజిట్లు కూడా చేసుకోవడం జరుగుతుందని అభినందించారు. కార్యక్రమంలో ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, ఆసుపత్రి డాక్టర్స్ సంతోషి రూప, లలిత, రష్మ,ఏవో డి రవిరాజు బ్రహ్మకుమారి,బికే రామకోటి, కే హనుమంతరావు బికే మూర్తి కామిరెడ్డి, మురళి, కొమ్మినేని లక్ష్మీ ప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరించిన కరణం ధర్మశ్రీ

**ఎలమంచిలి,సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



పట్టణములోనే వైసీపీ కార్యాలయంలోనే ఈనెల తొమ్మిదో తారీఖున చేపట్టనున్న ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు పోస్టర్ను నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులను నట్టేట ముంచి వేసిందని, ఎరువులను కూడా సక్రమంగా సరఫరా చేయకుండా రైతులను ఎంతగానో ఇబ్బందులు పెడుతుందని, అధిక మొత్తంలో రైతులు బ్లాక్ మార్కెట్లో కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడిందని దీనికి అందరికీ కారణం కూటమి ప్రభుత్వం ఎరువుల సరఫరాలో సరియైన చర్యలు తీసుకోకపోవడమే దీనికి ప్రత్యేక కారణమని అన్నారు. ఈ నెల 9న ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ధర్నాలో రైతులందరూ స్వతంత్రంగా పాల్గొనాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవిందు, ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, దాసరి కుమార్, డాక్టర్ త్రినాథ్, కొల్లి త్రినాధ్, వైసిపి కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం దారుణం: ఎస్ఎఫ్ఐ

**ఎలమంచిలి సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**




ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో విజయవాడ కార్యక్రమంలో విద్యార్థులపై లాటి చార్జి చేయడం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం బాలాజీ విమర్శించారు. పట్టణంలోని సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులు మెస్ ఛార్జీలు వెంటనే పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## యూరియా కొరతే లేదు...

**ఎలమంచిలి సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్లో ఉన్న ప్రజలకు మంచి పాలన అందిస్తుంటే, వైసీపీ ప్రభుత్వంపై వరద జరుగుతుందని నీతి రాజకీయాలు చేస్తుందని రైతులకు యూరియా లేదు అని దుష్ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ప్రతి సచివాల యంలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో రైతులకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని ఇప్పటికే 90 రైతులకు యూరియాను అందించామని, త్వరలోనే అంతకుమించి యూరియా ప్రతి రైతు సేవా కేంద్రాలలో పిఎసిఎస్ ల వద్ద నిల్వ ఉంచాలని అధికారులకు ఇప్పటికే చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయరామరాజు, మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, గొర్లె నానాజీ, పెంటకోట విజయ్, ఎంపీటీసీ నీరకొండ నర్సింగరావు, కాండ్రేగులు సూర్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జిలు కరణం రవికుమార్, మామిడి శివ అప్పారావు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## నిరుపేద కళాకారులకు కాప్ చేయూత హాస్యనటులు గౌతంరాజు


**అనకాపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



రాష్ట్రంలోని నిరుపేద కళాకారుల ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పనకు కాప్ (సినీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) కృషి చేస్తుందని ప్రముఖ సినీ హాస్య నటులు భూపతిరాజు గౌతంరాజు పేర్కొన్నారు. అనకాపల్లి లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో మళ్ల జగన్నాథం కళ్యాణ మండపంలో ఆదివారం రాత్రి జరిగిన కామెడీ కిచుకిచుమ్మా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కళలను, కళాకారులను అనకాపల్లి ప్రజలు విశేషంగా ఆదరిస్తారని తెలుసుకుని లాఫింగ్ క్లబ్ కార్యక్రమానికి హాజరయ్యానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చిన్న, మధ్యతరహా కళాకారుల వివరాలను సేకరించి త్వరలో ప్రత్యేక డెరీని రూపొందించనున్నట్లు ఆయన వెల్లడిరచారు. ఈ డెరీ బుల్లి తెర, సినిమా రంగాల దర్శక, నిర్మాతలకు దోహదపడుతందని, తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.ఈ సందర్భంగా ప్రముఖ హాస్యనటులు, దివంగత పీలా మల్లిఖార్జున రావు (బట్టల సత్యం)తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వివిధ వర్గాల్లో ఉన్న అసమానతలను తొలగించే ఏకైక ఔషధం ఒక్క హాస్యమేనని ఆయన అభివర్ణించారు. ఉద్యమకర్త కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ అర్హతలతో సంబంధం లేకుండా అన్ని వర్గాలు ఆశ్వాదించేది ఒక్క హాస్యమేనన్నారు. ప్రస్తుతం అన్ని దానాల్లోకెళ్లా నవ్వుల దానం కూడా ముఖ్యమైనదన్నారు. కార్యక్రమంలో లాఫింగ్ క్లబ్ అధ్యక్షులు విల్లూరి వీర సంతోష్, ఉపాధ్యక్షులు బుద్ధ ప్రవీణ్ కుమార్, క్లబ్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్యనటులు భూపతిరాజు గౌతంరాజు, కాండ్రేగుల వెంకటరమణలను లాఫింగ్ క్లబ్ ఘనంగా సత్కరించింది.

## రోడ్డు ప్రమాద బాధితులకు ఉచిత వైద్యం

**అనకాపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ఉచిత వైద్యం అందించడంలో పోలీసులు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం అనకాపల్లి పట్టణ పోలీస్ గెస్ట్ హౌస్‌లో సబ్ డివిజన్ పరిధిలో పని చేస్తున్న అధికారులు, స్టేషన్ రైటర్ లు మరియు సిసిటిఎన్ఎస్ ఆపరేటర్ల కోసం ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తూ, ప్రమాదాలు సంభవించిన వెంటనే పోలీసులు అనుసరించాల్సిన చర్యలు, బాధితులకు అందే ఉచిత వైద్య సౌకర్యాలపై ఐటీ కోర్ టీమ్ ద్వారా సూచనలు అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అనకాపల్లి సబ్ డివిజన్ డి.ఎస్.పి ఎం.శ్రావణి, టౌన్ ఇన్స్పెక్టర్ విజయకుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ, ఐటీ కోర్ ఎస్సై సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకానగర్ కూడలిలో పైప్ లైన్ మరమ్మతు

**గొలుగొండ ఆగస్టు 8, ప్రభాతవార్త**



పాత మల్లంపేట పంచాయతీ ద్వారకా నగర్ (జోగుంపేట జంక్షన్) కూడలి వద్ద తాగునీటి పైపు లైన్ మరమతు నిర్వహించారు. ఆదివారం ఈ పైప్ లైన్ ద్వారా తాగునీరు వృధాగా పోతుండడంతో సర్పంచ్ వెంటనే గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చారు. లింగంపేట భారీ తాగునీటి ప్రాజెక్టు నుండి నీటి సరఫరా జరుగుతున్న పైప్ లైన్ జోగంపేట కూడలిలో ఆదివారం మరమ్మతుకు గురైంది. వెంటనే స్పందించిన సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి ఆనంద్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సోమవారం మరమ్మత్తులు చేపట్టారు. ఈ పైపు లైన్ ద్వారా పలు పంచాయతీలకు తాగునీరు అందుతుంది. సర్పంచ్ వెంటనే స్పందించి పైప్ లైన్ మరమత్తు చేపట్టడంపై ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. తాగునీరుకు ప్రజలకు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.




# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు రద్దు చేయాలి

**- బడా కార్పోరేట్ నవయుగ కంపెనీ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన ఆదివాసులు**

**అరకు రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కార్పోరేట్ కంపెనీ లైన అదానీ, నవయుగ, మెగా కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పీ. అప్పల నరస డిమాండ్ చేశారు. ఆదివాసి హక్కులు చట్టాలు ఉల్లంఘించి అడవి, భూమి, గ్రామాలు జల సమాధి చేయొద్దని సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా లోతేరు పంచాయతీలో తోరడంవలస నుండి లోతేరు పంచాయితీ కేంద్రం వరకు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించి నవయుగ బడా కంపెనీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం తేరులో జరిగిన సభలో పోరాట కమిటీ కోకన్వీనర్ కిల్లో నోబో అధ్యక్షతన జరిగిన సభలో ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనర్స, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ లు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం గుజ్జలి హైడ్రోపారో ప్రాజెక్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా కార్పొరేట్ కంపెనీ లతో ఒప్పందం చేసుకోవడం రాజ్యాంగ వ్యతిరేకం అన్నారు. ఆదివాసీ ప్రజలు వ్యతిరేకస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం మొండిగా గుజ్జెలి హైడ్రో పవర్ ప్రాజెక్టుకు 1400 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థం నుండి 2400 మెగావాట్లు కు కూటమి ప్రభుత్వం పెంచడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి పెద్ద తేడాలేదని అన్నారు. గుజ్జెలి పేరుతో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మించే ఎగువ డ్యామ్ వలన అరకులోయ మండలం లోతేరు ఇరగాయ పంచాయితీ పరిధిలో లోతేరు, కాగువలస ,తొరడంవలస ,దుదికొండ ,ముసిరిగుడ, అంటిపర్తి,దడదడవలస, అడారి,ధనసానివలస, తాంగులబెడ్డ, ఒల్డిపనస,దవడగూడ, మొర్రిగూడ, చెంద్రుపొద, మన్యం పార్వతిపురం జిల్లా పాచిపేట మండలం పరిధి చిట్ పరం,శతభి,తంగలం, గ్రామాలు పూర్తిగా జల సమాధి అవుతాయని సుమారు 1000 కుటుంబాలు 5000 మంది ఆదివాసులు నిరస్రాయుళవుతారని, 10 వేల ఎకరాల జిరాయితీ అటవీ భూములు జలసమాధి అవుతుందని తక్షణమే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు జీవో నెంబర్



51 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతగిరి,అరకువేలి, హుకుంపేట,మండలాల పరిధిలో 16 పంచాయితీలు 150 గ్రామాలు 50 వేలమంది ఆదివాసులు జలసమాధి కాబోతున్నారని, మూడు మండలాల పరిధిలో పెదకోట, చిట్టంవలస, గుజ్జలి పేర్లతో 4700 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి కోసం అనుమతి ఇస్తూ జీఓ నెంబర్ 51 జారీచేశారన్నారు. తక్షణమే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు జీవో నెంబర్ 51 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా మండల నాయకులు టి కృష్ణారావు బుజ్జిబాబు, రామారావు,కిల్లో బుజ్జిబాబు పోరాట కమిటీ కన్వీనర్ కొర్రా స్వామి సూపర్ సర్పంచ్ గుబ్బాయి శ్రీరాములు, పెసా కమిటీ సభ్యులు కిల్లో రామన్న, భీమ, మోహన్, నర్సింగ్, మాజీ ఎంపిటీసీ మోహన్ మాజీ సర్పంచ్ రఘునాథ్,వార్డుసభ్యులు కె జగనాథం, వెంకటరావు మంగయ్య, సుబ్బారావు, అప్పలస్వామి, బాబూరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం రహదారి సమస్యపై కలెక్టర్‌కు గిరిజన నేత వినతులు

**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త)**



గిరిజన ప్రాంత ప్రజలకు అత్యవసరమైన జె. అన్నవరం.. ఏలేశ్వరం రహదారి సమస్య ను పరిష్కరించాలంటూ సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు వినతిపత్రం ఇచ్చారు. ఈ రహదారి గోతులు మయంగా ఉండటం వల్ల అనేక ఇక్కట్లు జరుగుతున్నట్లు పరిస్థితిని కలెక్టర్ కు రామారావు వివరించారు. 365 గిరిజన గ్రామాలకు చెందిన వారు అత్యవసర వైద్య సేవలకు కాకినాడ రావాలంటే ఈ రహదారి అవసరమని రామారావు కలెక్టర్ కు తెలిపారు. నిధులు జాప్యం వల్ల పనులు నిలుపుదల జరిగాయని, నిధులు వచ్చిన వెంటనే పనులు మొదలు పెట్టడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారని రామారావు అన్నారు. కాకినాడ ఆర్అండ్ బి సూపరింటెండెంట్ ను కూడా లోతా రామారావు కలిసి మాట్లాడటం జరిగింది. ఎన్.డి.బి. గ్రాంట్ కాంట్రాక్టర్ రోడ్ విస్తరణ చేసారని,కంకర వేయించారని,నిధ్యు కొరత వల్ల పనులు నిలిచిపోయాయని సూపరింటెండెంట్ రామారావు తెలిపారు. ఏలేశ్వరం నుండి ఏజెన్సీ ప్రాంతాన్ని కలిపే సుమారు 11 కిలో మీటర్ల రహదారి తక్షణమే నిర్మాణం చేయని పక్షంలో ఆందోళన సిద్ధం అవుతున్నని లోతా రామారావు అన్నారు. నిధులు వచ్చాకే రహదారి సమస్య పరిష్కారం కావాలంటే ఇంకో ఐదేళ్లు పడుతుందని ఉద్యమంతోనే రోడ్డు సమస్య పరిష్కారం అవుతుందని ఏజెన్సీ ప్రజలు, ఈ రహదారితో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు ప్రయాణికులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని లోతా రామారావు పిలుపునిచ్చారు.కలెక్టర్ ను కలిసినవారిలో కాకినాడ జిల్లా ప్రజాసంఘాల నాయకులు పలివెల వీరబాబు,సూరిబాబు తదితరులు ఉన్నారు.

## నిరుపయోగంగా రైతు భరోసా కేంద్రం..

**జీకే వీధి సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీ ఏబులం గ్రామం వద్ద అర్ధంతరంగా నిలిచిన రైతు భరోసా కేంద్రం భవన నిర్మాణం. ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు. పూర్తికాని రైతు భరోసా కేంద్రం నిధులు వృధా అయ్యాయని మండల పీసా కమిటీ కార్యదర్శి గబులంగి గణేష్ అన్నారు. రైతు భరోసా కేంద్రం లేక రైతులు మరియు రైతు భరోసా కేంద్రం సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఏబులం గ్రామాన్ని సందర్శించిన కూటమి నాయకులు ను గ్రామ ప్రజలు తమకు అసంపూర్ణంగా ఉన్న రైతు భరోసా కేంద్రం పూర్తి చేయాలని వేడుకున్నారు. రైతుల ఆవేదన చూసిన కూటమి నాయకులు వెంటనే రింతాడ ఉప సర్పంచ్ ను కలిసి భవన నిర్మాణం పూర్తయ్యేలా చూడమని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పీసా కమిటీ కార్యదర్శి గబుల్లంగి గణేష్, గ్రామ పెద్దలు వంతల టిసోబాబు , వార్డు మెంబర్ కంకిపాటి సతీష్, జనసేన మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, జనసేన పంచాయతీ అధ్యక్షులు కొయ్యం సిద్దు ,టిడిపి నాయకులు వంద్రంగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీపై కక్షసాదింపుతోనే కాలం వెల్లడిస్తుంది

**: ఎమ్మెల్సీ అనంతబాబు ఆరోపణ**

**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త**




ఎన్నికల ముందు అమలు సాధ్యంకాని అనేక హామీలు ప్రజలకు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఇచ్చిన హామీలను మరిచి ప్రతిపక్ష పార్టీపై కక్షసాదింపు తోనే కాలం వెల్లడిస్తుందని, ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి.ధనలక్ష్మిలు ఆరోపించారు. సోమవారం మండలంలోని రేఖపల్లిలో వైసిపి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశానికి అనంతబాబు, ధనలక్ష్మిలు ముఖ్య అధిదులుగా హాజరై మాట్లాడారు. భవిషత్ కార్యాచరణపై నాయకులు, కార్యాకర్తలకు దిశా,నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి వి.ఆర్.పురం, కూనవరం మండలాల నాయకులు మాదిరెడ్డి.సత్తిబాబు, మాచర్ల.గంగయ్య, చిక్కాల.బాలు, బొడ్డు.సత్యనారాయణ, బంధం.విజయలక్ష్మి, ముత్యాల.భవాని, కూనవరం మండల నాయకులు గుజ్జా.విజయ బాబు, ఆవుల.మరియదాసు తదితర నాయకులు, రెండు మండలాల కార్యాకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న నూతన ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్

**పాడేరు,సెప్టెంబర్8, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారిని రంపచోడవరం నూతన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సోమవారం దర్శించుకున్నారు.ఆలయంలో పీఓ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేశారు.అమ్మవారిని తొలి సారిగా దర్శించుకున్న పీఓ స్మరణ్ రాజ్ కు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి సాలువాకప్పి ఆలయ కమిటీ ప్ర కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు,సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**చింతపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



మండలంలోని గొందిపాకలు గ్రామంలో సర్పంచ్ సాగిన వరలక్ష్మి, ఏఎంసి వైస్ చైర్మన్ రోబ్బా హరస్వంత్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు మరియు రాజ్మా విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతపల్లి పిఎసిఎస్ చైర్మన్ గెమ్మేలి అబ్బాయి నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. స్మార్ట్ కార్డు రేషన్ పంపిణీ ద్వారా ప్రజలకు నిత్యవసర సరుకులు పారదర్శకంగా జరుగుతాయన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ తాంబేలు మోహన్ రావు, మెంబర్లు, జిసిసి సేల్స్ మాన్ సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీష దేవిరంప

**చోడవరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



రేషన్ కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీలో లోపాలు లేకుండా పారదర్శకంగా అమలు చేయాలన్న ధ్యేయంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. మండలంలోని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద తహసీల్దార్ బాలాజీ అధ్యక్షతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఒకే రేషన్ ఒకే నేషన్ పేరుతో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా లబ్ధిదారులు ఎక్కడ ఏయే నిత్యావసర సరుకులు తీసుకున్నారో కూడా తెలుస్తుందన్నారు. దీని ద్వారా పూర్తి పారదర్శకంగా లోపాలు లేకుండా డీలర్లు కూడా ఎలాంటి అక్రమాలు చేయకుండా ఉంట్నుదన్నారు. ప్రతీ లబ్ధిదారుడు లేదా వారి కుటుంబ సభ్యులు వేలిముద్ర ద్వారా మాత్రమే నిత్యావసర సరుకులు తీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే గతంలో మన నియోజకవర్గం లో తీసుకున్న 13400 చిన్న గ్యాస్ బండలు ఉన్న లబ్ధిదారులు ప్రస్తుతం పెద్దగ్యాస్ బండలు తీసుకునే వెసలుబాటు కల్పించినట్లు తెలిపారు. వీరికి రూ. 2300/ లు సబ్సిడీ కూడా ప్రభుత్వం చెల్లించి 14.2 కేజీల గ్యాస్ బండలు తీసుకోవచ్చు తెలిపారు.అలాగే డివిజన్ వ్యాప్తంగా 186 మంది డీలర్లకు సంబంధిత మిషన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తనకు తెలియ జేయాలని సూచించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**హుకుంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



మండలం మఠం పంచాయతీ దూరు వీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సన్యాసి రావు లను బీజేపీ జిల్లా అధ్యక్షులు, మఠం పంచాయతీ సర్పంచ్ మఠం శాంత కుమారి సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్లో స్థానిక నాయకులతో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అల్లూరి జిల్లాలోని 60 మంది ఉపాధ్యాయులకు గురు పూజోత్సవం సందర్భంగా సత్కారించి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా పత్రాలు అందించగా అందులో ఇద్దరు మఠం పంచాయతీ దూరువీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కావడం ఎంతోగర్వకారణం అన్నారు, కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు పాంగి మత్స్య కొండబాబు,మినుముల గోపాలపాత్రుడు, స్థానిక వీఆర్పీ అల్లంగి బాలయ్య, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవసరెతర యూరియాపై గ్రామ సభలు

**హుకుంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



యూరియా అవసరెతర వివరాల కోసం మండలంలో గ్రామసభలు నిర్వహిస్తున్నామని వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు. సోమవారం హుకుంపేట పంచాయతీ డి. చింతలవీధి గ్రామంలో రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా వాడకం తగ్గించి పచ్చిరొట్ట, తదితర ద్వారా తయారు చేసే సేంద్రియ ఎరువులు వాడకం చేయడం వలన అధిక దిగుబడి రావడమే కాకుండా ఆరోగ్యం విషయంలోమేలు కలుగుతుందన్నారు. అధిక దిగుబడులు రావాలని రైతులు మోతాదుకు మించి యూరియా వాడుతున్నారని వాటి వల్ల భూమి సారవంతం తగ్గడమే కాకుండా ఆరోగ్యపర సమస్యలు వస్తాయి తెలిపారు. మండలంలో గల అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని తప్పకుండా రైతులందరూ హాజరుకావాలని కోరారు.

## రాజ్మా విత్తనాలను పంపిణీ చేసిన లోతేరు గ్రామ సర్పంచ్

**అరకు రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



అరకులోయ నియోజకవర్గం మండలంలోని లోతేరు గ్రామపంచాయతీలో గిరిజన రైతులకు పంచాయతీ సర్పంచ్ కళావతి, సూపర్ సర్పంచ్ శ్రీరాములు ఆధ్వర్యం లో సోమవారం రాజ్మా విత్తనాలు పంపిణీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. లోతేరు సచివాలయం రైతు సేవా కేంద్రం వద్ద రాజ్మా విత్తనాలను లోతేరు సర్పంచ్ గుబాయి కళావతి రైతులకు అందజేశారు.సచివాలయం వ్యవసాయ అధికారిణి నేతృత్వంలో జరిగిన విత్తనాల పంపిణీలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె చేతులు మీదగా విత్తనాలను రైతులకు అందజేశారు. 90 శాతం సబ్సిడీతో అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకొని రాజ్మా సాగు విస్తీర్ణాన్ని పెంచాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో లోతేరు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ జర్ర రఘునాథ్, వార్డు సభ్యులు అప్పలరాజు,పీసా ఉపాధ్యక్షులు కిల్లో భీమ, మాజీ వార్డు సభ్యులు గుబాయి వెంకట్, అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుపై దర్యాప్తు

**ఎటపాక, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



మండల పరిధిలోని గౌరిదేవి పేట గ్రామం లో గత రెండు రోజులు క్రితం జరిగిన సంఘటన లో అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పై గవ్వల వెంకటేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయింది అని స్థానిక ఎస్సై అప్పల రాజు తెలిపారు. కేసు దర్యాప్తు లో భాగంగా చింతూరు ఏ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా సోమవారం గౌరిదేవి పేట గ్రామంలో జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి,బాధితుడు తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు .అలాగే సాక్షులను విచారించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పత్రిక ప్రకటన లో తెలిపారు

## ఆరు లక్షల విలువైన 105 కేజీల గంజాయి పట్టివేత

**- అన్నవరం ఎస్సై జి వీరబాబు**

**చింతపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



చింతపల్లి మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 105 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని, ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు అన్నవరం ఎస్సై జి వీరబాబు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చింతపల్లి సీఐ ఎం వినోద్ బాబు, మరియు తనకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు సీఐ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ఒరిస్సా రోలగడ్డ నుండి లోతు గడ్డ బ్రిడ్జి వైపుకు మూడు గోనే సంచులలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 105 కేజీల గంజాయిని రెండు మోటార్ సైకిల్‌లను సీజ్ చేయడం జరిగిందన్నారు. గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు కిన్నర్ల గ్రామానికి చెందినవారు కాగా, ఒకరిది దోమల గొంది గ్రామానికి చెందిన వారన్నారు. తరలిస్తున్న గంజాయి విలువ ఆరు లక్షల వరకు ఉంటుందని ఎస్సై తెలిపారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**చింతపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**




మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఈగల్ టీం ఇన్స్‌పెక్టర్,డి నాగార్జున అన్నారు. ఈ మేరకు ఐ జి పి ఆకే రవి కృష్ణ, ఈగల్ ఎస్ పి. కే నగేష్ బాబు ఆదేశాల మేరకు అల్లూరి సీతారామ రాజు జిల్లా చింతపల్లి సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు" డ్రగ్స్ వద్దు బ్రో " అనే కార్యక్రమం పై, సెయింట్ ఆన్స్ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సిస్టర్. మెరీన్ గీత తో కలసి ఈగల్ ఇన్స్పెక్టర్ ఎస్ నారాయణరావు సోమ వారం అవగాహన కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులు పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థు లు మత్తు పదార్థాలు (డ్రగ్స్) గంజాయి వంటి వాటికి యువత/విద్యార్థులు దూరం గా ఉండాలని సూచించారు. గంజాయి మత్తు పదార్థాలు తీసుకుని జీవితాలు నాశనం చేసుకుంటు న్నారని అన్నారు. ఈ క్రమంలో వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, "డ్రగ్స్ వద్దు బ్రో " అనే నినాదంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ఈగల్ టీం సభ్యులు, పాఠశాల బోధన సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్ దినేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్త పీఓలు

**పాడేరు,సెప్టెంబర్8, ప్రభాతవార్త**





అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ,రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సోమవారం మర్యాదపూర్వకంగా కొత్త పీఓ లు కలిసారు.ఈ సందర్భంగా కలెక్టర్ పూలబొకెలను అందజేశారు.కొత్తగా విధుల్లోకి జాయిన్ అయిన పీఓ లను కలెక్టర్ దినేష్ కుమార్ పరిపాలన పరమైన పలు సూచనలు సలహాలు చేసారు.

## పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులపై నివేదికలు సిద్ధం చేయండి

**- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**

**పాడేరు,సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



పెండింగ్లో ఉన్న ఎం.పి.ఎఫ్.సి గోదాము నిర్మాణ పనుల పై నివేదికలు సిద్ధం చేయండి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఐటిడిఎ పాడేరు, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు, డిసిఓ, మార్కెటింగ్ డిఈ, ఏఈలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముందుగా నేటి వరకు చేపట్టిన పనులపై ఆరాతీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరు కాబడిన 42 ఎం.పి.ఎఫ్.సి గోదామలకు గాను నేటికీ ఇంకా పూర్తికాని 12 బేస్మెంట్ నిర్మాణ పనులు, అలాగే నేటికీ పూర్తిగా ప్రారంభం కానీ 6 నిర్మాణ పనులు ప్రారంభించడానికి కావలసిన వెసులుబాటు ఉన్నది లేనిది ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు పరిశీలించి నివేదికలు అందజేయవలసినదిగా ఆదేశించారు.ఈ సమావేశంలో పాడేరు, రంపచోడవరం, చింతూరు సమగ్ర గిరిజన వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారులు తిరుమణి శ్రీపూజ, స్మరణ్ రాజ్, అపూర్వ భరద్వాజ్, డిసిఓ ఎం.వి. రామకృష్ణ రాజు, మార్కెటింగ్ శాఖ డిఈ, ఏఈలు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

**అరకులోయ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్ ) డిమాండ్ చేసింది. సోమవారం సమస్యల పరిష్కారం కోరుతూ విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పలు సమస్యల పరిష్కారం కాకపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అనంతరం సమస్యలు పరిష్కారం కోరుతూ తాహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు జగదీశ్ పాల్గొన్నారు.

## పాడేరు కొత్త పీఓ శ్రీపూజకు ఘన స్వాగతం

**పాడేరు,సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



పాడేరు ఐటీడిఎ ప్రాజెక్టు అధికారిగా భాద్యతలు చేపట్టిన తిరుమణిశ్రీపూజ కు ఐటిడిఎ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.కొత్త పీఓ గా బాధ్యతలు చేపట్టిన తిరుమణిశ్రీపూజ కు పరిపాలన అధికారి హేమలత,ఏపీఓ వెంకటేశ్వర్లు,డీఆర్డీఏ పీడీ మురళీ వివిధ శాఖల అధికారులు పూల బో అందజేసి స్వాగతం పలికారు.

## అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న కొత్త పీఓ తిరుమణి శ్రీపూజ

**పాడేరు,సెప్టెంబర్8, ప్రభాతవార్త**




ఉత్తరాంధ్ర జిల్లాల అరాధ్యాదేవత,మంత్రప్రజలు ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ తల్లి అమ్మవారిని పాడేరు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారిగా నూతనంగా భాద్యతలు చేపట్టడానికి ముందుగా కుటుంబ సభ్యులతో పీఓ తిరుమణి శ్రీపూజఅమ్మవారిని దర్శించుకున్నారు.కొత్త పీఓ కు ఆలయమర్యాధలతో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబునాయుడు,కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.అనంతరం నూతన పీఓ శ్రీపూజ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం పీఓ శ్రీపూజకు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు,కమిటీ సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఏపీఓ వెంకటేశ్వర్లు, అలయ కమిటీ సభ్యులు సల్లా రామకృష్ణ, కొణతా లసతీష్, కిల్లు చంద్రమోహన్,దన్నేటిపలాసి రాము,తమర్బ ఈశ్వరరావు, ఎ బి ఎన్ హరిబాబు,ఆలయ గుమస్తాలు గూడెపు ప్రకాష్,సత్యనారాయణ,విఆర్ఓ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వివోఏల బకాయి గౌరవ వేతనం తక్షణమే మంజూరు చేయాలి

**- లేకుంటే ఈ నెల 11 నుండి ధర్నా కార్యక్రమం చేపడతాం**

**అరకులోయ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**




వెలుగు స్థానిక వివోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ముఖ్యంగా వివోఏల బకాయి గౌరవ వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని, లేకుంటే ఈ నెల 11వ తేదీ నుంచి వివోఏ లు ధర్నా కార్యక్రమం చేపడతారని ఏపీ వెలుగు వివోఏల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ భాను, ఎల్ బి రాజకుమార్ లు తెలిపారు. సోమవారం విలేకరితో వారు మాట్లాడుతూ వివోఏ లకు గౌరవ వేతనం సకాలంలో అందివ్వకపోవడం వలన ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గత ఏడాది ఫిబ్రవరి నెల నుండి వివోఏ లకు గౌరవ వేతనం మంజూరు కాలేదన్నారు. తక్షణమే గౌరవ వేతనం మంజూరు చేయాలని, సర్ఫ్ నుండి జిల్లా సమైక్యకు జమ అయిన వివో ఏ ల గౌరవ వేతనం విడుదల చేయాలని, వివోఏ ల గౌరవ వేతనంకు, లోన్స్ వసూలుకు ముడి పెట్టవద్దని , శ్రీనిధిలో రికవరీ పై వివో ఏ లకు ఒత్తిడి ఉండకూడదని, శ్రీనిధి ఇన్సెంటివ్ రావాల్సిన మొత్తం వి వో ఖాతాకు వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఈనెల 11వ తేదీ నుండి వివో నుండి జరిగే లావాదేవీలను, ఆన్లైన్ వర్కులను తాత్కాలికంగా నిలిపివేసి , ధర్నా కార్యక్రమానికి సిద్ధపడతారని తెలియజేశారు. ఈ మేరకు ఏపీఎం కు విషయాన్ని తెలియపరచడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్ను, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 9/8/2025 11:27 PM Page 1



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**అగనంపూడి ప్రభాతవార్త**



కఠోర శ్రమ నిరంతర విద్యార్థులతో మమేకమై విద్యార్థుల మనసులో స్థానం దక్కించుకున్న ఉపాధ్యాయులు ధన్యు అని ఇస్లాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గేదెల పన్నీర్ అన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు అందుకున్న అక్కిరెడ్డిపాలెం హై స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయులు కుమారస్వామి దంపతులను ఘనంగా సన్మానించరు. కుమారస్వామి మాట్లాడుతూ అవార్డులు కన్నా విద్యార్థులు మనసులో గెలుచుకోవడానికి గొప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డిఎన్ మూర్తి రమాదేవి,అన్నాజీ., తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీడీవో "దెందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని డొంకాడ, దోసలపాడు, దేవవరం, గుల్లిపాడు సచివాలయ పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాలను ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా రైతు సేవా కేంద్రాల వద్ద నిల్వ ఉన్న యూరియా ఎరువులకు సంబంధించిన నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామ రాజు రైతులతో యూరియా వాడకానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అవసరమైన మేరకు రైతులకు ఎరువులను నిబంధనలకు లోబడి పంపిణీ చేయాలని, వ్యవసాయ సిబ్బందికి సూచించారు.ఎరువులు పంపిణీకి సంబంధించిన పూర్తిస్థాయి వివరాలు పై వీఆర్వో, మహిళా పోలీసులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తో కలసి చర్చించారు. ఆయనతో పాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, పంచాయతీ, రెవిన్యూ కార్యదర్శులు ఉన్నారు.

## నేడు అన్నదాత పోరు విజయవంతం చేయండి

**చోడవరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మంగళవారం అనకాపల్లిలో రైతు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చోడవరం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు సోమవారం చోడవరం పార్టీ కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేశారు. ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాతలకు అండగా, రైతన్నకు బాసటగా అన్నదాత పోరు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. కాబట్టి అనకాపల్లి వైఎస్ఆర్సీపి జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి చోడవరం నియోజవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ ఆదేశాల మేరకు నియోజవర్గం ముఖ్య కార్యకర్తలు ముఖ్యనాయకులు,అభిమానులు పార్టీ శ్రేణులు అంతా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని, రైతుకు బాసటగా నిలబడాలని పిలుపునిచ్చారు.

## గణపతి వద్ద ప్రసాదం పంపిణీ చేసిన నూతన సంస్థ

**చోడవరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



సమాజ సేవకు స్పిరిట్ ఆఫ్ సర్వీస్ అనే నూతన స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు అయింది. చోడవరం కేంద్రంగా ఏర్పాటైన ఈ సంస్థ తొలిరోజే సోమవారం చోడవరంలో ఏర్పాటుచేసిన 63 అడుగుల ఆది గణపతి దగ్గర ప్రత్యేక పూజలు చేసి 2000 మంది భక్తులకు పులిహోర, బూంది ప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సామాజిక సేవ ఆలోచనతో ఇది ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోడ్డుభద్రత ,పేదవిద్యార్థులకు సహాయం, ఆరోగ్య ,బ్లడ్ క్యాంపులు నిర్వహణ, మొక్కలు నాటడం,అవసరమైన వారికి ఆర్థిక న్యాయపరమైన సహాయం అందించాలని కుల,మత, రాజకీయ భేదాలు లేకుండా మన వంతు సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనే ఆలోచనతో ఈ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని సంస్థ ఫౌండర్ ఆకుల రమేష్ తెలిపారు అలాగే ఎవరైనా ఈ సంస్థలో చేరి సామాజిక సేవ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలనుకునేవారు చేరి వారియొక్క సేవా దృక్పథం చాటుకోవాలని ,ఐకమత్యంతో ఏదైనా సాధించవచ్చని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. సామాజిక సేవ చేయాలని ఆలోచన ఉన్నవాళ్ల ఈ 9441223000 నెంబర్ను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల రమేష్ ,గోవింద మాస్టర్, ఏం.సూర్య, జె నాయుడు ,వి మహేష్ ,ఎస్ నాని స్పిరిట్ ఆఫ్ సర్వీస్ టీం పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాసరావు, శంకర్రావులు ఏకగ్రీవం

**చోడవరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**




సిఐటియు అనకాపల్లి జిల్లా 13వ మహాసభలు చోడవరంలో శని, ఆదివారాల్లో ఘనంగా ముగిశాయి. ఈ మహాసభల్లో జిల్లా నూతన కమిటీ 84 మందితో ఏకగ్రీవంగా ఎన్నికయింది. సిఐటియు జిల్లా అధ్యక్షులుగా వి వి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా రుత్తల శంకర్రావు ,కోశాధికారిగా గనిశెట్టి సత్యనారాయణలు ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా పి ఎన్ వి పరమేశ్వరరావు, మజ్జి నాగేషు, వి సత్యవతి, గూనూరు వరలక్ష్మీ, జి కోటేశ్వరరావు, గంటా శ్రీరామ్, కార్యదర్శులుగా రొంగలి రాము ,జి దేముదునాయుడు, అడిగర్ల రాజు, ప్రేమ చంద్రశేఖర్, సిహెచ్ రూపాదేవి, మనబాల రాజేష్ లు మహాసభ లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభలు జయప్రదానికై సహాయ సహకారాలు అందించిన చోడవరంలోని పెద్దలు,కార్మికులు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## నక్కపల్లిలో భారీ వర్షం వరి పొలాల్లో జలక

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వరుస తుపానుల ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకూ నక్కపల్లి మండలంలో కుండపోతగా వర్షం కురిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి 330 గంటల వరకూ కురిసిన భారీ వర్షానికి హైవే సహా పలు గ్రామీణ రహదారులపై వర్షపు నీరు ప్రవహించింది. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. టూ వీలర్లపై ప్రయాణించేవారు తడిసి ముద్దయ్యారు. రైతులు వరి పొలం పనులు చేపడుతున్నారు. ఇప్పటికే మండలంలో దాదాపు 3,500 ఎకరాల్లో రైతులు వరినాట్లు వేశారు. ఆదివారం కురిసిన భారీ వర్షానికి పంట పొలాల్లో నీరుచేరింది. అనేక గ్రామాల్లో వరి పొలాలు జలకళతో కళకళలాడుతున్నాయి. మళ్లీ భారీ వర్షాలు గనుక పడితే వరి పొలాలు నీటమునిగే ప్రమాదం వుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అందుచేత రైతులు తమ పంటపొలాల నుంచి వర్షపునీరు పోవడానికి అనువుగా గట్లకు చిన్నపాటి గండ్లను పెట్టుకుంటున్నారు.

## వేంపాడులో చోరీ.! పోలీసులు దర్యాప్తు

**నక్కపల్లి,ప్రభాతవార్త**



మండలంలోని జాతీయ రహదారిని అనుకుని ఉన్న వేంపాడు గ్రామంలో ఒక ఇంటిలో సోమవారం సాయంత్రం చోరీ జరిగింది. వేంపాడు గ్రామానికి చెందిన కొత్త నాగేశ్వరరావు స్థానిక సీతారామస్వామి ఆలయం ఎదురుగా ఉన్న ప్రదేశంలో కిరాణా వ్యాపారం చేసుకుంటున్నాడు. షాపు వెనుకాల భాగంలో నూతనంగా ఒక గృహం కట్టుకున్నారు. నాగేశ్వరరావు ఉదయం సమయంలో ఇంటికి వెళ్లి పని ముగించుకుని షాపు దగ్గరకు ఇంటి గేటుకు తాళాలు వేసి వచ్చారు. మధ్యాహ్నం భోజనం కోసం నాగేశ్వరరావు భార్య మణికుమారి రెండు గంటల సమయంలో ఇంటికి వెళ్లగా గేటుకి వేసిన తాళాలు పగలగొట్టి ఉండడంతో ఆందోళన చెందిన లోపలికి వెళ్లి చూడగా ఇల్లంతా గందరగోళం ఉండడంతో స్థానిక పెద్దల ద్వారా పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. ఘటాహుటిన సిఐ కె. కుమార్ స్వామి, ట్రైనీ ఎస్సై సాహిబా అంజుమ్ లు కలిసి సంఘటన స్థలానికి చేరుకొని చోరీ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులతో మాట్లాడగా జరిగిన విషయాన్ని తెలియజేస్తూ పెట్టెలో ఉన్న రెండు తులాల బంగారం చైన్, అర తులం లాకెట్, పావు తులం లక్ష్మీదేవి ఉంగరం, అర తులం బంగారం ముద్ద, పావుతుల ఉంగరం కనిపించలేదని పోలీసులకు తెలిపారు. పరిస్థితిని తెలుసుకున్న సీఐ కే. కుమారస్వామి చుట్టుపక్కల వారితో మాట్లాడారు. బాధితుడు కే నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ కె కుమార్ స్వామి ఆధ్వర్యంలో ట్రైన్ ఎస్సై సాహిబా అంజుమ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీమ్ సంఘటన స్థలానికి రప్పించారు. చోరీకి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని సిఐ తెలిపారు.

## బలిజిపాడులో ఆధికర్మయోగి ర్యాలీ

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 08, ప్రభాతవార్త**



వంచంగి పంచాయితీ బలిజిపాడు గ్రామంలో ఆధికర్మయోగి అభియాన్ కార్యక్రమం సర్పంచ్ కొర్రాబు పద్మావతి అధ్యక్షతన ప్రత్యేకాధికారి, సి. డి. పి.ఓ సుజాత ఆధ్వర్యంలో జరిగింది. ర్యాలీని నిర్వహించారు. సర్వేని నిర్వహించారు. రోడ్లు, డ్రైనేజీ, పాఠశాల ప్రహరీగోడ, కమ్యూనిటీ హాలును గుర్తించారు. ప్రభుత్వ గృహాలు, మరుగుదొడ్ల సమస్యలను ప్రజలు అధికారులు దృష్టికి తెచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొర్రాబు పద్మావతి, పంచాయితీ కార్యదర్శి శ్యామ్కుమార్, వైస్సార్సీపీ నాయకులు కూండ్రు అర్జున్, పీసా కమిటీ యం. నల్లబ్బాయి, కె. మాణిక్యం, కె. రాంబాబు, యం. సోమరాజు, డి. ఇజ్రాయేలు ఐసీడిఎస్ సూపర్ వైజర్ వీరయ్యమ్మ, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## వీధి కుక్కలను హతమార్చితే కఠిన చర్యలు తప్పవు

**హుకుంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



హుకుంపేట మండల పరిధిలో కుక్కలను హింసిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుకుంపేట పశు వైద్య అధికారి కె చరణ్ హెచ్చరించారు.పాడేరు మండలంలో కొంతమంది వ్యక్తులు వీధి కుక్కలను హింసించి హతమారుస్తున్నారన్న సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ ఈ నేపథ్యంలో హుకుంపేట మండల పశువైద్యాధికారి డా.కె.చరణ్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి క్రూరకార్యాలు ఎక్కడైనా జరిగితే వెంటనే స్థానిక ఎంసీడీవో, పశువైద్యాధికారి లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జంతువులను హతమార్చడం భారత జంతు హింస నిరోధక చట్టం–1960 ప్రకారం నేరమని ఆయన స్పష్టం చేశారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

## ఎరువులు దుకాణాలను డిఎస్పీ తనిఖీలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామంలో ఎరువులు దుకాణాలను రంపచోడవరం డిఎస్పీ సాయి ప్రశాంత్ సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు. యూరియా స్టాక్ వివరాలను ప్రతీ రోజు రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలను చేయవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ సాయి ప్రశాంత్, సి.ఐ. గౌరీశంకర్, ఎస్.ఐ చిన్నబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీకి కృషి చేసిన వారికే ప్రాధాన్యత : కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,సెప్టెంబర్8, ప్రభాతవార్త**



పాలకొండ నియోజకవర్గంలోని సీతంపేట మండల కేంద్రంలో నియోజక వర్గం ఇంచార్జ్ పడాల భూదేవి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల కమిటీ సమావేశంలో మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలపడేందుకు శ్రమించిన, కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే భవిష్యత్తులో ప్రాధాన్యత కలుగుతుందని స్పష్టం చేశారు. పార్టీ పటిష్టత కోసం ప్రతి స్థాయిలోనూ కార్యకర్తలు నిబద్ధతతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తేనే పార్టీపై విశ్వాసం మరింత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మండల కమిటీలు గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ కి పంపించాల్సిందిగా కోరారు. సమావేశంలో నాయకులు కర్ణనే అప్పలనాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు

## 108 వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**పాడేరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



సోమవారం కలెక్టరేట్ ఆవరణలో 108 వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మకత చైర్మన్ గంగులయ్య, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, ట్రైకర్ డైరెక్టర్ కృష్ణారావు, జిల్లా రెవెన్యూ అధికారి పద్మలత, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విశ్వేశ్వర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ బెర్రీ బోర్ నివారణ చర్యలు వేగవంతం చేయాలి

**- ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ**

**అరకులోయ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



కాఫీ బెర్రీ బోర్ నివారణ చర్యలు వేగవంతం చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజఅన్నారు. సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత అరకు మండలం చినలబుడు గ్రామం పర్యటించి కాఫీ బెర్రీబోర్ పరిశీలించారు. గిరిజన రైతులతో మాట్లాడారు. రైతులకు ప్రభుత్వం అండగావుండి నష్ట పరిహారం అందిస్తుందన్నారు. అనంతరం కాఫీ బోర్డు అధికారులతో పురుగులు ఉధృతి గురించి నివారణ గురించి చర్చించారు. నివారణకు త్వరిత గతిన తగిన చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించినారు. ఈ పర్యటనలో డా .యాహూ శాస్త్రవేత్తలు, జిల్లా ఉద్యాన అధికారి, ఏ డి కాఫీ, ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి ఉన్నారు.

## కాళ్ళువాపుపై మూడు వైద్య శిబిరాలు

**- అడిసినల్ డి.యం.అండ్‌హెచ్ ఓ డేవిడ్ - వార్త ప్రభావం**

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**



కాళ్ళ వాపు జ్వరాలతో తల్లడిల్లుతున్న గ్రామాలు అంటూ వార్తలో వచ్చిన కదనంపై అధికారులు స్పందించారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలతో ప్రత్యేకంగా లబ్బర్తి, లాగరాయి, కింద్ర గ్రామాల్లో మూడు వైద్య శిభిరాలను ఏర్పాటు చేశారు.. జ్వరంతో బాటు కాళ్ళు వాపు ఉన్నవారికి నుండి రక్తపరీక్షల శాంపిల్స్ ను సేకరించారు. మూడు ప్రాంతాల్లో మూడు రాపిడ్ టీమ్స్ ద్వారా ఇంటింటా సర్వే వైద్య సిబ్బంది, 24 మంది ఆశ వర్కర్స్ తో చేయించారు. వైద్య శిభిరాలతో బాటు ఇంటింటా సర్వేని అడిషినల్ డి.యం.అండ్ హెచ్ ఓ డేవిడ్, ఏ.యంఒలు సంయుక్తంగా పరిశీలించారు. లాగరాయి గ్రామంలో ఓ ఇంటి బయటపాత్రలో లార్వా దశలో ఉన్న స్థితిని చూసి సిబ్బంది పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. లాగరాయి గ్రామంలో కాళ్ళ వాపు సమస్యలు ఇప్పుడు లేవని లాగరాయి సర్పంచ్ గనిలక్ష్మీ, వైస్సార్సీపీ నేత బొడ్డు వెంకటరమణ అన్నారు. కింద్ర గ్రామంలో రెండు నెలలు, శిశువుకు తల్లికి కూడా కాళ్ళు వాపు రావడంపై వారి ఇంటికి వెళ్లి చూసారు. మాయింటిలో భార్య, భర్తలు ఇద్దరికీ కాళ్ళ వాపులని మాత్రలు వేసుకొంటే తాత్కాలికంగా తగ్గుతున్నాయని మాజీ ఉపసర్పంచ్ శివ అన్నారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి కి దిశ సమావేశంలో చెప్పడం జరిగిందని ఎంపిపి గోము వెంకటలక్ష్మి అడిషినల్ డియంఅండ్ హెచ్ ఓ తెలిపారు. వైద్య శిబిరాన్ని డేవిడ్ చూసారు. వ్యాధి తీవ్రతను బట్టే శాంపిల్స్ సూచించారు. అనంతరం పాత్రికేయులుతో డేవిడ్ మాట్లాడుతూ రెండు నెలలు క్రితం ఈ సమస్యపై 16 సాంపిల్స్ తీయగా రెండు చికెన్ గున్యాగా నిర్థారణ అయ్యిందన్నారు. కాని కాళ్ళ వాపులన్నీ చికెన్ గున్యా కావన్నారు. కార్యక్రమంలో డేవిడ్, సి.హెచ్ ఓ శ్రీనివాస రాజు, డా. శిరీష, ఏ.యం.ఓ భాస్కరరావు, ఎంపిపి గోము వెంకటలక్ష్మీ,ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, సర్పంచులు గణిలక్ష్మీ, సత్యవతి, ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు, డా. శరత్ చంద్ర, డా. సతీష్, డా. రాణి, డా. శివారెడ్డి, మలేరియా ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, ఎంటి యస్ సోమరాజు రెడ్డి, సి. హెచ్. ఓ సత్యవతి, యంపిహెచ్.ఇఒలు విల్సన్ బాబు, నాగవాసు, ఏ.ఎన్.యంలు, ఎల్.టిలు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## లబ్బర్తి చెరువులో వదిలిన గంబూజియా చేపపిల్లలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**



లబ్బర్తి గ్రామ దుర్గాదేవి ఆలయం. ప్రక్కనే ఉన్న చెరువులో సోమవారం సర్పంచ్ మిరియాల సత్యవతి, అడిషినల్ డి.యం.హెచ్ఓ డేవిడ్ గంబూజియా చేప పిల్లను వదిలారు. మండలంలో దూసరపాము, శరభవరం, సూరంపాలెం, రాజవొమ్మంగి, బడదనాంపల్లి, ఊర్లకులపాడు గ్రామాల్లో గల చెరువులో చేపపిల్లలను వదలడం జరిగిందని సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్ తెలిపారు. మలేరియా నివారణలో భాగంగా దోమలు ఎదుగుదలకు ముందు లార్వా దశలోనే ఈ చేపలు తినడం జరుగుతుందని డా. డేవిడ్ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మిరియాల సత్యవతి, డా. డేవిడ్, ఏ యం. ఓ భాస్కరరావు, సి. హెచ్. ఓ శ్రీనివాసరాజు, డా. శరత్ చంద్ర, డా. శిరీష, యంపిహెచ్. ఇలు. ఓ ప్రసాద్, విల్సన్ బాబు, సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, యంటి ఎస్ సోమరాజు రెడ్డి, హెల్త్ అసిస్టెంట్స్ రాజబాబు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: కిటుమల సర్పంచ్ రమణమ్మ

**చింతపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్యక్షతన జరిగే రైతు పోరు కార్యక్రమానికి హాజరుకావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కిటుముల పంచాయితీ సర్పంచ్ రమణమ్మ అన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలి అని ఆమె అన్నారు.

## మన గ్రామం... మన బాధ్యత...

**జీకే వీధి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**




జీకే వీధి మండలం మొండిగెడ్డ పంచాయతీ, గుడివాడ గ్రామంలో ఈరోజు రోడ్డు పక్కనే ఉన్న మొక్కలను గ్రామస్తులు తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మొండిగడ్డ పంచాయతీ ఉపాధ్యక్షులు కుసంగి వీరబాబు మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ప్రజలు తమ రహదారులను వారే స్వచ్ఛందంగా పిచ్చి మొక్కలను తొలగించుకోవాలని ఇలా చేయటం వల్ల రాను పోను వాహనాలు కనిపించే అవకాశం ఉంటుందని, లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు జె.అప్పారావు, కె బంగారయ్య, బి శంకర్రావు, పీసా కమిటీ సెక్రటరీ గేదెల మహేష్, రామచంద్రరావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరు"కు పిలుపు: వైసిపి అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్

**జీకే వీధి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



జీకే వీధి మండల కేంద్రంలో "ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో విడుదల చేయటం జరిగింది. రైతన్నకు బాసటగా వైసీపీ" కార్యక్రమాన్ని చేయనున్నారని. అనంతరం ఆర్డీవో కి వినతి పత్రం ఇచ్చి కూటమి ప్రభుత్వం పై అసంతృప్తిని వ్యక్తం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీ లోత దేముడు,మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, కొర్ర బాబి, వనపల రాజేష్, కంకిపాటి నారాయణ పాల్గొన్నారు.

## ఘర్షణలు సృష్టించే వారిపై పోలీస్‌లు దృష్టిసారించాలి: వైస్ ఎంపీపీ దొంతు

**ఎటపాక, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



ఘర్షణలు సృష్టించే వారి పోలీస్‌లు దృష్టి సారించాలి అని వైస్ ఎంపీపీ దోంతు మంగేశ్వర రావు సోమారం పత్రిక ప్రకటన లో తెలిపారు. మండల పరిధిలోని గౌరిదేవిపేట కాలనీలో గత రెండు రోజులు క్రితం జరిగిన జంగాల సాయిబాబు అనే వైసీపీ కార్యకర్త గేదెల కాపరి దళిత యువకుడు గవ్వల వెంకటేష్ అకారణంగా కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా గాయపరిచాడు అని అన్నారు. సదరు జంగాల సాయిబాబు గతంలో కూడా ఇరువురు దళితులపై విచక్షణారహితంగా దాడి చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి అని ఇతని ప్రవర్తన రోజు రోజుకు మితిమీరి పోతుంది అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము, సర్పంచ్ ఉలవల శివకనకరాజు, ఉప సర్పంచ్ నరసింహారావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

**చింతపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం ఘనంగా జరిగింది. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. విజయ భారతి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు.2025 సంవత్సరమునకు గాను డిజిటల్ యుగంలో అక్షరాస్యత అనే థీమ్ యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్. డి. కె జి య, ఆంధ్ర అధ్యాపకులు ఎస్ఆర్ శ్రీనివాసరావు, కెమిస్ట్రీ అధ్యాపకులు రవీంద్రనాయక్ ,పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు జగదీష్ బాబు, మ్యాథమెటిక్స్ అధ్యాపకులు గిరిజ శంకర్, లైబ్రేరియన్ జగత్ రాయ్ మరియు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని జనసేన మండల అధ్యక్షుడు ఆర్ శ్రావణ్ కుమార్, తెదేపా మండల తెలుగు యువత అధ్యక్షుడు మజ్జి చిన్నిబాబు అన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్ మండలం ఏనుగు రాయి పంచాయతీ, చోటా ముక్కిపుట్ గ్రామంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం సోమవారం కూటమి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు బడుగు బలహీనవర్గాల అభివృద్ధి సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని అందులో భాగంగానే ఈ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని వారు సూచించారు. కావున ఈ స్మార్ట్ కార్డ్ బిల్లులను చాలా భద్రంగా ఉంచు కోవాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన మండల ప్రధాన కార్యదర్శి జి సతీష్ కుమార్, తెదేపా మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం ప్రభాకర్,వార్డు మెంబర్ కే.బలరం, సిద్దేశ్వరరావు పడాల్,బూత్ ఇంచార్జి కే.హరి బంధం, సచివాలయ సిబ్బంది మహిళా పోలీస్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కాపుగంటి రాజేశ్వరి ప్రథమ వర్ధంతి వేడుక

**అరకులోయ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



అరకులోయ ప్రముఖ వ్యాపారవేత్త కాపుగంటి కృష్ణారావు, విలేకరి కాపుగంటి హరిబాబుల మాతృమూర్తి కాపుగంటి రాజేశ్వరి ప్రథమ వర్ధంతి వేడుక సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి పరిరక్షణ సమితి అధ్యక్షులు చట్టు మోహన్ పాల్గొని రాజేశ్వరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే రాజేశ్వరి ప్రథమ వర్ధంతి అరకులోయ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్ బి వెంకటేశ్వరరావు, పాత్రికేయులు కొల్లా రమేష్, కొండ,లక్ష్మణ్,సంజీవ్, రహీం,వెంకీ,పైడిరాజు,ఏఎస్పి ప్రతినిధి నరేష్ పాల్గొన్నారు.

## మా పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించండి సారు

**జీకే వీధి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



మండలంలో ఏ దోరకుండా పంచాయతీకి చెందిన గొల్లపల్లి, పెబ్బంపల్లి ,తడకపల్లి గ్రామాలలో జిపిఎస్ పాఠశాల లకు ఇప్పటివరకు టీచర్లు కరువయ్యే. జూన్ 12 న ప్రారంభవ్వాల్సిన స్కూల్లో టీచర్లు లేక ఇప్పటికి మూతపడే ఉన్నాయి. ఆయా గ్రామాలలో ఉన్న విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. ఇప్పటికైనా తమ గ్రామాలకు టీచర్లను నియమించాలని ఏ దారకొండ వైస్ సర్పంచ్ ముర్ల చంటిబాబు డిమాండ్ చేశారు. తల్లిదండ్రులతో కలిసి స్కూల్లకు టీచర్లను నియమించాలని జీకే వీధి ఎంఈఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, వెంటనే ఎంఈఓ స్పందించి 15 తారీకు లోపు టీచర్లను నియమిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు మూడు గ్రామాల పిల్లలు కలెక్టర్ ఆఫీస్‌ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ చిలకల లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ ఎం.సంధ్య కుమారి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన కైలాస క్షేత్రం

**పాడేరు,సెప్టెంబర్8, ప్రభాతవార్త**



బ్రహ్మసూత్ర శివలింగ స్వరూపుడు ఆదిదేవుడు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి దర్శనానికి భక్తులు సోమవారం బారులు తీరారు. చంద్రగ్రహణం అనంతరం స్వామివారిని దర్శించుకుంటే మోక్షము..రాహువు కేతువు గ్రహదోషాలు నుంచి విముక్తి లభిస్తుందని భక్తుల విశ్వాసం.దీంతో గ్రహణం అనంతరం శివ దర్శనం ఎంతో విశిష్టమైనది.శివుని దర్శనం కోసం అధిక సంఖ్యలో భక్తులు రావడంతో కైలాస క్షేత్రం కిటకిటలాడింది. స్వామివారికి విశేష పంచామృత అభిషేకాలు, కాలభైరవ స్వామి వారికి నవగ్రహాలకు శాంతి దోషాలు నివారణ పూజలు విశేషంగా జరిగాయి. దర్శనానికి వచ్చిన భక్తులకు అలయ కమిటీ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## హరిప్రియ కు సాహితీ పురస్కారం

### విశ్వనాధ సత్యనారాయణ నీల పెండ్లి నవలపై పత్ర సమర్పణ చేసిన హరిప్రియ



గరివిడి సెప్టెంబర్,8 ప్రభాతవార్త

కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ రచించిన నీల పెండ్లి సాంఘిక నవలపై పత్ర సమర్పణ చేసి, సాహిత్యోపాన్యాసం గావించిన గరివిడికి చెందిన హరిప్రియకు సాహితీ వేత్తలు పురస్కారం అందించారు. విశ్వనాథ పథంలో యువత., కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ నవలా సాహిత్యం పై జాతీయ స్థాయి సదస్సు వివిఐటి విశ్వవిద్యాలయం(నంబూరి), విశ్వనాథ సాహిత్య అకాడమీ (గుంటూరు) సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరులో సదస్సు జరిగింది. సదస్సులో పాల్గొన్న పంతుల వెంకట నాగశ్రీ లక్ష్మీ హరిప్రియ నీల పెండ్లి నవలపై సాహిత్య ఉపన్యాసం చేశారు.నవల పై పత్ర సమర్పణ చేసి నిర్వాహకులు నుండి ప్రశంసలు అందుకున్నారు. హరిప్రియకు దుస్సాలువతో సత్కరించిన నిర్వాహకులు జ్ఞాపికను బహూకరించారు.

## ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలి

### మాకు ప్రాణ రక్షణ కల్పించాలి -తంగుడుబిల్లికి చెందిన రెడ్డి అప్పలస్వామి, పాలూరి నారాయణమ్మ డిమాండ్

నెల్లిమర్ల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలం తంగుడుబిల్లి గ్రామంలో సర్వే నెంబర్ 72 /1లోని తమ 2.40 ఎకరాల భూమి లోనికి ప్రవేశించి అక్రమంగా మట్టి తవ్విన, గట్లు వేసిన వారిపై పోలీసులు, రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని, ఆక్రమణలను నియంత్రించాలని ఆ గ్రామానికి చెందిన రెడ్డి అప్పలస్వామి, పాలూరి నారాయణమ్మ డిమాండ్ చేశారు. వారు నెల్లిమర్లలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. సర్వే నెంబర్ 72/1 లోని 2.40 ఎకరాల భూమిపై యాజమాన్య హక్కులకు సంబంధించి తమ వద్ద పత్రాలు ఉన్నాయని వారు వివరించారు. గ్రామానికి చెందిన కొంత మంది రైతులు అర్ధరాత్రి పూట అక్రమంగా తమ పొలంలోని ప్రవేశించి భారీ యంత్రాలతో మట్టిని తవ్వి గట్లుగా చేశారని వారిపై కేసులను నమోదు చేసి చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ విషయంపై ఇప్పటికే పోలీసులకు రెవెన్యూ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని వారు చెప్పారు. తమపై దౌర్జన్యం చేసేందుకు సైతం ఆ రైతులు వెనుకాడడం లేదని తమకు తమ కుటుంబీకులకు ప్రాణ రక్షణ కల్పించాలని అప్పలస్వామి, నారాయణమ్మ కోరారు. ఈ సమావేశంలో వారి కుటుంబీకులు పాలూరి ఆదినారాయణ, పాలూరి ప్రసాద్, కోరాడ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## అవసరం వందల్లో... వచ్చింది పదుల్లో.. మండలంలో ఇది యూరియా పరిస్థితి



కురుపాం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలో రైతులు యూరియా కోసం గత కొన్ని రోజులుగా పడిగాపులు కాస్తూ ఎదురుచూస్తున్నారు. సోమవారం రైతు భరోసా కార్యాలయం నకు యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు వందల సంఖ్యలో రైతు భరోసా కేంద్రం నకు పరుగులు తీసుకుంటూ చేరారు. చివరకు వారికి నిరాశ ఎదురైంది. కొండంత అవసరం ఉండగా గోరంతగా వచ్చింది. రైతు భరోసా కేంద్రం వద్ద రైతులు యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతులకు అధికారులు చల్లని కబురు అందించారు.ఆ సార్ ఒక్కోక్క రైతు భరోసా కేంద్ర పరిధిలో కేవలం నలభై బస్తాలు చొప్పున కురుపాం,బియ్యాలవలస, కిచ్చాడ , గొటివాడ, శివన్నపేట రైతు భరోసాలకు కేటాయించినట్లు వ్యవసాయ అధికారులు తెలపడంతో రైతులు నిరాశతో వెనుతిరిగారు.

## కొండ తాడూరులో మంత్రి సమక్షంలో 50 కుటుంబాలు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న కార్యకర్తలు

పాచిపెంట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



రాయిగుడివలస పంచాయతీ, కొండతాడురు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు ఉప సర్పంచ్ జన్ని లక్ష్మణ నాయకత్వంలో సుమారు 300 మంది తెలుగు దేశం పార్టీలో చేరడంతో మంత్రి సంధ్యారాణి వారికి కండువాలు వేసి స్వాగతించారు. ఈ కార్యక్రమం మండల టిడిపి అధ్యక్షులు గూడెపు యుగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం కొండ తాడూరులో మంత్రి ఉమ్మడి సంధ్యారాణికి మహిళలు పూల హారతులతో స్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం, సీఎం నారా చంద్ర బాబు నాయుడు మంత్రి లోకేష్‌బాబుకి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళని అన్నారు. దేశం పార్టీ అధ్యక్షులు జి.యుగంధర్, ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి మతల బలరాం, కేసలి, మోసూరుపిఎసి ఎస్ అధ్యక్షులు ఎం.మజ్జాపు పి.సింహాచలం దేశం పార్టీ సీనియర్ నాయకులు, కోరి పిల్లి, సురేష్ యువత అధ్యక్షులు చల్ల కనకబాబు, పాచిపెంటఎంపీటీసీ సభ్యులు ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## ఏఎంసీ ద్వారా రైతులకు నాణ్యమైన సేవలు అందించడమే మా లక్ష్యం



బొబ్బిలి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా చేసుకున్నామని ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కే.రంగారావు అన్నారు. సోమవారం స్థానిక ఏఎంసిలో నూతన కార్య వర్గం చైర్మన్ నర్సిపల్లి వెంకట నాయుడు డైరెక్టర్లు పాల్గొని మొదట సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఈ కమిటీలు ద్వారా రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నాణ్యమైన సేవలు అందించి మార్కెట్ యార్డులో రావలసిన శుంకాలను రాబెట్టి తద్వారా మౌలిక సదుపాయాలు రైతులు అందజేయడమే ప్రతి ఒక్క డైరెక్టర్ లక్ష్యంగా చేసుకోవాలని ఇది రాజకీయ పదవులు కాదు ప్రజలకు రైతులకు సేవ చేసే పదవులుగా గుర్తించాలని అన్నారు. బేబీనాయన మాట్లాడుతూ ఎరువుల లభ్యతపై ప్రతిపక్షం చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ ఎరువులు సరఫరా కోసం చేస్తున్న కృషిని గురించి వివరించారు. ఏఎంసీ చైర్మన్ నర్సిపల్లి వెంకట నాయుడు ఎంపీపీ జడ్పిటిసి ప్రతినిధులు నర్సిపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

## గోవిందమ్మ కులం పేరుతో దూషించి అవమానించిన వరలక్ష్మి పొదుపు సంఘం ప్రెసిడెంట్

పాచిపెంట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



మండలంలో మోసూరు గ్రామంలో గల వరలక్ష్మి మహిళ పొదుపు సంఘం అధ్యక్షులు గాడి ఈశ్వరమ్మ ఆ సంఘంలో సభ్యురాలుగా ఉన్న పి.గోవిందమ్మను గత నెలలో బ్యాంకు వద్ద మంగలి కులం పేరుతో దూషిస్తూ సంఘ సభ్యులుగా నిన్ను తొలగిస్తున్నామని మా గ్రూపులో ఉండకు అని బ్యాంకు వద్ద అవమానపరిచారని నీకు రుణంలేదు నీ దిక్కు ఉన్నచోట చెప్పుకో అన్నారని ఆమె విలేకరులకు తెలిపారు. ఈ విషయంపై ఆమె జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వరలక్ష్మి పొదుపు సంఘంలో సంఘం ఏర్పడినప్పటి నుంచి సభ్యురాలుగా ఉన్నానని బ్యాంకులో తీసుకున్న రుణమును సభ్యులతో సమానంగా రుణాన్ని బ్యాంకుకుజమ చేస్తున్నానని అనవసరంగా కులం పేరుతో దూషించి అవమానపరచారని వరలక్ష్మి సంఘము నుండి తొలగించడానికి ఆ సంఘ ప్రెసిడెంట్ గాడి ఈశ్వరమ్మ ప్రయత్నిస్తున్నారని ఆమె తెలిపారు. పలుమార్లు పొదుపు సంఘం సమావేశానికి వెళ్లిన రానవ్వడం లేదని ఆమె వాపోయారు. సంబంధిత అధికారులు ఈ విషయంపై న్యాయం చేయాలని కోరారు. ఏ తప్పు చేయకుండా వరలక్ష్మి పొదుపుసంగం ప్రెసిడెంట్ గాడి ఈశ్వరమ్మ, సభ్యులందరితో బలవంతంగా సంతకాలు తీసుకొని నన్ను సంఘ సంఘము నుండి తొలగించడానికి తీర్మానం చేయించారని గోవిందమ్మ ఆరోపించారు.

## చెక్ బౌన్స్ కేసులో ఒకరికి రెండేళ్లు జైలు

గజపతినగరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

చెక్ బౌన్స్ కేసులో ఒకరికి రెండేళ్ల జైలు, 10 లక్షలు జరిమానా విధిస్తూ స్థానిక ఫస్ట్ క్లాస్ మున్సిప్ మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్ సోమవారం తీర్పు చెప్పారు. కోర్టు కార్యాలయ సిబ్బంది అందించిన వివరాలు ప్రకారం, జక్కువ గ్రామానికి చెందిన బాలి రాముకు ఇవ్వవలసిన మొత్తానికి గాను, పురిటిపెంట న్యూ కాలనీకి చెందిన కంది వెంకటరమణ రూ.5 లక్షల చెక్కు ఇచ్చాడు. అయితే, ఈ చెక్కు బౌన్స్ కావడంతో రాము స్థానిక కోర్టును ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన అనంతరం మెజిస్ట్రేట్ ఏ.విజయరాజ్ కుమార్ ముద్దాయి వెంకటరమణకు రెండు సంవత్సరాల జైలు, 10 లక్షలు జరిమానా విధిస్తూ తుది తీర్పు చెప్పారు.



## బెల్టు షాపులు మూసివేయండి..

గజపతినగరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నెలకొన్నాయని, దీనివల్ల యువత మద్యానికి బానిసలు అవుతున్నారని, తక్షణమే వీటిని మూసి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ బి.రత్నకుమార్, ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడుకు మండల బిజెపి అధ్యక్షులు ఎం భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో మద్యం ఎనీ టైం అందుబాటులో ఉండడం వల్ల యువత "టీ" తాగిన విధంగా, మద్యం తాగుతున్నారని దీనివల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పేర్కొన్నారు. బెల్టు షాపులపై తక్షణమే చర్యలు తీసుకుని యువతను మద్యం వ్యసనం నుంచి కాపాడాలని కోరారు. ఎక్సైజ్ అధికారులకు కూడా వినతి పత్రం అందజేసేందుకు వెళ్లగా, వారు అందుబాటులో లేరని భాస్కర్ తెలిపారు. మండల బిజెపి ఉపాధ్యక్షులు వి.సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు పి.పాపి నాయుడు పాల్గొన్నారు.

## పాలసీలపై జీఎస్టీ తొలగింపుతో పాలసీదారులకు ఎంతో ప్రయోజనం



గుర్ల సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ పాలసీలపై జీఎస్టీని తొలగించడం శుభ పరిణామమని గరివిడి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ బోని వెంకట కుమార్ తెలిపారు. సోమవారం బ్రాంచ్ కార్యాలయంలో ఏఓఐ ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆనందోత్సాహంగా వేడుకలు నిర్వహించారు. పాలసీదారులకు, ఏజెంట్లకు, సిబ్బందికి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధి జేజే రామారావు, ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు సిద్ధార్థ, వెంకటేష్, ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నడిమింటి సత్యనారాయణ, కార్యదర్శి ఎల్లం నాయుడు, డివోల అసోసియేషన్ ప్రతినిధి ఎంపీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ, ఎల్ఐసి పాలసీలపై జీఎస్టీ రద్దుతో పాలసీదారులపై ఆర్థిక భారం తగ్గిందని సంతోషం వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ రంగంపై జీఎస్టీ మినహాయించాలని చాలా కాలంగా వివిధ వేదికల ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ వచ్చామని, ఆ డిమాండ్ నెరవేరడంతో ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు.



## ప్రభుత్వ డైట్‌లో కళా ఉత్సవ్ 2025 పోటీలు

నెల్లిమర్ల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఇక్కడి వేణుగోపాలపురంలోని ప్రభుత్వ డైట్‌లో ఈనెల 11,12 తేదీల్లో భారతీయ సంస్కృతి సాంప్రదా వారసత్వ కళల పోటీలు బి" కళా ఉత్సవ్ 2025 పోటీలు నిర్వహించ నున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ కే రామకృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు."ఏక్ భారత్ శ్రేష్ట భారత్ బి 2047లో భారతదేశం" అనే థీంతో కళా రూపాల ద్వారా పోటీలు ఉంటాయన్నారు. ప్రభుత్వ గుర్తింపు ఉన్న విద్యాసంస్థల్లో 9,10, 11 12 తరగతులకు చెందిన ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. కళా ఉత్సవ్ ఇంచార్జి వాక చిన్నం నాయుడు మాట్లాడుతూ 11న గాత్ర సంగీతం వ్యక్తిగత బృందం వాయిద్య సంగీతం వ్యక్తిగత బృందం, నృత్యం వ్యక్తిగత బృందం విభాగాల్లో పోటీలు నిర్వహించబడతాయన్నారు. 12న థియేటర్ ఆర్ట్స్, విజువల్ ఆర్ట్స్ 2డి, 3డి, సాంప్రదాయ కథాకథనం విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. ఈనెల 10వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా 9440912863 వాట్సాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అప్పల నాయుడు, డైట్ అధ్యాపకులు రమేష్, సూరిబాబు, తిరుపతిరావు, అప్పారావు, అన్నారావు, శ్రీనివాసరావు, శర్మ, సోమయాజులు, సూర్యకళ, రజిత, సౌమ్య, రామారావు పాల్గొన్నారు.

## రూ.25 లక్షలతో డిజిటల్ గ్రంథాలయం నిర్మాణం : ఎఈఐబి కిషోర్ కుమార్



రామభద్రపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

రామభద్రపురం మండలం రామభద్రపురం గగ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా డిజిటల్ గ్రంథా లయం 25 లక్షలతో నిర్మిస్తున్నట్లు ఎఈ కిషోర్ తెలిపిరి ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్య దర్శి పర్యవేక్షిస్తూ ఈ భవనం విద్యార్థులకు నూతన ప్రక్రియ నేర్పుటకు కట్టబడు చున్నది అని విద్యార్థుల జీవితం ను నూతన విధానంతో వెలిగించాలి అని ముఖ్యోద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో హెడమాస్టర్, ఈఓ సూరిబాబు, సిబ్బంది నాగేశ్వర్ రావు, రవి పాల్గొన్నారు.

## అక్షరాస్యతోనే మానవాభివృద్ధి

### పరస్పర అవగాహన...శాంతికోసం ...అక్షరాస్యత : రోటరీ జిల్లా చైర్మన్ జెసి రాజు

రామభద్రపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



మానవాభివృద్ధికి అక్షరాస్యతే కీలకం అక్షరాస్యత లేకుండా ఏ సమాజం, మానవజాతి అభివృద్ధి చెందలేదని రోటరీ మరియు కారుణ్య సంస్థల చైర్మన్ జెసి రాజు అన్నారు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నాయుడువలస గ్రామంలో అవగాహన... శాంతి కోసం... అక్షరాస్యత ర్యాలీని నాయుడువలస సచివాలయ ఇంజి నీరింగ్ అసిస్టెంట్ రాజశేఖర్, మహిళ పోలీస్ మాలతి సహకారంతో నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రోటరీ జిల్లా చైర్మన్ జెసి రాజు మాట్లా డుతూ ప్రతివారు అక్షరాస్యులు ఐనప్పుడే సమాజం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అక్షరాస్యత అంటే కేవలం చదవటం, రాయటం మాత్రమేకాదనిస్వతంత్ర ఆలోచన, సమాచారం తోకూడిన నిర్ణయం తీసుకోవడం అని అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనైన అక్షరాస్యత సామాజిక, ఆర్థిక పురోగతికి కీలకం అని అన్నారు. ఈ ఏడాది ఐక్యరాజ్య సమితి బహుభాషా విద్యపై దృష్టి సారించటం ద్వారా అభ్యాసంలో స్థానిక భాషల పాత్రను బలోపేతం చేస్తున్నదని అన్నారు. కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అక్షరాస్యత పెంపుకు చర్యలు తీసుకోవాలన్నారు. అక్షరాస్యత,విద్య, ఆరోగ్యం స్త్రీ సమానత్వంపై కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఏ ఎన్ ఎమ్ భవాని, మాలతి, శేఖర్ పెద్దలు రామి నాయుడు పాల్గొన్నారు.

## గణితం గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

నెల్లిమర్ల,సెప్టెంతబర్ 8, ప్రభాతవార్త

పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణితం అతిథి అధ్యాపక పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.హనుమంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్లో 50% మార్కులు పొందినవారు అర్హులని తెలిపారు. గతంలో ప్రభుత్వ కళాశాలల యందు పనిచేసిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు కళాశాలలో దరఖాస్తులు అందించాలని తెలిపారు. 12న విజయనగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్వ్యూ జరుగుతుందని అన్నారు.ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ అసలు ధ్రువపత్రాలను చూపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వివరములకు 98498 82512, 9885419947 నంబర్లకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ హనుమంతరావు అన్నారు.

## ఘనంగా ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం



శృంగవరపుకోట,సెప్టెంబర్8,ప్రభాతవార్త

ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం కార్యక్రమాన్ని ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం వైఆర్ సి,ఎన్ సీసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో డా. వి.సుధీర్ పాల్గొని మాట్లాడుతూ 1967 నుండి ప్రపంచ అక్షరాస్యత వార్షిక దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 8న జరుపుకుంటారని తెలిపారు.వైఆర్ సి కోఆర్డినేటర్ చల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్షరాస్యత అందరికీ ప్రాథమిక హక్కుని జ్ఞానం, నైపుణ్యత,విలువలు,ప్రవర్తన పొందేందుకు అక్షరాస్యత ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డా.ఆర్.శ్రీలక్ష్మి, ఎన్ఎస్ఎస్పిఓ భాస్కర్, బి.సంధ్యారాణి, అప్పలరాజు, శివకుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు పోరు నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలి

దత్తిరాజేరు, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త



నేడు బొబ్బిలి ఆర్డీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న రైతు పోరు నిరసన కార్యక్రమానికి వైసీపీ మండల నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు తరలి రావాలని జిల్లా రైతు విభాగ అధ్యక్షులు మంత్రి అప్పల నాయుడు తెలిపారు మాజీ సర్పంచ్ మహదేవ్. ఫణీంద్ర నివాసం వద్ద వైసిపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక కృష్ణార్జున అధ్యక్షతన విలేకరుల ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు వరి దుబ్బులు నాటకముందే రైతు సేవా కేంద్రానికి ఎరువులు నిలవలు చేసేవారిని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు కష్టాలు మొదలయ్యాయని ఎరువుల కోసం రైతుల అష్ట కష్టాలు పడవలసిన స్థితికి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చారని వ్యవసాయ మంత్రి అన్నదాతలను ఆకులు పట్టుకొని తిరిగితే తప్పేంటని రైతులను వేళాకోళం చేస్తున్నారన్నారు. మండలానికి వచ్చిన ఎరువులు సరిగా పంచడం లేదని రైతులకు కాకుండా నాయకుల ఇంటికే తరలిపోతున్నాయని రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతుకు మేలు చేయాలని ఆలోచనతో ఎరువులు బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులను కోరారు.ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు వైస్ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు సుమళ గోవిందు పాల్గొన్నారు

## వాయిదా పడ్డ వేలంపాట



మక్కువ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మక్కువ మేజర్ పంచాయతీలో సోమవారం జరగవల సిన రోజువారి మార్కెట్, వారపు సంత వసూళ్లు కోసం జరగవలసిన బహిరంగ వేలం వాయిదా పడింది.గత కొద్ది రోజుల క్రితం మక్కువ మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ బెహరా సెలవుపై ఉండడంతో మండలంలో గ్రేడ్ 2 సిబ్బంది లేక వేలం వాయిదా పడినట్లు తెలిసింది. అయితే సిబ్బందికి వేలంపాట లేదని ఒకరోజుగా ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ ప్రకటన విడు దల చేయకపోవడం వలన వేలంపాటదారులు వేలం పాటకు హాజరయ్యారు. వేలం పాట లేదని ముం దుగా చెబితే హాజరుకాకుండా ఉండే వాళ్ళమని వారు సిబ్బందితో చెప్పి చేసేదేమీ లేక నిరాశతో వారు వెను తిరిగారు. వేలం పాటకు హాజరైన వారితో సిబ్బంది ఎప్పుడు వేలంపాట వేస్తామనేది తెలియపరుస్తామని తెలిపారు.

## నానో యూరియానే వాడండి..

శృంగవరపుకోట,సెప్టెంబర్8,ప్రభాతవార్త



రైతులు తమ పంటలకు నానో యూరియా వాడితే మేలు జరుగుతుందని మండల ప్రత్యేక అధికారులు రవి కిరణ్ తెలిపారు. సోమవారం ఎస్.కోటలో జెకే ట్రేడర్స్, మండల పరిధిలో కాపుసోంపురం, పెద్దఖండేపల్లి రైతు సేవా కేంద్రాలను ఆయన పరిశీలించారు. యూరియా కోసం రైతులు ఎటువంటి ఇబ్బందులు పడవలసిన అవ సరం లేదని ప్రస్తుతం 48టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని మరో రెండు రోజుల్లో 40టన్నుల యూరియా వస్తుందని ప్రత్యేక అధికారి రవి కిరణ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సతీష్, ఏఓ రవీంద్ర పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా మావుడి

మక్కువ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, పార్వతీపురం, కురుపాం నియోజకవర్గాల పరిశీలకునిగా మక్కువ మండల జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు నియమితులయ్యారు. మావుడి శ్రీనివాసరావుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు జగన్మోహన్ రెడ్డికి, మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొరకు కృతజ్ఞతలు తెలిపారు. తమ నాయకుడు రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన ఎం.ఎల్.ఎ నాగమాధవి

నెల్లిమర్ల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



మండలంలోని తంగుడుబిల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 72 /1లోని వివాదాస్పద భూమిని ఎం.ఎల్.ఎ లోకం నాగ మాధవి, పార్టీ నాయకుడు లోకం ప్రసాద్ సోమవారం సందర్శించారు. ఆ సర్వే నెంబర్‌లోని 2.40 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన ఒక కుటుంబీకులు తమదే అని చెబుతుండగా, ఆ భూమి ప్రభుత్వ పరిధిలోని చెరువు అని గ్రామానికి చెందిన మరి కొంత మంది రైతులు వాదిస్తున్నారు. ఈ వివాదంపై తహసిల్దార్ శ్రీకాంత్ కూడా దృష్టి సారించి ఇరువర్గాల వద్ద ఉన్న రికార్డుల ఆధారాలను పరిశీలిస్తున్నారు. రైతుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి దంపతులు సోమవారం ఆ స్థలాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులను కూడా పిలిచి వాస్తవాలపై ఆరా తీశారు.ఎమ్మెల్యే నాగ మాధవ్ మాట్లాడుతూ ఈ వివాదంపై అధికారులతో మాట్లాడే వాస్తవాలను తెలుసుకుంటానని, రైతులకు న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని అన్నారు.అయితే మా భూమి చెరువు కాదని, జిరాయితి భూమి అని అధికారులు ఎమ్మెల్యేకు వివరించినట్లు సమాచారం. జనసేన నాయ కులు చనమల్లు వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు, తంగుడుపల్లి పెద్దలు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దత్తిరాజేరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



మండలంలోని మరడాం జాతీయ రహదారిపై లారీ ఢీకొని కోరాడ లక్ష్మణరావు (47)స రోడ్డు ప్రమాదంలో అక్కడక్కడే మృతి చెందాడు మృతుడిది మరడాం మధుర గ్రామ మైన మర్రి వలస గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు ఎస్ బూర్జు వలస పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మృతుడు హైదరాబాదులో ఒక ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డు పని చేస్తూ సొంత ఊరు మర్రివలస గ్రామానికి ఐదు రోజుల క్రితం వినాయక నిమజ్జనానికి వచ్చి ఈరోజు ఇంటి నుండి బయలుదేరి హైదరాబాద్ వెళ్ళితు%శీ%డగా బస్ కోసంమరడాం వచ్చి రోడ్డు దాటుతుండగా లారీ వచ్చి ఢీకొండంతో మృతి చెందాడని అన్నారు తల్లిదండ్రులకు కొడుకు మరణించడంతో కన్నీరు మున్నారై వాళ్ళ ని ఆపడం ఎవరి తరం కాలేదు అన్నారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..



శృంగవరపుకోట,సెప్టెంబర్8, ప్రభాతవార్త

మండలంలోని మూల బొడ్డవర పంచాయతీ మెట్ట పాలెం, బొడ్డపాడు, లక్ష్మీపురం గిరిజన గ్రామాల్లో బొడ్డవర సబ్ యూనిట్ వైద్య సిబ్బంది సోమవారం పర్యటించారు. పలువురు గిరిజనులకు రక్త పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అలాగే ఇంటి ఆవరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గిరిజనలకు వైద్య సిబ్బంది సూచించారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## యూరియాపై రైతులకు అవగాహన

కోటబొమ్మాళి-ప్రభాతవార్త



మండలం జీయన్నపేట గ్రామంలోని రైతులకు యూరియా వడకంపై ఉపాధిహామీ ఏపీవో జి.హరి ప్రసాద్ సోమవారం అవగాహన కల్పించారు. అధిక యూరియా వడకం వల్ల పంటకు కలిగే నష్టాలు రైతులకు వివరించారు. అలాగే నానో యూరియాపై అవగాహన కల్పించారు. ఉపాధిహామీ టీసీ రాంబాబు, కార్యదర్శి రమేష్, రైతులు పాల్గొన్నారు.

## రహదారి మీదుగా వెళ్లాలంటే న(డ)రక యాతన

### రహదారి సమస్యను ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్న నందివానివలస రైతులు - సమస్య పరిష్కరించాలని ప్రభుత్వ విప్‌ను కోరిన చిన్నంనాయుడు, మురళీమోహన్- పొలాల నుంచి పంటలు తెచ్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు -కొన్నిసార్లు రైతులు పొలాల్లోనే పంటను విడిచిపెట్టిన వైనం



గరుగుబిల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని తోటపల్లి పంచాయతీ పరిధిలోని నంది వాని వలన ఎస్.సి వీధి తారురోడ్డు నుంచి సింగనాపురం గ్రామం వెళ్లే రహదారి పరిధిలో భారీ గోతులు ఏర్పడ్డాయి. దీంతో పంట పొలాలకు వెళ్లేందుకు నరకయాతన అనుభవిస్తున్నామని రైతులు వేర్కొంటున్నారు. నందివాని వలస గ్రామము నుంచి దాదాపు అయిదు కిలోమీటర్ల మేర రహదారి గోతులమయంగా తయారవడంతో పంట పొలాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులు తెచ్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు రహదారి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం నందివానివలస గ్రామానికి చెందిన రైతులు మరడాన చిన్న శీంనాయుడు, రెడ్డి నరసింహనాయుడు, నగిరెడ్డి పోలి నాయుడు, ఎం అప్పలనాయు డు. ఆర్ విజయ్, ఆర్ భాస్కరరావు, ఎం శివున్నాయుడు, గొల్లు మురళీ మోహన్ తదితరులు కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరి యు ప్రభుత్వ విప్ తోయక జగదీ శ్వరి దృష్టికి తీసుకు వెళ్లడంతోపాటు వినతి పత్రమును అందజేశారు. గత కొన్నేళు గా రహదారి అభివృద్ధికి ఎటువంటి నిధులు మంజూరు కాకపోవడంతో ప్రతి ఏటా పంట పొలాల నుంచి పండించిన పంటలు తెచ్చుకునేందుకు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నామని పేర్కొన్నారు. రహ దారి పూర్తిగా పాడవడంతో పొలాల్లో వండించే పంటలు తెచ్చేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలియజేశారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పండిస్తున్న పంటలను రహదారి బాగు లేకపోవడం వలన అనుకున్న స్థాయిలో ధరలు రాకపోవడం వలన ఆర్థికంగా నష్ట పోతు న్నామని ఎమ్మెల్యే తోయక జగదీ శ్వరికి తెలియజేశారు. రహదారి మెరుగుపరిచేందుకు తక్షణమే నిధులు మంజూరు అయ్యేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయంపై శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ తక్షణమే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కా రం అయ్యేలా తనవంతు కృషి చేస్తా నని రైతులు మరడాన చిన్నం నాయుడు, రెడ్డి నరసింహనాయు డు, నగిరెడ్డి పోలినాయుడు, ఎం. అప్పలనాయుడు, ఆర్, విజయ్, ఆర్ భాస్కరరావు, యం శివున్నా నాయుడు, జి మురళీమోహన్ లకు తెలియజేశారు.

## మున్సిపల్ కొళాయి వాటర్ వేడిచేసి త్రాగండి : కమీషనర్

సాలూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



సాలూరు పట్టణ ప్రజలు మున్సిపల్ కొళాయి వాటర్ ను వడపోసి తర్వాత వేడిచేసి త్రాగాలని కమీషనర్ టీటీ రత్నకుమార్ తెలిపారు. సోమవారం ఆయన తెలియ జేసిన వివరాల ప్రకారం ప్రతిరోజు వర్షం పడుతున్న కారణంగా వేగవతి నది ఎగువ ప్రాంతమైన పెద్దగెడ్డ రిజర్వాయర్ కు కొండ ప్రాంతం నుండి ఎక్కువగా బురద నీరు వస్తుందన్నారు. అలాగే ఇరిగేషన్ డిపా ర్ట్మెంట్ వారు తరచూ గేట్లు ఎత్తివేయడంతో నదిలో ఎక్కువగా బురద నీరు ప్రవహిస్తుందన్నారు.దీనివలన హెడ్ వాటర్ వర్క్స్ దగ్గర ఉన్న ఇన్ఫిల్ట్రేషన్(ఊట బావులలో) వెల్స్ నందు ఎక్కువగా బురదనీరు చేరుతుందన్నారు. అదువలన వాటర్ సప్లై అధికారులు ఆదేశం మేరకు బురదనీరు తగ్గించుట కొరకు అన్నిరిజర్వాయర్లనందు ఆలం (పటిక ) కలుపుతున్నారన్నారు.కావున హెడ్ వాటర్ వర్క్ నుండి వచ్చు కొళాయి నీటిని వడపోసి కాచి చల్లార్చిన తరువాత మాత్రమే త్రాగలని కమీషనర్ తెలియజేశారు.

8-9-TERA PAGE 8.qxd:8-9-TERA PAGE 8.qxd 1/1/02 6:18 AM Page 1



# ఈ చిత్రంతో సినిమా ఖ్యాతి మరో మెట్టు పైకి ఎక్కేలా రూపొందిస్తున్నాం..



**శుక్ర,** మాటరాని మౌనమిది వంటి డిఫరెంట్ మూవీస్ తర్వాత దర్శకుడు పూర్వాజ్ రూపొందిస్తున్న కొత్త సినిమా "ఏ మాస్టర్ పీస్" . అరవింద్ కృష్ణ, జ్యోతి పూర్వజ్, మనీష్ గిలాడ, అషు రెడ్డి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీకాంత్ కండ్రేగుల, మనీష్ గిలాడ, ప్రజయ్ కామత్ నిర్మిస్తున్నారు. "ఏ మాస్టర్ పీస్"సినిమా ఒక న్యూ కాన్సెప్ట్ సూపర్ హీరో మూవీ ఎక్స్‌పిరియన్స్ ను తెలుగు ప్రేక్షకులకు అందించబోతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. క్లైమాక్స్ సీన్స్ రూపొందిస్తున్నారు. ఈ రోజు "ఏ మాస్టర్ పీస్" షూటింగ్ కవరేజ్ కు మీడియా మిత్రులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లోదర్శకుడు పూర్వాజ్ మాట్లాడుతూ "ఏ మాస్టర్ పీస్" సినిమా షూటింగ్ కవరేజ్ కు వచ్చిన మీడియా మిత్రులకు థ్యాంక్స్. ఈ ప్రాజెక్ట్ మొదలయ్యేందుకు శ్రీకాంత్ కండ్రేగుల కారణం. ఆ తర్వాత మనీష్ గిలాడ మా చిత్ర ప్రొడక్షన్ లో భాగమై సినిమాను ఇంకో స్థాయికి తీసుకెళ్లారు. ఆయన ఈ చిత్రంలో సూపర్ విలన్‌గా నటిస్తున్నారు. అరవింద్ కృష్ణ కెరీర్ గురించి మీ అందరికీ తెలిసిందే."ఏ మాస్టర్ పీస్" చిత్రంలో సూపర్ హీరోగా ఆయన కనిపిస్తారు. ఈ చిత్ర కథను మన పురాణా ఇతిహాసాల నుంచి స్ఫూర్తి పొంది తయారుచేశాను. దశరథ మహారాజు మంత్రుల్లో ఒకరైన సుమంత్రుడికి శ్రీరాముడు వనవాసం వెళ్తున్న సమయంలో ఒక వరం లభిస్తుంది, ఆ వరం నేపథ్యంగా సూపర్ హీరో క్యారెక్టర్ ను, హిరణ్యకశ్యపుడి ద్వాపర యుగానికి చెందిన ఒక అంశంతో సూపర్ విలన్ పాత్రను క్రియేట్ చేశాం. శ్రీరాముడి త్రేతాయుగానికి, హిరణ్యకశ్యపుడి ద్వాపర యుగానికి, ఇప్పటి కలియుగానికి అనుసంధానిస్తూ సాగే ఒక కొత్త తరహా స్క్రిప్ట్ ను "ఏ మాస్టర్ పీస్"చిత్రంలో చూస్తారు. అరవింద్ కృష్ణ సూపర్ హీరోగా అద్భుతంగా పర్ ఫార్మ్ చేశారు. అలాగే మనీష్ గిలాడ సూపర్ విలన్ గా ఆకట్టుకుంటాడు. డిఫరెంట్ రోల్స్ లో జ్యోతి పూర్వజ్ నా వైఫ్, ఎంతో బాగా నటించింది. మా టీమ్ అంతా నా వెన్నంటి ఉండి మూవీకి వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం క్లైమాక్స్ షూటింగ్ జరుగుతోంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం అని అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ యోగి పోసాని మాట్లాడుతూ "ఏ మాస్టర్ పీస్" సినిమా షూటింగ్ తో పాటు వీఎఫ్ఎక్స్ పరంగా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా రూపొందిస్తున్నాం. క్లైమాక్స్ షూటింగ్ ఎంత గ్రాండ్‌గా చేస్తున్నామో మీకు చూపించాలనే మీడియా మిత్రులను ఇన్వైట్ చేశాం. ఈ భారీ క్లైమాక్స్‌ను పక్కా ప్లానింగ్ తో చేస్తున్నాం.ప్రతి టీమ్ మెంబర్ మాకు బాగా సపోర్ట్ చేస్తున్నారు.హీరో అరవింద్ కృష్ణ మాట్లాడుతూ "ఏ మాస్టర్ పీస్" చిత్రంలో నటించే అవకాశం కల్పించిన మా డైరెక్టర్ పూర్వాజ్‌కి మనస్ఫూర్తిగా థ్యాంక్స్ చెబుతున్నా. అనివార్య కారణాలతో మా సినిమా షూటింగ్ కొంత ఆలస్యమైంది. నాకోసం మా డైరెక్టర్ పూర్వాజ్ చాలా వెయిట్ చేశారు. నాకే కాదు మా టీమ్ లోని చాలా మందికి ఇబ్బందులు ఎదురయ్యాయి. అవన్నీ గుర్తొస్తే నేను ఎమోషనల్ అవుతాను. మనం జీవితంలో ఏదో గొప్పగా సాధించబోయే ముందు ఇలాంటి కష్టాలు వస్తుంటాయని అంటారు. "ఏ మాస్టర్ పీస్" సినిమా తెలుగు సినిమా ఖ్యాతిని పెంచేలా రూపొందుతోంది. మనీష్ గిలాడ మా చిత్రంలో సూపర్ విలన్, కానీ మా సినిమాకు ప్రొడక్షన్ సైడ్ నిలబడ్డ సూపర్ హీరో. జ్యోతి పూర్వాజ్ బాగా నటించారు. మా ప్రొడ్యూసర్స్ ఎంతో ప్యాషనేట్‌గా మూవీ చేస్తున్నారు. మా టీమ్ అందరికీ థ్యాంక్స్. మీ అందరి సపోర్ట్ మాకు కావాలని కోరుకుంటున్నా. అన్నారు.హీరోయిన్ జ్యోతి పూర్వాజ్ మాట్లాడుతూ నేను రెండేళ్ల కిందట ఈ ప్రాజెక్ట్ లోకి వచ్చాను. ఏ మాస్టర్ పీస్‌సూపర్బ్ స్క్రిప్ట్ తో వస్తోంది. ఈచిత్రంలో నాక్యారెక్టర్ డిఫరెంట్ వేరియేషన్స్ లో ఉంటుంది. ప్రేక్షకులు ఒక్కోసారి ఆశ్చర్యపోతారు. నా కెరీర్ లో నటిగా సంతృప్తినిచ్చిన క్యారెక్టర్ ఇది.




# విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ 'బుకీ' గ్రాండ్ గా లాంచ్

అజయ్ దిషన్, ధనుష హీరో హీరోయిన్స్ గా గణేష్ చంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న యూత్ ఫుల్ ఎంటర్టైనర్ 'బుకీ'. విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, శరవంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్స్ పై రామంజేయులు జవ్వాజీ నిర్మిస్తున్నారు. వివిఎఫ్సి ప్రజెంట్ చేస్తున్నారు.

ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ఈ రోజు గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ముహూర్తపు సన్నివేశానికి సత్య దేవ్ ఫస్ట్ క్లాప్ కొట్టారు. సి కళ్యాణ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. మంచు లక్ష్మీ స్క్రిప్ట్



అందించారు. విజయ్ ఆంథోని, రామాంజనేయులు గౌరవ దర్శకత్వం వహించారు.

ఈ చిత్రంలో పాండియరాజన్, సునీల్, లక్ష్మీ మంచు, ఇందుమతి, వివేక్ ప్రసన్న కీలక పాత్రలు పోషిస్తున్నారు. విజయ్ ఆంటోని మ్యూజిక్ అందిస్తున్నారు.

మూవీ లాంచింగ్ ప్రెస్ మీట్ లో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ సినిమా షూటింగ్ ని ఆల్రెడీ మొదలుపెట్టాం. సినిమా ఫుటేజ్ చూశాను. చాలా అద్భుతంగా ఉంది. చాలా అద్భుతమైన టీం తో చేస్తున్న సినిమా ఇది. డైరెక్టర్ చంద్ర డాక్టర్ సలీం సినిమాకి కెమెరామెన్‌గా వర్క్ చేశారు. బుకీ మంచి కమర్షియల్ సక్సెస్ అవుతుందని నమ్మకం ఉంది. ఫిబ్రవరిలో సినిమాని రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాము. అందరికీ థాంక్యూ సో మచ్. హీరో అజయ్ దిషన్ మాట్లాడుతూ, మార్గన్ సక్సెస్ ఈ సినిమా చేయడానికి మంచి కాన్ఫిడెన్స్ వచ్చింది. విజయ్ అంటోని గారికి, డైరెక్టర్, నిర్మాతకి ధన్యవాదాలు. సునీల్ లక్ష్మీఅందరితో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. సినిమా చాలా అద్భుతంగా వస్తుంది. ఫిబ్రవరిలో సినిమాని రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది.హీరోయిన్ ధనుష మాట్లాడుతూ, ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకం. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమా మీ అందరిని అలరిస్తుందిడైరెక్టర్ మాట్లాడుతూ, విజయ్ డాక్టర్ సలీం సినిమాకి నేను సినిమాటోగ్రాఫర్‌గా పని చేశాను. నన్ను బిలీవ్ చేసి ఈ సినిమా ఇచ్చిన నిర్మాత రామ్‌కి ధన్యవాదాలు. సినిమా చాలా అద్భుతంగా వస్తుంది. మీ అందరి బ్లెస్సింగ్స్ కావాలని కోరుకుంటున్నాను. మంచు లక్ష్మీ మాట్లాడుతూ, ఇది అందరికీ యూనివర్సల్‌గా అర్థమయ్యే కథ. ఈ సినిమాలో భాగం కావడం చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్‌కి టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్ . సినిమా అద్భుతమైన విజయం సాధించాలని కోరుకుంటున్నాను.ప్రొడ్యూసర్ రామంజేయులు మాట్లాడుతూ,అందరికీ నమస్కారం. మా పూజా కార్యక్రమానికి వచ్చిన అతిథులకు ధన్యవాదాలు. ఇప్పుడున్న యూత్ కి అద్భుతంగా కనెక్ట్ అయ్యేలా ఈ స్క్రిప్ట్ ని రెడీ చేసాము. ఈ సినిమాలో మంచి మెసేజ్ కూడా ఉంది. చిన్నలకు పెద్దలకు అందరికీ నచ్చేలా ఉంటుంది. అజయ్ చాలా టాలెంటెడ్. మంచు లక్ష్మీసునీల్ మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ ఈ సినిమాలో ఉండడం పెద్ద ఎసెట్. డైరెక్టర్‌కి చాలా విజన్ ఉంది. ఈ సినిమాకి సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. నటీనటులు: అజయ్ దిషన్, ధనుష, పాండియరాజన్, సునీల్, లక్ష్మీ మంచు, ఇందుమతి మణిగండన్, వివేక్ ప్రసన్న, బ్లాక్ పాండి, ఆదిత్య, బిగ్ బాస్ సత్య,... శ్రీరామ్, రాధ, అశ్విన్ రామ్, షియారా శర్మ, ప్రియాంక.


# 'తెలుసు కదా' సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్న రాశీ ఖన్నా

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ డ్రామా తెలుసు కదా. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న నిర్మిస్తున్నారు. తాజాగా హీరోయిన్ రాశీ



ఖన్నా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్నారు.'తెలుసు కదా' జర్నీ గురించి రాశీ ఖన్నా మాట్లాడుతూ, కెమెరాలు ఆగిపోయిన తర్వాత కూడా మరిచిపోలేని కథలు ఉంటాయి.తెలుసు కదా అలాంటి కథల్లో ఒకటి. అద్భుతమైన అనుభవాలన్నీ కలగలిసిన ప్రయాణం ఇది. ఈప్రయాణంలో నాతో పాటు నడిచిన అద్భుతమైన టీంకి కృతజ్ఞతలు. మేము సృష్టించిన ఈ ప్రపంచంలోకి మీరు అడుగుపెట్టే రోజుకోసం ఎదురుచూస్తున్నాను. ఇది మీకు ఒక గొప్ప రైడ్‌గా ఉంటుంది. థమన్ ఎస్ ఈ చిత్రానికి సంగీతం అందించారు.ఫస్ట్ సింగిల్ మల్లికా గంధ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ మూవీకి డీవోపీ జ్ఞాన శేఖర్. నేషనల్ అవార్డు విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. అవినాష్ కొల్ల ఆర్ట్ డైరెక్షన్, కాస్ట్యూమ్స్ షీతల్ శర్మ.తెలుసు కదా సినిమా ఈ దీపావళి కానుకగా అక్టోబర్ 17న విడుదల కానుంది.తారాగణం: సిద్ధు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి, వైవా హర్షరచన, దర్శకత్వం: నీరజ కోన నిర్మాతలు: టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్,బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సంగీతం: థమన్ ,ఎస్‌డిఓపి: జ్ఞాన శేఖర్ విఎస్, ఎడిటర్: నవీన్‌నూలి,ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్‌కొలా,కాస్ట్యూమ్ డిజైనర్: శీతల్ శర్మ,పిఆర్ఓ: వంశీశేఖర్.

# పప్పీ షేమ్' సాంగ్ రిలీజ్



**ఎనర్జిటిక్** స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్, యూనిక్ ఎంటర్ టైనర్ ఆంధ్రా కింగ్ తాలూకా ఫస్ట్ సింగిల్ నువ్వుంటే చాలే తో తన పెన్ పవర్ చూపించారు. మహేష్ బాబు ఎదర్శకత్వంలో ప్రముఖ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ పాట అగ్రస్థానంలో కొనసాగుతోంది. బిగ్గెస్ట్ మ్యూజిక్ హిట్లలో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు, సెకండ్ సింగిల్ పప్పీ షేమ్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. రామ్ పోతినేని హైఆక్టేన్ వోకల్స్, అద్భుతమైన స్క్రీన్ ప్రజెన్స్ హైలైట్ నిలిచింది.వివేక్ మెర్విన్ స్వరపరిచిన ఈ ట్రాక్, ఎనర్జిటిక్ బీట్స్‌తో యూత్ అండ్ ఫెస్టివల్ వైబ్‌ను సృష్టిస్తుంది. ఈ పాట రామ్, అతని గ్యాంగ్ తమ అభిమానస్టార్‌చిత్రం విజయంపై ఆనందిస్తున్న ప్పుడు, పందెం ఓడిపోయిన యాంటీఫ్యాన్స్‌ను ట్రోల్ చేస్తున్న మూమెంట్ ని ప్రజెంట్ చేస్తోంది.భాస్కరభట్ల క్యాచి లిరిక్స్ తో వినోదాన్ని, అభిమానుల జ్ఞాపకాలను అద్భుతంగా అందించారు. ఈ ట్రాక్ ముఖ్యంగా ఫస్ట్ డే ఫస్ట్ షో (ఎఫ్‌డిఎఫ్ఎస్) మ్యాడ్ నెస్ ని ప్రజెంట్ చేసింది. ఇది రామ్ అభిమానులకే కాకుండా ప్రతి స్టార్ అభిమానులకు ఒక వేడుకగా మారింది. రామ్ పోతినేని తొలిసారిగా పాడిన ఈ సాంగ్ లో ఆయన వోకల్స్ ఎనర్జీ, ఫన్, వైబ్, కరిజ్మా పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎనర్జిటిక్ బీట్‌లో ఆయన వాయిస్ కలిసిపోతూ ఫెస్టివ్ మూడ్‌ను మరింత ఎలివేట్ చేసింది. విజువల్స్ కూడా అదే స్థాయిలో ఆకట్టుకుంటూ, రామ్ తన గ్యాంగ్‌తో కలిసి సెలబ్రేషన్ మోడ్‌లో ఎంజాయ్ చేస్తూ కనిపించటం ఫ్యాండమ్,స్టార్ మానియాకి అద్దం పడుతుంది.ఈ చిత్రంలోబాగ్యశ్రీ బోర్స్ హీరోయిన్‌గా నటించగా, సూపర్‌స్టార్‌గా ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించనున్నారు. రావు రమేష్, మురళిశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ వంటి ప్రముఖ నటులు ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు.ప్రస్తుతం చివరి దశ షూటింగ్ జరుపుకుంటున్న ఆంధ్ర కింగ్ తాలూకా" నవంబర్ 28న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.తారాగణం: రామ్ పోతినేని, ఉపేంద్ర, భాగ్యశ్రీ బోర్సే, రావు రమేష్, మురళీశర్మ, సత్య,రాహుల్ రామకృష్ణ, జుగిజు గణేష్ స్క్రీన్ ప్లే, దర్శకత్వం: మహేష్‌బాబు పి.

# డీమన్ స్లేయర్ స్క్రీనింగ్‌లో రష్మికతో ఫ్యాన్స్ హంగామా



**సోనీ పిక్చర్స్ ఎంటర్టైన్** మెంట్ ఇండియా నిర్వహించిన డీమన్ స్లేయర్: కిమెట్సు నో యైబా – ఇన్ఫినిటీ క్యాసిల్ ప్రత్యేక ఫ్యాన్ స్క్రీనింగ్ ముంబైలో ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో 250కి పైగా అభిమానులు పాల్గొనగా, ప్రత్యేక ఆకర్షణగారష్మిక మందన్నా , టైగర్ ష్రాఫ్ హాజరై అనిమే కల్చర్‌ను సెలబ్రేట్ చేశారు. రష్మిక, టాంజిరో – నెజుకో సోదర సోదరీ మణులకి ప్రేరణగా ఉండే ప్రత్యేక డ్రెస్సులో అభిమానులను అలరించగా, టైగర్‌తన జెనిట్సు – ఇన్‌స్పైర్డ్ జాకెట్‌లో ఫ్యాం డమ్‌ను ప్రదర్శించారు. అభిమానులతో మాట్లాడిన టైగర్, తనకు బాగానచ్చిన సీన్ జెనిట్సు కైగాకు" అని చెప్పారు. అందరూ పడిపోయినా,జెనిట్సు మాత్రమేప్రశాంతంగా కోటలోకిప్రవేశించాడు" అని ఆయన గుర్తుచేశారు. రష్మిక కూడా అభిమానులను వారి ఫేవరెట్ సీన్ గురించి అడిగింది.దీనికి పెద్ద ఎత్తున స్పందన రావడంతో అకాజా గియు, టాంజిరో" ఫైట్ సీక్వెన్స్‌కు థండరస్ రెస్పాన్స్ లభించింది. భారతదేశవ్యాప్తంగా విడుదల:డీమన్ స్లేయర్: ఇన్ఫినిటీ క్యాసిల్‌టికెట్లు ఇప్పటికేఅందుబాటులో ఉన్నాయి.750కిపైగా స్క్రీన్లలోవిడుదల – భారతదేశంలోఇప్పటి వరకు ఎప్పుడూలేని స్థాయి రిలీజ్. రిలీజ్ డేట్: సెప్టెంబర్ 12, 2025:.భారతదేశంలోనే అతిపెద్ద అనిమే థియేట్రికల్ రిలీజ్‌గా నిలిచే ఈ ఫిల్మ్‌ను తప్పక థియేటర్స్‌లో చూడండి.

# ఆడియన్స్‌కు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది



**విజయం** తర్వాత మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్ 'భద్రకాళి'తో వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కనెక్ట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ తృప్తి రవీంద్ర, రియా జిత్తు విలేకరుల సమవేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. హీరోయిన్ తృప్తి రవీంద్ర మాట్లాడుతూ,మాది మహారాష్ట్ర. తమిళ్లో హీరోయిన్ గా ఇది నా ఫస్ట్ సినిమా. సినిమాల్లోకి రాకముందు నేను సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేశాను. ఇంజనీరింగ్ సమయంలోనే నాకు సినిమా పట్ల చాలా ఆసక్తి ఉండేది. థియేటర్స్ ప్లేస్ కోసం ఆడిషన్స్ ఇచ్చాను. కెమెరా ముందు నటించడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చే విషయం. కొన్ని టీవీ కమర్షియల్స్ కూడా చేశాను.అరుణ్ డైరెక్షన్ టీం నుంచి ఈ సినిమా కోసం ఆడిషన్ కాల్ వచ్చింది. తర్వాత అడిషన్ ఇచ్చాను. లుక్ టెస్ట్ చేసిన తర్వాత ఈ క్యారెక్టర్ కోసం ఓకే చేశారు. ఈ సినిమాలో చాలా రిలేటబుల్ క్యారెక్టర్ చేస్తున్నాను. అందరూ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. డైరెక్టర్ చాలా అద్భుతంగా క్యారెక్టర్ డిజైన్ చేశారు. ఈ సినిమా చాలా బ్యూటిఫుల్ ఎక్స్పీరియన్స్. షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాను. విజయ్‌తో నటించడం చాలా మంచి ఎక్స్పీరియన్స్ డైరెక్టం ప్రొడ్యూసర్ అందరు చాలా సపోర్ట్ చేశారు. తెలుగు ఆడియన్స్ అన్ని రకాల సినిమాల్ని గొప్పగా ఆదరిస్తారు. సినిమాని గొప్పగా సెలబ్రేట్ చేసుకుంటారు. ఈ సినిమా కూడా ఆడియన్స్ మంచి ఎక్స్పీరియన్స్ ఇస్తుందని కోరుకుంటున్నాను. హీరోయిన్ రియా జిత్తు మాట్లాడుతూ.. నేను మలయాళీ. తమిళ్, మలయాళీ సినిమాలు చూస్తూ పెరిగాను. చైల్డ్ ఆర్టిస్ట్ గా నాకు అనుభవం ఉంది. దాదాపు 15 సినిమాలు చైల్డ్ ఆర్టిస్ట్‌గా చేశాను. సినిమాల నుంచి కొంత బ్రేక్ తీసుకొని చదువుపై దృష్టి పెట్టాను. చదువు పూర్తయిన తర్వాత మళ్లీ సినిమాల్లోకి వచ్చాను.విజయ్ ఆంటోనీ 25వ సినిమాలో భాగం కావడం చాలా ఆనందంగా ఉంది. ఆయన మ్యూజిక్ వింటూ పెరిగాను. ఆయన మ్యూజిక్ నాకు చాలా ఇష్టం. ఈ సినిమాలో ఒక డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. ఇప్పుడే ఎక్కువ రివిల్ చేయకూడదు. విజయ్ చాలా హంబుల్ పర్సన్. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. డైరెక్టర్ అరుణ్ చాలా క్లారిటీ ఉన్న మేకర్. మాకు చాలా కాన్ఫిడెన్స్ ఇచ్చారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు నిర్మాతలు. ఇది చాలా ఇంపాక్ట్ ఫుల్ కథ. ఇలాంటి కథ సొసైటీ కి చాలా అవసరం. తప్పకుండా ఈ సినిమా అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది.తెలుగు ఆడియన్స్ మంచి సినిమాలని ఆదరిస్తారు. భద్రకాళి కూడా చాలా ఇంపాక్ట్ ఫుల్ కంటెంట్ తో వస్తున్న సినిమా. తప్పకుండా అందరినీ అలరిస్తుందని కోరుకుంటున్నా న్నానని అన్నారు.

# ఎంగేజింగ్ హారర్ మిస్టరీ థ్రిల్లర్ "కిష్కింధపురి"




**"కిష్కింధపురి"** చాలా ఎంగేజింగ్ హారర్ మిస్టరీ థ్రిల్లర్. ఆడియన్స్ కి ఎడ్జ్ ఆఫ్ సీట్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది: డైరెక్టర్ కౌశిక్ పెగల్లపాటి బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ కిష్కింధపురి. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కౌశిక్ పెగల్లపాటి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టు ఎలా స్టార్ట్ అయింది?**

ఒక సందర్భంలో నిర్మాత సాహుకి ఈ కథ చెప్పాను. ఆయనకి చాలా నచ్చింది. తర్వాత బెల్లంకొండ శ్రీనివాస్ విన్నారు. ఆయన చాలా ఎక్సైట్ అయ్యారు. అందరికీ కథ నచ్చడంతో ప్రాజెక్ట్ ని మొదలుపెట్టాం.

**హారర్ సినిమానే చెప్పాలని ఎందుకు అనిపించింది?**

నాకు హారర్ సినిమా చాలా ఇష్టం, ఆ జానెర్ కి ఒక సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. హారర్ ని ఇష్టపడే ఆడియన్స్ కి నచ్చేలా ఒక కథ చేయాలని ఎప్పటినుంచో ఉండేది. కిష్కిందపురి హారర్ మిస్టరీ రెండు బ్లెండ్ అయిన సినిమా. ఇందులో ఎడ్జ్ అఫ్ ది సీట్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ చాలా వున్నాయి.

ఈ కథ విన్న తర్వాత సాయి శ్రీనివాస్ ఎలా రియాక్ట్ అయ్యారు?

ఈ కథ ఆయనకు చాలా నచ్చి. సాయి యాక్షన్ హల్క్ హీరో. ఆయన ఈ కథ విని ఉన్నది ఉన్నట్లుగా తీయమని చెప్పారు. మేము ఏదైతే అనుకున్నామో అది స్క్రీన్ మీదకి అద్భుతంగా వచ్చింది. కథ, విజువల్, టెక్నికల్ గా ఆడియన్స్ కి ఒక మంచి ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని సాయి మొదటి నుంచి నన్ను చాలా సపోర్ట్ చేశారు.

**కిష్కిందపురి టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

కిష్కింధపురి అంటే మనకి రామాయణం గుర్తొస్తుంది. ఈ కథకి స్ఫూర్తి రామాయణం. అయితే ఆ స్ఫూర్తి చాలా మెటాఫర్‌గా వుంటుంది.

**అనుపమ క్యారెక్టర్ గురించి?**

అనుపమ ఇప్పటివరకు చేయని క్యారెక్టర్ చేశారు. ఇందులో హీరో హీరోయిన్ క్యారెక్టర్స్ నేను చూసిన రియల్ లైఫ్ ఇన్సిడెంట్ ఇన్స్పిరేషన్‌గా తీసుకున్నాను. ఇద్దరు కూడా కొత్తగా కనిపిస్తారు. సాయి అనుపమ కాంబినేషన్లో వచ్చిన రాక్షసుడు సూపర్ హిట్ కదా.

**ఈసినిమా అంచనాలను అందుకుంటుందా?**

ఒక సెన్సిబుల్, మంచి సినిమా చేశామని నమ్మకం ఉంది.కచ్చితంగా వర్కౌట్ ఉందనే వర్క్ అవుట్ అవుతుందనే నమ్ముతున్నాం.